Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

31337

నవ్యాంధ్ర

సాహిత్య వీధులు

చతుర్థ భాగము

కురుగంటి సీతారామ భట్టాచార్యులు, ఎం. ఏ.
పిల్లలమఱ్ఱి వేంకట హనుమంతరావు, ఎం. ఏ

హైదరాబాదాంధ్ర సాహిత్య పరిషత్తు
:: హైదరాబాదు ::

Rs. 3/—

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

ओ३म्
पुस्तक संख्या २९५ ५८०
पञ्जिका संख्या ३१३३७ ॥

पुस्तक पर सर्व प्रकार की निशानियां लगाना वर्जित है। कोई सज्जन पन्द्रह दिन से अधिक देर तक पुस्तक अपने पास नहीं रख सकते। अधिक देर तक रखने के लिये पुनः आज्ञा प्राप्त करनी चाहिये।

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

నవ్యాంధ్ర సాహిత్య వీధులు

(నవ్య సాహిత్య చరిత్ర)

गुरुकुल ग्रन्थालय कांगड़ी

CHECKED 1973
Initial

గ్రంథకర్తలు

కురుగంటి సీతారామ భట్టాచార్యులు, ఎం. ఏ.

పిల్లలమఱ్ఱి వేంకట హనుమంతరావు, ఎం. ఏ.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

సర్వస్వామ్యములు గ్రంథకర్తలవి

ద్వితీయ ముద్రణము 1000

చంద్రికా ప్రెస్ : గుంటూరు.

: ప్రతులకు :

కురుగంటి సీతారామ భట్టాచార్యులు, ఎం. ఏ.,
89. బి. నాంపల్లి, హైదరాబాదు, దక్కన్.

లేక

పిల్లలమర్రి వేంకట హనుమంతరావు, ఎం. ఏ.,
ఆంధ్రోపన్యాసకులు, హిందూ కళాశాల, శారదా పీఠము : గుంటూరు

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

నవ్యాంధ్ర సాహిత్య వీధులు

చతుర్థ భాగము

వివిధ కవితోద్యమాలు : సాహిత్య వికాసము

[1940—1950]

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

అప్పగింత :

ఈ గ్రంథ రచనమందేమి, ముద్రణమందేమి కలిగిన అవాంతరముల నన్నిటి నధిగమించి యిప్పటికి పూర్తిగ గ్రంథమును పాఠకలోకమున కందింప గల్గినాము.

ఈ ద్వితీయ ముద్రణము నూతన నిర్మాణమేయనవలె. ప్రథమముద్రణమునందలి విషయమునే గ్రహించి - మూలసూత్రములకు శ్రీ కురుగంటివారి యభిప్రాయములకు, భంగము వాటిలనట్లుజూచుచు - వారితో సంప్రదించుచు - ప్రకరణములను ముందు వెనుకలకు సర్ది, అనేక నూతనాంశములను జేర్చి (సంప్రదాయముపై ప్రకరణము వారు వ్రాసినదే) భాషను సమీప గ్రాంథికముజేసి ప్రథమ, ద్వితీయ, తృతీయ భాగములుగా నవతరిలజేసితిని. ఇంక 1940 నుంచి నేటివరకుగల వివిధసాహిత్యరీతుల కథనమునకు ['అతివాస్తవిక ధోరణి'లో కొద్దిభాగము తప్ప] సంపూర్ణముగ నేనే బాధ్యత వహించి రచించి చతుర్థభాగముగ నందించితిని. సహృదయులు ఇట్టి కృషియందుండు లోపముల మన్నించి ఇందలి గుణములనే గ్రహింతురని విశ్వసింతును.

తమ గ్రంథము నాధారముగ జేసికొని యీ రూపముగ కొంత సాహిత్య కృషి నేను చేయుట కనుమతించి నన్ను చేరదీసిన మద్గురువులు శ్రీ కురుగంటివారికి కృతజ్ఞుడను.

ఈ గ్రంథ రచనోద్యమములో నాకు సహాయపడిన మిత్రులెల్లరకు, నా పెట్టిన శ్రమకోర్చి యీ గ్రంథమును ముద్రించిన "ప్రెస్సు" వారలకు నా ధన్యవాదములు.

శారదా పీఠము,
గుంటూరు.
28-3-1951

పిల్లలమఱ్ఱి వేంకట హనుమంతరావు

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

విషయ సూచిక

ప్రకరణము ... పుట

1. రాజకీయములు : విప్లవదృష్టి ... 631
కొందరు ప్రసిద్ధ పండితకవులు ... 634
దుర్భా సుబ్రహ్మణ్య శర్మ ... 635
మారేపల్లి రామచంద్ర శాస్త్రి ... 636
దుర్భాక రాజశేఖర శతావధాని ... 637
వెంపరాల సూర్యనారాయణ శాస్త్రి ... 642
వేలూరి శివరామ శాస్త్రి ... 644
గడియారం వేంకట శేషశాస్త్రి ... 645
గాడేపల్లి వీరరాఘవ శాస్త్రి ... 650
సురవరము ప్రతాప రెడ్డి ... 651
వానమామలై... వాజపేయాజుల రామసుబ్బారాయుడు... 653
పళ్ళె పూర్ణ ప్రజ్ఞాచార్య ... 654
గరికపాటి మల్లావధాని ... 657
సాధు వరదరాజం పంతులు ... 659

2. నవ్య కవిత్వము : అనువృత్తి
కాంచనపల్లి కనకాంబ ... 663
పంగనామముల రామచంద్రరావు ... 665
గుఱ్ఱం జాషువాకవి ... 665
తుమ్మల సీతారామమూర్తిచౌదరి ... 668
మోచర్ల రామకృష్ణయ్య ... 671
పెనుమెచ్చ సత్యనారాయణరాజు ... 673
కొందరు నవ్యులు : సాహిత్య వ్యాప్తి ... 678
పురిపండా అప్పలస్వామి ... 678
మల్లవరపు విశ్వేశ్వరరావు ... 631
శిలా గణపతిశాస్త్రి ... 682
ఇంద్రకంటి హనుమచ్ఛాస్త్రి ... 684

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

పాటిబండ మాధవశర్మ ... 685
దేశిరాజు కృష్ణశర్మ ... 686
పుట్టపర్తి నారాయణాచార్య ... 687
కృత్తివాస తీర్థులు 689
పిల్లలమర్రి వేంకట హనుమంతరావు ... 690
వావిలాల సోమయాజులు ... 694
పైడిపాటి విద్వాన్ ... 697
సంపత్ ... 698
సాహిత్య వ్యవసాయము (40-'45) : సమీక్ష 700

3. అతివాస్తవిక ధోరణి 713
సూత్ర గ్రథనము ... 713
కొందరు సాధకులు
శ్రీరంగం శ్రీనివాసరావు ... 723
శిష్ట్లా ఉమామహేశ్వరరావు ... 734
శ్రీరంగం నారాయణబాబు 739
పఠాభి ... 744
పిఠాపురం యువరాజు ... 746
మరి కొందరు ... 748
కొందరి అభిప్రాయాలు ... 753

4. అభ్యుదయ మార్గము ... 757
అభ్యుదయ రచయితల సంఘ స్థాపన ... 757
కొన్ని అభ్యుదయ గ్రంథాలు ... 772
కొందరు రచయితలు ... 774
శ్రీ. శ్రీ. ... 775
దాశరథి కృష్ణమాచార్య ... 778
అనిసెట్టి సుబ్బారావు ... 782
బెల్లంకొండ రామదాసు ... 785

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

ఆవంత్స సోమసుందర్ ... 788
ఆరుద్ర ... 789
శాళోజీ నారాయణరావు ... 791
మరికొందరు రచయితలు ... 793
రాడికలు దృక్పథము : ... 799
జి. వి. కృష్ణరావు ... 800
గోపీచంద్ ... 800
పాలగుమ్మి పద్మరాజు ... 801
పరామర్శ ... 802

5. సమన్వయ మార్గము ... 807
జాతీయ దృక్పథము ... 807
కొందరి కృషి ... 809
జాస్తి, ధూళిపాళలు ... 812
ఏటుకూరి వేంకట నరసయ్య ... 814
మరికొందరు ... 815
నేటిస్థితి ... 817
నవ్యమార్గవిస్తరణము - కొందరి కృషి ... 819
పువ్వాడ శేషగిరిరావు ... 819
అంబటిపూడి వెంకటరత్నం ... 821
వేదాంతకవి ... 821
వారణాసి వేంకటేశ్వరులు ... 822
వట్టికొండ రంగయ్య ... 822
జంధ్యాల పాపయ్య శాస్త్రి ... 823
ముదిగొండ వీరభద్రమూర్తి ... 825
పింగళివారి శిష్యులు కొందరు ... 825
కొందరి నవ్యగ్రంథాలు ... 827
సంప్రదాయ మార్గము ... 830
సాహితీ సమితి - ఉన్మేషము ... 830

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

ఇతరుల కృషి	...	832
విశ్వనాథ లక్ష్మణ కవులు	...	835
విజ్ఞానవ్యాప్తి - కళావికాసము	...	836
వివిధ విషయాలలో నేటి పరిశ్రమ	...	837
కొన్ని ప్రచారక పరిశోధక సంస్థలు	...	842
తెలుగు భాషా సమితి	...	843
హైదరాబా దాంధ్ర సాహిత్యపరిషత్తు	..	843
ఆంధ్ర సారస్వత పరిషత్తు	...	844
రేడియో : కొందరు సాధకులు	...	846
ముగింపు	...	850

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

నవ్యాంధ్ర సాహిత్య వీధులు

వివిధ కవితోద్యమాలు: సాహిత్య వికాసము

1

రాజకీయములు : విప్లవదృష్టి

ఇంతవరకు పూర్వభాగాలలో - నవ్యసాహిత్య మేవిధముగా రూపొందినదీ, ఎలా విస్తరించినదీ, ఎవరెవరే విధముగా కృషి చేసినదీ, ఏయే వ్యక్తులూ సంస్థలూ మూలభూతములుగా నవ్యసాహిత్య మెలా వృద్ధి చెందినదీ, ఆ వచ్చిన నవ్యసాహిత్యం ప్రజామోదం ఎలా పొందినదీ, గుణదోష పరిశీలనానికి ఎంతవరకు ఆగినదీ మొదలైన విషయాలను యథావకాశముగా పరిశీలించినాము. ఈ భాగములో ఇంచుమించుగా రెండవ ప్రపంచయుద్ధకాలము మొదలుగా ఈ పదేండ్లలో వెలువడిన సాహిత్యాన్ని, ఆయా కవితోద్యమాలను పర్యాలోచిద్దాము.

ఈ దశవర్ష కాలం భారత దేశ రాజకీయాలలో అనేకమార్పులు కలిగినకాలం. దేశచరిత్రలో ఎంత విలువ అయినదో సాహిత్య చరిత్రలోనూ ఈకాలము అంత విలువ కలిగినది. రాజకీయాలలోను, సాహిత్యములోను విప్లవదృష్టిఎక్కువగా ప్రబలిపోయింది. సాహిత్యం రాజకీయోద్యమాల్ని ప్రచారము చేసుకోడానికి ఉపయుక్తమైన కాలమిది. ఇదివరకులాగా కాక ఈ కాలంలో రచయితలు వ్రాయడమే తడవుగా పత్రికలలో అచ్చుకావడం సులభమై పోయింది; ప్రచారంకోసం ప్రాకులాడడం హెచ్చిపోయిన కాలమిది. అసంఖ్యాకాలైన పత్రికలు! ఎక్కడచూచినా రాచకీయ చైతన్యమే. సభలు, ఉపన్యాసాలు ఎక్కువై పోయినవి. ఒక్కమారు రాజకీయా లీ పదేళ్లలో ఎలా ఉన్నవో పరిశీలిద్దాము.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

దేశనాయకుల కృషి ఫలితముగా, వారి త్యాగము కారణముగా, భారతదేశములో బ్రిటిషు ప్రభుత్వానికి పూర్వమున్నంత బింకము లేకపోతున్నది. కాంగ్రెసు అనే ఓడకు గాంధీగారు చుక్కాని వంటివాడు-అనేక ఉద్యమాలద్వారా ఒత్తిడి తీసుకొని వస్తూ బ్రిటిషు వారి చేతులలోనుంచి మనదేశాన్ని తీసికొని, ప్రజాయత్త ప్రభుత్వాన్ని ఏర్పరచడానికి ఆయన ప్రయత్నం చేసినాడు. క్రమముగా రాష్ట్రాలలో ఎడ్వైజరీ గవర్నమెంటు కొద్దిగా విగి దేశ సేవాపరాయణులు, త్యాగధనులు, అయిన కాంగ్రెసు నాయకులతో గూడిన మంత్రివర్గాలకు అవకాశము నిచ్చినవి. పైన అధికారము చెలాయించే వాళ్లు బ్రిటిషువాళ్లే. అయినప్పుడు దేశీయ మంత్రి వర్గాలకున్న ప్రతిపత్తి ఎట్టిది? రెండవ ప్రపంచ యుద్ధములో ఇండియానుకూడా భాగస్వామినిగా వీరినిసంప్రదించకుండా బ్రిటిషువారుచేర్చినారు. ఆసంఘర్షణములో కాంగ్రెసు మంత్రివర్గాలు గాంధ్యుపదేశాను గుణముగా రాజీనామా లిచ్చినవి. తీవ్రమైన అశాంతి దేశమంతటా ప్రబలినది. ఒకప్రక్క రెండవ ప్రపంచయుద్ధము వచ్చిపడినదాయె, బ్రిటిషువారికి ఇండియా మద్దతు కావలెను. గాంధీని విరోధము చేసుకోగల ధైర్యము లేదు, బిటిషు సామ్రాజ్యానికి. ప్రపంచయుద్ధమూ యేండ్లతరబడిగా సాగుతూవిపరీతపరిస్థితుల్ని ప్రపంచమంతటా కల్గిస్తున్నది. భారతీయులలో అసంతృప్తి బాగా ప్రబలింది. బ్రిటిషువారికి సహాయపడవలె నంటే ప్రజ కొట్టనచ్చేటట్లున్నది. ఇక్కడినుంచి సరుకు ఎగుమతి చేస్తేగాని బ్రిటిషువారికి గతులులేవు. కాంగ్రెసు పక్షము వ్యతిరేకముగా ఉన్నట్లు తోచగానే కాంగ్రెసు నాయకుల్ని ప్రభుత్వమువారు జైళ్ళలో పెట్టినారు. అంతకు పూర్వముకన్నా భారతీయులకూ, భారత దేశానికీ కఠినపరీక్ష ఆసన్నమైనది! జైళ్ళలో బ్రిటిషు సామ్రాజ్యవాదము పెట్టిన బాధలు దుర్భరమైనవి. ఘోరమైన చావులు సంభవించినవి. నాయకులను జైళ్ళలో పెట్టిన బాధలు ప్రజలువిని విభ్రాంతులైనారు; తెప్పరిల్లి, విప్లవశంఖాన్ని పూరించడానికి పూనుకొన్నారు. మహాదేవ్ దేశాయి, కస్తూరిబా గాంధీ మరణాలు (జైలులో) తీవ్రసంచలనానికి కారణము

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

లైనవి. భారతదేశమంతటా విప్లవాగ్ని జ్వలిస్తుందనే భయం క్రమముగా హెచ్చడం ప్రారంభమైనది. బ్రిటిషువారు పంపిన రాయబారాలు ఫలవంతాలు కాలేదు. కాంగ్రెసు నాయకులను కారాగారాలలోనుంచి విడుదలచేసినారు. ఏమిటీ ఫలితం ? దేశప్రజా, నాయకులూ ఏకాభిప్రాయులైనారు! వీరు బ్రిటిషు సామ్రాజ్యానికి ప్రక్కలో బల్లెమై నిల్చినారు. లార్డువేవెల్ గవర్నరుజనరల్‌గా చాల నాటకము ఆడినాడు. ఏపప్పులూ ఉడకలేదు. బ్రిటిషువానికి ఎటువైపు చూచినా శత్రుత్వమే ఎదురు వచ్చింది. ముస్లింలీగు నాయకుడైన జిన్నాను దువ్వినారు. హిందువులకూ, ముస్లింలకు, మధ్య వైషమ్యాలను రెచ్చగొట్టినారు. గాంధీ—జిన్నా సంభాషణలు విఫలములు కాజొచ్చినవి. కాంగ్రెసువారికీ ముస్లింలీగువారికీ మధ్య ద్వేషభావాలు తీవ్రరూపం దాల్చేటందుకు బ్రిటిషు సామ్రాజ్యము సర్వవిధాలా ప్రయత్నించినది. బ్రిటిషువారి మద్దతు చూచుకొని జిన్నా బిర్రబిగనడం ప్రారంభించినాడు. పాకీస్థాను అని ముస్లింలకు ప్రత్యేక రాజ్యాన్ని పంచియియ్యవలెనని పట్టుకూర్చున్నాడు జిన్నా. దేశము విభజన కాకుండా అఖండముగానే ఉండవలెనని కాంగ్రెసు పట్టుబట్టింది. అదికొనసాగేట్టు లేదు. ఇలా ఉండగా గాంధీగారు అగస్టు 9, 1942 నాడు 'క్విట్ ఇండియా' సూత్రాన్ని ప్రతిపాదించడముతో విప్లవం దేశం నలుమూలలా వ్యాపించినది, దావాగ్నిలాగా. క్రిప్సు రాయబారం (1942) జరపడానికి వచ్చి వెళ్ళినాడు. కల్లోలపరిస్థితులు దేశంలో బహుముఖాల పొడసూపినవి. లార్డుమౌంటుబాటన్ గవర్నరు జనరల్‌గా వచ్చినాడు. పునఃరాయబార ప్రయత్నాలు (కాబినెట్‌మిషన్ 1944) ప్రారంభం కాజొచ్చినవి. గాంధీ జిన్నాల మధ్య సామరస్యం అసాధ్యమని తేలిపోయింది. ఇంతలో ఇంగ్లాండులో టోరీలు ఓడిపోయి లేబరుపార్టీ విజయం పొందడం జరిగింది. ఇదొకవిధముగా భారత దేశానికి లాభకరమైనదనవలె! భారతదేశం కోరకరానిది అయినది

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

బ్రిటిషువారికి. క్రమముగా దేశాన్ని విభజించి, హిందూ ముస్లిం వైమనస్యాలను పెంచి, కరువు కాటకాల్ని కల్పించి, భీభత్స పరిస్థితులలో మన దేశాన్ని వదలి ఎలాగైతేనేమి బ్రిటిషువారు వెళ్ళిపోయినారు; భారతదేశానికి పారతంత్ర్యం వదలిపోయింది. — ఇదీ దిఙ్మాత్రముగా ఈకాలంలోని రాజకీయ పరిణామం!

దేశపరిస్థితుల కనుగుణంగా సాహిత్యంలోనూ నవ్యరీతులూ, వివిధధోరణులూ పొడసూపుతూవచ్చినవి. వానిస్వరూప స్వభావాల్ని, ఆయా ఉద్యమకర్తల్నీ, తదనుయాయుల్నీ, వారు చేసినకృషినీ ముందు ముందు పరిశీలించుకొందాము.

ఇక్కడ ఒక విషయముచెప్పవలె. రెండవ ప్రపంచయుద్ధచ్ఛాయలు కన్పిస్తున్నప్పటి నుంచీ కవితారీతీ, కావ్యవస్తువూ, మారిపోవడము ప్రారంభమైనది. కవులదృష్టి యలౌకికమునుంచి లౌకికమైనది. విప్లవమే సాహిత్యం అంతటా పర్విన ధర్మమైపోయినది. ఇదే ఈ పదేండ్ల (40—50) సాహిత్యములోనూ ప్రతిబింబించినది. అయితే రచయితలలో భావకవిత్వపు బాటల నడిచేవారులేకపోలేదు; పురాణముల నను వదించేవారులేకపోలేదు; ప్రబంధ ప్రక్రియను సాధిస్తూ ఉన్నవారు లేకపోలేదు. ఇవ్విధముగా నవ్య కవులనీ, అతినవ్యకవులనీ, అధివాస్తవికులనీ, వాసవికవాదులనీ, అభ్యుదయ కవులనీ, ఒకటేమిటి అనేక నామములతో కవితారీతులు—సాహిత్యమార్గములు-కవులు-వ్యవహరింపబడుతూవచ్చినారు. ఏకకాలావచ్ఛేదకాలుగా విభిన్న కవితారీతులు ఆంధ్రభాషలో ప్రజల ఆదరాన్ని చూరగొన్నాయంటే విశేషమే. వాటి నన్నిటిని గురించి వివరంగా తెలుసుకునే పూర్వము ఈ కాలానికి స్థిరపడిన కొందరు పండితకవులను గూర్చి తెలుసుకుందాము.

కొందరు పండిత కవులు:

వీరినిగూర్చి కొంత కాకపోయినా కొంతైనా పూర్వభాగాలలో స్పృశించడము జరిగినది. కాని వీరు వివిధపట్టణాలలో తమ చుట్టుపట్ల

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

నున్న యువకులలో సాహితీ చైతన్యమును కల్గిస్తూ, తాముచిన్నచిన్న కేంద్రాలుగా సాహిత్యవలయాలను సృజించిన వారనిమాత్రము గమనించవలె. వీరిలో మఱికొందరు తమకు తాముకృషి చేసుకుంటూ ఎవరితోనూ సంబంధంలేకుండా విడిగా నిల్చిన వారూ ఉన్నారు. అయినా వీరి కవిత్వములో పలుకు ఉన్నట్లు గమనించ గల్గుతాము. క్రమంగా వీరంతా ఆంధ్ర ప్రజామోదాన్నీ సమ్మానాన్నీ పొందిన వారే. వీరిప్రభావం నవ్యాంధ్ర సాహిత్యములో ఎంతగా ముద్రితమైనదో, వీరెలా కృషి సల్పినారో పరిశీలిద్దాము.

దుర్భా సుబ్రహ్మణ్య శర్మ :

నెల్లూరుమండలాన్ని సాహిత్యోత్సాహముతో ఉరూపిత లూగించినవారిలో దుర్భా సుబ్రహ్మణ్యశర్మగారుముఖ్యుడు. ఈయన అనేక యువకులలో సారస్వతాభిలాష కలిగించి నెల్లూరి మండల సారస్వత జీవితములో నవ్యచైతన్యాన్ని తెచ్చిపెట్టినాడు. అనూచాన వైదికకుటుంబములో నెల్లూరులో 1-10-1875 తేదీన జన్మించినాడు. చిన్ననాటినుండీ పద్యరచనాభ్యాసము కలిగి ఆశుకవిత్వము చెప్తుతూ వచ్చినాడు. అష్టావధానాలు చిన్నతనంలో ఎన్నోచేసినాడు. మంచిపండితుడు. ఇంగ్లీషులో ఎఫ్. ఏ దాకా చదివి రెవిన్యూ శాఖలో కొంతకాలం మొదట్లో పనిచేసినాడు. ఆపిమ్మట నెల్లూరులో కాలేజీ పెట్టినప్పటి నుంచీ అందులో ఆంధ్రభాషాధ్యాపకులుగా పనిచేసి విశ్రాంతి తీసుకున్నాడు. ఈయన విద్యార్థులకనేకులకు కవితాభిక్ష పెట్టినాడు.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

నెల్లూరులో ఈయనలేని సారస్వతసభ అంటూ లేదు. చక్కని తెనుగు కవిత్వము చెప్పి "అభినవ తిక్కన" అనీ "సాహిత్యశిక్షాపక" అనీ, బిరుద నామాల్ని పొందినాడు. పరమహంసానందనాథుని లక్ష్మీశృంగార కుసుమమంజరినీ, శంకరుని "సౌందర్యలహరి, వివేకచూడామణులను" సరళశైలిలో చక్కగా ఆంధ్రీకరించిన కవిసత్తముడు. సారస్వత జిజ్ఞాసతో కూడిన అనేక వ్యాసాలను రచించిన ప్రజ్ఞావంతుడీయన. కవిత్వంలోనేకాక వేదాంత జ్యోతిషాలలో నిశిత జ్ఞానము సంపాదించుకొన్న విద్వాంసుడని కీర్తిబడసినాడు. దువ్వూరిరామిరెడ్డి, ముత్తరాజు సుబ్బారావు, మోచర్ల రామకృష్ణయ్య గారలవంటి కవులకు ఈయన గురు ప్రాయుడంటే ఈయన శక్తిసామర్థ్యములను గూర్చి వేరేచెప్పనక్కర లేదు. నెల్లూరులో సాహిత్య కేంద్రముగా ఉండి యెందరెందరినో ఆకర్షించి, యెన్నోగ్రంథాలకు సారస్వతపు విలువకలిగిన పీఠికల్ని రచించి కీర్తికాంచుచున్న ఈయన కృషి యెంతైనా ప్రశంసింపదగినది.

మారేపల్లి రామచంద్ర శాస్త్రి:

ఈయన విశాఖపట్నం జిల్లా కంతటికీ సాహిత్య చైతన్యము చేకూర్చిన వ్యక్తి. వ్యక్తేకాదు. సంస్థ! ఈయన యిచ్చిన తరిఫీదును అనుసరించి యెందరెందరో కవులు ఆ ప్రాంతాల ఉద్భవించినారు. కవితాసమితికి ఈయన ప్రాణమువంటివాడు. దానికి ఈయన మొదటినుండిఅధ్యక్షుడు. ఈయనను ఆ ప్రాంతాన పేరు పెట్టి పిలువడముకన్న "కవిగారు"ని సంభావించడముతోనే తత్ప్రాంతీయులు ఈయన్ని సమ్మానిస్తూ

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

ఉంటారు. ఈయన గొప్ప వ్యక్తి. గంటలతరబడి గంభీరోపన్యాసము చేస్తూ ఉంటే జనులు అలా నోరు తెరుచుకుని వింటూ ఉంటారు. ఈయనకున్న కార్యదీక్షా, కవితాశక్తీ అద్భుతమైనవి. నాటక సమాజములను నిర్వహించడములో ఈయన తీసుకున్న శ్రద్ధ మరొకరు తీసుకోలేదు అని చెప్పవచ్చు. సమగ్రమైన తెనుగు వ్యాకరణమునూ, వ్యుత్పత్తులతో కూడిన సమగ్ర ఆంధ్ర నిఘంటువునూ, వ్రాయవలెననే దృఢసంకల్పముతో ఈయన వయసుమళ్ళినా, (జననము 1873) అచంచల దీక్షతో కృషి సాగిస్తూఉండడము మెచ్చదగింది. "సుడికడలి", అన్న పేరుతో ఈయన నిఘంటువు* కొద్దిగా దేశంలోని వెలుగునుచూచింది. గ్రంథాలయ ఉద్యమంలో ఈయనఅమితముగా కృషి చేసిన, చేస్తూఉన్న వ్యక్తి.

దుర్భాక రాజశేఖర శతావధాని :

ఈయన రాయలసీమ పండించిన రత్నాలలో ఒకడు; కడప జిల్లా జమ్మలమడుగు గ్రామంలో 18-10-1888 తేదీని జన్మించినాడు. మద్రాసు క్రిష్టియన్ కాలేజీలో ఎఫ్. ఏ. వరకు చదివినాడు. కానిచిన్ననాడు విద్యగరపిన కందాళ్ల దాసాచార్యులు గారి ప్రభావము ఈయన మీద ఎంతైనా ఉన్నది. కవితాగురువులు దాసాచార్యులుగారే! ఈయన గొప్పదేశభక్తుడు. ప్రొద్దుటూరులో డిస్ట్రిక్టుమునసబుకోర్టులో లేఖకుడుగా 14 సంవత్సరములు పనిచేసి, 1921లో గాంధీగారి పిలుపునందుకొని ఉద్యోగానికి రాజీనామా నిచ్చినత్యాగి యీ శతావధాని. ఈయన అనేక పద్యకావ్యాలనూ, నాటకాలనూ రచించినప్పటికీ, 1915 నుంచి కృషి చేస్తున్నప్పటికీ, ఆంధ్రలో కానికంతకూ గర్వమును ఆపాదించే 'రాణా ప్రతాపసింహచరిత్ర' మనే వీరరసప్రబంధాన్ని రచించిన తర్వాతనే (1932) యీయన కీర్తి నలుదిశలా వ్యాపించిన దనవలె. 1920 నుంచి 1926 వరకు ఈయన గడియారం వెంకటశేషశాస్త్రి

---

* వాడుకలతో, సామెతలతో, ప్రయోగాలతో వ్యుత్పత్తులతో సహా ప్రమాణాంధ్ర నిఘంటువును వెలయించుటకు రామచంద్రశాస్త్రిగారు చేస్తున్న ఈ ప్రయత్నము ప్రశంసనీయము. భారతి డిసెంబరు 45

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri



దుర్భాక రాజశేఖర శతావధాని

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

గారితో కలసి అష్టావధానాలు, శతావధానాలు చేసినాడు. అప్పటి నుంచే శతావధాని బిరుదము ఈయన పేరులో కలసిపోయినది. ఈయన బహుగ్రంథ నిర్మాత.* 'శరన్నవరాత్రి పద్యావళి' 1915లో బహుమానము పొందినవి. 'వీరమతీ చరిత్రము' (1916)♦ 'చండనృపాలచరిత్రము' (1921), పుష్పావతి (1947), 'అమరసింహ చరిత్ర' (1950) అను పద్య ప్రబంధాలు ఈ కవిరచనా పాటవాన్ని ప్రదర్శించేవి; సలక్షణమైన భాష, గంభీరమైన శైలీ, ఈయనను మహాకవికోటిలో చేర్చుతున్నవి అనవలె. సీతాపహరణము (1923), సీతాకల్యాణము (1923) అనే రామాయణ నాటకాలను, పద్మావతీ విజయమనే (1924) మరొక నాటకాన్ని రచించి ఈయన నాటక కవి అనిపించుకున్నాడు. ఈయన కాంగ్లములో ఉన్న ప్రవేశము ఆ భాషలో గ్రంథకర్తను చేసినదంటే వేరే దానిని గూర్చి వ్రాయనవసరము లేదు. The Heroines of Hindustan అని ఆర్యావర్త వీరనారీమణులను గూర్చి ఆంగ్లములో గ్రంథమును (1938) రచించి ప్రకటించినాడు. కవిగానేకాక ఆ ప్రాంతములో ప్రజాహిత జీవితాన్ని గడుపుతూన్న వ్యక్తిగాకూడ ఈయన గణన కెక్కినాడు. మునిసిపాలిటీలో వైసు చైర్మనుగాను, తాలూకా బోర్డులో వైసు ప్రెసిడెంటుగాను, మద్రాసు సెనేటు సభ్యుడుగాను, వేదపాఠశాలా కార్యదర్శిగాను, ఇంకా ఎన్నో పదవులలో ఉండి దేశ భాషా సేవచేసిన కవిపండితుడు, ధీమంతుడీయన. ఇదివరకు చెప్పినట్లుగా రాణా ప్రతాపసింహచరిత్ర వీరగ్రంథాలలో మకుటము. ఈయనకు

---

* ఈయనకున్న బిరుదులు చూడండి: కవిసింహ, అవధాని పంచానన, కావ్యకళానిధి, కవిసార్వభౌమ, వీరకవితావీర, మహాకవిచూడామణి, అభినవతిక్కన, వీరప్రబంధ పరమేశ్వర, చారిత్రిక కవిబ్రహ్మ, సుకవిరాజరాజ, కవితాసరస్వతి, మహాకవి మార్తాండ, చారిత్రిక కవితాచార్య, కవిబ్రహ్మర్షి మూర్ధన్య, వీరరసరత్నాకర, రస కవితా నిష్ణాత, సాక్షాద్వీరప్రతాప, మహాకవి పారిజాత, ఆంధ్రకవితా మహాశిల్పి, సుకవిపరమేశ్వర, సుకవి సామ్రాట్, అభినవటాడ్డు.

♦ సాహితీ సమితివారు కురుగంటివారి ఆధిపత్యాన 'వీరగాథావిధాత' అనే బిరుదాన్నిచ్చి గౌరవించినారు.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

దేశమనేక విధాలుగా తన సంతోషాన్ని తెలుపుకున్నది. ఈయనకు అనేక స్థలాలలో సమ్మానాలు, బిరుదులు, బహుమానాలు లభించినవి!

రాజశేఖర శతావధానిగారు రాయలసీమలో చాలమంది కవులకు* ప్రోత్సాహమిచ్చినాడు. అనేకగ్రంథాలకు ఈయన పీఠికలు వ్రాయడమే యిందుకు తార్కాణము.

రాణాప్రతాపసింహచరిత్ర మీ కాలములో రచింపబడిన ప్రథమాంధ్రేతిహాస ప్రబంధము. ఉత్తమ చారిత్రకకావ్యము†. రాజవంశచరిత్రలూ వాటిలో చిత్తూరురాజవంశ చరిత్రా, ప్రతాపసింగుయొక్క శౌర్య పరాక్రమాలూ, అక్బరు ప్రతాపసింగును లోబరచుకోవలెనని నయమునా భయమునా చేసిన ప్రయత్నాలూ, కొందరు రాజపుత్ర ప్రభువులు మహమ్మదీయులకు లోబడడమే గాక వారితో సంబంధ బాంధవ్యాలుకూడా జరపడమూ, నౌరోజుత్సవమూ, హిందూరాజుల ధర్మచ్యుతీ, అక్బరువంటి వాళ్ళద్వారా ప్రతాపసింగును లోబరుచుకోటానికి ప్రయత్నించడమూ, చిత్తూరు ముట్టడీ, ప్రతాపుని రాజ్యచ్యుతీ, తత్కాలములో ఆయనపడిన కష్టాలూ, ఆయన కుటుంబానికి వచ్చిన ముప్పులూ భిల్లనాయకులప్రాపూ, దినైక గండంగా కాలము గడపడమూ, తుదకు దేశమువదలడానికి ప్రయత్నించడమూ, 'భామా

*అనుభవ చికిత్సాదర్పణము వ్రాసిన వసంతపురం మునెయ్యగారు, రంజనోపాఖ్యానాది గ్రంథాలు వ్రాసిన కె. రామస్వామి, చింతా నృసింహారెడ్డి అనే కవీ, 'కావ్యాలంకార చూడామణి' పరివర్తనము చేసిన కాందూరు నరసింహాచార్యులు వీరి మన్ననకు పాత్రులైనవారు! కలచవీడు వేంకటరమణాచార్యులతో అవధానాలుకూడ కలసి చేసినట్లు తెలుస్తున్నది.

†చూ. భారతి నవంబరు 1943 సంచికలో విశ్వనాథవారి వ్యాసము.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

సాహి' దర్శనమూ, అతని దివ్య సహాయముచేత జయించడమూ, మొదలైన విషయాలతో కూడి ఉన్న ఉత్తమ కావ్యమిది.

ఈ గ్రంథము చదువుతూ ఉంటే భారతం చదువుతూ ఉన్నట్టుంటుంది; దీనిలోని యుద్ధవర్ణనలు చదువుతూ ఉంటే ఎలాగైతే తిక్కన యుద్ధవర్ణనలు ఒకదానికంటె ఒకటి నూతనముగా ఉంటవో అల్లాగే ఉంటవి. అడివిలో ప్రతాపసింహు సంసారము పడినశ్రమా, ఆయన భార్యపాతివ్రత్యమూ, పిల్లల శౌర్యమూ, తల దాచుకుంటూయుండగా తురకల దండు రావడమువలన సపుత్రకళత్రముగా ఆయన పడిన శ్రమా, గడ్డిరొట్టెలు తినడమూ మొదలైన ఘట్టాలు చదువుతూఉంటే ఒడలు జలదరిస్తూ ఉంటుంది. వీరమాత అయిన పాటేశ్వరీదేవి శీలమూ, వీరయువకులగు సంతానము యొక్క యుద్ధోత్సాహమూ, వీరుడై యేకపత్నీవ్రతస్థుడైన ప్రతాపుని శీలమూ మొదలైనవి చాలారసవంతముగా వర్ణింపబడినవి*. ఈపాత్రలు సీతా రామకుశలవులకు తులతూగుతున్నవి. ప్రతాప సింహుడు దేశంవదిలి

* "ఈ రాణా ప్రతాపచరిత్ర రామాయణములాగా చాలా వ్యాపించ దగ్గది." 'సిహారశేకాలకేమి ? అవిలేని కవియెవడు ? ఈనాటి ధన్యకవుల యీయన చిటికిని వేలిమీదికి వచ్చేవాడేగాని అల్లాటప్పావాడు కాడు.' (చెళ్ళపిళ్ళ)

ఇంతకన్నా కవికి కావలసిన ప్రశస్తి ఏమున్నది? 'రాణా ప్రతాపచరిత్రలో నుంచి కొన్నిపద్యాల నుదాహరిస్తాను :

ఇరువదేండ్లుగ నుత్తమ పరికరముల
భక్తిఁగూర్చి నాపావన స్వాంతమందు
తల్లి ! నేగట్టుకొనిన స్వాతంత్ర్యవజ్ర
భవనరాజంబు కన్నీటి వరదమునిగె.'

విశ్వపావనమైన వృత్తి వర్తించు గోబ్రాహ్మణులకుఁ దగ్గుపాటుకలిగె
ధాతృనిభుల్ మునుల్ స్థాపించు వర్ణాశ్రమాచారవిధు లడుగంటిపోయె
మంగళలక్ష్మీ సమానకాలా సాధ్వుల సౌశీల్యగరిమ కార్శ్యంబునందె
వెట్టనిఁకోటలై వెలసి నిర్గొల్పువీరుల పౌరుషము గంగ గలిసిపోయె

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

వెళ్లడానికి ఉద్యుక్తుడైన సందర్భములో దేశమాతకిచ్చిన వీడ్కోలు ఎంతటి పాషాణ హృదయాన్నైనా కరిగిస్తుంది. ఈ గ్రంథము ఒక్క మాటు మొదలుపెడితే ఇక వదలబుద్ధి పుట్టదు. ఉపోద్ఘాతములో భావ కవిత్వమనేదాన్ని కొంచెము హాస్యముతో వర్ణించినాడు. ఈ గ్రంథ మీదశాబ్దిలో వ్రాయబడ్డ ఉత్తమకావ్యాలలో ఒకటి.

వెంపరాల సూర్యనారాయణశాస్త్రి:

ఈయన అమలాపురము తాలూకాకు చెందిన విద్వత్కుటుంబములో జన్మించి తత్సంప్రదాయాన్ని నిలబెట్టిన పండితుడు. ఇందుపల్లి అనే గ్రామంలో 28-7-1896 తేదీన జన్మించినాడు. ఈయన పినతాత సీతారామశాస్త్రిగారు పూర్వమీమాంసలో అఖండ ప్రజ్ఞను గడించిన పండితుడు. తండ్రి ఆగమముల వల్లించిన శిష్టుడు. యజ్ఞము,

---

వేయియేండ్లుగ వేరొటుపై వేరొటు దగిలి
చిక్కి, సనిదక్కి, సురిక్కి, కృశించి, నాదు
పాలనమున మంచముపట్టి, డీలుపడగ
పాలుపడితివె? తల్లి మేవాడలక్ష్మి!

భానుకుల గౌరవము నిల్వంగ గూడి
త్యాగమునఁ గుంటువడి, నీపదములగొలుచు
పున్నెములు లేక, దూరభూములకు నేగు
మమ్ము మా పేళ్లు లోకంబు మరచుగాత

నేనేగాక, మరొక్కధీరు డెవడేనిన్, నిన్ను సేవింప నెం
తేనిన్ బూనిన, వాని పుణ్యమున నేనిన్ దల్లి! మేవాడ ల
క్ష్మీ! నిత్యోత్సవనిత్య మంగళ జయశ్రీ నిత్యసౌభాగ్యరే
ఖా నిత్యప్రభ లెల్ల నీకు గలుగుం గాకంచు కాంక్షించెదన్

చెళ్ళపిళ్ళవారి యీ వాక్యాలు గమనించండి:—

"కవులలో ఇట్లుతన్మయత్వం కలవారు కొందరేయుంటారు. ఆధునికులలో ఈ రాజశేఖర కవి తన్మయత్వంగల కవి అని రచన వ్యాఖ్యానిస్తూ ఉంది. ఉదహరించ వలసివస్తే 100 కి 50 పద్యాలేనా ఉదహరించవలసి వస్తుంది."

—ఆంధ్రపత్రిక 23-3-41.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

చయనము మొదలైన క్రతువుల్ని ఈయన తాత తండ్రులు చేశారంటే ఈకుటుంబపు వైదిక సంపత్తి వేరే చెప్పనక్కరలేదు. సూర్యనారాయణశాస్త్రిగారు చక్కని పండితుడు. చావలి లక్ష్మీనరసింహశాస్త్రిగారివద్ద సాహిత్య గ్రంథాలను, వేదుల సూర్యనారాయణశాస్త్రిగారివద్ద వ్యాకరణ శాస్త్రాలన్నీ అభ్యసించిన వ్యక్తి. చిన్నప్పటినుంచీ కవిత్వము చెప్పడము ఈయనకు అలవాటుగా ఉండేది. దేశభక్తి ఈయన కపరిమితము. బోర్డుస్కూళ్ళలో పండితుడుగా పని చేస్తూ 1921 అసహాయోద్యమంలో ఆ ఉద్యోగాన్ని విరమించి కాకినాడ నేషనల్ స్కూలులో ప్రవేశించి పనిచేసినాడు. 1923 లో తనకు కలిగిన అనారోగ్యమును పురస్కరించుకొని "వెంకటేశ్వర శతకాన్ని" రచించడం జరిగింది. పంజాబు హత్యలనుగూర్చి ఈయన వ్రాసిన పద్యాలు ఆనాటి కాకినాడ సభలలో మారుమ్రోగి పోయినవి. పిఠాపురములో సూర్యరాయాంధ్రనిఘంటు కార్యాలయములో 1925 నుంచి 1937 వరకు ఉండి ఈయన తన్నిఘంటు నిర్మాణమునకు గాను ఈయన చేసిన కృషి అపారమైనది. ఒక్క పదమునకు ప్రయోగముల వివిధ కావ్యాలలోనుంచి తడువుకోకుండా ఈయన యిస్తూఉంటే ఆధారణా శక్తికి ఆశ్చర్యపోవలసినదే. పాణిని, పాతంజలి, వరరుచి అన్న వైయాకరణుల జీవితచరిత్రల గ్రహించి "మునిత్రయచరిత్ర" అనే పేరుతో రసవత్ప్రబంధమును రచించి (యువసంవత్సరము) రాయుడుశాస్త్రిగారికి కృతిగా ఇచ్చినాడు. శ్రీనాథునిపైన ఈయన కభిమానము మెండు. శ్రీనాథునికంటగట్టబడిన వ్యభిచారదోషాన్ని ఖండిస్తూ అనేక విద్వద్గోష్ఠులలో ప్రసంగించినాడు. ఈయన ఉపన్యసిస్తూఉంటే యెక్కడెక్కడి విషయాలూ ఈయనకు కరతలామలకాలే. ఈయనయిటీవల(1948) రచించిన "శంకరవిజయము" అన్నప్రబంధము ఈయన పాండిత్యమునకూ కవితాశక్తికీ నికషోపలము వంటిది. గోదావరిజిల్లా పండితులలో ఈయనకొక విశిష్టస్థానము ఉన్నదని చెప్పవలె! ఈయనప్రభావ మనేకులపైన ఉన్నది.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

వేలూరి శివరామ శాస్త్రి:

ఈయననుగూర్చి పూర్వభాగాలలో కొంత అక్కడక్కడ ఉల్లేఖించుకొన్నాము. ఈయన స్ఫురద్రూపి. విద్వత్కవి. తిరుపతి వెంకటకవుల శిష్యులలో శతావధానములు చేసిన మేటి. వాదములలో శత్రుకోటి నెదుర్కొన్న మేధావి. ఈయనదగ్గర చదువుకొన్నవారిలో అనేకులు ప్రసిద్ధ కవులైనారు.♦ ఒక్క కవిత్వములోనే కాక శాస్త్రములలోను ప్రజ్ఞ గడించిన వ్యక్తి. ఈయన వంశమే కవులను, పండితులను తయారు చేసేటటువంటిది అనవచ్చు.* 'శివరామశాస్త్రిగారితో పరిచయం చాలు – అది ఎవరినైనా Inspire చేస్తుంది.' అన్న వాక్యంలో యదార్థము లేకపోలేదు. ఈ దృష్టితోనే ఈయననుగూర్చి మళ్ళీ ప్రస్తావించుకోవలసి వచ్చింది. ఈయన ఒక సాహిత్య సంస్థ! కథలు-గాథలు* (పద్యాలు), ఏకావళి-బిందుగారబ్బాయ్. (శరచ్చంద్రుని అనుకృతి) అనే గ్రంథాలనూ; ప్రాచీన ఖగోళముపైన, సాహిత్యముపైనా, విద్యుల్లోకముపైనా

♦ సన్నిధానమువారూ, అంబశిపూడి వెంకటరత్నం కవీ, మొదలైనవారీయన ప్రభావను కలవారు.

* వేలూరి చంద్రశేఖరం (కాంచనమాలా నాటకకర్త), వేలూరి సహజానందం, సదానందం, మొదలైనవారు రచయితలుగా కన్పిస్తున్నారు.

ఈయన రచనలలోని సౌందర్యమును, విశిష్టతనుగూర్చి చిరుమామిళ్ళ శివరామకృష్ణప్రసాదుగారు భారతి 1950 ఫిబ్రవరి సంచికలో వ్రాసిన వ్యాసమును చూడండి. అందులోవే యీక్రింది వాక్యాలు:

“జ్ఞానిగా, గొప్ప స్వభాషాభిమానిగా, శాంతిదూతగా, నిరాడంబర - నిష్కల్మష హృదయులుగా శ్రీ శాస్త్రిగారు నాకు వారి గ్రంథములయందు దర్శన మొసంగిరి . . . శ్రీ శాస్త్రిగారి రచనములందు గణనీయమగు లక్షణములలో సుకుమారమును, సుమనోజ్ఞమును, సులభమును ఐనశైలియు, హృదయము నాకట్టు విషయ నిర్ణయము ప్రధానములై యున్నవి. అందులకే వీరొక ప్రత్యేకతను నవీనాంధ్ర వాఙ్మయమున గడించియున్నారు.”

భారతి రజతోత్సవ సందర్భాన ఈయన అధ్యక్ష స్థానమును అలంకరించి గౌరవమును పొందినాడు.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

వ్యాసాలనూ, ప్రచురించినాడు. మంచి సంస్కారి అని యీయన రచనవల్ల తెలుసుకోగల్గుతాము. ఆంధ్రులకు శరశ్చంద్రునీ రవీంద్రునీ అందించిన ఆద్యులలో ఈయన గణనీయుడు. ఈయన కవిత్వము సులభబోధకమై మానవుల్ని సంస్కరించే ఉపదేశాల్ని అనేకాల్ని అందిస్తూ ఉంటుంది. ఈయన రచించిన గ్రంథజాలము అగ్నిహోత్రునిపాలబడి పోవడము ఆంధ్రుల దురదృష్టమే అనవలె. గురువులు గర్వింపదగిన యోగ్యతగల శిష్యుడీయన.

గడియారము వేంకటశేష శాస్త్రి:

ఈయన రాయలసీమ అందించిన రత్నములలో పేర్కొనదగినవాడు. రాజశేఖర శతావధానిగారితో కలిసి (1912) శతావధానముల జరిపిన అవధాని. కవిత్వము చెప్పడము చిన్ననాటనే యీయన కభ్యాసమై పోయినది. కాని ఇటీవలనే అంటే 'శివభారత' మనే గ్రంథ ప్రకటనతోనే (1943) యీయన పేరాంధ్ర దేశమంతటా మారుమ్రోగిపోయింది. 'శివభారత' మనే రాణా ప్రతాపసింహ చరిత్రవలెనే యీశివభారతము• ఈకాలపు కృతులలో మండనాయమానమైనది. ఈకవి చూడడానికి చాల అమాయకుడుగా కన్పిస్తాడు. లోపల సరస్వతి ఇల్లు కట్టుకూర్చున్నది! ఈయనకున్న పాండితీ,

---

•నవ్యసాహిత్య పరిషత్తు ముక్త్యాలలో చేసిన సమ్మానసందర్భాన పెద్దలు పలువు రుపన్యసించినారు. విశ్వనాథవారు ఈయనను 'పాకకవి' అన్నారు. ప్రభాకరశాస్త్రిగారి యీ వచనాలు చూడండి— "శ్రీ శేషశాస్త్రిగారి రచనము చిడిమిపుచ్చుకొన్న శ్రీనాథుని రచనపు జిగిబిగి. ఆంధ్ర వాఙ్మయమున వీరికవనము అపూర్వ గౌరవము గడించుకొన్నది. వీరి కవిత్వ మహత్వమునకు కైమోడ్పులు."

ఉపోద్ఘాతములోని ఈవాక్యాలను గ్రహించండి: ఎట్లును ఆధునికాంధ్ర సాహిత్యమందు నాకుగల యల్పానుభవములో మహాకావ్యమను పేరున కింత తగిన గ్రంథమును నే జూడలేదు... ... ఇందు పాత్రముఖాదు మాటలన్నియు అచ్చుకట్టుగా ఆలోచించినవే తప్ప అకారణ పుటధిక ప్రసంగములుగావు. అక్కఱలేని అర్థముకాని చక్కందాలు లేవు ——తుదమొదలు నడకయంతయు తెలుగుపలుకు బళ్లతోనే సాగించినారు—— కవిగారు (పాత్రమునంగాగ ప్రకృతిలో పుటలు విప్పి పదములను గాక భావముల్ పట్టి, తరించినారు.

రాళ్లపల్లి అనంతకృష్ణశర్మ.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

రసవ ద్వాక్యాలు ఈయనగ్రంథములో అంతటా కన్పిస్తూ ఉంటాయి. శుష్కమైన చరిత్రను కావ్యబద్ధముచేసి రసపోషణ మొనర్చుట విశేషమే గదా. శేషశాస్త్రిగారు (జననము 1897) ప్రొద్దుటూరులో మునిసిపల్ హైస్కూలు పండితుడుగా 1932 నుంచి జీవయాత్ర గడుపుతున్న వ్యక్తి. ఈయన కవితాప్రతిభకు పండితులు, రసికులు, పరిషత్తులు నీరాజనాలుపట్టి బిరుదుల నిచ్చినారు. (కవివతంస, కవిసింహ, శతావధాని, అవధానిపంచానన మొదలైనవి) హిందూపురములో కృష్ణదేవరాయపరిషత్తువారిచ్చిన (1944 మే 28 తేదీన) కవిగండపెండేరము గొన్న గండరగండడు శేషశాస్త్రిగారు. మద్రాసు ప్రభుత్వము, తెలుగు భాషా సమితిద్వారా యీకవి వ్రాసిన శివ భారతమునకు బహుమానమిచ్చి గౌరవించింది. అటుతర్వాత రేడియో ద్వారా యీయన అనేక ప్రసంగాలు చేసి చక్కని వ్యాప్తిలోకి వచ్చినాడు.



గడియారం వేంకట శేషశాస్త్రి.

కవిత్వం చెప్పడములోనే కాకుండా విషయ విమర్శలోను ఈయనగొప్ప ప్రతిభ కలవాడు నెల్లూరు సభలో ఈయన తిక్కనను గురించిచేసిన ఉపన్యాసమే యిందుకు తార్కాణము. గడియారంవారి గ్రంథము సాహితీ లోకంలో కల్గించిన చైతన్యం ఇంతింతని చెప్పలేము. హైందవ ధర్మాభి

ఈయన చాలకాలము దారిద్ర్యముతో కష్టాల ననుభవించినాడు. సంస్కృతాంధ్రాలలో మంచి పాండిత్యమును సంపాదించినాడు — రూపావతారం శేషశాస్త్రిలవారి శిష్యుడై ఇంతకు పూర్వం దుర్భాకవారితోపాటు 'శరన్నవరాత్రప ద్యావళి' 'వీరమతి'— అనేకావ్యము— సీతాపహరణము — కీచకవధలనే నాటికలను రచించినాడు. మురారి మల్లికామారుత అనర్ఘరాఘవానువాదములు, 'వాల్మీకి' అనే ఖండకావ్య రచనమూ ఈయన తొలినాటివి. హరికథలువ్రాసికూడా కీర్తినార్జించినాడు. కాని "శివభారత మే" ఈయనను రచ్చకీడ్చిన రసవత్ప్రబంధమైనది.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

నివేశం దేశంలో ప్రబలిపోతూవున్న దినాలలో* వీరుల చరితలను గ్రహించి ప్రబంధీకరించడం ప్రశంసనీయము. ఈ గౌరవము ఏక గ్రామ (ప్రొద్దుటూరు) వాసులకే జరగడము గమనించదగింది. దుర్భాకవారూ గడియారంవారూ ఇద్దరూ సూర్యచంద్రులవంటి వారు♦; ఏకోదరులవంటివారు. ఇద్దరూ కలసి శతావధానములు చేసినవారు గాన వీరిద్దరూ చెరి యొక వీరరస ప్రబంధాన్ని రచించి తమ చిత్తములు, హృదయములు ఎలా బింబ ప్రతిబింబ భావములు కలిగి ఉన్నవో ఋజువుచేసిన వారైనారు. చరిత్ర చాల శుష్క మైనది. దానికి కావ్యత్వమును పొందించడము ఈ మహాకవులు ఇద్దరూ సాధించిన విశేషము!

గడియారమువారి శివభారతము చదువుతూ ఉంటే పాఠకు లనేకస్థలాలలో పులకితగాత్రులై తీరుతారు. ఈయన కవితాశైలి ఒక తేనెవాక! * ధర్మప్రబోధము చేస్తున్న సందర్భాలలో కవిగారి చిత్తశుద్ధి, ధార్మిక చింతనములు ముఖ్యముగా భాసిస్తూ ఉంటై నన్నయలోని నైష్ఠిక తాత్పర్యాన్ని శాంతస్థితిని తిక్కనలోని గాంభీ

---

*ఈ కాలానికి రాష్ట్రీయ స్వయంసేవక సంఘం వేళ్లు పాతుకుపోతున్నవి నలుముఖాలా.

♦"వీరిద్వరూ ఒకయూరనేవర్తిల్లి, యొకపేరనే కవితలురచిస్తూ శతావధానములు చేస్తూ కొంతకాలమైక్యముతో వర్తిల్లినారట! కావున ఈ రెండు గ్రంథములూ 'ఒకకొమ్మనే పూచిన రెండు పూవులు' అనదగినవి. కవితారచనలో ఈయిద్వరును కలసిన ఒక్కటైన సవ్యసాచి.—వీరిద్వరూ వేర్వేరుగా ఉన్నా సవ్యసాచులే అవడమును, వేర్వేరుగా రచించిన ఈ రెండు గ్రంథములూ సమర్థిస్తున్నవి." వేటూరి ప్రభాకర శాస్త్రి.

* ఈ క్రింది పశంసా పద్యమును చూడండి.

పలుకులు కండ చక్కెరలు, భవ్యములీరచనావిధాన రీ
తులు, రసపోషణం బమృతతుల్యము, పోకడలెల్లఁ గ్రొత్తలై
తలఁపులదన్ను, భావము సుచందిరము, నింతటిగోస్తనీ ఫలం
బులఁ దలపించుకైత వలపుల్ మెఱుపుల్ దలపంగవచ్చునే.

— వాయపేయాజుల

(3)

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

ర్యాన్నీ, తెనుగుదనాన్నీ ఈకవి పుణికి పుచ్చుకున్నాడా అనిపిస్తుంది.† శివాజీకి రామదాసు చేసిన ధర్మోపదేశము ♦ తానాజీ నిర్యాణమునకు శివాజీ పొందిన దుఃఖము మొదలైన ఘట్టాలు మరువరానివి ఈ శివభారతములో ఎన్నో ఉన్నవి*. విమర్శకుల నేకులు శివభారతముపైన తమ మెప్పులను కురిపించినారు. భాషలో – ఛందస్సులో – అలంకారములో – ఈ కవి పూర్వకవుల ధోరణినే చరించినాడు. అక్కడక్కడ స్వతంత్ర ప్రయోగములను చేసి భాషలో – ఉక్తిలో చమత్కారములను ప్రకటింపకపోలేడు. అన్నిటికన్నా ఈయన కవితలో ఉన్న శైలీసారళ్యమే అత్యంతాకర్షవంతమైనది; పలుకుబళ్ల

---

†......Siva Bharatam a work which is next to the Mahabharata of Tikkana of seven centuries ago stands in Volume, poetic excellence and scope as the greatest living monument of the present age and of the ages that have preceded it.........

-- ' Indian Literatures of Today. '

♦ రెండు పద్యాల నుల్లేఖిస్తాను :

వేడిమినూపరా, దొరుల వేడినచో బలహీనవృత్తి, బొం
కాడుటకాని కార్యము, యథార్థతి లోకవిరోధి; మేలునకా
గీడునఁబోలెఁగీడు బరికించు జగంబున – నెల్లవారు 'మా
వాఁడ'న – రాజనీతినడుపఁగా దరమే యొకపాటి వానికిన్ !

సృష్టి – పరస్పరాశ్రియపరీతమయయ్యు, స్వతస్స్వతంత్రితా
పుష్టము : భిన్నమార్గములఁబోకడ – నైజము న్యాయ్యమయ్యు
తత్క్లిష్టము తన్నికృష్ట మడఁగించెడి : ధర్మపదార్థ మిట్లు సం
సృష్టము సంకరం బగుటఁజేసి సమన్వయశక్తి కావలెన్.

* నాకై – లోకము మేలుకై కదఁగి తానా ! త్యాగివై యోగివై
నా కర్తవ్యము తీర్చి జయముగా నాకిచ్చి, యున్నట్టులే
నాకశ్రీ గయికొంటి, తీతప మఖండత్యాగ మేమందు ! నేఁ
గాకన్నా ! ననుఁబాసియొంటి విడిపోఁగా నీకుఁ గాలాడెనే !

ప్రతిభటుండయి మీఁదఁబడుచు బాజీఘోర భటుఁడు నాపైఁ గత్తిఁ బఱపునాఁడు,
కపట పండితుఁడైన యఫజులు ఖానుతో ద్వంద్వ యుద్ధక్రీడఁ దగులునాఁడు,

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

లోని తెలుగుతనమే ఆంధ్రుల మోదాన్ని చూరగొంటున్నది♦; సివ మెక్కించినా, శివంకరముగా పర్యవసించడము* కారణముగా కావ్య గౌరవము స్థిరముగా నిలిచిపోయింది. మొత్తముమీద నవ్యాంధ్ర సాహిత్యానికి మండనాయమానమైన కావ్య నిర్మాణము చేసిన♦ శేషశాస్త్రిగారు ఆంధ్రులకు వంద్యులు.

దండయాత్రల సయిస్తాఖాను మేడపై నడురేయిఁబడి పోరునడుపునాఁడు,
వపురంగజేబు నన్నరికట్టు చెఱనుండి యనువుమైఁ దప్పించుకొని వెడునాఁడు,
అడ్డుపడి, పోరుసలిపి, తోడై తెగించి
నన్నుఁ గాపాడుకొను ధీరు నిన్ను నేఁడు
కుఱుచగడమునకై బలిగొంటి, సకట!
గడము! తానాజి! బొగ్గుకై కల్పతరువు!

శివపతి యెపుడు? తానజీస్నిగ్ధహృదయ
బలముఁద్రావి, పెన్పొందిన భద్రమూర్తి
నిజము; తానజీ! యీనాఁడు నీవులేని
శివపతి యెవండో! యెంతలోఁ బవలు-రేయి!

హృదయమునుజీల్చి యందులోఁ బొదిగియున్న
నన్ను బహిరంగపఱచి ధన్యతను గొంటి
వన్న! తానజీ! నేఁటికా నిన్ను దాఁచి
లేఁతవడితి! నీభాగ్యంబు లేదునాకు!

♦ చూ. భారతి 1943 అక్టోబరు సంచికలో విశ్వనాథవారి వ్యాసము. భారతి 1947 మార్చి సంచికలో మధునాపంతుల సత్యనారాయణశాస్త్రిగారి వ్యాసము. త్రిలింగ 3-12-1945.

* ఇట్టి కావ్యములే ప్రపంచమునకు 'శివ' మును ప్రసాదించేవి. 'సివ' మెత్తించే గ్రంథములు ప్రపంచ సారస్వతములో బయలుదేరినవి. బయలుదేరుతున్నవి. అవి సూత్రము తెగిన గాలిపటములు. —చిలుకూరి నారాయణరావు.

♦ ఈ సందర్భములో చెరుకుపల్లి సుందరరామయ్యగారి కవిగారికి చేసిన సహాయ్యమును స్పృశించి తీరవలె. కవిగారి వాక్యాలే చూడండి :

పనిగొని పొత్తములో చదివిపాయని యోర్మిఁ జరిత్రమెల్లఁ జ
క్కన వడఁబోసి యిచ్చుటయె గా దపుడప్పుడు యోగ్యమైన సూ
చనలిడి బాగునోగు నలసత్వమువో ననుఁబ్రోత్సహించి. యీ
పని తనదైనయట్లు శివభారతసృష్టిని సాకెఁ దోడ్పడెకా.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

గాడేపల్లి వీరరాఘవశాస్త్రి :

ఈయన గద్వాలసంస్థానా స్థానములోని విద్వత్కవి. కర్నూలు జిల్లాలోని ఎఱ్ఱగొండపాలెములో 1891 లో జన్మించి 1945 లో కీర్తిశేషుడైనాడు. ఈయన జన్మతః ప్రతిభావంతుడు. ఏకసంథాగ్రాహి. హాస్య చతురుడు. ధైర్య సాహసముగల స్వతంత్రుడు. శ్రౌతమును తండ్రికడ వల్లించినాడు. రాళ్ళభండి నృసింహశాస్త్రి గారికడ వేదమును, మేడవరము సుబ్రహ్మణ్యశాస్త్రి, భారతుల నృసింహశాస్త్రిగారల సమక్షాన సాహిత్యమునూ గ్రహించిన విద్వాంసుడీయన. సంస్కృతాంధ్రాలలో అద్భుతకవిత్వం చెప్పగలవాడు. పితృవియోగానంతరం దారిద్ర్యాన్ని *ఎదుర్కనే నిమిత్తము అష్టావధానాలు, శతావధానాలూ ♦ చేస్తూ, యావదాంధ్ర దేశమూ సంచారముచేసి ధనముతోబాటు కీర్తినీ ఆర్జించినాడు. ఆశుప్రబంధాలు కాక, "త్రిపురాంతక స్థలమాహాత్మ్యము - శ్రీ సత్యవరలక్ష్మీ ధ్రువచరిత్రము"-అనే వాక్యాలను రచించినాడు. మద్దులపల్లివారు 'చమత్కార కవిత్వము' నేపేర ఈయన సారస్వత జీవిత విశేషాలను, అవధానాది సందర్భాలలో ఈయన చెప్పిన పద్యాలను చేర్చి ప్రచురించడము మెచ్చదగినది. కర్నూలుజిల్లా బోర్డులోను, గద్వాలలోను హైస్కూలు పండితుడుగా పనిచేసి ఈయన అనేక యువకులలో సాహిత్యబీజాలను నాటినాడు. ఈయన

---

* దారిద్ర్య దేవతా స్తవాన్ని చేసినాడు చూడండి, ఎంత చమత్కారముగా ఉన్నదో !

> హే దారిద్ర్య ! నమస్తుభ్యం సిద్ధోహం త్వత్ప్రసాదతః
> పశ్యామ్యహం జగత్సర్వం, నమాం పశ్యతి కశ్చన.

♦ ఈయన ఆశువుగా అనేక మాలికలను చెప్పి, గ్రుక్కతిప్పలేని దీర్ఘసమాసాలతోను, మనోహరమైన లలితమైన వాగ్గుంభనములోను సభాస్తారులను ముగ్ధులనుచేసిన సందర్భాలెన్నో ఉన్నవి.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

చాటువులలో కన్పించే ప్రతిభా, పాండితీ * అవధానాలద్వారా వ్యర్థమైపోకుండా మహాకావ్య నిర్మాణములో వినియోగింపబడి ఉన్నట్లైతే బాగుండేది. ఈయన ప్రభావముమాత్ర మనేక శిష్యుల పైనపడి సారస్వతక్షేత్రాన్ని ఫలవంతం చేయడం గమనింపదగింది.

సురవరము ప్రతాపరెడ్డి :

హైదరాబాదు ప్రాంతములో సురవరము ప్రతాపరెడ్డిగారి ప్రభావము గమనింపదగినది. (జననము 1896) సాహిత్య గోష్ఠులను జరుపుతూ, పండితులను చేరదీస్తూ, తాను స్వయముగా గ్రంథ రచనము చేస్తూ, (గోలకొండ పత్రికా సంపాదకుడు కాబట్టి) అనేక కవి పండితుల పద్యాలనూ వ్యాసాలను ప్రకటిస్తూ, కొంత సాహిత్య చైతన్యాన్ని కల్గించిన వాడైనాడు. బి. ఏ., బి. యల్. అయినా ఎనిమిదేండ్లు మాత్రం న్యాయవాద వృత్తిచేసి, తతిమ్మా జీవితాన్ని మాతృభాషా సేవకు అంకితము చేసిన, చేస్తున్న వ్యక్తి. ఈయన బహుభాషా పరిచయము కలవాడు. చరిత్ర అంటే ఈయన కభిమానము ఎక్కువ; పరిశోధనాబుద్ధి కలవాడు; "రామాయణ విశేషములు - ఆంధ్రుల సాంఘిక చరిత్ర" అన్న గ్రంథాలు.

ఈయన చారిత్రక దృష్టిని వ్యక్తముచేసే టటువంటివి. అనేక కథలను, పద్యాలను, పాటలను వ్రాసి కవి అనిపించుకొన్నాడు. వ్యాసాలద్వారా అజ్ఞాతకవుల ననేకుల్ని వెలికి తీసుకొనివచ్చి ఎంతో

ఈయన సమాసఘటనాశక్తి చూడండి :

* సులభంబైన సమాసమాయెనట ! రక్షోయత్న గీర్వాణదో:
కలితానంత నిరుద్ధ మందరనగోత్కర్షాతి హర్షాయితో
జ్జ్వల దుచ్చండపయః పయోధి ధవదదివ్య ద్వీపికాజాతమం
జుల పీయూషమునైనఁ దేఁగల కవీశుణ్ణా నన్ను గుర్తింపరో.

ఈయన చెప్పిన చాటువులలో అనేకము చక్కని ఖండకావ్యాలుగా నిలువ దగినవి. ఉన్నవి.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

సేవ చేసినాడు. 'ఉచ్ఛల విషాదమ'నే నాటకాన్ని ప్రచురించి నాటక కవి అనిపించుకొన్నాడు. హిందువుల పండుగలు - హైందవ ధర్మవీరులనే - గ్రంథాలద్వారా తనకున్న హిందూద్ధరణ దృష్టిని వ్యక్తము చేసినాడు. 'ప్రతాపరెడ్డి కథల'లో తెలంగాణా తెలుగులోని మాండలికాల్ని చూపించి భాషాసేవ చేసి విశిష్టతను గడించినాడు. 'ప్రాథమిక స్వత్వములు' - 'గ్రంథాలయములు' అనే యీయన గ్రంథాలు రాజకీయోద్యమములోను గ్రంథాలయోద్యమములోను ఈయనకు గల అనుభవాన్ని తెలియపరిచేవిగా ఉన్నవి. గోలకొండ పత్రికా సంపాదకుడుగా ఇరవైమూడు సంవత్సరాలు ఏకదీక్షతో ఉండి అత్యంతాభినివేశముతో హైదరాబాదు రాజకీయ, సాంస్కృతిక జీవితాభ్యున్నతికి విశేషముగా పాటుబడిన వ్యక్తి యీయన. * స్వభావముచేత మితభాషి కావడమువలనా, విమర్శలలో వ్యక్తిదూషణ లుండడమువలనా, పుల్లవిరుపుగా ప్రసంగించే ధోరణివలనా యీయన సంఘములో సఖ్యాన్ని సాధించలేక పోయినాడు. వ్యక్తిని గూర్చిన ఆంతర విషయాలను వదలిచేసిన కృషినిమాత్రము గ్రహిస్తే యీయన ప్రశంసనీయుడే. హైదరాబాదులో తెలుగువాళ్ళకు ఒక ప్రతిపత్తిని (Status) చేకూర్చిపెట్టినవారిలో ఈయన గణనీయమైన కృషి చేసిన ధీమంతుడు. ప్రజాహితజీవి.

*"బహుభాషాకోవిదుడు...ఆంధ్రమహాసభకు మొట్టమొదటి అధ్యక్షుడు ఇతడే. కొన్నియేండ్లు ఆంధ్రమహాసభకును,...రెడ్డి విద్యార్థి వసతి గృహమునకు కార్యదర్శిగానుండి పనిచేసినాడు. . . కవిత్వము, కథారచన, వ్యాసరచన, సాహిత్య విమర్శ, చరిత్ర పరిశోధన, విజ్ఞానము మొదలైన వివిధ వాఙ్మయ వీథులలో ఈయన కలము స్వైరవిహారము జేసినది . . . పొడిమాటలు కట్టెవిరుపుగా ధ్వనించినను . . . అదొక చిత్రంగా శ్రోతలను వశంవదుల గావించుకొనును."

— 'ప్రత్యూష'లో సాధన సమితివారు.

• ముల్కీ - ఆంధ్రులంటే ఈయన కపరిమితాభిమానం. కొత్వాల్ వెంకటరామారెడ్డి జీవితచరిత్ర వ్రాసినాడు. ప్రసిద్ధ ప్రాచీనాంధ్ర కవులలో కొందరిని హైదరాబాదు ప్రాంతమువారని సిద్ధాంతీకరించడములో చాల పరిశ్రమ చేసినాడు. ఇటీవలనే 'ఆంధ్రుల సాంఘికచరిత్ర' ప్రచురించినాడు.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

హైదరాబాదులో సాహిత్య చైతన్యము కలిగించినవారిలో అ. దత్తాత్రేయశర్మ, సన్నిధానం వారు, మొదలైనవారున్నారు.

చివుకుల అప్పయ్యశాస్త్రిగారు (కవిగా, పండితుడుగా ఈయన ప్రశస్తినిగూర్చి ప్రథమభాగములోనే వ్రాసుకొనే ఉన్నాము.) దివ్యవాణి విజయ సంచికలను ప్రచురించి తద్వారా తెలంగాణానికీ సర్కారు జిల్లాలకూ మధ్య వంతెన కట్టినవాడు.



చివుకుల అప్పయ్యశాస్త్రి

కొల్లాపురములో ఉండి స్నేహలతాకవితా సంఘాన్ని స్థాపించి కృషిచేస్తూ ఉన్న సాహిత్య పోషకుడు వాయపేయాజుల రామసుబ్బారాయుడుగారు. ఆసంఘం తరఫున అనేక గ్రంథాలను ప్రచురించి అనేక కవులకు, కవయిత్రులకూ* మంచి చేయూత నిచ్చిన పండితుడీయన. స్వయముగా తాను కవి; అన్నిటికన్నా మించి సహృదయుడు.



వాయపేయాజుల రామసుబ్బారాయుడు

* చేబ్రోలు సరస్వతీదేవి, సరిపెల్ల విశ్వనాధశాస్త్రిగారలు మొదలైనవారీ సంఘ సభ్యులు.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

పళ్లె పూర్ణప్రజ్ఞాచార్యులు:

ఈయన గుంటూరు జిల్లాలో పేరుపొందిన విద్వత్కవి. నెల్లూరు జిల్లాలోని సంగము గ్రామములో 1897 లో ప్రసిద్ధమాధ్వ బ్రాహ్మణ కుటుంబములో జన్మించినాడు. గుంటూరు, చల్లపల్లి, కొండముదురు, పిఠాపురము, తెనాలి మొదలైన తావులలో విద్యాభ్యాసము చేసి, సంస్కృతాంధ్రాలలో కూలంకష పాండిత్యాన్ని గడించినాడు*. గుంటూరు టవును హైస్కూల్‌లోను (1918 - 1939) ఆతరువాత హిందూ కాలేజీలోను సంస్కృత పండితుడుగా పనిచేస్తూ అనేక యువకులకు కవితాభిక్ష పెట్టుతున్నాడు. ఈయన సంస్కృతాంధ్రాలలో రెంటిలోను నిర్దుష్టమైన కవిత్వం చెప్పగల సమర్థుడు ఆశుప్రబంధాలను, అవధానాలను చేసిన ప్రజ్ఞావంతుడు♦. బహుకావ్య నిర్మాత. శ్రీరామ కల్యాణము (ప్రబంధము) కైకేయీ సౌశీల్యము (లఘుకావ్యము) ఉషాహరణము-అన్న స్వతంత్ర కావ్యాలను, ఆంధ్ర కాదంబరి- ద్విపద మేఘదూతము - ప్రతిజ్ఞా యౌగంధరాయణము- అనే అనువాదగ్రంథాలను, శ్రీపురుషోత్తమవైభవము మొదలుగాగల

---

*ఈయన గురువుల నుతించిన యీపద్యమునుబట్టి ఎంతటిఉద్దండులో యీయన యాచార్యులు తెలుస్తుంది:-

నాటకాలంకార పాటవం బొసగిన ఘనుడు కాశీకృష్ణ కవివరుండు
ప్రకరణ పాండితీ ప్రాభవంబొసగిన గురుడు రామబ్రహ్మకోవిదుండు
కౌముది సాంగంబుగా వాకుజెప్పిన నయభాషి పేరి పేరయమనీషి
అటుపైన దానివ్యాఖ్యలు పఠింపించిన నోరి సుబ్రహ్మణ్య సూరివరుడు
వేదులాన్వయవారాశి విధుడుబుధుడు సూర్యనారాయణ ప్రభాశోభితుండు
లోనుగాగల విద్వదీశానులైన యస్మదాచార్యవర్యుల నభినుతింతు.

కృష్ణాచార్యులగారికి ఈయన శిష్యుడే కాక అల్లుడుకూడ. 'కాదంబరిని' ఆంధ్ర పద్య ప్రబంధముగా అనువదించి మామగారికి అంకితం చేసినాడు.

♦ తెనాలి, పిఠాపురము, చిత్రాడ, గుంటూరు, సంగములలో అవధానాలు చేసి సత్కారాల్ని అనేకము పొందినాడు.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

గురుచరిత్రములను (పద్యప్రబంధములు) అనేకము* రచించి ఈయన అపార సాహిత్యసేవ చేస్తున్నమనీషి. భారతానికి ఉద్యోగపర్వము దాకా టిప్పణి వ్రాసిన వ్యాఖ్యాత. గాంధీగారి నిర్యాణానికి తనలో కలిగిన హృదయా వేదనను 'ఆత్మ సమర్పణమ'నే లఘు కావ్యముద్వారా వెలిబుచ్చిన దేశభక్తుడీయన. ఈయన దగ్గర తర్కము - వ్యాకరణము - న్యాయము - సాహిత్యములను చదివిన శిష్యులెందరో ఉన్నారు. వారిలో ప్రసిద్ధ కవులు, వర్ధమాన కవులు, పండితులు చాలమంది ఉండడము విశేషము †. గుంటూరు వైశ్య గురుకులాశ్రమానికి కొంతకాలము గౌరవ కులపతిగా ఉండి తదభ్యుదయానికి పాటుపడినాడు; అసలీయన ఇల్లే ఒక సంస్థ. అక్కడ విద్యాబోధ - కావ్యరచనములనేవి

---

*శ్రీ పూర్ణబోధ విజయము, శ్రీ జయతీర్థ విజయము, శ్రీ వ్యాసరాజ విజయము, శ్రీవాదిరాజ విజయము, శ్రీరాఘవేంద్ర విజయము, శ్రీరుక్మిణీశ విజయము. అనే ఆంధ్ర ప్రబంధాలు, కొన్ని సంస్కృత స్తోత్రాలు రచించినాడు.

† కోమాండూరి కృష్ణమాచార్యులు, తెల్లావఝ్ఝలవారు, క్రొత్త జగ్గయ్యచౌదరి, తడికమళ్ల కోటీశ్వరగుప్త, క్రొత్తి సచ్చిదానందమూర్తి, కాలువ రాఘవయ్య, పశర్లపాటి వాసుదేవ శాస్త్రి, వెల్లంకి వెంకయ్య శాస్త్రి, మానూరి వెంకటరమణయ్య, ధనుర్ధరం గారలు మొదలైన వారు కొందరు. వీరిలో జగ్గయ్యచౌదరి 'పచ్చన్న' అనే తనచిన్న కావ్యాన్ని,- కోటీశ్వర గుప్త 'పద్యమంజరి' నీ గురువుకు అంకితము చేసినారు. కాలువ రాఘవయ్య అనే శిష్యుడు వసుచరిత్రను నాటకముగా వ్రాసి ఈయనకు అంకితము చేసినాడు. కోమాండూరివారు తన పూర్ణచరిత్రావతారికలో—

'స్వాదు కాదంబరీ రసాస్వాదవమున
బూర్ణమగు ప్రజ్ఞవాయని బుధవరులకు
శాబ్దికులఁ గావ్యవేత్తల సరసకవుల
లాక్షణికులను దలఁతు సలక్షణముగ'

అని యీయన నుద్దేశించి వ్రాసినాడు.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

నిరంతరమూ జరుగుతూ ఉండవలసినదే. ఇటీవల 'పూర్ణప్రజ్ఞ గ్రంథమాల'ను స్థాపించి అందులో తన గ్రంథాల నన్నిటినీ క్రమముగా ప్రచురిస్తూ ఉన్నాడు; అయితే శతలక్షణి - కావ్యాలోకము - అనే వ్యాకరణాలంకార గ్రంథాలు వ్రాసిన పండితు డీయన. ఈయన ఉపన్యసిస్తూ ఉంటే అనేక విశేషాలు, పద్యాలు, శ్లోకాలు, దొర్లుతూ వెనక వేంకటశాస్త్రిగారి ధోరణిని జ్ఞాపకముచేస్తూ ఉంటవి. మనిషి ఎంతటి పండితుడో అంత వినయమూ, శిష్యవాత్సల్యమూ కలవాడు. స్నేహపాత్రుడు. ఈయన అనేక సమ్మానాలను ప్రశంసలను అందినాడు. * ఆంధ్ర సారస్వత పరిషత్తు వారీయనకు 'కవిశేఖర' బిరుదాన్నిచ్చి గౌరవించినారు. ఈయన గుంటూరు జిల్లాకే ప్రతిష్ఠ తెచ్చిన కొద్దిమంది విద్వత్కవులలో ఒకడై ప్రశంసనీయమైన భాషాసేవచేస్తున్న వ్యక్తి. ప్రాచీనుడులా కన్పించినా నవ్యతను హృదయములో మన్నించగల రసజ్ఞుడు.



పళ్ళె పూర్ణప్రజ్ఞాచార్యులు

* కొప్పరపుకవులు, చెళ్ళపిళ్ళవారు, కాశీకృష్ణాచార్యులు మొదలైనవారు, పత్రికలు, అనేకవిధాల ఈయన కవితాశక్తిని గురించీ, పాండితీగరిమను గురించీ ప్రశంసించి ఉన్నారు. వీరి "క్రైకేయీ సౌశీల్యము"లో నవ్యత ఉన్నట్లు, పిల్లలమర్రివారి పీఠిక, నిరూపిస్తున్నది, చూడండి. వీరి 'ఆత్మ సమర్పణము' కూడ చక్కని ఖండ కావ్యము.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

గరికపాటి మల్లావధాని

ఈయన పశ్చిమ గోదావరీ జిల్లాకు చెందిన పండిత కవులలో పేరు వడసినవాడు, 18-9-1899 తేదీని కొవ్వూరులో తెలుగునాటి వైదిక కుటుంబములో జన్మించినాడు * సంస్కృతాంధ్రములలో నిర్దుష్టమైన, సాధికారమైన పాండిత్యము కలవాడు. † కొవ్వూరు ఆంధ్ర గీర్వాణ విద్యాపీఠములో చదువుకొనే దినాలలో వేలూరి శివరామశాస్త్రిగారు చేసిన అష్టావధాన మీయనను ఆకర్షించి తత్ప్రజ్ఞా సాధనపై ఈయన దృష్టిని మరలించింది. తర్వాత కాలములో ఈయన చేత అవధానాలు చేయించింది. ‡ 1921 అసహాయోద్యమములో చేరి, చదువు మానివేసి గ్రామ గ్రామాల జాతీయ గీతాలను పాడుతూ ఉపన్యాసాలనిస్తూ, కాంగ్రెసు ప్రచారము చేసిన దేశభక్తుడీయన; 1930 ఉప్పు సత్యాగ్ర



గరికపాటి మల్లావధాని

* ఈయన తండ్రి కావ్యప్రజ్ఞకలిగి సంస్కృతాంధ్రములలో సాహిత్య జ్ఞానము కల్గి, వదాన్యులని పేరుపొందిన సీతారామయ్యగారు చోడవరము గుండేపల్లి యస్టేటులో సముద్దారుగా పనిచేసినారు.

† ప్రఖ్య సీతారామశాస్త్రి, పురిఘళ్ల సుబ్రహ్మణ్యశాస్త్రి, తాతా సుబ్బారాయశాస్త్రి, జి. వరదాచార్యులుగారలు గురువులుగా ఈయన సంస్కృతభాషా పాండిత్యము సంపాదించినాడు; కల్లూరి వెంకట్రామశాస్త్రిగారు, వఝుల పండితులు గురువులుగా ఆంధ్రభాషా పాండితి నార్జించినాడు.

‡ తెల్కచర్ల జమీందారుగారి వినోదార్థము కవితాగోష్ఠులను - అష్టావధానములనూ జరిపి ఎనిమిది ఎకరముల భూవసతిని సమ్మానముగా పొందినాడు.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

హైదరాబాద్యమములో * పాల్గొని శ్రీకృష్ణ జన్మస్థానాన్ని దర్శించినాడు. అక్కడున్నప్పుడే "భారతాంబికా శతకా"న్ని రచించినాడు. తరువాత "అమరు" కావ్యాన్ని ఆంధ్రీకరించినాడు. ఈయన రచించిన జాతీయగీతాలకు‡ దేశములో ఆరోజులలో మంచి ప్రచారం ఉండేది. ఏలూరు జాతీయ విద్యాలయములో (1923-30) చేరి యీయనకు దేశభక్తినీ, జాతీయ దృక్పథాన్నీ అనేక విద్యార్థులలో కల్గించినాడు. అటుపిమ్మట ఏలూరు మునిసిపల్ హైస్కూల్ పండితుడుగా దాదాపు పదేండ్లు (1938-47) పనిచేసినాడు. అక్కడ కళాశాల పెట్టిన తర్వాత అందులో చేరి ఇపుడా కలార్థులకు కవితాభిక్ష పెట్టుతూ కాలక్షేపం చేస్తున్నాడు*. ఏలూరులో సాహిత్య చైతన్యాన్ని కల్గిస్తూన్న కొద్దిమందిలో • ఈయన గణనీయుడు. సన్నగా, పొడుగ్గా ఉండి కరమెత్తి పాటలనూ, పద్యాలనూ పాడుతూ ఉంటే సభ్యులు ముగ్ధులు కావలసినదే. ఈయనకున్న ప్రతిభకూ, పాండిత్యానికీ సరితూగే గ్రంథజాలము ఇంతవరకూ వెలువడకపోవడం దురదృష్టమే. కాని యీయన శిష్యులలో నవ్యకవులుండడము‡ సాహిత్యాభిలాష యువకులలో కల్గిస్తూ ఉండడము ఇక్కడ గమనించదగిన అంశము.

---

* విచారణ సందర్భాన కోర్టువారి కీయనిచ్చిన సమాధానాన్ని చూడండి.

శేడుగదయ్య! మానుడుల లేశ మసత్యము సత్యార్థమా
కాదమె దోసమయ్యెడు; నభాగ్యమిదే మనకబ్బె; నింకనాఁ
గాదననేల మీ విహిత కార్యకలాపము దీర్పఁబూనుఁడా
మీఁదట దేవుఁడేగలఁడు మిమ్మును మమ్ముఁ బరీక్ష సేయఁగన్.

‡ 1930 లో కాంగ్రెసు సంఘమే వీటిని ప్రకటించినదట.

* చెన్నాప్రగడ భానుమూర్తిగారి అధ్వర్యాన సభలో (నరసాపురములో) "కవిశేఖర" బిరుదాన్ని పొందినాడు.

• నందిరాజు చలపతిరావు, నండూరి వెంకటసుబ్బారావు, సోమంచి లింగయ్య గారలు ఇతరులు.

‡ బొడ్డు బాపిరాజు, ముడుంబ నరసింహాచార్య, కొండుచింతల సత్యనారాయణశాస్త్రిగారలు మొదలైన నవ్యులట్టివారు.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

సాధు వరదరాజం పంతులు:



దక్షిణ దేశములో తెలుగు భాషకు మంచి ప్రచారము కల్గించినమహాశయుడీయన. దక్షిణాంధ్ర అనే పత్రికను స్థాపించి (1927 లో) అహర్నిశలూ ఆంధ్రభాషా ప్రచారముకోసం పాటుపడిన, పాటుపడుతున్న వ్యక్తి ఈయన ఆంధ్రుల 'ఊసరక్షేత్రములందుండినను ఆంధ్రుడు ఆంధ్రుడే' అనీ, 'నా మాతృభాష నా ప్రాణము. అది మరచిపోయిన పాపము' అనీ పత్రికలో మొదట వ్రాసుకున్నవాడు ఎంతటి దీక్షకలవాడో వేరే తెలుపనక్కరలేదు. ప్రవాహానికి ఎదురీదడములో ఈయన పొందిన, పొందుతున్న కష్టాలు తన కృషిని మరింత తీక్ష్ణము చేస్తున్నవి. రాష్ట్రేతరాంధ్రులు తెలుగుభాషను మరచిపోకుండా ఈయన చేస్తున్నకృషి ప్రశంసనీయమైనది.*

* ఇలాగే వంగదేశములో ఖరగపురములో భండారు దండపాణిగారనే ఆయన (1927 లో) రాష్ట్రేతరాంధ్రులనే పత్రికను స్థాపించి తానే సంపాదకుడుగా ఉండి కృషిచేసినాడు. బర్మాలో 'వసంతకుసుమము' అనే సంచికా, జంషడ్పూరులో ఆంధ్రనాటక సాహిత్య పరిషత్తువారి ప్రచురణలూ ఆంధ్రభాషా సాహిత్య ప్రచారము కోసము కృషిచేస్తున్నవిగా ఉండడం మెచ్చదగిన అంశము. ఈక్రింది వాక్యాలు చూడండి:

" వంగదేశములో ఖర్గపురమున ఉన్న ఆంధ్రులు రాష్ట్రేతరాంధ్ర సంఘమొకటి ఏర్పాటుచేసి, రాష్ట్రేతరాంధ్ర సంజీవని అనే పత్రికను ప్రారంభించినారు. వీరు భారతవర్షమునకు సాగర ప్రాంతములను ఉన్న ఆంధ్రుల స్థితిగతులు తెలిసికొని, భాషావిషయమున ఎట్టి ఏర్పాటులు చేసినచో, ఎట్టి వాఙ్మయము నిర్మించి వారికిచ్చినచో, వారి ఆంధ్రమున ఏకత్వముకలిగి, వారు మాతృభూమితో సాహచర్యము కలవారగుదురో నిశ్చయించుకోదలచినారు." [ప్రతిభ సం 1. సం 1.]

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

పైవారే కాక ఇంకా పలువురు పండితులు, కవులు, అవధానులు, సాహిత్యాభిరుచిని ప్రజలలో పలుతావులలో కల్గిస్తూ వచ్చినారు. ప్రత్యక్షముగా ఉండి ప్రముఖంగా ఆయా తావులలో కృషి సల్పినటువంటి వారినే పైన ఉల్లేఖించుకొనడము జరిగినది. పరిచ్ఛన్నముగా ఉండి నవ్యులచేత కవితాసాధన చేయించిన మహామహు లెందరో ఉండి ఉంటారు. వారందరినీ నవ్యసాహిత్యానికి దోహదము చేసిన వారినిగానే ఎంచుకోవలె.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

నవ్యాంధ్ర సాహిత్య వీధులు

2

నవ్యకవిత్వము - అనువృత్తి

ఈ దశాబ్దాదికి (1940 ప్రాంతానికి) నవ్యసాహిత్యము బాగా స్థిరపడిపోయినది; ఖండకావ్యములో నవ్యులు పొందిన సిద్ధి కథానిక లోను గడించి నారీకాలానికి. గ్రంథ ప్రచురణము బాగా జరుగు తున్నది. గ్రాంథిక భాష పాఠ్యగ్రంథాలకోసము తప్ప రచయిత లెవ్వరూ ఇతరత్రా హెచ్చుగా ఉపయోగించడము లేదు. తల్లావఝ్ఝల, దేవులపల్లి, అడివి, విశ్వనాథలు మాత్రం పలుతావుల ఉపన్యాసాల నిస్తూ, యువకులను సమ్మోహితులను జేస్తూ, అనేక సభలలో సన్మానాలు పొందుతూ నవ్యసాహిత్య వ్యాపనానికి చాల కృషి చేస్తున్నారు. ప్రథమ నవ్యులలో వీరే అవిచ్ఛిన్నముగా ఈనాటికీ రచన సాగిస్తూ ఉండడము గమనించతగింది. రాయప్రోలీత్యాదులు కొందరు తమ ప్రాత రచనలను చూచుకొని మురిసిపోవడము, వాటినే పునః ప్రచురించుకొంటూ ఉండడమేకాని ముందుకు సాగడము లేదు. నోరి, మల్లవరపు, వంగల, ఇంద్రకంటి, శ్రీ శ్రీ మొదలైనవారు నవ్య సాహిత్యముపైన విమర్శక వ్యాసాలను రచిస్తూ కొంత సంచలనాన్ని కలుగజేస్తున్నారు. దేశములో యువకవులు గత దశాబ్దికాలానికి పైగా సాధనచేస్తూ, ప్రథమ నవ్యుల అడుగుజాడలలో నడుస్తూ, ఈ కాలానికి గ్రంథాలను ప్రచురించుకొని మంచి వ్యాప్తిలోకి వస్తున్నారు. అనేకులు పత్రికలలో నిలచిపోయినవారే. ఉపన్యాస వేదికలదాకా రానివాళ్ళే బహుళ సంఖ్యాకులు. వారి రచనలు భారతి - ప్రతిభ - కిన్నెర - మహతి - వీణ - మొదలైన పత్రికలలో విరివిగా ప్రచురితమవుతూ నవ్యసాహిత్య వికాసానికి తోడ్పడినవనే చెప్పవలె, మరీ నవ్యులు తప్పటడుగులు వేయడము ప్రారంభిస్తున్నారి

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

కాలానికి. చిన్నచిన్న కవితా సంస్థలూ, * ప్రచురణ కేంద్రాలూ • నలుమూలలా అనేకము ఏర్పడి కృషిసాగిస్తూ నవ్యసాహిత్య విస్తృతికి దోహదంచేస్తూ వస్తున్నవి. వీటి అన్నిటికీ సాహితీసమితి, నవ్యసాహిత్య పరిషత్తులే మార్గదర్శకములనవలె. ఈ సంస్థలద్వారా పత్రికలద్వారా సాధనచేస్తూ ఉన్ననవ్యు లనేకులలో నేటికి (1950) కొద్దిమంది రాటు దేలుతున్నారు. ఈ దశాబ్దికాలములో వచ్చిన సాహిత్యమునుగూర్చి ఉత్తరోత్తరా గ్రహిద్దాము. అంతకన్నా ముందు 1940 నాటికి స్థిర పడిన కొందరు నవ్యకవులనుగూర్చి విపులముగా ముచ్చటించు కుందాము. వీరిని నవ్యులలో రెండవశ్రేణిలో నిల్పుకోవలసి ఉన్నది. అప్పారాయ సుబ్బారాయో ప్రజ్ఞకాలైన రెండుమార్గాలా సాధన చేసిన ప్రథములను గూర్చి పూర్వం ఉల్లేఖించుకున్నాముగదా! అవే మార్గాలలో కృషిచేస్తూ ఈకాలానికి గడితేరినవారు అనేకులున్నారు. ప్రజాభిమానాన్ని చూరగొనడము, యువకులకు తర్వాత పదేళ్ళ లోనూ మార్గదర్శకులయే గౌరవము పొందడము ఏ కొందరికో దక్కింది. వారిని గూర్చి ముందు చెప్పుకున్న తర్వాత ఇతరుల సాధనను తెలుసుకుందాము.

---

*కౌముదీసమితి (విజయనగరము)-ఆంధ్రవాఙ్మయ సేవాసమితి (బూర్గుంపాడు)- కవికుమారసమితి (అనంతపురము) - సాధనసమితి (సికింద్రాబాదు) - వ్యాససారస్వత సమితి (బెజవాడ) - నవ్యకళాపరిషత్తు (నరసరావుపేట)-సాహిత్యమండలి (ఏలూరు)- కాకతీయకళాసమితి (వరంగల్లు) - రాయలసీమ సాహిత్య పరిషత్తు - విజ్ఞానవర్ధినీ పరిషత్తు (హైదరాబాదు) - మజిలిస్-ఇ-ఈ మర్ఖయాం - మధుపాయి (వాల్తేరు)- దేశకవితామండలి (ఘంటశాల) మొదలైనసంస్థ లీకాలానికి ఇంచుమించు ముందు వెనుకలుగా ఏర్పడి చేసినకృషి ప్రశంసనీయమైనది. సాహితీసమితి తర్వాత అంతటివి కవితాసమితీ (విశాఖపట్నం) యువకవిమండలీ (తెనాలి) ఈకవితా సంస్థలద్వారా సాధన చేసినవారిలోనే నేటి ప్రఖ్యాత రచయితలున్నారనే విషయంగమనిస్తే వీటి ప్రాముఖ్య మెంతటిదో అవగతమాతుంది.

• ఉషాగ్రంథావళి - దేశోద్ధారక గ్రంథమాల - అణాగ్రంథమాల - యువ ప్రచురణలు - సాహిత్యకుటీరము - సాహిత్యలతాగ్రంథమాల - నవ్యసాహిత్యమాల - లక్ష్మీగ్రంథప్రచారిణి - నవోదయరేఖావళి - నమ్మాళ్వారు - కళానిధి గ్రంథమాల- భారతీ గ్రంథమండలి - ఆంధ్రావళి గ్రంథమాల - మణిమాలికాగ్రంథమాల-సాహిత్య సేవకుల ప్రచురణలు-స్వర్ణలతాగ్రంథమాల-శశికళాకిరణమాల-మొదలైనవెన్నో ఉన్నవి.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

కాంచనపల్లి కనకాంబ :

ఈమె విదుషీమణి, కవయిత్రి. భక్తురాలు. ఈమెనుగూర్చి పూర్వము కొద్దిగా ఉల్లేఖించుకొన్నాము. అయినా, యీకాలానికి ఈమె (జననము 3-9-1893) విజయవాడలో శ్రీ తిరుమల శ్రీనివాస త్రిలింగ మహా విద్యాపీఠము ద్వారా విశేష కృషిచేస్తూ కీర్తిగడిస్తూ ఉండడమువలన విపులముగా వ్రాసుకోవలసి వచ్చినది. ఈమె చిన్నతనమునుంచి విద్యావ్యాసంగముచేస్తూ అద్భుతమైన తెలివి తేటల్ని ప్రదర్శిస్తూ వచ్చినది. నెల్లూరులో ఉపాధ్యాయురాలుగాపనిచేస్తూ దానినివదలి చెన్నపురిలో బ్రాహ్మణ వితంతు శరణాలయములో ఆంగ్ల విద్యాభ్యాసము చేయబోయి ఆపిమ్మట ఇంటరుమీడియేటు వరకు చదివినది. * తర్వాత సంస్కృతాంధ్రాలలో పాండితి సంపాదించి (విద్వాన్ ప్యాసై) లేడీ విల్లింగ్డన్ హైస్కూలులో ఆంధ్ర విదుషీమణిగాను, తర్వాత క్వీనుమేరీ కళాశాలలో ఆంధ్రోపన్యాసకురాలుగాను ఈమె పనిచేసి అనేక స్త్రీలకు తన ప్రవచనాలద్వారా యోగ్యత కల్పించినది. ♦ చిన్ననాటినుంచి కవిత్వము చెప్పుతూ అనేక కృతులను వ్రాసి, కవితిలక గ్రంథమాల, పేర వెలువరించినది. పండితోత్తముల మెప్పును బడసిన కవయిత్రి యీమె. ప్రాచీన కవితా

---

* "బాల్యంబుననె యాంధ్రభాషా కవిత్వంబు గఱపెమున్ మంగురామానుజుఁడు
ఆంగ్లవిద్యారహస్యంబు నాకెఱింగించె లీలమై బిదపం డైర్విన్ దేలుసాధ్వి
సాంస్కృతసాహిత్య సంప్రదాయము నృసింహాచార్యపండితుం డవల దెల్పె"...
అమృతానందనాధస్వామి భక్తకోటిలో చేరిన సాధకురాలు కనకాంబగారు.

♦ "పదియు రెండవయేటఁ బలికించితివిగదా నెల్లూరు శ్రీరంగనేతృమహిమ"
(ఆనందసారము)

(5)

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

మార్గావలంబిని అయినా 'తోమాలియ' లో నవ్యత లేకపోలేదు. సరసమైన నిర్దుష్టమైన కవితాధోరణి కలిగి బహుకావ్య కర్త్రియై నవ్యాంధ్ర కవయిత్రులలో ఉత్తమస్థానాన్ని అలంకరిస్తున్న కనకాంబ గారు ప్రశంసనీయ. ఈమె వచన గ్రంథాలను - నాటకాలను - ప్రబంధాలనూ రచించి తద్వారా తనకున్న కవితా ప్రాగల్భ్యాన్ని కప్పిపుచ్చే వైరాగ్యదృష్టిని హెచ్చుగా వ్యాపింపజేయడానికి పాటు పడినది. రాధ (అమృతవల్లి 1917) - గౌతమబుద్ధచరితము 1918 - శ్రీ జీవయాత్ర (1925) - హంస విజయము (1935)- శ్రీ మద్రామాయణ కథా సంగ్రహము (1936) - అమృతసారము (1936) - ఆనంద సారము (1936) - అభిజ్ఞాన శాకుంతలము (1941) - తోమాలియ (1942) - చక్కని కథలు (1946) మొదలైనవి ఈమెకృతులు. హిందూ సుందరి, సావిత్రి, జనానా, అనసూయ, దేశాభిమాని, ఆంధ్రపత్రిక గృహలక్ష్మీత్యాది పత్రికలద్వారా సాహిత్య కృషిచేసిన ప్రజ్ఞావంతురాలు. వీటిలో 'శ్రీ జీవయాత్ర' కవయిత్రికి ఎక్కడలేని ప్రశస్తి తెచ్చినది. ఈమె అనేక సమ్మానాలను పొంది, చెళ్ళపిళ్ళేత్యాది మహాకవుల ఆశీస్సులను పొంది, * ప్రఖ్యాతికి వచ్చినది; విద్యాపీఠము పక్షాన ఎందరెందరు పండితులనో గౌరవించి, సమ్మానించిన ధన్యురాలీమె; 'కవితిలక' - 'కవితావిశారద' అన్న బిరుదనామాల్ని పొందిన కవయిత్రి. నిరంతరమూ కవితాగోష్ఠిలోను, వేదాంతగోష్ఠిలోనూ కాలమును బుచ్చుతూఉన్న యోగ్యురాలు. ఇప్పటికీ, ఉపన్యాసాల ద్వారా - రేడియో ప్రసంగాలద్వారా స్త్రీజాతి నుద్ధరిస్తూ ఉన్న సాధ్వీమణి కనకాంబగారు.

---

* ఈయమ పాండితీగరిమ, మీ యమ జ్ఞాన విశేష మీ మహా
ధీయుతురాలి వర్తన, విధేయత, యోగ్యత, నీతియుక్తి, యాం
గ్లేయకళా ప్రవిష్టత, మలీమసకార్య పరాఙ్ముఖత్వమున్
ధీయుతులీ కృతిన్ గనినఁ దెల్లముగాఁ బొడకట్టు సర్వమున్.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

పంగనామముల రామచంద్రరావు :

ఈయన ముందు వేదాంతి – తర్వాత పండితుడు – ఆ పిమ్మట కవి. చాలకాలముగా 'భారతి'లో ఖండకావ్యాలను వ్రాస్తూ వచ్చిన సాధకుడు. తన ధోరణిలో తాను కవితా వ్యాసంగము చేసుకుంటూ వచ్చినాడేకాని రచ్చకు రావలెననే కుతూహలము లేనివాడు. కాని ఈయన సాధననుబట్టి గణనీయమైన కృషిచేసిన వాడనవలె. ఈయన గుంటూరు జిల్లాలోని కట్టెంపూడిలో 31-3-1395 తేదీని జన్మించినాడు. ఆంగ్ల విద్యాభ్యాసము నిమిత్తము గుంటూరుచేరి అక్కడనే 1944 నుంచీ ఇప్పటిదాకా టవున్ హైస్కూలులో ఉపాధ్యాయుడుగా పనిచేస్తూ జీవయాత్ర గడుపుతున్న వ్యక్తి యీయన. దారిద్ర్యము పీడిస్తున్నకొలదీ కవిత్వం ఈయన ముఖాన హెచ్చుగా వెలువడడం గమనించతగింది. ఈయనకు కవితోపాసనమే భోజనము. లోకము దృష్టిలో చాదస్తుడు. ఈయన సాక్షాత్తుగా ఎవరిపైనా ప్రభావముకల్గి ఉండకపోయినా, ఈయన కావ్యాలు నవ్యాంధ్ర సాహిత్యాన్ని పోషించేవిగానే ఉండడం విశేషము. శ్రీ తిరుపతి వేంకటేశ్వర శతకము – పల్నాటియుద్ధము – పల్నాటి పౌరుషము (నాటకము) – అశోకవనము (ఖండకావ్యము) – భద్రాద్రిరామదాసు (ప్రబంధము) – కురంగి (పద్యకావ్యము) అభిజ్ఞాన శాకుంతలము – మొదలైన వీయన గ్రంథాలు. ఈయన కవితలో పలుకు ఉన్నదనే చెప్పవలె.

జాషువా కవి:

నవ్యాంధ్ర కవులలో జాషువ విలక్షణస్థానాన్ని సంపాదించుకొన్న సహజకవి. ఈయనలో ఆంధ్రత్వము మూర్తీభవించి ఉంటుంది. ఆ మీసాలూ, ఆకీపీ, నడకలో హుందాతనమూ, మాటలలో దర్పమూ, తెలియనివాళ్ళను కూడా ఛప్పున ఆకర్షిస్తవి. ఈయన

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

గుంటూరుజిల్లా వినుకొండ గ్రామములో 1895 అక్టోబరు 28 తేదీన జన్మించినాడు. ఆంగ్ల విద్యాభ్యాసము కొద్దిగాచేసి, హైయర్ గ్రేడు ట్రైనింగు ప్యాసయినాడు. తర్వాత ఉభయభాషాప్రవీణ బిరుదాన్ని గడించినాడు. భారతిలో అనేక ఖండకావ్యాలు (1924 - 1936) ఈయనవి అచ్చవుతూ వచ్చినవి. ఈయన ప్రబంధాలను, నాటకాలను కూడా రచిస్తూ వచ్చినాడు; నవలలను నిర్మింప యత్నించినాడు; సినిమాకు మాటలు పాటలు వ్రాయబూనినాడు. ఎన్ని యత్నించినా, ఖండకావ్య రచయితగా మాత్రము జాషువా కవిపేరు స్థిరపడిపోయినది. ఫిరదౌసి (1932), స్వప్నకథ (1933), ఖండకావ్యములు (మొదటి రెండు భాగములు (1937 - 38), ♦ గబ్బిలము-మొదటిభాగము (1940), ముంతాజమహాలు (1941), గబ్బిలము - రెండవభాగము (1942), కాందిశీకుడు (1942), నేతాజీ (1946), ఖండకావ్యము (మూడవభాగము (1947), బాపూజీ (1948), స్వయంవరము (1949), అన్నవి ఇప్పటికి ఈయన రచించిన ఖండకావ్యములు.

గుఱ్ఱం జాషువా

---

* హిమధామార్కధర పరిణయము, మదాలస, రుక్మిణీ కల్యాణము, చిదానంద ప్రభాతము, ధ్రువవిజయము, కన్యకాపరమేశ్వరి, తెరచాటు, మొదలైనవి తన తొలినాటి కృతులని కవిగారే నాతో చెప్పినారు—పి. వేం. హ

♦ ఈ 'గబ్బిలము'ను ఆంగ్లములోనికి నరసింహాచార్యులనే ఆయన అనువదించడం విశేషం. దీనిని కల్లభజోస్యుల సుబ్బారావుగారు ప్రకటించినారు.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

'ఫిరదౌసి' విశ్వవిద్యాలయ తరగతులకు పాఠ్యగ్రంథముగా నిర్ణీతమై మంచిపేరు కవికి గడించి పెట్టినది. "గబ్బిలము"పై ఈకవి కవితాభిమానము. దేశములోకూడా ఫిరదౌసి, గబ్బిలము, ముంతాజ మహలుల కున్నంత ప్రచారము ఈయన వ్రాసిన ఇతరవాటికి లేదని చెప్పవచ్చు. దేశాభిమానము, ఆంధ్రాభిమానము ఈకవికి హెచ్చు. 1942 దాకా వినుకొండ హైస్కూలులో పండితుడుగా ఉంటూవచ్చి, 1943 లో మద్రాసుప్రభుత్వాన్ని ఆశ్రయించి 'సాంగ్ పబ్లిసిటీ ఆర్గనైజర్' అయి దారితప్పి యుద్ధవాఙ్మయాన్ని సృజించినాడు! అటుతరువాత కవిత్వము చెప్పడమే ఒక ఉద్యోగమైపోయిన దీయనకు; దేశమాదరించి పలు చోట్ల ఈయనకు సమ్మానాలు చేసినది;* వేంకటగిరి, జయపురం, ముక్త్యాలరాజు లీయనను సత్కరించినారు. 'కవికోకిల', 'కవితావిశారద' 'నవయుగ కవి చక్రవర్తి' మొదలైన బిరుదాలను, ధనాన్ని, గండపెండేరాన్ని ఇచ్చి ప్రజలు, రసికులు తమకీతని కవితపైనున్న అభిమానాన్ని చాటినారు. ఈయన కవిత్వము సరళమై, ముద్దులొలికేపలుకు బళ్ళతో నిండి ఉంటుంది. ఈయన కలములో విశిష్టమైన ఒడుపు ఉన్నది; మనోహరమైన పదసంపుటులను, హృదయంగమములైన అలంకారములను కూర్చడములో జాషువాకవి నేర్పరి. తెలుగు కవిత్వంలోని తీపి ఈకవి చూపినట్లు నవ్వులలో మరొకరు చూపలేదా అనిపిస్తుంది. అయితే మహాగ్రంథమేదీ వ్రాయకపోవడమువల్లకాలపరీక్ష

---

* తన ఊరిలోనే తనకు సమ్మానము జరగడము గమనించదగినది. అందులో వినుకొండవారు లేమన్నారో చూడండి :

వినుకొండం జనియించినావు కవిభూభృన్మౌళివై, సీపయిన్
ఘనసంఘం బమృతంపుసోన కురియంగాఁ జాగె; నీ కొండలో
న, నెటుల్ పుట్టెనొ గాంగనిర్ఝరమనన్నా వెల్లువై పాఱునీ
పరిణత శ్రీకవితా మహాలహరి; మా భాగ్యంబు జోష్వా కవీ !

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

కీయన కవిత యెంతవరకాగుతుందో మరి ? కాని తాను చేసిన కృషికి తన జీవితకాలములోనే మెప్పు పొందడము ఎంతో విశేషముగదా.♦

తుమ్మల సీతారామమూర్తి చౌదరి :

ఈయననుగూర్చి పూర్వభాగములో కొంత గ్రహించి ఉన్నాము. 1920 నుంచి భారతి సంచికలద్వారా తన ఖండకావ్యాలను వెలువరిస్తూ ఈకాలానికి గ్రంథములను ప్రచురించి, సమ్మానాలను పొందీ, తన కవితాసౌరభాన్ని నలువైపులా ప్రసరింప జేస్తున్నా డీకాలానికి. ఈయన గుంటూరు జిల్లాలోని కావూరు గ్రామములో 25-12-1901 తేదీన జన్మించినాడు. జాస్తి సుబ్బయ్య, తాడేపల్లి వెంకటప్పయ్యశాస్త్రి, దువ్వూరి వెంకటరమణశాస్త్రిగారలీ కవికి గురువులై సంస్కృతాంధ్ర సాహితీ పాటవాన్ని చేకూర్చినారు. చినతనమునుంచీ దేశాభిమానమూ, ఆంధ్రాభిమానమూ, పిత్రు గౌరవమూ కలిగి వాటినే తన రచనలలో ప్రతిబింబింప చేస్తూవచ్చిన

♦ 'జాషువా కవి రసమయహృదయుడు ... జాతీయప్రబోధమున కీతని కలము గూడ పూనినది ... రసమయ భావము లీతని హృదయములోనుండి వడపోతలు పొంది వచ్చుచుండును .... తెలుగు నుడికారమును భద్రపఱుచుచు, నూతనమైన చక్కని పదసంపుటులను గల్పించుచు, మన స్తత్వ పరిశీలనముచే పాత్రల జిత్రించుచు, నెడనెడ విశ్వసూత్రముల బోధించుచు, నెన్నదగిన నవ్యకవి యనిపించుకొన్నాడు.

— పిల్లలమర్రివారి 'సాహిత్యసంపద'

6-7-47 'ప్రజాబంధు'లో బంకుపల్లి రామజోగారావుగారి వ్యాసములోని ఈక్రింది భాగాలు చూడండి.

"గొప్ప కవులమల్లే ఆయనకూడా స్వేచ్ఛాజీవి. స్వాతంత్ర్య ప్రియుడు... దేశహితార్థం తన కవిత్వం వినియోగించడమే తన లక్ష్యమని ఆయన స్పష్టంగా చెప్పాడు. దేశాన్ని తన కవితతో శీఘ్రంగా సంస్కరించాలని ఆయనకి తీవ్రమైన అభిలాష. ఆయనకు స్వభావసిద్ధంగా గొప్ప ఆత్మ విశ్వాసం ఉంది."

"Rich in imaginary, chaste in style, and superbly sweet in melody of thought and word alike, his poetry move on with the ease and elegance of a majestic river fertilising even the most barren soil on which it may happen to flow."

V. Krishna Rao, 11-6-34.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

నవ్యుడీయన. కాంగ్రెసుసేవా తాత్పర్యమీ కవికిమెండు. 1920–29 మధ్యకాలములో అనేక పద్యాలను వ్రాసి జాతీయ కవితాఖ్యాతి గడించినాడు. నవ్యులలో భావావేశము హెచ్చుగా ఉంటుంది. కాని భాషాపాటవం చాలమందిలో అంతగా కన్పించదు. ఈకవి వ్యుత్పన్నుడు కావడమువల్ల పండితులు మెచ్చే శబ్దాధికారమూ, పామరులనాకర్షించే భావావేశమూ ఈయన కవితలో కన్పిస్తవి. ఈయన స్వభావము వెన్నలాంటిది; పరమ సౌజన్యమూర్తి సీతారామమూర్తి. స్వాతంత్ర్యప్రియుడు. ఈయనలో ఉన్న గుణాలన్నీ ఈయన కావ్యాలలో కన్పిస్తానే ఉంటవి. ముఖ్యముగా 'రాష్ట్రగానము, (1938) తో ఈయన కెక్కుడలేని ప్రాచుర్యము కలిగినది. దేశీయులలో ధర్మాభిరతి కొరవడకుండా కాపాడే నిమిత్తము, ఆంధ్రులలో కార్యోత్సాహాన్ని కల్గించే నిమిత్తమూ ఈయన కవిత్వాన్ని సాధనగా ఉపయోగించుకొన్నాడు.



తుమ్మల సీతారామమూర్తి చౌదరి

ఈ దృష్ట్యాచూస్తే ప్రథమ నవ్యులలో రాయప్రోలు అందుకున్న స్థాయికి కవి వెళ్ళుతున్నాడనవలె. ఆత్మార్పణము (1932) – ఆత్మకథ (1936) – ధర్మజ్యోతి (1942) – పఱిగపంట (1943) – అమరజ్యోతి (1948) – పెద్దకాపు (1948) – అనే ఖండకావ్యాలు వెంట వెంటనే వెలువడుతూ ప్రజామోదాన్ని చూరగొంటున్నవి. అనేక సమ్మానాలు పలుచోట్ల పొందడమే యిందుకు తార్కాణము 'అభినవతిక్కన' బిరుదాన్నిచ్చి గౌరవించారు పండితులు ఈ అభిప్రాయాలు చూడండి:

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

"మనచౌదరి యతిప్రాసములకై భంగపాటుచెంది తలగోఁకికొనుచు బలాత్కారపదప్రయోగములు చేసి, యర్థముననుసరించి పదములు వాడక, పదములఁబట్టి యర్థమును వంపులు పెట్టి వంగఁజేయునీరసుఁడుగాడు. భావ మనర్గళముగఁ బ్రవహించుచుండాన వ్రాయు మహానీయుఁడు. యతి పదాదియందే కాకమధ్యమునను గొనను వ్రాలును. ప్రాసమునకు, యతికినై పద్యముయొక్క నడక నిలిచి దాఁటవలసిన యిబ్బంది లేదు. అర్థమునుబట్టి పదములు, పదములలో లీనమైనరీతిని యతి ప్రాసములు ననాయాసముగ నప్రయత్నముగ, స్వచ్ఛందముగ వచ్చిచేరుచుండును ఈస్థితియందు ప్రసిద్ధుఁడు తిక్కన. ఈవర్గమున దిక్కన్నతో సజాతీయుడైనవాడు మనచౌదరి అనఁగా సరిసమానుఁడని యతిశయోక్తిఁబలికి యపాయము లేదు. ఆవర్గమున నగ్రాసనత్వము లేకున్నను నాసనత్వము కలవాడని నామనవి." — కట్టమంచి

'ఆయన ప్రతిభావంతుడే కాదు, వ్యుత్పన్నుడు కూడ. పరిశోధకు డగుటతోపాటు చరిత్రకారుడు కూడ. ధర్మ ప్రబోధకుడైన శిల్పి. స్వస్థాన వేషభాషాభిమానే కాదు. మూర్తీభవించిన ఆంధ్ర మాతృస్థానీయుడు. స్వరాష్ట్రాభిమానే కాదు, స్వాతంత్ర్యప్రియుడు.'

— గొట్టిపాటి వెంకటసుబ్బయ్య.

ఈ అభిప్రాయము అక్షరాలా సత్యం.

చూ : కనకాభిషేకసంచికలో శాస్త్రి వెంకట నరసయ్యగారు వ్రాసిన కవిగారి జీవితసంగ్రహము. తుమ్మలవారిపైన ఈ క్రింది వాక్యాలు చూడండి :

"అరవిందునివలె తన రాష్ట్రగానముచే నాంధ్రులచిత్తసీమను ఆంధ్రజాతీయతా పరిపక్వభావ సంస్కార బీజముల హత్తుకొనజేసిన ఆంధ్రరాష్ట్రోద్యమాభిమాని. జడుడై నిర్వీర్యుడై నిర్జీవ ప్రతిమయై దేశభక్తిశూన్యుడుగనున్న ఆంధ్రునియందు నిద్రాణమైయున్న దేశభక్తిని, క్షాత్రమును, విజ్ఞానమును దట్టి లేపగల ఉద్దీపితాంధ్ర శౌర్యభావనావిలసితమగు పటుతర శ్రావ్యగేయముల సలిపిన ఆంధ్రభావోత్ఫుల్ల కవీంద్రుడితడు. ఉత్తముడు, భక్తుడు, ప్రకృతి సౌందర్యరసలోలుడు, సాత్వికుడు, కార్మిక కర్షక సమాజ సరళ సాధుజీవనాసక్తుడు ... —దుగ్గిరాల బలరామకృష్ణయ్య.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

మోచర్ల రామకృష్ణయ్య :

నెల్లూరు మండలపుకీర్తిని సవ్యులలో దువ్వూరి రామిరెడ్డి తర్వాత నిలబెట్టగల్గిన ప్రతిభావంతు డీయన. నిండుకుండ; మితభాషి; తాత్త్వికదృష్టి ఈయనకు హెచ్చు. ప్రాచీన సంప్రదాయానికి చెందిన వాడైనా ఈకవి: వ్యతను తనలో ఇముడ్చుకున్న వ్యక్తి. ఈయన గుంటూరు జిల్లాలో నితూరుపు నాయుడు పాలెంలో 27-5-1904 తేదీన జన్మించినాడు. పండిత వంశానికి చెందిన వాడీయన. అందుచేత సంప్రదాయ సిద్ధము



CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

గానే సంస్కృతాంధ్రాలలో మంచిప్రవేశం కల్గిన దీయనకు. దుర్భావారి శిష్యుడై కవితా సరస్వతికి స్వయంగా అలంకారాలను చేకూర్చి ప్రసిద్ధికివస్తున్న కవిశేఖరుడు. వృత్తిచేత న్యాయవాది అయినా సాహిత్యకృషి అపారముగా చేస్తున్న వ్యుత్పన్ను డీయన. స్వభావముచేత నిరాడంబరుడు; వినయవంతుడు. ఈయన కవిత్వము ధారాశుద్ధి కలిగి ఉండడమేకాక పాండితీ సంపన్నముగాను ఉండి పాఠకుల్ని రెండువిధాలా ఆనందపరుస్తూ ఉంటుంది. ప్రాచీన పద్ధతిని ఈయన దైవస్తోత్రాల్ని ముందువ్రాసి తనకవితా సాధనకు శ్రీకారము చుట్టుకొన్నాడు. మారుతి (1931) - రమణానందలహరి అనేవి ఆస్తోత్ర కావ్యాలు, వీటిలో నడిపించిన పద్యాలను చూస్తే మంచి పలుకుగల కవిఅనీ, ప్రాచీనకవుల పద్యరచనా ధోరణిని పుణికిపుచ్చుకున్నవాడనీ గమనింప గల్గుతాము.* తర్వాత జగన్నాథ పండితరాయల 'గంగాలహరి'నీ (1937), వేదాంత దేశికుల 'హంస సందేశాన్నీ' (1937), శంకరాచార్యుల 'ఆత్మబోధము'నూ (1941) ఆంధ్రీకరించినాడు. ఎందరు వీటిని ఈకాలములో అనువదిస్తూ, ఉన్నా ఈయన ప్రత్యేకత ఈయనదే. 'ప్రేమలీల' (1942) అనే సాంఘికనాటకాన్ని రచించిన ఈకవిని గమనిస్తే నవ్యుడనిపించి తీరుతాడు. 'ప్రపంచభార్గవ' మనే నాటకాన్ని చిన్నచిన్న రంగాలతో నిర్మించిన విధముచూస్తేకూడ ఈయనకు ఆంగ్లసంస్కార మెంతగా ఉన్నదో విశదమౌతున్నది. డాక్టరు రాఘవన్‌గారి 'కామశుద్ధి' అనే సంస్కృత నాటికను చక్కగా అనువదించీ (1950), 'శారదా ప్రసాదః' అనే సంస్కృతకావ్యాన్ని రచించీ (1949) 'అమృత కలశమ'నే కావ్యము, ధ్రువవిజయము, ఛత్రపతి శివాజీ అనే

---

* ఈ పద్యములో పదబంధాదుల్ని చూడండి :

లలితోద్యన్మణి కుండలోజ్జ్వలకపోలా! చారుసౌదామనీ
తులితాకార! సుపాటలానన! దృఢాస్తోకస్ఫురద్వక్ష! మాం
సలదోర్దండ! పిశంగనేత్ర! పటుశశ్వద్దీర్ఘ లాంగూల! మం
జుల కార్తస్వరభా స్వత్కంకణ! జగత్స్తుత్యాకృతీ! మారుతీ!

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

నాటకాలు వ్రాసి, ఈకవి బాగా ప్రసిద్ధిలోకి వస్తున్నాడు. ఈయనకు సహృదయులు పండితులు ఇచ్చిన సరసకవి-కవిశేఖర-సాహిత్యరత్న-బిరుదాలే ఈయన♦ కవితాశక్తినీ, సాహిత్యసంపత్తినీ వేరుగా చెప్ప నక్కరలేకుండా వ్యక్తీకరించ గలవు.

పెనుమెచ్చ సత్యనారాయణ రాజు :

నవ్యాంధ్ర కవులలో ఈకాలానికి పైవారితోబాటు ప్రసిద్ధి లోకి వచ్చినవారిలో ఈ 'తెలుగురాజు' ఒకడు. ఈయనను పండిత రాజని దేశమూ, కవిరాజని జయపురాధీశుడు * పిలుచుకొని సమ్మానించినారంటే ఈయన పాండిత్యాన్నిగూర్చి వేరే వ్రాయ వలెనా? కంఠములో శ్రావ్యతా, ఆకృతిలో సౌకుమార్యమూ, దృష్టిలో నైశిత్యమూ ఉన్న ఈయన ప్రత్యేకవ్యక్తి! పశ్చిమ గోదావరి జిల్లాలోని కాకరపఱ్ఱులో 20-12-1899 తేదీని జన్మించి, సుప్రసిద్ధ పండితులైన చర్ల నారాయణశాస్త్రిగారి కడ శిష్యుడై, సంస్కృతాంధ్రాలలో శిక్షపొందినాడు. చిన్న తనమునుంచీ సాధనచేస్తూ

♦ రాటుదేలిన ఈయన కవిత్వానికి ఉదాహరణలుగా రెండు పద్యాలను చూడండి:

పటుధాటీకపురారి సాంధ్యనటనవ్యాలోలలీలా జటా
ఘటనాభోగ కనత్తరంగ నవశృంగారైక హస్తక్రియ
స్ఫుటతా వ్యంజకమున్ బిలాంతచలదంబు ధ్వానకోలాహలో
ద్భటవాదిత్రముగాంగ తాండవము విధ్వంసించు మా పాపముల్.

శరదిందుద్యుతివై, శశాంకశకల స్వాంచత్కిరీటాఢ్యవై
కరకుంభాబ్జ వరాభయోల్లసితవై కమ్రామృతాకార సుం
దర భూషాంబరవై, విశుభ్ర మకరోద్యద్వాహనారూఢవై
పరివర్తిల్లు నినున్ భజించివఁ బరీభావంబు లే దేరికిన్.

మోచర్లవారు "గిరిజాకల్యాణము, త్యాగమహిమ" అనే వచన గ్రంథాలను కూడ వ్రాసినాడు.

* జయపురసంస్థాన గౌరవాస్థానకవిగా ఈయన నియమితుడై నూరెకరాల భూమినీ, కణుకులలో దివ్య భవసాన్నీ శ్రీవారి కానుకగా పొందినాడు!

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri



పెనుమెచ్చ సత్యనారాయణ రాజు

♦ ఈయన ఈకాలాని
రాటు దేలిన కవి
చెప్పతూ, కావ్యాలి
ప్రచురిస్తూ, సాహిత
గోష్ఠులలో పాల్గొంట
మంచి ప్రచారమ
లోనికి వచ్చినాడ
శతకం - ప్రబంధం
అవధానం- మొదలై
ప్రక్రియలన్నిటి
సాధించిన ఈకవిప్రా
నుడు. ఖండకావ్యం
నవలలను సాధించి
నవీనుడున్నూ!

చంపకమాలినీ ప
ణయము (1925)
పతిభక్తి (1927)
జ్ఞానాంజలి (1931)-దక్షారామ భీమేశ్వర శతకము (1937) - రస
లము (1941) - కవిత్రయావేదన (1931) - విజయశ్రీ (1944)
విక్రమదేవశతకం (1947) - ఆరాధన (1949) అన్నవీయ
ఇప్పటికి ప్రకటించిన పద్యకావ్యాలు. ఈయన వ్రాసి
చాటువులనేకము 'పండిత రాజచాటువుల'నే పేర ప్రసి
కెక్కుతున్నవి. 'రాజానంద' (1942) మనే పేరుతో చంద్ర
లోకాన్ని తెలుగు పద్యాలలోకి అవతరింపజేసిన అలంకారి

♦ ఆశుకవిత్వము వేపూ అవధానాల వేపూ కొద్దికాలము దృష్టి మరలిందికూడ.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

డీయన. ఉత్తరరామాయణమును వచనకావ్యముగా (1943) అవతరింపజేసినాడు. తపోభూమి (1943)-రత్నసుందరి (1947) - మనస్విని (1948) మొగలిరేకు (1948)-గోరువంక (1949) మొదలైన నవలలనువ్రాసీ, ఇంకా శాలా వాఙ్మయాన్ని అధికముగా కూర్చి ప్రాచుర్యము పొందుతున్నాడు. ఈయన హైస్కూలు పండితుడుగా గుడివాడలోను (1920-1924), తణుకులోను (1924-43) పనిచేసి అనేక యువకులలో* దేశభక్తినీ, ప్రగతిశీలాన్నీ, సాహిత్యాభిరుచినీ కల్గించినాడు. కొంతకాలము దారితప్పి గవర్నమెంటు లేబరు శాఖలో ట్రాంసులేటరుగాను, అసిస్టెంటు పబ్లిసిటీ ఆఫీసరుగాను పనిచేసినా, మళ్లీ ఆంధ్రపండితుడుగా భాషాసేవచేస్తూ రావడంవల్ల ఆదోషంపోయినట్లే. ఈయన కవిత్వములో పూర్వకవుల ధోరణులు బాగా కన్పిస్తవి.♦ నవ్యకవిగా పేర్కొనేటందుకు భావచిత్రిణము మెండుగానూ అగుపిస్తుంది. అచ్చతెనుగును,‡ సంస్కృతమును, తెలుగు నుడికారాన్నీ, చమత్కారార్థం అన్యదేశీయాల్నీ - అన్ని

---

* నార్ల వెంకటేశ్వరరావు, తుమ్మలపల్లి వెంకటరత్నకవి, మొదలైన ప్రతిభావంతులీయన శిష్యులు నవ్యసాహిత్య ప్రవర్తకు లెందరో ఉన్నారు.

♦ పద్యాల ఎత్తుగడలలో నిర్వాహణాలలో, సమాసాలలో పూర్వుల ననుసరించడమే కాకుండా, బుద్ధిపూర్వకముగా నన్నయ, తిక్కన, శ్రీనాథాదుల ప్రయోగాలను యథాతథంగా తన పద్యాలలో జొన్పించుకొని మురిసిపోతున్న నవ్యుడితడు: కవిత్రయా వేదనము చూడండి.

‡ తబ్బిబ్బుబ్బల్ పటి తప్పటడ్గుః విడుచుందల్లీ ! యటంచడు రా
అబ్బాయీ ! యని చంకఁబెట్టుకొని చేయల్లంత పైకెత్తుచున్
అబ్బోబ్బనాయన ! బూచివచ్చెననిగో అల్లారుముద్దాయటం
చ లాడుచు కూర్కఁజేయుసిరియాహా యొప్పునాకబ్బెడున్.

అంతలో సంస్కృతపుజిగి, అంతలో తెలుగు తియ్యదనం, అంతలో ప్రబంధ ప్రౌఢిమ, అంతలో నవకవితాలాలిత్యం. — నార్ల : ‘ ఆరాధనా పీఠిక ’

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

టినీ తన కవిత్వములో సాధించిన ప్రజ్ఞావంతు డీయన. * ఆరాధన అనే ఖండకావ్యము దీనికి తార్కాణము. దేవాలయములోనికి హరిజనప్రవేశ మిందులోని కథావస్తువు. కవి రచనలో భావావేశముతో చూపిన నేర్పు మెచ్చదగింది. పలుకుబళ్ళ పొందికా – శైలీ సారళ్యమూ హెచ్చుగా ఉండి ఎక్కడా పట్టివ్వకుండా ఉండడము ఇందులో గమనించతగింది. కవి హరిజనాభ్యుదయానికెంతో తోడ్పడినాడీ కావ్యరచనద్వారా అనవలె. సహజమైన ఉక్తి చమత్కారం ఈయన కవిత్వానికి మెరుగు పెట్టుతున్న గుణం. మూర్తిని కట్టించడములోను ఈయనకున్న శిల్పచాతుర్యం పూర్వకవుల్ని పోలినదే.‡ కవే కాక కర్షకుడున్నూ కావడము వలన ఈయన వ్రాసిన ఖండకావ్యాలలో నవ్యస్పందము అగుపిస్తూఉంటుంది.† మొత్తముమీద ద్వితీయ శ్రేణిలోని నవ్యాంధ్రకవులలో (Second Band of Moderns) పేనుమెచ్చవారికొక విశిష్టస్థాన మున్నదని గ్రహింపవలె.

పైన పేర్కొన్నవారే కాకుండా ఇంకా పలువురు కవులు పలుచోట్ల కృషిసాగిస్తూ నవ్యసాహిత్య వ్యాపనానికీ, తదభివృద్ధికీ

చూ: "జాతీయ విజ్ఞానము"లో నాదెళ్ళ కృష్ణమూర్తిగారు వ్రాసిన 'తెలుగు రాజు కళావిభూతి' అన్న వ్యాసము.

‡ ఈ పద్యాన్ని చూడండి:

ఎక్కినఁ దొక్కిసల్ వడక యిఃచుక వాలము త్రిప్పి యెత్తి పై
నిక్కఁగ వీపు రిక్కఁగ ఖణిల్లని అంకియవెట్టి కొమ్ములన్
బ్రిక్కకు నెట్టి జిల్గు మెడపట్టియ మువ్వలు ఘల్లుఘల్లనన్
రిక్కలదారిలో మెఱపు రెక్కనురీతి దువాళివాఱుచున్.

† తుమ్మలవారిలోను, తర్వాత ఏటుకూరివారిలోను ఈ విధమైన విశిష్టత కన్పిస్తుంది. రైతుప్రీతి అనవచ్చు దీనిని.

'రసాలము'లో ఉల్లిగోళ్ళు, ఆంధ్రోచ్ఛిన్నత్యము, కమ్మరీడు ఇత్యాదులు నవళ్ళ భావ విలసితాలు.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

పాటుపడుతున్నవారున్నారు*. వారిలో కొందరి సాధనాన్ని పూర్వ భాగములో ఉల్లేఖించుకొనే ఉన్నాము; కొందరింకా సాధనచేస్తూ తృతీయ చతుర్థ శ్రేణులలో నిలువదగినవారుగా ఉన్నారేగాని ఇప్పటికింకా బాగా స్థిరపడలేదు. వీరిని గురించి తర్వాత ముచ్చటించుకొనే అవకాశము వస్తుంది. నవ్యులకూ అతి నవ్యులకూ మధ్య నిల్చిన వారి నిక్కడ గ్రహించుదాము. వీరు మంచిప్రసిద్ధిలోకి వచ్చినారుకూడ.

తమ ఖండకావ్యాలతో ఈకాలానికి ముందువెనుకలుగా నవ్యసాహిత్యాన్ని పెంపొందిస్తున్న వారిలో విశ్వనాథ వెంకటేశ్వర్లు, బొడ్డు బాపిరాజు, భారతుల మార్కండేయశర్మ, కె. అన్నమరాజశర్మ, పువ్వాడ శేషగిరిరావు, అత్తిలి సూర్యనారాయణమూర్తి, కర్లపాలెం కృష్ణరావు, వారణాసి వెంకటేశ్వర్లు, ఊటుకూరి సత్యనారాయణరావు, కందుకూరి రామభద్రరావు, సహదేవ సూర్యప్రకాశరావు, వింజమూరి శివరామరావు, పెమ్మరాజు లక్ష్మీపతి, ఖండవల్లి లక్ష్మీరంజనం, గడియారం రామకృష్ణశర్మ, తుమ్మలపల్లి వెంకటరత్నం, అంబడిపూడి వెంకటరత్నం, జంధ్యాల పాపయ్యశాస్త్రి, రజనీకాంతరావు, దేశిరాజు కృష్ణశర్మ, ఏటుకూరి వెంకట నరసయ్య, పులవర్తి శరభాచార్య, వేదాంతకవి, జనమంచి కామేశ్వరరావు, కృత్తివాస తీర్థులు, పట్టికొండ రంగయ్య, కొమరవోలు నాగభూషణరావు, కొత్తపల్లి జగ్గయ్యచౌదరి, పుట్టపర్తి నారాయణాచార్య, పిల్లలమర్రి హనుమంతరావు, సామవేదం జానకిరామశర్మ, దేవరకొండ బాలగంగాధరతిలక్, గుదిమెళ్ల రామానుజాచార్య, సంపత్, వావిలాల సోమయాజులు, రావూరు సత్యనారాయణరావు, రామనాథం, భాగీ నారాయణమూర్తి, స్థానాపతి రుక్మిణమ్మ, చావలి బంగారమ్మ, పుటపర్తి కనకమ్మ, పట్టికొండ విశాలాక్షి, విశ్వ సుందరమ్మ, సౌదామిని, ఆంజనేయప్రసాద్, జమదగ్ని, వానమామలై వరదాచార్యులు, జమ్ములమడక సూర్యప్రకాశరావు, అడ్లూరి అయోధ్యరామయ్య, సన్నిధానం శ్రీధరశర్మ, దేవులపల్లి రామానుజారావు, పెనుమర్తి కామేశ్వరరావు, పల్లా దుర్గయ్య, ప్రభృతు లెందరో అసంఖ్యాకు లున్నారు. వీరిలో ప్రసిద్ధికివచ్చి ఈ నాటికి స్థిరపడిన కొందరినిగూర్చి సవివరముగా తెలుసుకునే సందర్భం ముందువస్తుంది.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

కొందరు నవ్యులు

భావకవిత్వాన్ని చెపుతూ, దాన్నిగూర్చి అభినివేశముతో పరిసంగిస్తూ, వ్రాస్తూ వచ్చిన యువకులలో కొందరి నిక్కడ ప్రస్తావించుకొని తీరవలె; వీరు రవీంద్రునిలోని గూఢతనూ, తల్లావఝ్ఝల రాయప్రోలు, దేవులపల్లులలోని ప్రణయతత్వాన్నీ తమ కవితలో ఇముడ్చుకుంటూ, అతి నవ్యుల ధోరణిపైన కొంత సానుభూతి చూపిస్తూ నవ్యులకూ అతినవ్యులకూ మధ్యనిల్చినారు. అలాంటి వారిలో పురిపండా అప్పలస్వామి, మల్లవరపు విశ్వేశ్వరరావు, పిలకా గణపతిశాస్త్రి, ఇంద్రకంటి హనుమచ్ఛాస్త్రి, పిల్లలమఱ్ఱి హనుమంతరావు, పైడిపాటి విద్వాన్, బాలాంత్రపు రజనీకాంతరావు, వింజమూరి శివరామరావు, పావిలాల సోమయాజులు, పుటపర్తి నారాయణాచార్య, మొదలైనవారు కొందరు. వీరిలో కొందరి రచనలలో హెచ్చుగా భావకవిత్వపు ధోరణీ, కొద్దిగా అతినవ్యుల ధోరణీ అగుపిస్తూ ఉంటవి. శిష్ట్లా, శ్రీ. శ్రీ. లు ఈకాలానికే సంచలనం కల్గిస్తూ అతి నవ్యమార్గాన్ని వేస్తున్నారు. కాబట్టి వారితో నడుస్తూన్న ఈ యువకులకా గాలి సోకడములో ఆశ్చర్యమేముంది? కాని తర్వాత దశాబ్దికాలానికి వీరు నవ్యకవులనే ప్రసిద్ధిచెందుతూ వచ్చినారని స్పష్టంగా తెలుస్తుంది. వీరిలో కొందరి కృషిని గూర్చి ఇక్కడ తెలుసుకుందాము: ఈ యువకవులు పలుముఖాలా నవ్య కవిత్వాన్ని విస్తరిలజేసిన ప్రతిభావంతులు.

పురిపండా అప్పలస్వామి:

ఈయన కవితాసమితి కార్యదర్శిగా నవ్యసాహిత్య వ్యాపనానికి ఎంతో తోడ్పడినవాడు. స్వయముగా నవ్యకవి. అతి నవ్య ధోరణి కొంత ఈయన రచనలలో కన్పిస్తుంది. విశాఖపట్నంజిల్లాలో ఈయన (జననం 1904) యువకవులను పండితులను సమితిసభ్యులనుగా చేర్చి సాహిత్య కృషిచేయించిన ఉత్సాహి. '[illegible]',

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

బెంగాలీ, ఒరియా, హిందీభాషలలో మంచి ప్రవేశము సంపాదించిన నవ్యుడు. 'కవిసంశయ విచ్ఛేదము'ను పరిశోధించి సంపాదించిన (1925) పండితుడు. ఒరియా భాషలోనుంచి అశ్వినీకుమార ఘోషు వ్రాసిన కళాపహాడ్ అనే నాటకాన్ని తెలుగులో అతి సహజమైన ధోరణిలో వ్రాసి అందించినాడు. ఒరిస్సా వింతల్నిగూర్చి యీయన వ్యాసాలు భాషావినోదాల దృష్ట్యా గణింపదగినవి. కృష్ణశాస్త్రిగారి ప్రభావం ఈయనపైన మొదట్లో పడిందనీ, టాగూరు నజరుల్ ఇస్లాములపైన మోహము, శ్రీ శ్రీ పైన అభిమానము ఉన్నట్లూ ఈయన రచనలనుబట్టి గ్రహించగల్గుతాము. ప్రేమకవిత్వం వ్రాసి భావకవి అనిపించుకున్నాడుకూడ. శ్రీ శ్రీ ఈయన కవితను ఆంగ్లంలోకి అనువదించి త్రివేణిద్వారా అందిస్తూ ఈయనకు బహుళప్రచారము కల్గించినాడు. వాటినన్నీ కలిపి ఒక పుస్తకముగా వేసినారుకూడ. ఇందులో ఉన్నబొమ్మా, శ్రీ శ్రీ వ్రాసిన పీఠికాచూస్తే పురిపండా శ్రీ శ్రీ లకున్న అనుబంధం వ్యక్తముకాక తప్పదు. ప్రతిభ, ఉదయిని మొదలైన పత్రికలద్వారా పురిపండా క్రొత్తపద్ధతిని ఖండకావ్యాలు వ్రాస్తూ వచ్చి ఈకాలానికి బాగా స్థిరపడిన అధివాస్తవికతకు దారి తీసినవారిలో ఒకడనిపించుకుంటున్నాడు. * ఈయన కలములో ఒక

---

* 'పురాకృతమ'నే రచనలో చూడండి ఈ నవ్యుని భావావేగము, భాషా నైశిత్యమూ :

గౌతమముని భిన్నాస్థులకోసం
కలహించిన నా పూర్వుల మాఘ్యం
కబళం కోసం భిక్షాపాత్రిక
పగిలించిన మా వ్యాసుని స్వార్థం
అనపరాధిని సీతమ్మ నడవులకు
వెడలించిన మా రాముని క్రౌర్యం
బానిసీనిగా
బిచ్చగానిగా
పతిత జీవిగా
చేసి నన్నిపుడు
పీడిస్తున్నవి!

(7)

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

ధూకుడు కన్పిస్తుంది; హృదయాన్ని ఆవేశంతో తరిమి తన్నే ఆవేగ భాషా భావాలలో పురిపండా సాధించి తర్వాత వచ్చిన గేయకవు క నేకులకు ప్రత్యక్షముగాను, పరోక్షముగాను మార్గదర్శకుడైన డనవలె. ఈవిధముగా తాను నవ్యుడు అవుతూ, అతి నవ్యుడు కాకుండా ఉండలేకపోతూ - ఉన్న పురిపండా ఉభయమార్గాల వంతెన కట్టుతున్నవాళ్ళలో చేరుతున్నాడు.

---

* ఈయన 'అనలపతాకం'లో ఈచరణాలు శ్రీ శ్రీ ధోరణిలో లేవూ? చూడండి

కన్నీళ్ళారని నా నట్టింటను
కరాళనృత్యం సాగిస్తున్నవి
నరకజ్వాలలు వెలిగిస్తున్నవి
అనలపతాకం అనలపతాకం
అంబర వీధుల మెరసింది
కాంచనగంగా ధవళ శిఖరిపై
రక్తదీధితులు విరిసాయి
బానిసలారా! వంచితులారా
గొలుసులు త్రెంపుక లేవండి!
జయ జయ జయ జయ జయధ్వనులతో
కరములుచాచీ మొక్కండి!
అనలపతాకం అనలపతాకం
అనంత సీమల సాగింది
సాగరవేలా సైకత భూముల
ఝుంఝూపవనం రేగింది
అశ్రులు తుడిచీ - అనలంనించీ
అతల వితలములు చూడండి!
విషణ్ణ హృదయం వికీర్ణ కాయం
బలివేదికపై నిలపండి!
అనలపతాకం అనలపతాకం
అజస్ర మజస్ర మెగిరింది.
తారాగ్రహముల తరుణాంగణమున
వజ్రకవాటం పగిలింది
బానిసలారా లేవండి!
భైరవిమంత్రం చదవండి!
ఆకలి ప్రాణం వ్యాకులజీవం
ప్రళయం ప్రణవం పాడండి!

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

మల్లవరపు విశ్వేశ్వరరావు :

భావకవిత్వపు బాటలలో నడిచిన యువకులలో ఈయనకొక ప్రత్యేకస్థాన మున్నదనే చెప్పవలె. విశ్వభారతి గురుకులవాసంచేసి వచ్చిన ఈయన భావనాబలం మెండైనది; గాలిలో మేడలుకట్టే దృష్టి ఈయన కవిత్వంలో ఎక్కువగా అగుపిస్తుంది. విరుద్ధభావ ప్రకటనము దేవులపల్లి వారిలోవలె ఈయనకవితలోను కన్పిస్తూ ఉంటుంది. ఈయన (జననము 1906) ప్రచురించిన ఖండకావ్య సంపుటిని చూస్తే ఈవిషయం బాగా బోధపడుతుంది. గ్రంథనామమే 'మధుకీల'. దీని ముఖపత్రంమీద ఒకబొమ్మ ఉన్నది. దానిలో ఒక కల్లుకూజా—ఒకజ్వాలా, ఒక పుష్పమూ ఉన్నవి. పుష్పంలో నుంచీ తీసిన మధువును క్రోలడంవల్ల హృదయములో జ్వాల బైలుదేరినట్లు అర్థము చెప్పవచ్చునేమో. ఈకవి భావోన్మాది అనీ, మెత్తని హృదయ తంత్రులు కలవాడనీ, ప్రణయమే ఈయన కావ్యవస్తువని కనపడుతుంది. ఈయన రచనలలో ఆవేదన అనిర్దిష్టతా అగుపిస్తవి.* హృదయమూ, భావనాశక్తీ, అంతస్సంగీతం కలవాడు కవి అని నిర్వచిస్తే ఈయన వాటిని బాగాకల్గి ఉన్నాడనవలె. ఈయన నవ్యకవిత్వముపైన (భారతిలో, నవోదయలో) వ్యాసాలు మంచి విలువ అయినవి అనేకం వ్రాసినాడు. ♦ అతి నవ్యమార్గముపైన సానుభూతిఉన్న నవ్యుడీయన; "ప్రతిభ"లో శ్రీ.శ్రీ అన్న ప్రచ్ఛన్న నామముతో కొంత అతివాస్తవిక ధోరణి ననుకరిస్తూ వ్రాసినాడు.

---

* రంగురంగుల కలలన్ని రగిలి రాజె
నొక్క కాలాగ్ని కీలగా! — ఒకడ కనలు
తత్తమోగర్భమున భగ్నతరణిభాతి
మునిగిపోయితినో యేమొ!...

'కల్యాణకింకిణి' అనే యీాయన ఖండకావ్యము నవ్యధోరణికి చెందినదే.

♦ రవీంద్రుని 'చిత్రాంగద'ను గేయనాటికగా అనువదించినాడు. గురుదేవుల ప్రభావ మీాయనపైన ఎంతో ఉన్నదని ఈయన రచనలే స్పష్టము చేస్తూ ఉంటవి.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

అయినా ఈయన తన్మార్గానుయాయికాడనే ఆగీతావళే తెలు తున్నది. ఊతమైనమాటలువాడడం – ఆత్మపరీక్ష చేసుకోవడం అనుస్యూతమైన అర్థము కన్పించడం – ఈయన సక్రియలిస్టు కాడ తెల్పుతున్న అంశాలు. ఈయన గేయాలు ఎందరి యువకులన తర్వాత సాధకులను చేసినవంటే వీటి ప్రభావాధిక్యాన్నిగూర్చి చెప్ప నక్కర లేదు. భాషలోను భావములోను గూఢత ఎక్కువగా సాధిస్తు టాగూరు – కృష్ణశాస్త్రిగారల ప్రభావానికి లోనైనవాడుగా కన్పిస్తా డీయన; భావోన్మాది అనీ, ప్రేమతపస్వి * అనీ ఈయన రచన ఋజువుపరుస్తవి. అయితే మొదట్లో చేస్తూవచ్చిన కృషి. క్రమంగా తర్వాత కాలానికి సన్నగిలిపోతున్నట్లు గమనిస్తాము. ఏమైనా రాయ ప్రోలు కృష్ణశాస్త్రి దేవులపల్లుల శాంతినికేతనపువాసనల్ని తర్వా వచ్చిన వారిలో ఈ మల్లవరపు పర్వచేసినవాడని మాత్రం చెప్పవ

పిలకా గణపతి శాస్త్రి:

ఈకాలములో భావకవిత్వాన్ని, అభినివేశముతో తమరచన ద్వారా ప్రవర్తిలచేసిన యువపండితులలో ఈయన పేర్కొనదగి వాడు. తూర్పు గోదావరిజిల్లా కట్టుంగ గ్రామములో 24-2-191 తేదీని జన్మించి నాడీయన; మొదటినుంచీ సంస్కృత సాహిత్యమ లోనే కృషిచేస్తూ విజయనగరం సంస్కృతకళాశాలనుంచి (1927-3 సాహిత్యవిద్యాప్రవీణుడుగా, వెలుపలి లోకంలోకి వచ్చినాడ పి. ఓ. యల్., విద్వాన్, పరీక్షల నిచ్చినాడు: ఈయనలో కవితాం హెచ్చు. గణపతి శాస్త్రిగారి హృదయం సుకుమారమైంది; ప్రతిభ

---

* స్త్రీమూర్తి నీయనకూడ ఆరాధించినాడు చూడండి:

ఆలపుగొన్న సాస్వప్న జీవితావరణం
మేలుకొలిపి
సాహృదయోద్భవనంలో దీపం నిలపితివే
విలసితలావణ్య శ్రీవై - స్త్రీవై! - నీవై!

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

పంతుడు. స్వయముగా ఆంగ్లం, ఫ్రెంచి, హిందీ, భాషలలో ప్రవేశము సంపాదించుకొని ఆభాషాసాహిత్యాలను పరిశీలిస్తూ, ఇటు తల్లావఝ్ఝల - నాయని, దేవులపల్లి మొదలైన నవ్యుల ఉపన్యాసాలకూ రచనలకూ, ముగ్ధుడౌతూ హృదయం విశాలంచేసుకొని కవితాసాధన చేస్తూ (1932 నుంచి) వచ్చినాడు. పద్యాలు - గేయాలు* నాటికలు - వ్యాసాలు ఉదయిని-భారతి-ప్రతిభ మొదలైన పత్రికలలో బహుళంగా వ్రాస్తూ తర్వాత యువకవులలో పలుకుబడిని సంపాదించినాడు. ఆహ్లాదకరమైన ఆకృతీ, శ్రావ్యమైన కంఠమూ-కలిగి, భావకవి అంటే స్త్రీ ప్రకృతి హెచ్చుగా కలవాడనే ప్రజాభిప్రాయానికి బలం చేకూరుస్తూ ఉంటాడు. "విభ్రాంతామరుకము - రత్నోపహారము" లనేవి ఈయన ఖండకావ్యాలు. వీటిలో నిశితభావనాబలం, దానికి మెరుగుపెట్టే రచనాసౌందర్యం కన్పిస్తవి.• ఈయన వ్యాసాలలోను వైదుష్యము వ్యక్తమౌతూ ఉంటుంది. మీనాంబిక అనే చిన్ననవల వ్రాసీ - శరత్ నవలనూ (గృహదహనము) అనటోల్ ఫ్రాన్సు వ్రాసిన రెడ్ లిల్లీలను అనువదించీ - ఈ నవ్యుడు తనకున్న ప్రతిభనూ ఇతరభాషా పరిచయాన్నీ ప్రకటిస్తున్నాడు. రాజమండ్రీలో ఆంధ్రయువతీ సంస్కృత పాఠశాలలోను, వీరేశలింగం పాఠశాల లోను (1937-1945) పండితుడుగా పనిచేస్తూ నవ్యసాహిత్య వ్యాప నానికి ఎంతో సహాయము చేసినాడు. 'ఆంధ్రశిల్పి' సంపాదకుడుగాను, ఆంధ్ర దినపత్రికలోను, ప్రస్తుతం భారతిలోను పనిచేస్తూ ఉన్న సాహిత్యోపజీవి ఈయన. గణపతి శాస్త్రిగారి కాలానికీ నవ్యమార్గాన్ని వ్యాపనం చేస్తూ, ధ్వనివాదియై, కాల్పనిక కవులలో (Romantic Poets) చేరుతున్నాడు. శ్రీ. శ్రీ. ఇత్యాదుల ప్రయత్నాలపైన సానుభూతి చూపుతూవచ్చినా ఈయన మాత్రం తదుద్యమానికి వ్యతిరేకి అనే ఈయన రచనలనుబట్టి గ్రహించ గల్గుతాము.

---

* ఈయన వ్రాసిన 'మాదాకబళంతల్లీ' అన్న గేయంపైన గాలిదుమారం లేగింది. చెళ్ళపిళ్ళవారు కెదురు కున్నారు! నాటినుంచీ నలుగురికళ్ళా బడినా డీయన.

• ఈనాడు రేడియోద్వారా ఈయన రచనలకు మంచి ప్రచారం లభిస్తున్నది.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

ఇంద్రకంటి హనుమచ్ఛాస్త్రి :

గణపతి శాస్త్రిగారివలెనే ఈయనకూడ సంప్రదాయజ్ఞుడు. సంస్కారాభిలాషి. సంస్కృతాంధ్రాలలో 'ఉభయభాషాప్రవీణు'డు కావడమేకాక కవితాహృదయంతోను విమర్శదృష్టితోను ఆ రెండు సాహిత్యాలను అవలోకించినవాడు. నవ్యాంధ్ర సాహిత్యవ్యాపనానికీయన తన విమర్శలతో, ఎంతో సహాయపడిన వ్యక్తి విశాఖపట్నం జిల్లా మాడుగులులో 23-8-1911 తేదీన జన్మించి తూర్పుగోదావరి జిల్లాలోని పాలగుమ్మిలోను, విజయనగరం - కొవ్వూరు సంస్కృత కళాశాలలలోను చదివి, రెండు భాషలలోను పరిశ్రమ చేసినాడు. ఈయన 1932 నుంచి పాటలు వ్రాస్తూ, 1942 దరిమిలా పద్య రచనచేస్తూ, భారతీత్యాది పత్రికలలో అనేకవ్యాసాలు, కథలూ, నాటికలూ వ్రాస్తూ నవ్యసాహిత్య రంగములో విశేషముగా కృషిచేస్తున్నాడు. ఈయనపైన కృష్ణశాస్త్రిగారి ప్రభావము హెచ్చుగా ఉన్నదనవలె. పూర్వకవుల ధోరణులలో నన్నయ శ్రీనాథులవారిపైన ఈయనకు గౌరవము మెండని తెలుస్తుంది. ఈయన వ్రాసిన పాటలమంజరి - వ్యాసావళి - కథలు గ్రంథరూపం దాల్చినవి. నవ్యులపైన వ్యామోహమూ, అతినవ్యులపైన ఆదరమూ ఉన్న ప్రగతి శీలంగల పండితుడీయన. శ్రీ. శ్రీ 'ఇంద్రకంటివారిని' ప్రామాణికునిగా గ్రహించిన స్థలాలను బట్టి కూడ ఈయన అతి నవ్యుల కెంత ఊతఇచ్చిందీ గ్రహించవచ్చు. ఈయన వ్రాసిన పాటలనేకము రేడియోద్వారా మంచి ప్రాచుర్యము పొందుతున్నవి. వ్యాసరచనలో ప్రజ్ఞసంపాదించి గణన కెక్కుతున్న విమర్శకుడు. కొంతకాలము పత్రికాసంపాదనములో ఉండి, హైస్కూలుపండితుడుగా ఉంటూ ఈయన నవ్యాతినవ్యసాహిత్యాలపై అభిరుచి ప్రజలలోను విద్యార్థులలోను కల్గిస్తూ తత్ప్రచారానికీ, తదభివృద్ధికీ సహాయపడుతున్న వ్యక్తి. ప్రాచీన, నవ్య, అతినవ్యసాహిత్యాల వికాసానికి కృషి చేస్తున్న యువపండితుడీయన.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

పాటిబండ మాధవశర్మ :

పై నలుగురేకాక ఈకాలానికి యువకులలో అనేకులు భావకవిత్వపుబాటల నడిచినవా రున్నారని పూర్వమే గమనించినాము. అందులో తమకోసమే తాము వ్రాసుకుని మురిసిపోయినవారే ఎక్కువమంది. అయితే అధికముగా వ్రాయకపోయినా గ్రంథాలును విరివిగా ప్రచురించకపోయినా అర్ద్రితనుబట్టీ, భావబంధురతనుబట్టీ పేర్కొనదగిన నవ్యులలో పాటిబండ మాధవశర్మ (జననం 1911) గారొకడు. తెలుగులో ఎం. ఏ. ఆనర్సు పట్టాన్ని పొందిన ప్రథములలో ఒకడై, భావకవిత్వంపైన విశేషవ్యాసంగంచేసి, వ్యాసాలువ్రాసి ఖండకావ్యాలను వ్రాసి భారతీత్యాది పత్రికలలో ప్రచురిస్తూ, ఈయన గణన కెక్కుతున్నాడు. కృష్ణాజిల్లా తేలప్రోలులో 'ఉదయభారతి' అనే గురుకులాన్ని స్థాపించి చాలకాలము తద్వారా యువతీ యువకులకు సాహిత్య సంప్రదాయాదులను బోధిస్తూ, 'వీణ' అనే ఉత్తమ మాసపత్రికను పెట్టి మూడేండ్లు చక్కగా సంపాదిస్తూ, ఉషా గ్రంథావళిద్వారా నవ్యసాహిత్యాన్ని ప్రచురిస్తూ ఈయన ఉత్తమాదర్శాలుకల సాహిత్యోపజీవి అనిపించుకున్నవాడు. బెజవాడ కళాశాలలో ఇపు డాంధ్రోపన్యాసకుడుగా ఆంధ్రభాషాసేవ చేస్తున్నాడు. ఈయన ఉదాత్తభావసంపత్తికలవాడు. ఈయన వ్రాసిన విరహగోపి-తాళికోటయుద్ధమనే ఖండకావ్యాలు శృంగార వీరరసప్రవణాలై కవిశక్తిని ప్రకటిస్తున్నవి. 'చారుణి' అనే లఘుకావ్యం మనోహరమైన సృష్టి. ఈయన తన హృదయ సౌకుమార్యాన్ని ముఖ గాంభీర్యము చేత కప్పిపుచ్చుకోవడం, తన సాధనానికి ఆకృతి ఇవ్వకపోవడం కారణాలుగా తెరవెనుకే ఉన్నాడవలె. ఏమైనా పైవారితో చేర్చదగిన భావుకు డీయన.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

దేశిరాజు కృష్ణశర్మ :

ఈయన ఈకాలానికి గ్రంథము ప్రకటింపకపోయినా నవ్యకవితా సాధనచేస్తూఉన్న సాహిత్యోత్సాహి. ఈయనగుంటూరుజిల్లా చేబ్రోలు (1912) లో జన్మించినాడు. మొదటినుంచీ సాహితీసమితి ప్రభావ మీాయనమీాద ఉన్నట్లూ, అందులో ముఖ్యంగా తల్లావజ్ఝల, విశ్వనాథ దేవులపల్లు లీయనకు కవితాగురువు లన్నట్లు, ఈయన రచన లనుబట్టి గ్రహించవచ్చు. ప్రతిభ-భారతీత్యాది పత్రికలలో ఖండ కావ్యాలను, వ్యాసాలను ప్రచురిస్తూ, నరసరావుపేటలో నవ్యకళా పరిషత్తును స్థాపించి యువకు లనేకులను సాహిత్యసాధనలో ప్రోత్స హిస్తూ, అభినివేశముతో ముందుకువచ్చి అనేక గోష్ఠులతో పాల్గొని, ప్రసంగిస్తూ ఈయన ఈకాలానికి నవ్యసాహిత్యవ్యాప్తికి తోడ్పడు తున్న వ్యక్తి. వేషభాషలలో ఈయన అచ్చము భావకవి; వృత్తివలన గుంటూరులో ప్రస్తుతం న్యాయవాది (ఎల్. ఎల్. బి). తత్వదృష్టి ఈయనకు మెండు. అరవిందయోగి ఈయన కాధ్యాత్మిక గురువు. తాత్వికుని గాంభీర్యము - భావుకుని ప్రణయము - అతివాస్తవి కుని భీభత్సము - అభ్యుదయవాది ఆరాటమూ ఈయన రచనలలో గోచరిస్తూ ఉండడమువలన ఈయనను సమన్వయవాది అనవచ్చు.

ఈయన తత్త్వపరమైన దృష్టితో సాహితీసమితి కవుల రచనలను వ్యాఖ్యానించే విధానాన్నిబట్టి సాహిత్య విమర్శకులలో ఈయన కొక ప్రత్యేకస్థానమున్నట్లు చెప్పితీరవలె; వేషభాషలనుబట్టికూడ ఈయన ఒక ప్రత్యేక వ్యక్తి! రాజకీయరంగములో ఈయనకుగల ప్రవేశమును, సాహిత్యరంగములో మూడుతరాలవారితో ఈయనకుగల పరిచయ మునుబట్టి ఈయన సంఘంలోను సాహిత్యంలోను ఒక చక్కని సమన్వయాన్ని సాధించగలవాడని బోధపడుతుంది.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

పుట్టపర్తి నారాయణాచార్య :

నవ్యాంధ్ర కవితావాహినిని రాయలసీమలో పరవళ్ళు త్రొక్కుతూ ప్రవహింపచేసిన భగీరథు డీ యువకవి (జననం 1915). హృదయంలో బడబాగ్ని కలవాడు ; స్వభావముచేత అతిస్వతంత్రుడు. ఈతని వాక్కు తీవ్రమైనా మధురమైంది ; ఈయనది "ప్రాత క్రొత్త



తీరు తియ్యముల మెఱుగులు రెండును సమానముగా మెదిగి తయారైన జీవితము ; సంస్కృతము, తెలుగు, ప్రాకృతము, పాళీ, మరాటీ, ఆంగ్లము, హిందీ – ఈ భాషాకవుల, విమర్శకుల రాచబాటలలో స్వచ్ఛంద సంచారము చేసిన, చేయుచున్న-వాడు." హిందీలోని 'రామచరిత మానస్' ను వల్లించుకుంటూ తులసీదాసు కావ్యాలను తన జీవితంలో బాగా అతికిపోయేటట్లు చేసుకున్న నవ్యు డీయన : 'సాక్షాత్కారము' నే ఈతని ఖండకావ్యసంపుటి ఈ విశేషాన్ని స్పష్టం చేస్తున్నది. చిన్నతనమునుంచే గేయాలు – పద్యాలు – వ్యాసాలు వ్రాస్తూ భారతీత్యాది పత్రికలలో ప్రచురిస్తూ సాధనచేస్తూ వచ్చిన ఈయన నవ్యాంధ్ర సాహిత్యాకాశములో ఒక ధ్రువతారగా ఈ కాలానికి పరిగణింపబడుతున్నాడు. "అగ్నివీణ – పెనుగొండలక్ష్మి – షాజీ – సాక్షాత్కారము – పాద్యము – గాడీవాలా" అన్న వీయన కవితా

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

హృదయాన్ని వ్యక్తంచేస్తున్న కృతులు*. ప్రబంధనాయికలు ... వ్యాససంపుటి - అనే విమర్శ గ్రంథాలీయన బుద్ధిపాటవాన్ని చాటు తున్నవి. ఈయన కృతులలో 'శివతాండవం' అనే గేయకృతి మంద నాయమానమైంది ; సంగీతసాహిత్య నాట్య సంకేతాలను సలక్షణంగా ఇమిడ్చి రచించిన ఈ కవి ప్రతిభ అద్భుతమైంది; దీన్ని చూసి తల్లావఝ్ఝలవారు "ఆధునిక సారస్వతమున యిటువంటి గేయకృతి యింకొకటిలేదు"ని అన్నారు. ఆకర్షవంతమైనరూపం కలిగిన ఈ కవి సభలో అభినివేశంతో తన శ్రావ్యకంఠమెత్తి ఈ కావ్యగానం చేస్తు ఉంటే విశ్వనాథుడే ప్రేక్షకుల మనోవీథులందు సాక్షాత్కరిస్తాడన డంలో అత్యుక్తిలేదు. కవిగా, విమర్శకుడుగానేకాక పండితుడుగా, వక్తగా, తాత్త్వికుడుగా పేరుగడిస్తున్న ఈయన సర్వతోముఖ ప్రజ్ఞ కలవాడు. అనంతపురం కళాశాలలో కొద్దికాలము, ప్రొద్దుటూరు

---

* సూఫీకవిత, సుమిత్రానందనపంత్, తులసీదాసు, మైథిలీ శరణగుప్త జీర్ణం చేసుకొని తచ్ఛాయలనడిచిన ప్రతిభావంతు డీయన. వేదుల, నండూరి, విశ్వ నాథల ప్రభావం ఈయన కవితలో కన్పిస్తూ ఉండడం గమనించదగినది ; కిన్నెరసాని పాటల తర్వాత ఈయన 'శివతాండవం' ఆ గేయ పద్ధతినే మెరుగులు దిద్దినట్టి దనవలె. పద్యాన్నీ, గేయాన్నీపాడే పద్ధతిలో ఈయన విశ్వనాథను అనుసరిస్తున్న యువకవి.

మాధవరామ శర్మగారి 'అగ్నివీణ'ను గూర్చిన వాక్యాలు చూడండి :

'నారాయణకృతులలో దాగిఉన్న ఆవేశం ఇందులో కనబడుతుంది. భిక్షు వ్యథ, భగ్నప్రేముని బాధ, భావుకునివేదన పుట్టపర్తిలో ఉన్నవి ... పామరుల ప్రణయము, ఆకలిబాధ, విభవనాశదారిద్ర్యము, వివేకములేని వ్యథ నిరూపణీయములు గనుక వీణ క్వణించి నిరూపించుకొన్నది.'

"నారాయణాచార్యులవాక్కు వణకు లేనిది. స్వతంత్రమగు భావనాబలము, తీవ్రములైన భావములు. అడకువలేని యభిప్రాయములు. అనుభవశూరుల లక్షణము లన్నియు నిందుగలవు. తోచిన పొగడ్తనుగాని తెగడ్తనుగాని వెనుదీయక విసరిచెప్పు నార్జవ మీతనికి గలదు. ... ... భావోద్రేకముతో కావేరివలె ఇతని వాగ్ధా తెగదూకులు దూకుచుండును. ..."

— రాళ్ళపల్లి అనంతకృష్ణశర్మగారిపీఠి

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

పాఠశాలలో కొంతకాలము పండితుడుగా పనిచేసీ, అనేకసభా వేదికల నుంచి గంభీరోపన్యాసాలనిచ్చి, యువహృదయాలలోను, దేశీయుల లోను ఈయన కల్గించిన సాహిత్యచైతన్యమూ, కవితాభిరుచీ ఎంత టిదో గమనిస్తేగాని యీతని ప్రత్యేక వ్యక్తిత్వం అవగతంకాదు. నవ్యసాహిత్యరంగంలో ఈతడు గడించిన స్థానం విశిష్టమైనది.

కృత్తివాస తీర్థులు:

నవ్యసాహిత్య రంగములో ఈకాలానికి పూర్వమే ప్రవేశించి సాధన చేస్తూఉన్న యువకులలో తీర్థులొక ప్రతిభావంతుడు. ఈయన తల్లావఝ్ఝలవారి కుమారుడు (జననం 1914). సహజముగా సంక్ర మించిన కవితావేశములోను, పరిశ్రమచేత లభించిన సంస్కృతాం ధ్రాంగ్ల, హిందీ, వంగ, భాషాపరిచయములోను పరిపుష్టాలైనవి ఈయన రచనలు. ఈతనిదృష్టి తాత్వికవిషయ లగ్నమైనది; హృదయం మధురభావ స్పందం హెచ్చుగాకలది; బుద్ధి పవిత్ర సంప్రదాయాల కోసం, పాండితీవైభవంకోసం ప్రయత్న మొనర్చేది. అందుచేతనే మధురభావ విలసితాలైన 'గోపికాగీతలు' మొదలైన గేయాలు, వేదాంతపరమైన జిజ్ఞాసతోకూడిన వివిధ వ్యాసాలు, ఈతని లేఖిని నుంచి వెలువడినవి. పండిట్‌జీ-హరిచరణుడు - అనుపమాదేవి మొద లైన నవలిక లీతనికున్న ఇతరభాషా పాండిత్యాన్నే కాక, అనువాద సామర్థ్యాన్నికూడా ప్రదర్శించేవిగా ఉన్నవి. ఆంధ్రశిల్పి - ప్రతిభ - భారతీత్యాది పత్రికలద్వారా గేయాలు - నాటికలు - వ్యాసాలు విరివిగా ప్రచురిస్తూ ఈతడు చేసిన, చేస్తూన్న కృషి విస్తార మైనది. శాలా వాఙ్మయాన్ని కూడ పెంపొందిస్తున్నాడు. ఈతడు అలంకారశాస్త్రాన్ని అవగతం చేసుకొని వ్రాసిన విమర్శన వ్యాసాలలో ఈతని "వైష్ణవాలంకారికులు" (ప్రతిభ) మొదలైనవి ఇతని బుద్ధి నైశిత్యాన్ని ప్రదర్శిస్తున్నవి. అనేక సాహిత్య ప్రక్రియలలో సాధన చేస్తున్నవాడైనా, ముఖ్యముగా నాటికా కర్తగా నవ్యులలో విశిష్ట

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

స్థానాన్ని ఆక్రమిస్తున్నాడు. ఇతడు వ్రాసిన 'భార్యలసమ్మె' అనే నాటిక, వెఱ్ఱితలలు వేస్తూఉన్న అభ్యుదయ మార్గాలను వ్యంగ్యంగా విమర్శిస్తున్నటువంటిదై దేశంలో మంచి ప్రాచుర్యం సంపాదించి కవికి ప్రజలలో ఖ్యాతి నార్జించిపెట్టింది. ఈతని నాటిక లనేకాలలోని కథా వస్తువు ఔత్తరాహుల గాథలలోనివై కవిదృష్టినీ - అభిలాషను వ్యక్తము చేస్తున్నవి. ఆకాశవాణిద్వారా ఇతని నాటికలు శ్రోతృ హృదయాలకు ఆనందంకల్గిస్తూ ఉండడం గమనించదగింది. భారతీయ సంస్కృతినిగూర్చి పరిశ్రమచేసినట్టి 'నాగరికతా విస్తరణము' ద్వారా తెలుగులోకానికి జోస్యుడు మహాశయుని చక్కగా అందించినట్టి ప్రతిష్ఠ ఈతడు గడించుకొన్నాడు. అయితే ప్రాచీనదృష్టి మెండుగా ఉండడము వలన ఇతర యువకవులతో బాటుగా ప్రగతిమార్గాలలో నడవక ప్రాతబడుతున్నాడనవలె. ఏమైనా ఈతడు ఉపాధ్యాయుడుగా రాజ మండ్రి - సికింద్రాబాదు - ఒంగోలు - వేటపాలెం మున్నగుస్థలాలలో విద్యార్థులలో సాహిత్యచైతన్యాన్ని కల్గిస్తూఉన్న సారస్వతసేవకుడని కీర్తి గడిస్తున్నాడు.

పిల్లలమఱ్ఱి వేంకట హనుమంతరావు *:

ఈ దశకానికి ఐదారు సంవత్సరాలకు ముందే సాహిత్య వ్యవసాయాన్ని ఆరంభించి ప్రక్రియా వైవిధ్యంతో నేటికీ కృషిచేస్తూ, యువ సాహిత్యోపాసకులలో ప్రముఖ స్థానాన్ని స్వీకరించి కీర్తి ప్రతిష్ఠలు గడించుకుంటున్న వారిలో పిల్లలమఱ్ఱి ముఖ్యుడు. గుంటూరు మండలము బ్రాహ్మణకోడూరు గ్రామంలో ప్రసిద్ధమైన వైదిక కుటుంబంలో ఇతడు (31-12-1918) జన్మించినాడు. ప్రతిభా వంతుడైన ఈతడు సికిందరాబాదు మహబూబు కళాశాలలోనూ, హైదరాబాదు నిజాం కళాశాలలోనూ, విద్యాభ్యాసం చేసిన నాడు సన్నిధానం సూర్యనారాయణశాస్త్రిలవారికీ, కురుగంటి సీతారామ

* వావిలాల వారి కలం నుంచి.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

భట్టాచార్యులవారికి ప్రియశిష్యుడై వివిధ సాహిత్య మార్గాలలో పయనించి రసిక హృదయ రామణీయకతతోనూ, పాండిత్య ప్రాభవంతోనూ పరిచయం చేకూర్చుకొని సాహిత్యరంగంలో ప్రవేశించినాడు*. తొలికృతులలోని మాధుర్యంతో హైదరాబాదు మండలాలలోని యువకవిలోకాన్ని ఆకర్షించి "సాధన సమితీ" ప్రముఖ స్థాపకుడై (1939) కొంతకాలం అధ్యక్షపదవిని నిర్వహించి అవిచ్ఛిన్న ప్రభావంతో సాహిత్యకృషి సాగించినాడు. ఉత్తమ విద్యావ్యాసంగంకోసం ఈతడు ఆంధ్ర విశ్వవిద్యాలయంలో ప్రవేశించి♦ ప్రథమ శ్రేణిలో ఎం. ఏ. పట్టభద్రుడైనాడు (1943). విశ్వవిద్యాలయ విద్యార్థిగా ఉంటూ ఉన్నప్పుడు కూడా ఈ కవికుమారుడు వాల్తేరులో యువకులను అనేకులను ఆకర్షించిసాధన సమితికి శాఖ నొకదానిని కల్పించి 'ప్రత్యూష' (లిఖిత మాస పత్రిక) ద్వారా సభ్యుల రచనలను సంపాదించి ప్రకటించినాడు (1940-43).

పిల్లలమర్రి హనుమంతరావు

విద్యాభ్యాసం పూర్తి ఐన తర్వాత కొద్దికాలము హైదరాబాదు ప్రభుత్వశాఖకు ద్విభాషిగానూ, పిమ్మట పదేనిమిది సంవత్సరాలుగా గుంటూరు హిందూకళాశాలలో ఆంధ్రోపన్యాసకుడుగానూ ఉంటూ సాహిత్యంలో వివిధ విశిష్ట మార్గాలను అన్వేషిస్తూ ఈతడు విశేష కృషి చేస్తున్నాడు. గేయం, పద్యం, నాటిక, కథ, వ్యాసం, కావ్య విమర్శ, గ్రంథవిమర్శ, రేడియో ప్రసంగం, లేఖలు – మొదలైన

* సికిందరాబాదులో జమ్మలమడక సోదరుల (సూర్యచంద్రుల) మైత్రీ, సాహచర్యమూ అనాడు అంతర్వాహినిగాఉన్న ఈతనికవితానిర్ఝరిణికిశ్రోవలుకల్పించినవి.

♦ ఆంధ్ర విశ్వవిద్యాలయములోని ఈయన గురువులైన పింగళి - కాటూరి కవుల ప్రభావమీతని హృదయముమీద, గంటి - మల్లాది - వఝ్ఝల - దువ్వూరి పండితుల ప్రభావమీతని బుద్ధికైనా హెచ్చుగాపడి ఈతనిని సవ్యకవిగాను, యువపండితునిగాను తీర్చి దిద్దిన వనవలె.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

సమస్త సాహిత్యశాఖల్లో నడిచిన ఈతని లేఖిని ఉదాత్త వస్తువునూ కమనీయ కళావిన్యాసాన్నీ స్వాయత్తం చేసుకున్నది. ఈతని రచనలలో ప్రామాణికత సర్వే సర్వత్ర గోచరిస్తుంది. ప్రాచీనమూ, అధునాతనమూ అయిన సాహిత్య రసనల స్వరూప స్వభావాలను ఉత్తమ కవితావీధులలో విహరించే ఈతని సరససాహితీ హృదయం అందుకున్నది; కీర్తి ప్రతిష్ఠలను ఆర్జించి ఇస్తున్నది. కవి భ్రమరమై ప్రథమతః 'మధుకణములు'* (1940) సేకరించి సాహిత్య సరస్వతిని ఇతడు ఉపాసించినాడు. 'రవీంద్రుని కవితాత్మ పుష్పసౌరభమువలె ప్రతిపదంలోనూ వాసించే' "చిత్ర"ను 'అమూల్య ప్రతిబింబం'గా అనువదించి (1941) అందించినాడీతడు. కథకుడుగా ఈతడు అనంత కథానికా వైవిధ్యంతో ఒప్పారుతున్న 'వెలుగు నీడలు' (1942) ప్రచురించి ఉత్తమ కథకుల్లో ఒకడని పేరు పొందినాడు. రూపక రచయితగా 'వత్సల' (1949) 'దీపకళిక', వంటి ప్రౌఢమైన ఏకాంకికల నిర్మించినాడు. ఇవి ప్రదర్శితములై ప్రేక్షకులనూ, ఆకాశవాణిముఖాన వినబడుతూ శ్రోతలనూ ఆనందపరుస్తున్నవి.

ఈతనికి విశిష్ట స్థానాన్ని కల్పించి ఖ్యాతిగడించి పెట్టినది సాహిత్యవిమర్శ. ఆంధ్రసాహిత్యాని కున్న ఈ లోటును గమనించి ప్రాశ్చిమ విమర్శనా మార్గాలను అవలోడనం చేసి సంపాదించుకున్న యోగ్యతతో 'కవి - కావ్య' విమర్శకూ' ప్రాచీన - అధునాతన కావ్యవిమర్శకూ పూనుకొని ♦ ఈతడు విశేష సామర్థ్యంతో అధికారిక విమర్శను నిర్వహించినాడు. నేడు ఆంధ్రసాహిత్య లోకంలో విమర్శకశేఖరుడై అర్హమైన తన ప్రథమ తాంబూలాన్ని అందుకుంటున్నాడు‡. "సాహిత్య

---

*"అన్ని ఖండకావ్యాలు, నవ్యకవిత్వానికి చెందిన క్రొత్త పోకడలకు సంబంధించినవే! వీరిది నడకలేని నాటుకవిత్వం కాదు. హృదయంగల కవి...", కృష్ణాపత్రిక.

♦ ఈయన కలానికి రెండు వైపులా పాళీలున్నవి. —ఆంధ్రశిల్పి.

‡ నవ్యాంధ్ర సాహిత్య చరిత్రకారుడుగాకూడ గణన కెక్కుతున్నాడు.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

సమాలోచనము*" (1946) - "సాహిత్యసంపద"♦ (1949) - "సాహిత్య సమీక్ష" (1950) ఈ శ్రేణికి చెందిన ఇతని ముద్రిత గ్రంథపరంపర. "పంచవటిపర్యాలోకనము" (1944) లో ఒక ఖండకావ్యం ఎలా విమర్శితము కావలెనో ఈతడు సహృదయ దృష్టితో నిరూపించి చూపినాడు. 'నిశితబుద్ధి అయిన ఇతని విమర్శనలు విషయ వివరణలో విశదములై భావోత్తేజకములై ఉన్నవి' (శివశంకరశాస్త్రి) : రసికత, భావుకత, విన్యాసపరిజ్ఞానము, సమన్వయశక్తి, సరసహృదయము - మొదలైన ఉత్తమ విమర్శక లక్షణాలన్నీ ఇతనిలో రూపొందినవనడం అతిశయోక్తి కానేరదు.

'పిల్లలమర్రి' ఒక సాహిత్యకేంద్రం. నేటి యువక సాహిత్య లోకంలో ఈతడొక ప్రత్యేక వ్యక్తి; సహృదయుడు - భావుకుడు, కవి†, కథకుడు, నాటికాకారుడు, విమర్శకుడు, సంపాదకుడు*, అధ్యాపకుడు, వక్త. వక్తగా ఈతడు ఉదాత్త వస్తువుతోనూ, ఆధికారిక ప్రవచనంతోనూ, శ్రావ్య కంఠంతోనూ,

---

* 'వాస్తవమున కిది లక్ష్యలక్షణ సమన్వితమైన ఆంధ్రసాహిత్య చరిత్రమన్న అత్యుక్తి కాదు.' —మల్లంపల్లివారి ప్రవేశిక.

♦ "Sahitya Sampada'is charactarised dy a wise selectlon of themes and an attractive presentation." —Dr. C. R. Reddi.

'పదునాఱవ శతాబ్దము మొదలు నేటి వఱకుగల మహాకవులలో పదునొకండుగుర కావ్యరచన యందలి మఱుగు మెఱుగులను ఇందు వివరించినారు. ప్రాత క్రొత్త త్రోవలు రెంటియెడను సమానమైన సహానుభూతిని అభిమానమును వెలువరించిన ... ఇది యొక అఖండ గ్రంథమేయై తెలుగులకు కావ్యరసానుభవమునకు చక్కని మార్గదర్శకమై యున్నది.' —రాళ్ళపల్లివారు.

† ఆధునిక గేయరచయితలలో ఈతడు ఉత్తమశ్రేణికి చెందిన వాడనవలె. ఈ కవికుమారుడు వ్రాసిన శారదాస్తుతి - కాపుపాటలు - ఆంధ్రాభ్యుదయం మొదలైన గేయాలు ప్రసిద్ధాలు.

* ఆంధ్ర రిపబ్లిక్ అనే వారపత్రికను కొందరిసాయంతో గుంటూరునుండి నిర్వహించినాడు కొంతకాలం.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

ఉన్నతమూర్తితోనూ, సభ్యులను ఆకర్షించి ఆనందింప జేస్తున్నాడు. భారతి, ప్రతిభ, ఆంధ్రశిల్పి, తెలుగుతల్లి, వాణి - మొదలైన పత్రికలన్నిటిలో తరుచుగా రచనలను ప్రకటిస్తూ యువకలోకానికి కళాశాలలోనూ, బాహ్యప్రపంచములోనూ వెనుక నొక వెలుగై చైతన్యాన్ని ఇచ్చి ప్రోత్సహించి, అనేకసమాజాలకు ‡ కారణభూతుడై ప్రవర్తిస్తూ, ఆకాశవాణిముఖంగా సాహిత్య సద్గోష్ఠులలో పాల్గొంటూ సాహిత్య సంచలనం కల్గిస్తున్న సాహిత్యాచార్యుడు. ఈతడిచ్చిన వెలుగును అందుకొని ఉత్తేజితులై సాహిత్య దీపాల వెలిగిస్తున్న యువక కవి లోకం క్రమశః వింత కాంతులతో విశాలాంధ్ర సాహిత్యవీథుల అలంకరిస్తున్నది. ఇతని 'శారదాపీఠం' ఒక శారదాపీఠం! ఇతడే ఒక శారదాపీఠం!!

వావిలాల సోమయాజులు:

ఈ కాలానికి పూర్వంనుంచే (1935) భారతి, ప్రతిభ, ప్రజామిత్ర - ఇత్యాది పత్రికలముఖాన సర్వతోముఖంగా సాహిత్యకృషి చేస్తూఉన్న ఈ యువకవి ఉత్తమ ప్రతిభావంతుడు. గుంటూరు మండలంలోని విప్రులపల్లె అగ్రహారంలో (18-1-1918) జన్మించినాడు. మాతాపితృవంశాలు రెండూ యజన యాజనా శీలంతో బహుతరాలుగా ప్రవర్తిల్లిన ఉత్తమ వైదిక కుటుంబాలు. తత్ఫలితంగా ఈతనికి సనాతన సంప్రదాయజ్ఞత కొంత అలవడింది. ఈతడు యౌవనారంభం నుంచీ ఉత్తమ భావుకుడు, కళాశీలి, శైలూషుడు ఈతని వ్యక్తిత్వాన్ని గమనించి దోహదక్రియలుచేసి ప్రథమదశలో కొంత ప్రభావాన్ని నెరపిన పెద్దలు శివశంకరశాస్త్రి, మారేమండ రామారావుగారలు. తెలుగుభాషను అభిమానశాఖగా స్వీకరించి 1937 లో బి. ఏ., పరీక్షలో పట్టభద్రుడైనాడని అనడం ఇతని వ్యుత్పన్నతకు

---

‡ సరస సారస్వతసమితి, ఆంధ్రసాహిత్యమండలి, కవితావనం, జ్యోత్స్నా సమితి మొదలైనవి.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

ఒక కొలబద్ద కానేరదు. ఇతని వివిధ సాహిత్యశాఖా వ్యవసాయాన్ని పరిశీలిస్తే వయసుకుమించి పరిశ్రమచేసిన ప్రౌఢ యువకుడని తట్టి

వావిలాల సోమయాజులు

తీరుతుంది. ప్రాచీన ధోరణినీ, నవఫణితినీ 'సమఘాయా'లో సమ్మేళనం చేసుకున్న పాండిత్య స్ఫోరకమైన రసజ్ఞత* ఇతని కావ్యరచనలో సర్వత్ర గోచరిస్తుంది. 'భారత జయఘంటా', 'ఆపకండీరథము', మొదలైన గేయాలూ, 'సౌగంధిక', 'సాక్షాత్కారము' లవంటి గద్య పద్య నాటికలూ రేడియో ముఖంగా ప్రాచుర్యాన్ని పొందుతూ ఈతనికి కీర్తినిగడించి పెడుతున్న వి.పల్నాటివీరగాథను "నాయకురాలు" అనే నామంతో రూపకంగా రచించి గుంటూరు నాట్యసమితి వారిచే, ఆంధ్రదేశంలోని వివిధప్రాంతాలలో ఆడిస్తూ, ఉత్తమ నాటక

---

* ఈశ్వరుని ఉద్దేశించి ధూర్జటి పలికినట్లుగా 'మహాత్కాంక్ష' అనే ఖండ కావ్యంలో ఈ కవి కుమారుడు చెప్పిన ఈ వాక్యాలు హృదయంగమభావాలకూ, ఆర్ద్రతో ద్వేగాలకూ నిదర్శనాలు; ఉదాహరణాలుగా రెండు–

తనువు న్నిత్యముగా నొనర్పు మిలపై దాసుండనై కొల్తుని
న్ననవచ్చిన్నతకాళహస్తి, నటుకాదా జన్మమే లేని నీ
గణమందొక్కనిగా గ్రహింపగదె – ఆ కైలాససంధ్యానట
ద్గణ మందొక్కడనై రచించెదను భర్గా నృత్యగీతమ్ములన్.

శాకోక జన్మమిచ్చి భువి నన్ననియింపగనిమ్ము స్వామి! నీ
వాకిట బిల్వ వృక్షమటు వత్సలతన్ – దినముల్ దినమ్ము ప
త్రాకృతితో త్వదీయ పదహల్లకవీధి నలంకరింతు భా
మాకమనీయ దేహమున హ్లాదము కూర్చెద నేత్రపంక్తికిన్.

(3)

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

రచయితగా విఖ్యాతి గడించుకుంటున్నా డీతడు*. ఇతడు అభిమా
సాహిత్యశాఖగా "వ్యాసాన్ని" స్వీకరించినట్లు కనిపిస్తున్నది†. కథానిక
నవలాది ప్రక్రియలలోనూ ఇతడు తన ప్రత్యేకతను కాపాడుకుంటూ
రచన సాగిస్తున్నాడు. రచనలలో 'ప్రాత- క్రొత్తలమేలు కలయిక
విషయవైవిధ్యము, బాహు గ్రంథసారము హెచ్చుగా ఉంటూ
యువ రచయితలలో ఇతనిని విశిష్టునిగా గణించేటట్లు చేస్తున్న
స్ఫురద్రూపమూ, శ్రావ్యకంఠమూ, ఆకర్షణీయమైన ఉపన్యాసధోరణి
కలిగి ఈయన నేటి వక్తలలో గణన కెక్కుతూ ఉండటం గమని
దగ్గ విషయం. సాహితీసమితి యువసభ్యులలో ఈతడు మంచి భవితవ్య
కలవాడు. గుంటూరు శారదానికేతనం ప్రాచ్యభాషా కళాశాల
షుమారు ఎనిమిది సంవత్సరాలు ప్రధానాధ్యాపకుడుగా వ్యవహరిం
యువతీ హృదయాలలో సాహిత్య స్పందాన్ని కల్గించి, ప్రస్తుతం ఆపట్ట
లోనే హిందూకళాశాలలో పండితుడై అనేక యువసాహిత్యసాధకుల
ప్రోత్సాహమిస్తూఉన్న ఈ వ్యక్తి ఒకచిన్న విజ్ఞానకేంద్రమే అనవ

* "ఇది చదువుకోటానికెంత ఆకర్షకంగా ఉందో, ప్రదర్శించడానికి కూడ
అంత రక్తి కట్టుతుంది. మనకీమధ్య వెలువడిన నాటకాలలో ఇది ఒక గొప్పనాటకం
మనం లెక్కించుకోవచ్చు ... ... పాత్రపోషణలో కొన్ని ప్రత్యేకతలు చూపి
చారు ... శ్రీ శివశంకరశాస్త్రిగారికి అంకితమిస్తూ వ్రాసిన పద్యాలు, ఇంకా కొన్ని
పాటలూ చక్కని ఖండకావ్యాలుగా సారస్వతంలోకి చేరగలవు. ... "

— సూరంపూడి భాస్కరరావు: 'ఆంధ్రశిల్పి

† 'పుష్పలోకం', 'భ్రమరాన్వేషణము', 'సాహిత్యంలో చంద్రుడు', 'మలయ
నిలుడు' మొదలైన వ్యాసాలు (భారతి) ఆంధ్రసాహిత్యంలో వ్యాససాహిత్యా
నూతనాలంకారాలు. ఇతని 'స్తోత్రపాఠం' 'శత్రువులు - శత్రుత్వం' వంటి (ఆం
వారపత్రిక) వ్యాసాలూ కులాసా ధోరణిలో నడిచినా వ్యక్తి వైశిష్ట్యాన్ని గుర్తిం
జేస్తున్నవి. చారిత్రక దృష్టితో వ్రాసిన 'ఆంధ్రులూ - సంగీతనాట్యాలు', వం
వ్యాసాలు - తాత్త్వికదృష్టితో నడిచిన 'శబ్దము- శబ్దసంపద, 'గణపతి' 'నవ్వు' 'ని
వంటి వ్యాసాలు విచిత్రమార్గాలలో నడిచినవి. వివాహమూ, మతమూ, ఇతనిని ఆ
ర్షించటంవల్ల మతసాంఘిక వ్యాసాలు కొన్ని ఈ రచయిత ప్రచురించినాడు. సాహి
విమర్శకు "దీక్షిత దుహిత విమర్శ" ఒక చక్కని ఉదాహరణ. ఇతడు దక్షిణదే
సాహిత్యమును గురించి విశేష పరిశ్రమచేసి ప్రచురించిన వ్యాసాలు (భారతి) ప్రామా
ణికతను తెల్లడిస్తున్నవి. పరిశోధకుడుగా కూడ కొంత కృషి చేస్తున్న యువపండితుడు.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

పైడిపాటి విద్వాన్ :

నవ్యసాహిత్య సాధనచేస్తున్న యువకులలో ఈయన గొప్ప ఉత్సాహవంతుడు. కృష్ణాజిల్లా శాయపురానికి చెందినవాడై (జననం 22-2-1918) స్కూలు ఫైనలు, విద్వాన్ పరీక్షలను ఇచ్చినాడు. చిన్నతనంలోనే అవధానాలు చేసి కొంత ఉబలాటమూ ఉపజ్ఞా చూపెట్టినాడు; నవ్యకవిత్వం పైన ప్రీతికలిగి గేయసాహితిని తూణీరం(1941)- దేశం (1942) - దశావతారాలు (1947) - జ్యోతిస్తరంగిణి - అన్న సంపుటాలద్వారా పెంపొందించిన నవ్యుడు. వీటిలో కవికున్న భావోద్వేగమూ, ఆంధ్రాభిమానమూ స్పష్టముగా కన్పిస్తవి. అష్టపదులధోరణి అలవరుచుకుని దశావతారాలను * తెలుగులో పట్టించిన ఈయన ప్రతిభ అభినందింపదగినది. ఆధునిక గేయరచయితలలో ఈయనకొక స్థానమున్నది.



---

* ఉదాహరణ కొక్కటి చూడండి :

జృంభిత మునిజన శాపరూపులై
కుంభినిపై కనకాక్ష కశిపులై
గండు మిగిలి, కనకాక్షుడు వరుణుని
చెండి, రసాతలమేగి, బంతిగా
నేలమోయు తొలికిటిని చివ్వకై
తూలి పిలువ ; నతి ఘుర్ఘురతక్ష పెను
కోలకత్తులను చీరి రాక్షసుని
ధారుణి ధర్మోద్ధరణ మొనర్చిన
వరాహావతారా!

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

నృత్యయోగ్యాలైన గేయాల్ని వ్రాస్తూ ఈయన మంచి ప్రచా రములోకి వస్తున్నాడు*. నీలం (1942)-అనే కథలసంపుటీ, ఆంధ్ర శ్రీ (1944) - అనే ఖండకావ్యసంపుటీ, ఉషాసుందరి † (1946) అ నాటకం, 'కవిరాజు' అనే (జన్మభూమి పత్రికలో వరుసగా ప్రచు మైన) నవల, రామలింగేశ్వరశతకము, (1947) 'శతపత్ర' మనే ధ్వ ప్రధానమైన ఖండికా సముచ్చయమూ - ఈకవి సాధనము బహు ముఖమైనదని వ్యక్తపరుస్తున్నవి. ఈయన స్వతంత్రుడు. కీర్తికాముడు అతి నవ్యధోరణిని తీవ్రంగా అపహసిస్తూ, అధిక్షేపిస్తూ గేయా వ్రాసినా డీయన. హృదయంలోని ఉద్వేగాన్ని ధూమకుడునూ కలంలో కన్పింప జేయడంలో ఈయన శక్తిమంతుడు-నవ్యసాహిత్యరంగములో ఈయువకవి ఈకాలానికి అలజడి కల్గించిన సాధకులలో ఒకడనిమాత్ర గుర్తింపవలె.

సంపత్:

నవ్య సాహిత్యరంగములోకి పైవారి తర్వాత వచ్చిన వా నవ్వటికీ, చిత్రకవితా రచనలను చేయడాన్నిబట్టి శ్రీ. శ్రీ తో చేర దగినవాడై నప్పటికీ ఈతడిక్కడే ప్రస్తావింపబడడంలో కారణమేమి

---

* 'త్రిలింగదేశం మనదేనోయ్' అనే ఆంధ్ర జాతీయగీతమని ఒకటి వ్రా మంచి ప్రచారము గావించినాడు.

† "ఇందు దేశకాలపాత్రోచితమైన భాష ప్రయోగింపఁబడినది. రామదా తానీషా సంభాషణాదికము వినినప్పుడు నాకు దిట్టకవి నారాయణకవి వ్రాసిన చ జ్ఞప్తికివచ్చి మిక్కిలి యానందము కలిగినది, మరియు డొక్కావారి చరిత్రమును చున్నప్పుడు నేను తన్మయుడనైతినను టతిశయోక్తి కాదు."

— శ్రీపాద కృష్ణమూర్తి శాస్త్రి

† "మీ కవితాకలం చిందుల్లోని భావగర్భిత పౌఢాంగనా వ్యంగ్యవిల విన్యాసాన్ని అరమోడ్పు కన్నులతో అర్థం చేసుకొంటూ ఆనందిస్తున్నాను."—స్థా

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

అంటే-ప్రాచీనుల పాండితిని, నవ్యుల భావుకతను, అభ్యుదయవాదుల ఆవేదనమును కల్గిన విశిష్టవ్యక్తి కావడమే, 'సంపత్' అచ్చమైన కవితా హృదయం, గుచ్చుకునే వాక్పటిమ కలవాడు. మైసూరు రాష్ట్రములోని వెంకటాపురంలో (20-10 1917) జన్మించినాడు. పుట్టినది పండితవంశం కావడంవల్ల సంస్కృతాంధ్రాలలో ప్రవేశము సహజముగా చిన్ననాటనే కల్గిన దీయనకు. సరిహద్దులలో నివాసం చేయడం కారణంగా తమిళ కన్నడాలు గ్రహించినాడు. అనంతపురం లోనే చిన్ననాటినుంచి బి. ఏ., దాకా విద్యాభ్యాసము చేసినాడు; అభిమానాన్ని పురస్కరించుకొని తెలుగు ఎం. ఏ., అయినాడు; ఉద్యోగార్థము బి. ఇడి కూడ చేరింది దానిప్రక్కన. ఈతని రచనలు భారతీత్యాది పత్రికలలో ప్రచురితమౌతూ మంచి ప్రతిభావంతుడని నిరూపిస్తున్నవి. విశ్వనాథ - దేవులపల్లి - శ్రీ శ్రీ ల వెనుక చకా చకా సాహిత్య వీధులలో నడుస్తూ, వారినిమీరి నడవవలెననే ప్రయత్నం కలవాడులా కన్పిస్తాడు. భాషలో విశ్వనాథ- భావములో దేవులపల్లి - రచనలో శ్రీ శ్రీ - ఇతనిని ఆకర్షించి నారనవలె. ఈ ముువ్వురు కలసిన మూర్తే 'సంపత్'. కవితాకన్యను గిరగిర వివిధ ఛందోమార్గాలలో త్రిప్పుతూ చూపరులను, పాఠకులను దిగ్భ్రాంతులను చెయ్యజాలిన ప్రజ్ఞకలవా డీతడు. 'విశ్వకవి వాల్మీకి' 'కైలాసగంగ' నడిచిన పద్ధతిని - వానిలోని కవి హృదయాన్ని-భాషలోని పాటవాన్ని తిలకిస్తే ఈతనికితడే సాటి అనిపిస్తాడు; గేయం - పద్యం - కథ - నవల - ఈ ప్రక్రియల నన్నిటినీ సాధించినాడు. కాకినాడ - రాజమండ్రి - అనంతపురము (ప్రస్తుతం) కళాశాలలలోని విద్యార్థుల కాంధ్రోపన్యాసకుడై, నిరంతరమూ గోష్ఠివలన సానలు తీరుతున్న ఈతని కవితాప్రతిభ దినదినానికి నవనవోన్మేషం పొందుతున్నట్లు కన్పిస్తుంది. నవ్యసాహిత్య వీధులలోని మూడుమార్గాలలోను దర్జాగా దర్పంతో నడవడానికి తగిన స్తోమతున్నట్లు ఈయన రచనలే చెప్పగలవు. సాహిత్యములోని ప్రాచీన, నవ్య, అతి నవ్య ధోరణులను తనలో ఇముడ్చుకున్న 'సంపత్' ఎన్నదగిన నవ్యుడు.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

पुस्तकालय

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

పై నుల్లేఖించిన యువకులేకాక ఈకాలాని కెందరెందరో కృషి చేస్తూ నవ్యసాహిత్య వ్యాప్తికి కారణభూతులయిన వారున్నారని పూర్వమే గమనించినాము. అయితే వారందరిలోను పై నుల్లేఖించిన వారిలోగల సర్వతోముఖ ప్రజ్ఞ కన్పడదు. ప్రథమ ద్వితీయ శ్రేణులకు జెందిన నవ్యులలో ఏ నలుగురైదుగురో తప్ప చాలవరకందరూ సృజన శక్తి కలవారేగాని విమర్శకులుకారు. కాని యీపైన ఉల్లేఖించిన యువబృందములో ఇంచుమించు అందరూ అటు కావ్యస్రష్టలు, ఇటు విమర్శకోత్తములును; వివిధసాహిత్య ప్రక్రియాసాధనవల్ల, నక్తృత్వ ప్రజ్ఞ కలిగి ఉండడంవల్ల, తదితర యువ సాహిత్యకులకన్నా పైవారు నవ్యసాహితీ చరిత్రలో ప్రత్యేకస్థానమును గడించుకొంటున్నారు.

ఇక ఈకాలానికి వెనకముందుగా (1940-45) జరుగుతున్న నవ్యాంధ్ర సాహిత్య వ్యవసాయాన్ని కొంత అవలోకించుదాము :

సాహిత్య వ్యవసాయ సమీక్ష*:

1938 ప్రాంతానికే కొత్తనీరు బాగా వచ్చినది, శ్రీ శ్రీ-ఉమా మహేశ్‌లు ఈ నీటికింద కొత్తవ్యవసాయం ప్రారంభించారు. అది వాస్తవికరచనలన్నారు. కవి పిచ్చివానితో సమానమన్నారు. కవిత్వం పిచ్చిమాటల్లాగా సమన్వయం ఉండనక్కర లేదన్నారు. ఇంకేమి? ఈ పద్ధతి తేలికచేసింది కవిత్వాన్ని. ఉపపత్తి లేని యువకులంతా వెఱ్ఱికూతలు కూయడం ప్రారంభించినారు. అదేమిట్రా అంటే 'పొయట్రీ' అన్నారు. పండితులు లెక్కచేయలేదు. నవ్యకవులు మనల్ని తలదన్నారేమా అని విస్తుబోతున్నారు. నోటికొచ్చినట్లు వాగడం కవిత్వమై పోతున్నది!

కొత్తనీళ్ళు పాతనీళ్ళను పారదోలాలనే భావం రేకెత్తింది. కొందరిలో అందుకని దోషాల్ని ఎన్నబూనారు. ప్రబంధాలు పీరిదూష

---

* 1945 లో "మీజాన్ పత్రిక"లో నేను వ్రాసిన వ్యాసమునే యిక్కడ ప్రచురించుచున్నాను.
—పి. వేం. హా.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

ణకు గురిఅయినై. సంస్కృత పదబంధాలు శృంగార రసాధిక్యము వీరి ఏవగింపుకు కారణాలు. పైగా ప్రజాజీవితం పూర్వకవిత్వంలో ప్రతిఫలించటంలేదనే దోషాన్ని ఆరోపించినారు. ఈ యేవగింపంతావచ్చి వచ్చి సంస్కృతంమీద విరుచుకొని పడింది. తాపీ ధర్మారావుగారు దీనికి నాయకుడు. పూర్వ సాహిత్యంమీద తిరుగుబాటు తెస్తున్నాడు. సుకుమారులైనట్టి కష్టపడడానికి ఓపికా, శక్తీలేనట్టి విద్యార్థులలోని అలసత్వాన్ని ఎక్కువ చేసింది వాదం! ఇంకేముంది: ఎటు చూచినా విమర్శలు, తేలికరచన లెక్కువైనవి.

ఈ విధంగా సాహిత్యదృష్టిలో మార్పు వచ్చినది. ఈ ఉద్యమాలద్వారా చేసినకృషి పరిణామంలో విషమంగాఆకారందాల్చింది. ఈ విపరీత ఫలసాయానికి పండితులు కలవరపాటుచెందుతూనే ఉన్నారు. వాళ్ళలో జరుగుతున్న సంఘర్షణ ఫలితంగా కొంత కార్యం జరిగింది. భాషాసంప్రదాయాల్ని భద్రపరచవలసిన బాధ్యత వీరు గుర్తించారు. సభల్లో ఊకొన్నంత మాత్రాన (సమాన ఉపపత్తి ఉన్నది గనకనా) ఏమీ ప్రయోజనం లేదనుకున్నారు. మర్యాదా మాటా తెలియనివారితో జగడ మెందుకనుకున్నారు. కాబోలు గ్రంథ రచన సాగించారు. "సులభీకృత చంధఃకళ" అని నెల్లూరునుంచి ఒకరు, 'నవరసగంగాధర'మని జమ్మలమడకవారు, 'తత్సమ చంద్రిక,' "నరస భూపాలీయ వ్యాఖ్య" లంటూ సన్నిధానంవారు, 'శారదా గమనం' అంటూ అప్పల జోగన్న శాస్త్రిగారు, 'ధ్వన్యాలోకానువాదం' భాగవతుల కుటుంబశాస్త్రి, పంతుల లక్ష్మీనారాయణశాస్త్రి వేదాల తిరువేంగళాచార్యులు గారలు - 'ప్రతాపరుద్రీయ యశోభూషణం," 'అలంకార వసంతం' అని చలమచర్ల రంగాచార్యులుగారు కృషిచేసి గ్రంథాల్ని తెలుగులోకి అనువదించినారు. ఇదొకవిధంగా సాహిత్య సంప్రదాయానికి పాటుపడ్డారు. లాక్షణిక భాషా ప్రచారానికి పండితులింకా పాటుపడుతూనే ఉన్నారు. వ్యావహారిక భాషవల్ల మాండలికాలవరోధం కల్గించుచున్నందు వలన దానిపై కొంత వైముఖ్యం ఏర్పడుతున్నది.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

ఇలా ఉంటూ ఉంటే మనం ఎంతసేపూ తెలుగులో తర్జన భర్జనలు చేసుకుంటున్నాం; దీనితో కాలయాపనమౌతున్నది; ఆంధ్రేతరులకు మనల్నిగురించి చెప్పవలసిన బాధ్యత ఉన్నదని గుర్తించారు కొందరు. నిర్మాణ కార్యక్రమం కావాలి కాని ఊరికే గాలి పోగు చేయడంలో ప్రయోజనం లేదనుకున్నారు. మతసామరస్యం లేకనే మన భారతదేశమిలా ఉన్నదనీ, పరస్పరావగాహనకు అవకాశాలు ఏర్పరుస్తేగాని ప్రయోజనంలేదనీ గుర్తించినారు. ఈ అభిప్రాయాలు, "హైదరాబాదాంధ్ర సాహిత్య పరిషత్తు"గా రూపుతాల్చినవి. విమర్శనకు పరిశోధనకు మంచితావిచ్చిందిది. నిజాముచరిత్ర వచ్చింది. ఆంధ్రవాఙ్మయ చరిత్ర ఆంగ్లంలో కురుగంటివారు ప్రచురించినారు. పి.ఇ.యన్ వారుకూడా ఈకాలానికే డా. పి టి. రాజుగారిచేత తెలుగు వాఙ్మయంమీద ఆంగ్లంలో చిన్నగ్రంథం వ్రాయించి ప్రచురించినారు. ఆధునికాంధ్ర వాఙ్మయాన్నంతా పోగుచేసి దానికి నిర్దిష్టాకారాన్నిచ్చి చరిత్రగా గ్రథించడం ఒక్కరివలన అయ్యేపనికాదు. కురుగంటివారు నిర్మొహమాటంగావిమర్శలురాకపోవడంవలనసాహిత్యలోకంతప్పుదోవల్లోకి పోతుందని "నవ్యాంధ్ర సాహిత్యవీథుల్లో" ఋజువు పరిచినారు. జంకులేని విమర్శ తెలుగులోకంలో ఇంకా నిర్మింపబడాల్సే ఉన్నది. 'నేటికవిత్వం' మని సుందరాచారిగారి చిన్నప్రచురణ వచ్చింది. మతసామరస్యం కూరుస్తూ చాలకృషిచేసి 'ఖుర్ అన్ షరీఫ్'కు వ్యాఖ్యవ్రాసినారు ఖాసింఖాన్‌గారు; వేమన తత్వాన్ని ఉర్దూలో ప్రొఫెసరు టోపాచే వ్రాయించారు. తలలన్నీ ఒక చోటకూడని ఈదుస్థితిలో భారతదేశానికిలాంటి గ్రంథాలు ఐక్యత కూర్చవచ్చు. మత వైషమ్యాల్ని తొలగించుకోవాల్సినకాలం కదా యిది! కథానికలు తెలుగులో కుప్పతిప్పలుగా వస్తున్నాయి. ఇందుకు లక్షణాదికం మథించిన గ్రంథం కావాల్సిన కొరత కొంతవరకు తీర్చారు, ఖాన్‌గారు తామొక గ్రంథం ప్రకటించి; ఆంధ్రలోకాన్నంతా ఆకట్టుకొని, విజ్ఞాన సర్వస్వం (Encyclopedia) తెలుగులో వ్రాయించ ప్రయత్నించినారీ పరిషత్తువారు. మాగంటి బాపినీడుగారు అక్షరజ్ఞానమున్న

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

ఆంధ్రుడికి ఉపయోగపడేందుకు "ఆంధ్ర సర్వస్వము"ని వివిధాంశాల మీద ప్రముఖులచేత వ్యాసాలను వ్రాయించి సంపాదించినాడు. ఈ కృషి యెన్నదగినదే.

గాలి కబుర్లతో ఏమీ ప్రయోజనం లేదనీ, ఆగాలే విజ్ఞానం అయితే సార్థకం అవుతుందనే ఉద్దేశంతో ప్రతాపరెడ్డి, బిదురు శేషయ్య, రంగాచార్యులు, భాస్కరభొట్ల, బి. వి. రమణరావు, ఇల్లిందల సీతారామ రావు మొదలైన సాహితీప్రియులు "విజ్ఞానవర్ధినీ పరిషత్తు"ను స్థాపించి సేవజేస్తున్నారు. "సవ్యాంధ్ర సాహిత్యవీథులు" కారణంగా సాహితీ సమితి తిరిగి సంచలించడం ప్రారంభించింది. "నిజాం రాష్ట్రాంధ్ర సారస్వత పరిషత్తు" తత్కారణానే ప్రారంభమైనట్లు పత్రికలు గోలకొండ చెప్పుతున్నాయి. ఏతత్ సంస్థ మూలంగా కొంత వాఙ్మయ వ్యవసాయం జరుగుతూ వచ్చింది. ఆంధ్రాణంలో ఆంధ్రభాషాభిముఖ్యము అలవరచాల్సిన అవసరం చాలా ఉన్నది. దానికోసం జిల్లాప్రతినిధులద్వారా యీ పరిషత్తు మంచి ప్రచారం చేస్తూఉన్నది. ఖండవల్లి బాలేందుశేఖరం, బిదురు శేషయ్య, కాళోజీ నారాయణరావు ప్రభృతులు మంచికృషి జేస్తున్నారు. వరంగల్లు, ఖమ్మంలలో చక్కని సాహిత్యాభిరుచి అలవడుతున్న సూచన లగుపిస్తున్నాయి. సాహిత్య సమావేశాలు జోరుగా సాగుఉన్నాయి-గ్రంథాలయాలద్వారా సర్కారు, నిజాం ప్రాంతాల్లోని ఆంధ్రులు చేతులు కలిపారు. పాతూరి నాగభూషణం చాల పాటు పడుతున్నాడీవిషయంలో. ఖమ్మంలో "హస్కర్స క్లబ్" అని కొందరుచేరి గ్రంథప్రచురణం చేస్తున్నారు". పులిజాల హనుమంతరావు కవితావేశం కలవాడై సాధన చేస్తున్నాడు. అంబడిపూడి వెంకటరత్నం వ్రాసిన దక్షిణ ప్రచురించారు. అయోధ్య రామయ్య అనే యువకవి 'ఘంటారావం' ఇత్యాదులద్వారా బయటికి వస్తున్నాడు - "భాషార్ణవ"మని వ్రాసి నెల్లుట్లవారు వైదికి - నియోగి

(10)

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

వైషమ్యాలను శేకెత్తించడానికి వెనక్కు నడుస్తున్నాడు, ఈ ఇ
వదో శతాబ్దములో! "తరణి" అనే మాసపత్రిక పెట్టి 'సిద్ధాంతి'గార
కొంత సాహిత్య వ్యవసాయానికి క్షేత్రం కల్పిస్తున్నారు. వైషమ్యా
మూలకంగా దివ్యవాణి గోలకొండ, మీజాన్ లలో కొంత వాఙ్మయ
పెరిగింది - దీనివలన కొందరు రచయితలు బయటికి వచ్చారు
ఆంధ్ర సారస్వత మహాసభ, అనిపెట్టి దాని తరఫున సమావేశాలు
జరిపి సాహితీలోకానికి అ. వె. దత్తాత్రేయ శర్మగారు మం
సేవజేసినారు. తత్ఫలితంగా "ఆంధ్ర శ్రీ" అనే సంచిక వచ్చింది.

ఈకాలానికే యువకవులనేకసంస్థలద్వారా సాహిత్యవ్యవసాయ
సాగిస్తున్నారు. నరసరావుపేటలో "నవ్యకళాపరిషత్తు"స్థాపించి దేశిరా
కృష్ణశర్మ, అనిశెట్టి సుబ్బారావు; బెల్లంకొండ రామదాసు, మాచిరా
ఏల్చూరి సుబ్రహ్మణ్యం, పోల్చూరి ఆంజనేయప్రసాద్ మొదలైన
వాళ్ళు నారుమళ్ళు కట్టుకున్నారు. బెజవాడలో "వ్యాస సారస్వ
సమితి" అని కొంత కృషిసాగిస్తున్నారు. కొందరు ఏలూరులో
సాహిత్య మండలి" అనిపెట్టి సామవేదం జానకిరామశర్మ, సింగర
చార్య, పైడిపాటి విద్వాన్, సోమంచి లింగయ్య, కొనకళ
వెంకటరత్నం మొదలైనవాళ్ళు కృషి చేస్తున్నారు. 'ప్రవరుడు
మాయావిలసనమ' ని సామవేదంవారి పుస్తకం - 'శ్రావణి' అ
వాళ్ళ సంచికా తత్ఫలితాలు. కందుకూరి రామభద్రరావు బీదలతో
కలిసిమెలసి ఆయ ననుభవిస్తూన్న 'వేదన'ను ప్రచురించాడు
దేశి "కవితామండలి" పెట్టి ఘంటశాల నుంచి శివరామకృష్ణ
గొట్టిపాటివారు కృషి చేస్తున్నారు - ప్రచురణాలు శర పరంపరవ
వస్తున్నవి. చిన్నపిల్లలకు గొట్టిపాటివారిపాటలు, రచనలు చాలాఉప
రిస్తున్నాయి - కర్లపాలెం కృష్ణారావు, వారణాసి వెంకటేశ్వర్లు అ
కర్షకులు గ్రంథమాలలద్వారా చక్కగా సాగుబడి చే
న్నారు. యువకావ్యాలయం మద్రాసుచేరి చక్రపాణి, చల

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

కొడవటిగంటి, సముద్రాల, గోఖలే (మూగజీవాలు,) మొదలైనవాళ్లు చేస్తున్న కృషిని ప్రచురిస్తున్నది - అనంతపురంలో నవ్యకవిత్వానికి ప్రాపకం యిచ్చే సమితులు కృషి చేస్తూనేఉన్నాయి - వరంగల్లులో రామానుజరావు మొదలైన వాళ్ళు "కాకతీయ కళాసమితి" అని నడుపుతున్నారు. తిరుపతిలో 'సారస్వత సమితి స్థాపింపబడింది. ఆచార్యులు మొదలైనవాళ్ళు కృషిప్రారంభించారు - ఆంధ్రవాఙ్మయ సేవాసమితి తరఫున బెల్లంకొండ చంద్రమౌళీశ్వరశాస్త్రి, నల్లాన్ చక్రవర్తులవారు కృషిచేస్తూనే ఉన్నారు - "విధురవీణ" తత్ఫలితంగా వచ్చింది ఆచార్యులవారిది. ఊటుకూరి సత్యనారాయణరావు అనార్కలీ' మొదలైన నాటకాల్ని వ్రాస్తూఉన్నాడు. అదివరకు నుంచీ చేస్తున్న సాధనను పురస్కరించుకొని 'సాధనసమితి' ద్వారా గాదిరాజు, బూర్గుల, సూర్యచంద్రులు, భండారు, వెల్దండలు చేసిన ప్రత్యేక కృషి వెలువడింది. "సాహితీ విపణి" పెట్టిఅమ్మబోతున్నారు- గుంటూరులో నవ్యసాహిత్యాన్ని ఆమోదిస్తూ 'సరససారస్వత సమితి' అనీ, 'ఆంధ్ర సాహిత్యమండలి' అనీ, 'కవితావనం' అనీ విద్యార్థి కవులను చేరదీసి పిల్లలమర్రి వారు కృషిచేయుస్తున్నారు. మద్రాసునుంచి 'సంస్కృత గ్రంథమండలి' వారనేక గ్రంథాలు ప్రచురిస్తున్నారు. స్వామి శివానందరచనలను అనువదిస్తూ దిగవల్లి శేషగిరి రావనే కృషీవలుడు కొంతసాగు నిర్వహిస్తున్నాడు. ఇలాగ బహుముఖంగా యువకవులు వ్యవసాయం సాగిస్తూ వస్తున్నారు.

అంతకు పూర్వంనుంచీ కృషిచేస్తున్నవాళ్ళు కొత్తపంటల్ని పండించారు. చెళ్లపిళ్ల వెంకటశాస్త్రిగారు ఆంధ్రవారపత్రికలలో వ్యాస పరంపరను ప్రవహింపచేస్తున్నారు. విశ్వనాథవారు "జేబుదొంగలు, అంతరాత్మ, ధర్మచక్రం" అనే నవలల్ని ప్రచురించినా. తమ రామాయణ రచనాన్ని సాగిస్తూన్నారు. జలసూత్రం 'దేవయ్య స్వీయచరిత్ర, వ్రాశాడు ఆంధ్రవార పత్రికలో. "వడ్లగింజల"నే నవలను పూర్తిచేసున్నాడు శ్రీపాద. దువ్వూరి 'ఫలితకేశం' ప్రచురించి యీమధ్య వదిలి

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

పెట్టిన అరకను పట్టుకున్నట్లు ఋజువుచేస్తున్నాడు. మాధవపెద్దిక 'ఉమరుఖయాం'మీాద మోజుకొద్దీ పద్యాలు వ్రాసి ప్రచురించాడు. ఈయనచాటువులుకూడా పుస్తకరూపం దాల్చినై. జాషువా 'ముంతాజ్ మహాలు'ను దిద్దుకున్నాడు. ఇంతలోకే బర్మానుంచి "కాందిశీకులు" వస్తు ఉంటే వాళ్ళ కష్టనిష్ఠురాలు గమనించి ఒక కావ్యం వ్రాశాడు. తుమ్మల 'పరిగెపంట' పండించాడు; ఏటుకూరి తెరవెనకనుంచి పూర్తిగా బయటికివచ్చి 'త్రివేణి' 'నాయకురాలు' అని రెండు పుస్తకాల్ని ప్రకటించాడు. కాటూరువారు "పౌలస్త్య హృదయాన్ని" పరిశీలించారు; "నల్లకలువ"ను శాశ్వతంగా నాటా రాంధ్రక్షేత్రంలో. మునిమాణిక్యం కాంతాన్ని కోల్పోయి "తిరుమాళిగ"లో తిరి రచించుకొన్నాడు. "రాధబాబు, రుక్కుతల్లి, కాంతం, మేరీకహానీ" మొదలైన వాటిల్లో వెనుకటి అనుభవాల్ని తవ్వి పోసుకుంటున్నాడు. సన్నిధానంవారు 'ఖడ్గతిక్కన', 'వాసవదత్త' మొదలైనవాళ్ళను చిత్రించారు. ఉన్నవవారు 'తిక్కన', నవలను సాగిస్తూఉన్నారు. 'నాళంవారు' తెలుగు సామెతల్ని ప్రబంధస్థ పయోగాలతో సంపాదించారు — చిలుకూరివారుకూడా సామెతల్ని ఓలక్ష పోగుచేశారట. గంటి సోమయాజులుగారు భాషా చరిత్ర నిర్మిస్తున్నారు. 'భమిడిపాటి వారు, మొక్కపాటివారు' యథారీతిగా పత్రికల్లో వ్రాస్తూనే ఉన్నారు. ముద్దుకృష్ణ 'ఎక్కడికి' అని కథల్నీ "టీకప్పులలో తుఫాను" అని నాటికనూ ప్రచురించారు. ఇలాగు కొత్తపంటల్ని పండిస్తూ పాత ధాన్యాన్ని తిరుగదంపిస్తూ నవ్యులు కృషిచేస్తున్నారు.

నవ్యసాహిత్య వర్షంపడి చక్కని ఫలాల్ని పండించింది. పువ్వాడ "గోవత్సము" నీ, జంధ్యాల "ఉదయశ్రీ" అనీ, వన్యాల "అశ్రుగీతి" 'ప్రేమలత' లనీ, మంత్రిరావు సత్యనారాయణ "సమాధి" అనీ, గుంటూరు సత్యనారాయణ 'రజనీప్రియ' అనీ, వట్టికొండ "మధూదయ అరుణోదయా"లనీ, పెనుమర్తి "ప్రేమరాగము"నీ, యడ్లపల్లి "తెలుగువీణ" మొదలైనవీ, ప్రచురించారు. ఏకాంకికల్ని అనేకులు

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

సాధన చేస్తున్నారు. "సంయుక్త" అని రామనాథం పద్యనాటికను ప్రచురించాడు.

పశ్చిమాన్నుంచి కురిసిన అతివాస్తవిక కవితావర్షానికి మోజు పడి ఆ వర్షపు నీటితో కొన్నిపంటలు పండించారు – ఉమామహేశ్, పఠాభి, నారాయణబాబు, ఏల్చూరి, దేశిరాజులు; బూర్గుల, సూర్యం, పన్యాల, 'పూషా' లున్నూ. పిఠాపురం యువరాజుకూడా యీ మార్గానువర్తే. "నామరహితం" "తీరనికోర్కెలు" "సువిశాల మిదం విశ్వం" అనే గ్రంథాలు ఆయునవి.

గుడిపాటి వెంకటచలాన్ని అనుసరించే వాళ్ళు వచ్చారు కొవ్వలి, జంపన, ధనికొండ, చందూరి, గోవిందు, సౌరిస్, మల్లాది –, పాపయ్యలింగం – మొదలైనవాళ్ళ రచనల్లో చలంవిత్తనాలే పూర్తిగా కన్పిస్తున్నాయి. సంఘాన్ని బురదగుంటగా చిత్రించటమే చాలమంది ఆదర్శంలా కన్పిస్తుంది-వీళ్ళ రచనలు చదివిన యువతీయువకుల శీలాల్ని ప్రశ్నార్థకాలు చేస్తాయి – అనుకొంటున్నారు కొందరు.

విశ్వనాథవారికి యువకుల్లో ఈకాలానికి అనుయాయులు చాలమంది బయలుదేరుతున్నారు. జమదగ్ని, రామలింగేశ్వరరావు, కుందుర్తి ఆంజనేయులు, సింగరాజు వెంకటసుబ్బారావు, ధూళిపాళ శ్రీరామమూర్తి మొదలైనవాళ్ళు ఆయనమాదిరే పదబంధాలుచేస్తూ, ఉపన్యాస మాయనవలె చేస్తూ, అను యాయు లనిపించుకుంటున్నారు.

నండూరి సుబ్బారావుగారి ఎంకిపాటల ప్రభావము యువకులలో కన్పిస్తున్నది. 'భాగీ' లంబాడీలమీాద, 'పిల్లలమఱ్ఱి' కాపు జీవితంమీాద, 'ప్రయాగ' గొల్లలమీాద వ్రాసినపాటలన్నీ తత్ప్రభావభూతాలే అని చెప్పవలె. గోఖలే యేనాదిభాషలో కథలు వ్రాయడంలోకూడా ఎంకిపాటల ప్రభావం అతనిమీాద ఉన్నదనే చెప్పవచ్చు.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

హిందీసాహిత్యం తెలుగులోకి క్రమక్రమముగా హెచ్చుగా వస్తూ ఉన్నది. ఆంధ్రులలో హిందీ నేర్చుకున్న వాళ్ళు చాలామంది ఉన్నారు. అంచేత విరళంగా రచన సాగుతూఉన్నది. చక్రపాణి శివరామకృష్ణ, కృత్తివాస తీర్థులు, కేశవస్వామి, ఇలింద్ర రంగనాయకులు, పి. శ్రీనివాసరావు మొదలైన వాళ్లందరో శరత్ బాబువి, ప్రేమచంద్రునివి, వనఫూల్ వి అనువదిస్తున్నారు. రవీంద్ర సాహిత్యం అనువాదాల్లోకి అధికముగా వస్తున్నది; మల్లవరపు, పిల్లలమర్రి గోపాలరెడ్డి, మొదలైనవారు కృషిచేస్తున్నారు. ఇటీవల తెలుగులో నుంచి హిందీలోకి కొన్ని అనువదిస్తూ ఉన్నారు దక్షిణభారత హిందీసభవారు. వేమూరి ఆంజనేయశర్మ వారణాసి రామమూర్తి ప్రభృతులు పేర్కొన దగినవారు. ఈమార్గాన కొంత సాహిత్య వ్యవసాయం జరుగుతూన్నది.

సంస్కృత కావ్యానువాదంకూడా జరుగుతూనే ఉందొక ప్రక్క కప్పగంతుల లక్ష్మణశాస్త్రి, విశ్వనాథరావులు "విక్రమాంక దేవ చరిత్ర" ను అనువదించారు, వనపర్తినుంచి. "హంససందేశాన్ని" "అమరుకాన్ని" అనువదించాడు, పెనుమర్తి వెంకటేశ్వర శాస్త్రి వింజమూరి శివరాంకూడా అమరుకాన్ని చక్కగా భాషాంతీకరించాడు. కాళిదాస, భవభూతుల కావ్యాలు అక్కడక్కడా అనువదితా లవుతూనే ఉన్నాయి. ఈ కాలానికికూడా, ఆంగ్లానువాదం యథారీతిగా జరుగుతూ వస్తున్నది.

1941 నాటికి నవ్యసాహిత్య ఫలసాయాన్ని తిరస్కరించారు కొందరు. తిరుగుబాటు అంకురించింది. కొత్తప్రాజెక్టు నిర్మించారు. ప్రణయ కవిత్వానికి స్వస్తిఅన్నారు. భావనా ప్రపంచాన్ని దూరంగా ఉంచాలన్నారు. అందులో విహరించడంమాని భారతభూమిమీద నిలిచి మాట్లాడమన్నారు. 'కళకళ కోసం' అనే వాదాన్ని తుంగలో తొక్కమన్నారు. రష్యాచూడం డెల్లాఉన్నదో అని దృష్టినటు నిగిడ్చారు. సుత్తి కొడవలుల ప్రాముఖ్యము చాటాలన్నారు. యమ్. యన్. రాయ్ పార్టీకి సానుభూతిచూపారు. లెనిన్ సూత్రాల్ని అ

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

ళించుకోవాలన్నారు కొందరు. గోపీచంద్, పి.వి. సుబ్బారావు, జి.వి. కృష్ణరావులు కృషి చేశారు. రచనల్ని ప్రచురించారు. 'విహారి' పత్రికను, 'రాడికల్' పత్రికను సాగించారు. 'కావ్యజగత్తు'లో కృష్ణరావు సూత్రాల్ని గ్రథించాడు. తర్వాత 'యుగసంధ్యను' ప్రచురించాడు. వీరరస ప్రధానమైన రచనలే రావాలని చాటుతున్నాడు. 'నవ్య కవులకు, వీళ్ళకు భేదం వచ్చినది. కలతలు పొడమినై, ఇలాగ ఎంతో కాలం గడవలేదు.

ఇంతలోనే "ప్రజాసాహిత్యం" అని పెద్దకేక అఖిలభారతదేశం వినిపించేటట్లు వచ్చింది అందరూ విన్నారు. దేశస్థితినిచూచి కార్య కర్తలు ముందడుగు వేశారు తాపీ ధర్మారావు నాయకుడు కావ డానికి అర్హులు చాస్తున్నా డంతకుపూర్వమునుంచే ఇదో విధంగా సమయం వచ్చింది. ఆంధ్రదేశంలో జెండా ఎత్తాడు. ఆజెండా కిందికి యువకులువచ్చి చేరారు. దీనికి రూపాన్నిచ్చే టప్పటికి "అభ్యుదయ రచయితల సంఘ" మైంది. 1943 లోనే వట్టికొండ రంగయ్య విశాలాక్షులు "అభ్యుదయగీతాలు" "విప్లవజ్వాల" ప్రచురించారు. "ప్రజాశక్తి అనే పత్రిక ప్రారంభించారు. మహీధర సోదరులు "రష్యాపై"ఉన్న వాఙ్మయాన్ని కొంత అనువదిస్తూ వచ్చారు. నార్ల, కంభపాటి సత్యనారాయణ, తుమ్మల వెంకట్రామయ్య, చదలవాడ పిచ్చయ్య, ఆళ్వారు స్వామి, మహంకాళి, కొమర్రాజు వినాయక రావు మొదలైనవాళ్లు కృషి చేస్తున్నారు. ఖండపల్లివారు "ఆకలి" మీద కావ్యం వ్రాశారు. ప్రయాగ కోదండరామశాస్త్రి మున్నగు వారు బెంగాలు విశాఖ ప్రాంతల్లోనికి కరువుమీద పదాల్ని వ్రాశారు. బుర్ర కథలవిధానం ప్రచారం చేస్తున్నారు. కృషి ఘనత్వం గుర్తించారు. వ్యక్తుల్ని గౌరవించడం కర్తవ్యమన్నారు. సంఘసేవ, భాషాసేవ చేసినవాళ్ళ వర్ధంతులు జరపడం ప్రారంభించారు "తెలుగు తల్లి" సంచికల్ని ప్రచురించారు. చిలకమర్తివారి స్వీయ చరిత్రను ప్రచురించి పుణ్యం కట్టుకున్నారు. అభ్యుదయ సంఘాలు చాలా వెలసినాయి, తత్పరిణామంగా సాహిత్య వ్యవసాయం

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

మరోవిధంగా జరుగుతూన్నది. లిఖిత పత్రికలు మిక్కుటమైనాయి. విద్యార్థులల్లో బాగా ప్రాపకం పొందినై. చిత్ర లేఖనంలోకూడా కృషి జరుగుతూ ఉన్నది. పత్రికలు కారణముగా మొత్తానికి నూతనచైతన్యం కలిగింది. "అభ్యుదయ సాహిత్యమంటే" ఏది అనే ప్రశ్నలో కృషీవలులు చిక్కుకున్నారు. దీనికి సమాధానంగా నాగభైరవ శివరామకృష్ణ, గోపీచంద్ మొదలైనవాళ్లు విమర్శన చేస్తూ వచ్చారు. ఈ ఉద్యమానికి మూలసూత్రాలు పాశ్చాత్యంలో తయారైనాయి. అందులో పాతకొత్తలకు వైషమ్యం కూర్చటంకాదు సూత్రం. సంప్రదాయానికీ, పూర్వసాహితీ కృషివలులుకూ భిన్నంగా కాక వాళ్ళను ఆకట్టుకొని ఏకముఖంగా చుట్టూఉన్న ప్రజను ఉద్బోధిస్తూ ఉండడమే ప్రధానోద్దేశంగా కలిగిందీ ఉద్యమం. సామరస్యం కూర్చడమే ముందుకర్తవ్యము. ఈ ఉద్దేశ్యాన్ని వ్యక్తిగత దౌర్బల్యాలతో కలుషితంచేస్తూన్నారాంధ్రలోకంలో, ఈ మార్గానుయాయులు. ఇంకా బాగా స్థిరపడలేదిది.

ఎన్నిమార్పులు వచ్చినా, ఎవరిగోల వాళ్ళదే. బలవంతంగా ఒకరిని మరొక ఉద్యమానుయాయులుగా చేయటం దుర్లభం. వాతావరణానుగుణంగా తనకున్న విచక్షణాశక్తినిబట్టి ఒక రచయిత ఒక మార్గానువర్తి అవుతాడు. ఇప్పటికి పురాణాల్ని అనువదించే వాళ్లున్నారు. పిలకా గణపతిశాస్త్రి ఆపని చేస్తున్నాడు. ప్రబంధరచనసలిపే వాళ్ళు లేకపోలేదు. వెంపరాల సూర్యనారాయణ శాస్త్రిగారు, గడియారం వెంకటశాస్త్రిగారు, దుర్భాకవారు మొదలైనవారీపథానికి చెందినవారు. శాస్త్రచర్చ జేస్తునేఉన్నారు కొందరు. చివుకుల అప్పయ్యశాస్త్రిగారు "పురాణాలు" 'దర్శనాలు' గూర్చిన గ్రంథాలు వ్రాశారు. గీతాభాష్యాలు వ్రాస్తున్నారు. ఇందుకు బ్రహ్మానంద స్వామి, బులుసు అప్పన్నశాస్త్రి, మొదలైనవాళ్ళు కన్పిస్తారు. రామాయణాన్ని అనువదిస్తు ఉన్నారు. విశ్వనాథవారు, సోమరాజువారు, ఆత్మకూరువారు మొదలైనకవులు. చారిత్రక పరిశోధనంచేస్తూ వ్యాసాలు (పత్రికల్లో, గ్రంథాలుగా) ప్రచురిస్తున్నాడు. పోతుకుచ్చి

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

దిగవల్లి, మల్లంపల్లి, కురుగంటి, వేటూర్లు. పూర్వసాహిత్యాల్లో మెరుగుల్ని దిద్దుతూఉన్నారు పిల్లలమఱ్ఱి, పుట్టపర్తులు. నవ్యసాహిత్యం లోని చణుకులు చూపిస్తున్నారు. రాయప్రోలు సుబ్రహ్మణ్యం, పిల్లలమఱ్ఱి, వంగల, రామనాథం, జమ్మలమడక మొదలైనవారు. ఈ విధంగా పలువురు పలురకాలైన వ్యవసాయం చేస్తున్నారు. ముద్రణాసౌకర్యం నిమిత్తమై ముదిగొండ శర్మగారు లిపిసంస్కరణాన్ని సూచిస్తున్నారు. తెలుగులో - ఇది ఒక క్రొత్త ఉద్యమం. జి. వి. కృష్ణరావు, వేటూరివారున్నూ - లిపి సంస్కారమునుసూచిస్తున్నారు.

అన్నిటికీ తావిస్తున్నది రేడియో అని ఒప్పుకోవాలి. కాశీపతి రామనాథం, రజని, పన్యాల, దేవులపల్లి, అడవి, ఖాసింఖానులు కృషి చేస్తున్నారు. పత్రికలుకూడా ఆ రేడియోసాహిత్యాన్ని ప్రచురించడం ముదావహం. సాహిత్య సమ్మేళనాలుపెట్టి ఒక విధంగా కృషి జేస్తున్నది రేడియో. ఏకాంకికా పరిచయాన్ని గోపాలకృష్ణమూర్తి వ్యాసాలద్వారాచేసినాడు. కొన్ని ఏకాంకికా, కథాసంపుటాలు వస్తూ ఉన్నాయి. కథకులసంఖ్య చాలా హెచ్చింది. మా రేమండ, మల్లంపల్లులు, చారిత్రక సన్నివేశాలతో నాటికలుగావ్రాసి ప్రయోగిస్తూ ఉన్నారు. గోపాలస్వామిగారి ప్రోత్సాహమున వావిలాల సోమయాజులు "నాయకురాల"నే నాటకం నిర్మించినాడు. దామరాజు "పోతన" "రణభేరి" నాటకాల్ని రచించి ప్రయోగింపజేసినాడు. సినిమావచ్చి కవులరచనలకూ, తావిస్తూనేఉన్నది.

సారస్వతసభ లనేకముగా జరుగుతున్న రోజులివి. వేంకటపార్వతీశ్వరకవుల షష్టిపూర్త్యుత్సవాలు జరపడం ఫలితముగా కొంత సాహిత్యం వెలువడింది. వారి కావ్యకుసుమావళి (రెండుభాగాలు) ప్రచురితమైనవి. శివశంకరశాస్త్రిగారి సందర్భాన సంపాదించిన వివిధ నవ్యకవుల గీతికాఖండికా సముచ్చయము "మహోదయ" మనే పేరుతో వెలువడడం ఒక భాగ్యం. 'వైతాళికు'ల తర్వాత 'మహో

(11)

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

దయం' ఎన్నదగిన 'ఏంథాలజీ' అనవలె. అలాగే తల్లావఝులవా
సంపాదకత్వాన 'కథాలహరి', 'ఏకాంకికలు' అనే సంపుటాలు ఆంధ్ర
ప్రచారిణీ వారి ప్రచురణలుగా ఈ కాలానికి వెనుక ముందుగా వచ్చి
నవి. వేదాంతకవి "కవితాసంస్థానం, కెరటాలు" మొదలైనవి, అబ్బూ
వరదరాజేశ్వర రావు రచించిన "ప్రతిమాసుందరి" అనే రూపక
బెళ్ళూరి శ్రీనివాసమూర్తి 'జాముకోడి', కె. యస్. రామా 'కన్నతల్లి'
అల్లూరి జానకిరామరాజు 'మాతృస్మృతి', ఏలూరు జాతీయరచనా
మండలివారి 'కుసుమాంజలి', గొరాబత్తుని వెంకటేశ్వర రావు 'వేల్పు
టావు భాగ్యలక్ష్ములు', వారణాసి వెంకటేశ్వర్లు 'సుధాంజలి' రత్న
సానువులు, పొట్లపల్లి 'జైలు', మూర్తిబాబు నాటికలు, రాచకొండ
నరసింహామూర్తి 'జాగృతి', శ్రీపాద గోపాలకృష్ణమూర్తి సంపాదించి
'తొమ్మిది ఏకాంక నాటికలు', గోపీచంద్ 'పరివర్తనం', మారేమండ
'నాలుగునాటికలు', ప్రతివాది భయంకరాచార్య 'పురుషోత్తముడు'
చిరంజీవిపాటలు, చివలూరి లక్ష్మీనరసింహాచార్య 'రవికిరణము
గాదిరాజువారి 'స్వప్నకుమార స్వరూప సందర్శనము' భోజరా
సంధ్యాసౌమిత్రి" మల్లంపల్లి 'చారిత్రక వ్యాసములు', మొదలైన
గ్రంథాలెన్నో ఈ మధ్య కాలాన ప్రచురితమైనవి. నవ్యసాహిత్య
మెంత విరివిగా వెలువడుతున్నదీ వీటివలన స్పష్టమౌతూనే ఉన్నది
ఈ కాలానికి భావకవిత్వ మొకప్రక్క వర్ధిలుతూనేఉన్నది. కాని దీన్ని
వెనక్కు నెట్టివేసిన రెండు నూతన కవితోద్యమాలు ఈ మధ్యకా
ములో బయలుదేరి సాహిత్యరంగంలో అలజడి కల్గిస్తూవచ్చినట్లు గ
నించినాము. అవి స్థిరంగా నిలిచినవి కాకపోయినా వాటి స్వరూప
తెలుసుకోవలె. అవే అధివాస్తవిక - అభ్యుదయ ధోరణులు
ఈ ఉద్యమాలను గురించీ, వీటిని ప్రవర్తిలజేసిన యువ రచయితల
గూర్చీ ముందు ప్రకరణాలలో విపులంగా తెలుసుకొనడా
యత్నిద్దాము.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

నవ్యాంధ్ర సాహిత్య వీధులు

అతివాస్తవిక ధోరణి

3

సూత్ర గ్రథనము:

మొదట భావకవిత్వమనే పేరుతోను, ఆ తర్వాత నవ్యకవిత్వమనే పేరుతోను వ్యవహరింపబడుతూ వచ్చిన సాహిత్యము దేశములో బాగా స్థిరపడి పోయినట్లు గ్రహించినాము. అయితే 1938 నాటికే నవ్యకవిత్వముపైన తిరుగుబాటు భావాలు పొడసూపుతూ తర్వాత తర్వాత విప్లవభావము హెచ్చయి పోతూవచ్చినట్లు గమనించ గల్గుతాము. 1932 నుంచే ఇంచుమించుగా అతి నవ్యధోరణి తెలుగు సాహిత్యంలో ప్రారంభమైనట్లున్ను, క్రమంగా పాశ్చాత్యసాహిత్యానుకరణం ప్రబలమైపోతూ వచ్చినట్లున్ను తెలుస్తుంది. ఆదర్శతత్వముపైన అభినివేశం రచయితలలో క్రమంగా నశించిపోతున్నది; సంప్రదాయం వీరికి కంటకం అయిపోతున్నది. వాస్తవికత అంటూ కొంత, అతివాస్తవికత అంటూ కొంత, సాహిత్యరంగంలో ప్రవేశపెట్టుతూ అతినవ్యులు విజాతీయధోరణులపైన మమకారము చూపెట్టుతున్నారు. పాశ్చాత్యుల "సర్రియలిజం" తెలుగులో "అతివాస్తవిక ధోరణి" అయింది. కవిత్వంలో "ఎక్సుపరిమెంట్సు" జరపడం ఒక ఫాషనయిపోయింది అతినవ్యులకు; ఛందస్సుతో, భాషతో - ఇష్టము వచ్చినట్లు ఆటలాడడం వీళ్ళకు సరదా! 'జ్వాల' పత్రికపెట్టి ముద్దుకృష్ణగారు క్రొత్తబాట వేయడం ప్రారంభించినాడు; శ్రీరంగం శ్రీనివాసరావుగా రీయనకు తోడైనాడు; శిష్ట్లా ఉమామహేశ్వరరావుగారు అతినవ్యధోరణిని రచన సాగిస్తూవచ్చిన ఆద్యుడనిపించుకున్నాడు. పూడిపెద్ది వెంకటరమణయ్య, కవికొండల వెంకటరావు

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

గారలుకూడా నూత్న చందస్సులను ప్రయత్నించినవాళ్ళే. ఏమైన వీరిలో ప్రవక్తృస్థానాన్ని మాత్రం శ్రీ శ్రీ చూరగొన్నాడ చెప్పుకోవలె*. వీరి అతినవ్యమార్గాన్ని చూచి మొదట నవ్యుల విభ్రాంతులు కాజొచ్చినారు. అయితే ఉదారభావంతో నో తల్లావజ్ఝల వారలిద్దరూ వీరి వీపు తట్టి ఉషారిచ్చినారు మొదట్ల ప్రాచీన కవితామార్గానుయాయులైన పండితులు దీనిని నిరసించడమ ప్రారంభించినారు. నవ్యసాహిత్యముతో పాటు "ప్రతిభ"లో స్థానమ దీనికికూడా కల్పించినారు తత్సంపాదకులు. దానితో మంచి ప్రచార లభ్యమైంది ధోరణి కవిత్వానికి; శ్రీ. శ్రీ నలుగురికంటూ పడ్డాడ కొందరు యువకులు అతనిని అనుసరించడం ప్రారంభించినారు; కొం దర్ధముగాక తికమకపడడం కూడా గమనిస్తాము. పేరడీలు బయల దేరదీసి ఈ ధోరణిపైన, జలసూత్రం రుక్మిణీనాథ శాస్త్రిగారు దీ ప్రచారానికి కొంత కారణభూతుడైనాడు. పిఠాపురం యువరాజా పఠాభీ అనువారి అతినవ్యధోరణిలో గ్రంథాలు వ్రాసి ప్రచురించినారు ఈ ధోరణిని మొదట్లో కొందరు 'భీభత్సకవిత్వ' మన్నారు అందులో కన్పించేభావాన్నిబట్టి; భాషనుబట్టి "మణిప్రవాళం"అనవచ్చునన్నారు వస్తువునుబట్టి "శ్మశాన కవిత్వ"మన్నారు; ఈ కవికున్న 'అహం

---

* తొలి సంచికలో 'జ్వాల' ఎందుకో వివరించిన విధము చూడండి:

"మనం కూపస్థంగా వుండడంవల్లనో, పురాతన మగతచేతనో, రక్తంలో నీరస చేతనో, నూతన తేజస్సునకు గుడ్లగూబల మాతున్నాము. ఇదిపనికిరాదు. . . యువకు దృష్టికి . . . ఒక కొత్తదారి కనబడుతూ ఉన్నది . . . మార్పుతప్పదు. దీనికి అడ్డు వీల్లేదు. వచ్చినా ఆగదు. పిరికివారికి ముక్తిలేదు. అందుచేత నచ్చని పాతబంధాల తెంపివేయడానికి ఎంతైనా సాహసిస్తాము . . . . . . మాకు మతంలేదు, జాతిలేదు వర్ణంలేదు, ఆడవాళ్ళిందుకు మగవాళ్ళిందుకు అనే భేదంలేదు. . . యువకులు ఉ కంతో, సాహసంతో ఏది తెచ్చినా దాన్ని ప్రచారంలో పెడతాము. ఉన్నదిఉన్నట్ల అంగీకరించి నిర్జీవంగా తుప్పుపట్టడంకన్నా, నష్టం కలిగినా సాహసించి ఏదో యత్నిం జీవించడం ఉత్తమం . . . "

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

జూచి 'అహంభావ కవిత్వ'మని అన్నారు; చందస్సులలో వైవిధ్యాన్ని, నవ్యతనుబట్టి "వైచిత్రి" అన్నారు; నవ్యసాహిత్య పరిషత్తు అధ్యక్ష పీఠాన్నుంచి విశ్వనాథ ఈ నూతన మార్గాన్ని దర్శించి మన్నించినాడు. మొత్తంమీద ఈ ధోరణి కొందరి దూషణకు, కొందరి ఆమోదానికి, మరికొందరి అనుసరణకూ గురి అయింది. ఈ ధోరణినిగూర్చి తెలుసుకోవాలంటే పాశ్చాత్యుల చిత్రకళలోను వారి సాహిత్యములోను ఆమధ్య వచ్చిన ఈవిధమైన మార్గానికున్న సూత్రాలను ఉల్లేఖించుకోవలె. లేకపోతే దీన్ని అవగాహన చేసుకోలేము. అందుచేత ముందా సూత్రాలను గ్రహించుదాము. వాటి నీక్రిందివిధముగా చెప్పవచ్చు:

1. అల్లరిచిల్లరితనము (Scrappiness and disorder).

2. నిరాశ (gloom & hopelessness).

3. పురోభాగిత్వము (cynicism).

4. కోపము. అది తీర్చుకునే మార్గము లేకపోవడము.

5. సంపూర్ణ పరిణామాభావము (ఉద్దేశరాహిత్యము)

6. అందరు గొప్ప అనుకునే వాటిలో యేమీ లేదనటము.

7. ఎక్కడైనా సౌందర్య ముంటే (కర్మముచాలక) దాన్ని పాడుచేయడము.

8. నేయార్థము, కొద్దిమందికే ఉద్దేశించడము.

9. ఛందస్సు తారుమారు చెయ్యడము.

10. విరుద్ధభావ సమ్మేళనము.

11. మన స్తత్వానికి ప్రాముఖ్యమిచ్చామను కొనడము.

12. శబ్దార్థకి క్లిష్టత.

13. సంకేతము. (Symbolism) ఇక్కడ మన లాక్షణికాభిప్రాయానికీ దీనికీ భేదమున్నది. ఏదో మాట ఉపయోగించడము, దీనిలో ఇంత అర్థమున్నదనడము. ఆఅర్థము ఉండవచ్చు లేకపోవచ్చు!

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

14. అచ్చులోనూ వ్రాతలోనూ విప్లవము !

15. అవసరాన్ని బట్టి పదాలనూ వాటి ఉచ్చారణనూ తారుమారు చేయడము !

పై సూత్రాలతోబాటుగా తులతూగేవే చిత్రకారులలో భవిష్యద్వాదుల (Futurists) శాసనాలు*. వాటిని పరికించడం అవసరం; చూడండి :

1. జీవితములో ఎక్కువ వేగము.

2. పాతదానిమీదనూ తెలిసినదానిమీదనూ అసహ్యమూ, కొత్తదంటే, తెలియనిదంటే అపేక్ష.

3. శాంతజీవన మంటే వెగటు, ప్రమాదకరమైన అనుభవాలమీద అభిమానం.

4. అతిలోక చింతా నాశనము.

5. మానవుల కోరికలు అనంతముగా వృద్ధికావడము.

6. ఎవరికివారు తమకు అందరానిది తెలుసుకోవడము.

7. స్త్రీ పురుషులకు సంఘములో భేదము తగ్గిపోవడము.

8. స్త్రీ పురుష ప్రణయమూ, దానికి గౌరవమూ, తగ్గవలె.

9. వ్యాపారమంటేగాఢాభిమానము, సంపూర్ణమైన ఆర్థికబుద్ధి

10. యంత్రబుద్ధి.

11. క్రీడలంటే వెర్రి. అందులో మించవలెననే తృష్ణ.

---

* 'అహంభావ కవిత్వ ధోరణి' అన్న "ప్రతిభ"లోని వ్యాసంలో నోరి ఖా ఉదహరించిన వివి.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

12. దూరయాత్రలమీద అపేక్ష. ఏకాంతచింత లేకపోవడము

13. విశ్వజనీనమైన ఊహలు.

14. వంకరలమీద, నెమ్మదిమీదా, అసహ్యభావము. సూటిదనము, తొందర ఇత్యాదులందు ఆదరము.

15. పాతపండితులు చెప్పిన లక్షణాలన్నీ దూరముగా గిరాటువేసి, కవులు భావపరంపరలతో ఒళ్ళు మరిచిపోయి మరిపించవలె. భావవేగము చిత్రించేందుకు కారకము, విశేషణాలు, కామా ఫుల్‌స్టాపులు–అన్నీ ఎగరవేసి తంతివార్తల భాషలో, నోటికివచ్చిన విధంగా, క్లుప్తసరిగా, అత్యవసరమైన మాటలు మాత్రమే కురిపిస్తూ, భావగీతాలు (Lyrics) చెప్పవలె.

16. తంతులులేని ఊహ (Wireless imagination).

17. విశేషణాలు ప్రయోగించడము తగ్గించి వేయవలె.

18. క్రియాపదాలు భావార్థకంలో మాత్రమే వాడవలె. అందువల్ల రచనకు పరిచండత, ఓజస్సు కలుగుతవి. వాక్యనిర్మాణము వల్ల రచనకు నిలకడకలిగి అది ఆగుతూ ఆగుతూ ఉంటుంది. అది పనికిరాదు. భావార్థక ప్రయోగమువల్ల వాక్యనిర్మాణము నశిస్తుంది.

19. భావాన్ని అనుకరించే ధ్వనిగల శబ్దాలు తరుచుగా నిర్భయంగా ప్రయోగించవలె. శైలివేగము తెలియజేయడానికి గణితములోనివీ, సంగీతములోనివీ సంజ్ఞలు ఉపయోగించుకుంటాము.

20. అచ్చులోకూడా మార్పు. పేజీ ఒక్కంటికి మూడునాలుగు రంగుల సిరా, అవసరమైతే ఇరవై రకాల టైపులూ వాడతాము.

21. భావోన్మాదము సువ్యక్తము చేయడానికి పదస్వరూపము మార్చి కొత్తరూపాలు సృష్టించవలె. అవసరం కొద్దీ మాటలు కోయడము, పొడిగించడము, ఆదికాని, మధ్యకాని అవసానముగాని బలపరచడము, అచ్చులు, హల్లులు వృద్ధిచేయడము తగ్గించడము,

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

ఇటువంటివి చేసి నూతన వర్ణవిన్యాసము (Orthography) సృష్టిస్తాము".

పై సిద్ధాంతాలలో చాలవరకు కవిత్వంలో అతివాస్తవిక వాదులు అనుసరించినవే. ఇంచుమించుగా తెలుగులో కూడా ఇవి అనూదితాలైన వనవచ్చు. శ్రీ శ్రీ, పఠాభి మొదలైనవారి రచనలలో నుంచి కొన్ని సూత్రాలను తర్వాత గ్రహించే సందర్భం వస్తుంది. అప్పు డీవిషయం ఋజు వవుతుంది.

18, 19 శతాబ్దాలలో పూర్వము యూరపుఖండాని కంతకు విజ్ఞాన చక్షుస్సునూ, విమర్శనా సూత్రాలనూ ఇచ్చినది ఫ్రాన్సు. ఆవిధముగా ఆమార్గము మారుతుండగా యుద్ధము వచ్చినది. అపుడు ఇటలీ మొదలైన దేశాలలో ఈవిధమైన మార్గము పాటమరించినది. క్రమముగా ఈ దృష్టి అనేకమార్పులు * చెంది 'సర్ - రియలిజం' క్రిందికి వచ్చినది. ఇది ప్రథమంలో (ఫ్యూచరిజంగా) చిత్రకళకోసం పుట్టి సాహిత్యానికి అనువృత్తమైనదని గమనించవలె♦. కాని కొన్ని

---

* సర్ రియలిజంగా పరిణమించే లోపల ఈకళాదృష్టి అనేకమార్పులు పొందినది. డాడాయిజం యుద్ధమైన వెంటనే వచ్చిన విపరీతపరిణామం. సంప్రదాయంపై విపరీత నిరసనం. అదివరకుండే యథాభావన యథాదర్శన మొదలైన మార్గాలద్వారా నడిచింది కళాదృష్టి. తుదకు సర్ రియలిజంగా పరిణమించింది. ఇందులో సమస్తమార్గాల కళలూ ఉన్నవి. అసహ్యత (Uglyism) భావచిత్రం Imagism) మనస్తత్వ (Psychology) కళలుకూడా దీనితో ఉన్నవి.

♦ ఒక జర్మన్ కళాభిజ్ఞుడు 1914 లో ఇట్లా అన్నాడు :

Today we are breaking up the chaste, ever-desceptive phenomena of nature, and re-assembling them according to our will.

—Franc Marc

ఈ అంతర్దృష్టి, మొదట 'యక్స్‌రే' కనిపెట్టడంతో నిశ్చయమై, తర్వాత, 'రేడియో - టెలివిజన్'ల వల్ల గట్టిపడింది. కాని అంతస్సింకా సంపూర్ణంగా బుద్ధికి అందనట్టే కనపడుతున్నది.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

సంవత్సరాల నుంచి అదికూడ మారిపోయినట్లు కనపడుతుంది. రాజకీయములోను సాహిత్యములోను ఇంకా కొన్ని ఇతరవిషయాలలోను మనకు మార్పు చాల ఆలస్యము కావడమే కాకుండ, మనకామార్పు కలిగేటప్పటికి అసలామార్పు పుట్టినచోట నశించడము కూడా కనపడుతుంది‡. ఈ 'సర్ - రియలిజం' కూడా అల్లాగే 20 సంవత్సరాలు వెనుకపడ్డట్లు తెలుసుకుంటాము*. ఈ క్రొత్తపద్ధతి మన సాహిత్య చరిత్రలో పరివర్తనకాలములో వచ్చిన మార్పనీ, కాలక్రమేణా ఈ మార్గము మళ్ళీ మరొకదానికి దారితీసి సాహిత్య విస్తారానికి సహాయకారి అయినదని గుర్తించవలె.

ఈ 'సర్రియలిజము' రెండవ ప్రపంచయుద్ధకాలములో ప్రవర్తిల్లిన కవితోద్యమమని తెలుసుకోవలె. ఇది ఎంతో కాలం మన ప్రాంతాన వర్థిలలేదని చెప్పవలసి ఉన్నది. మన తెలుగుదేశములో నైసర్గికము, సహజము కాని ఏ పాశ్చాత్య కవితోద్యమమైనా తిష్టవేసుకొని కూచోజాలదు. అల్లాగే ఈ 'సర్రియలిజ' ♦ మున్ను అట్టేకాలము నిలువలేదు. ఏమైనా దీనినిగూర్చి కొంతచర్చ జరిగినమాట వాస్తవం. దీని నిర్వచనమును, సూత్రవిచారమునుగూర్చి కొంతచూదాము :

'సర్ - రియలిజం' అనినపుడు 'సర్' పదానికి గల అర్థమేమిటీ అని చర్చ : 'సర్' అంటే 'ఇన్' (లోపల) అని కొందరు♦...

---

‡ 'German art is held in contempt and suppressed in the country where it has grown up.' —Modern German art.

* రష్యన్ 'ఫ్యూచరిజం' అంటే మబ్బులో ఉంది. ధ్వనులే సంగీతం, మాటలే కవిత్వం, రంగులే శిల్పిచిత్రాలు - ముక్కముక్కలలో ఇదీ దానితత్వం. ఇటువంటి దానిని కొందరు 'అగ్లిజమ్' (అసహ్యత) అన్నారు; 'డాడాయిజం' (పరమాసహ్యత) ఇంకా అసహ్యమైనది అంటూకూడా ఒకటి ఉన్నది.

♦ జమ్ములమడకవారు దీనిని 'అంతశ్చేతన' మన్నారు.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

దీన్నిబట్టిచూస్తే 'సర్ రియలిజం"లో ఒక పద్ధతి మనకు కనపడే బాహ్యప్రపంచానికి పునాదైన నిమ్నోన్నతభావ ప్రపంచకథనమన్నమాట! మరికొందరు "సర్" అనే పదము "సూపర్" యొక్క సకుంచితరూపమనిన్నీ, 'సర్రియలిజము' అనగా యథాదృష్టాన్నిచాలా అతిశయోక్తితో చిత్రించటమూ యథాభావనను కూడా చాల ఎక్కువచేసి చిత్రించటమూ అంటున్నారు. ఇంతకూ మనవాళ్ల 'సర్రియలిజం' ఒక నిర్దిష్ట పద్ధతికాదు. దానిలో యథాదర్శనం(realism) దగ్గర్నుంచీ అసహ్యత (uglyism) దాకా ఉన్నవి. యథాదర్శనము దాని కేంద్రము. దానిచుట్టూ యీ "యిజములన్నీ" వ్రేలాడుతున్నవి. ఈ మార్గానుయాయులు చేసే పనిని క్రిందివిధముగా చెప్పినాడు ఒక విమర్శకుడు: "The sur-realist artists took a world disorganised by lack of planning and mirrored it in exaggerated detail, as if they had studied it with microscope, and by a process of psycological analysis." అంటే యీవిధమైన కవులు ఇప్పుడు పైకి కనపడే బాహ్యప్రకృతిలో ఒక నిర్ణీత పద్ధతి లేదనీ, తామూ ప్రకృతి లీలలను భూతఅద్దముతో చూచి అందులో ఉండే అవయవ విన్యాసాన్ని అంతా తప్సీళ్ళతోనూ, మనస్తత్వశాస్త్రరీత్యానూ పరీక్షించినట్టున్ను చిత్రిస్తారు.

మన మనస్తత్వ శాస్త్రవేత్తలు సామాన్యముగా జ్ఞానాని (మనస్సునకు) ద్విక్షణావస్థాయిత్వము చెప్పినారు. ఇంద్రియార్థ సంపర్కమువల్ల కొన్ని సంస్కారాలు కలుగుతవనీ, ఆ సంబంధమైన వస్తువు మళ్ళీ కనపడ్డప్పుడుగాని, భావము వచ్చినప్పుడుగాని, ఆసంస్కారాలు ఉద్బుద్ధాలౌతవనీ చెప్పినారు. కాబట్టి ప్రకృతిని చూచినప్పుడు ఒక భావన కలిగి ఒక విధమైన సంస్కారము కలుగుతుంది. మళ్ళీ అది ఉద్బుద్ధమైనప్పుడు సరీగా ఎట్లా కనపడ్డదో అట్లా మాటలలో కూర్చడము వీళ్ళ పని అనుకుంటారు. ఇది గొప్పపని. కష్టసాధ్య

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

మున్న*. కాబట్టి అతి నవ్యమార్గాలలోను విశేషమున్నదని గమనించవలెనే కాని త్రోసివేయరాదు.

ఈమార్గం ఆంతరానుభవముమీదా, మన స్తత్వంమీదా, ఆధారపడి ఉన్నది. కాబట్టి ఈ అనుభవ సంస్కారమే తర్వాత ఉద్బుద్ధమైనప్పుడు ఇతరానుభవాలతో కలిసి ఉంటుంది కాబట్టిన్నీ, తదనురూపమైన సంస్కారము కలవాళ్ళకే అది తెలుస్తుంది. అందుచేతనే ఈరకం కవుల వ్రాతలు కవికిచుట్టూ ఉన్న సంకుచిత వాతావరణంలో ఉన్నవాళ్ళకే ఉద్దేశితాలవుతవి♦. ఇందులో కార్యకారణ భావం కన్పించదు. ఇది ఉద్రేకానుభవ విధానము. పదాలలో ఒకదాని కొకదానికి సంబంధం ఉండదు; వ్యాకరణం అన్వయించదు; కవి సమయాలలో – కవితా సామగ్రిలో – భాషలో – అన్నిటా నవ్యతే లక్ష్యం. నూత్న పదబంధాలు, నూతనాకృతులు, నూత్న ఛందస్సులు – వీటికోసమే ఎక్కువ ప్రయత్నం! ఇవి దోషాలా గుణాలా అన్నది ప్రశ్న! దీన్ని సహించనివారు లేకపోలేదు.

---

* 1. జ్ఞానానికి పరిమితిలేకపోవడము 2. దాని ఉన్నదున్నట్లు నిర్వచించడము కష్టము కావడము 3. అందరిలో సమానానుభవము లేకపోవడము 4. చెప్పే పద్ధతిలో భిన్నత్వము 5. జ్ఞాన మితరజ్ఞానముతో కలిసి ఉద్బుద్ధము కావడము – కారణాలు.

♦ ఈక్రింది వాక్యాలుకూడ ఈవిషయాన్నే ఉల్లేఖిస్తున్నవి:

"The Poet is now seeking to find and establish that central calm, a point from which he may begin to work outward again, and in the process he is bound to be obscure, for he is talking to himself and his friends, to that tiny temporarily isolated unit with which communication is possible, with whom he can take a number of things granted......In modern poets, there is a perpetual interplay of private and public meaning; the inner circle of communication – the Poet's communication with his own arbitarily isolated social group is perpetually widening into and become identified with the outer circle of environment,"

— Cecil Day Lewis.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

పాశ్చాత్యులలోకూడ ఈరకమైన కవిత్వధోరణిపైన ఇరువత్తా
అంటూ బయలుదేరి కొంత ఘర్షణ పడినారు. అక్కడకూ
ఈ ధోరణి కొద్దికాలనే ఉండి సమసిపోయింది.

ఈ పద్ధతిలో ఉద్దేశం తిరుగుబాటేగాని, ఆ చెప్పింది నిజమూ
అబద్ధమూ, పిచ్చా, ఊహా, కలా, అనే సంగతి అనవసరంలాగ కన్ని
స్తుంది. చూస్తే ఇది అంతా గారడీవాని పనివలె ఉంటుంది.* ఓ
వలన కలిగే చిత్తవికార మందుకనే క్రిందిమెట్టులో దవుతున్న దనవ
అల్లరి బుద్ధిపూర్వకంగా చేయడం - మేమే గనుక చేస్తున్నాముగద
అని గర్వపడడము ఈమార్గవర్తులలో కన్పిస్తుంది.

పైన వివరించినవాటిలో కొన్ని నవ్యకవిత్వములో కన్పిం
నప్పటికీ నవ్యకవులు పూర్వ సంప్రదాయాలను బొత్తిగా నిరసిం
లేదు. వాళ్ళకు శబ్దము - దానికి శ్రవణసుఖం ఉండడము - శబ్దా
సంబంధము ఉండడము - ఆ అర్థానికి రమణీయత, హ్లాద రామణీ
కాలూ, రసమూ, ఉపాదేయాలుగానే కనపడులవి. భావనుగూరి
కొందరికి వ్యావహారికం యిష్టమైనది. ఛందస్సు, శబ్దసమ్మేళనం
స్వేచ్ఛ - వాచ్యవ్యంగ్యాలు - గూఢత - నేయార్థం మొదలై
వాటిలో వారికి అభిప్రాయభేదా లున్నప్పటికీ, సంప్రదాయాన్ని
పూర్తిగా మూలచ్ఛేదము చేయ తలపెట్టలేదు. కాని యీ అతినవ
మార్గము దగ్గరకు వచ్చేటప్పటికి సహృదయులందరూ నిర్విణ్ణులుకా
మానరు. సంప్రదాయలాక్షణిక సూత్రాలూ, ఈ అతినవ్యులనుసరిం
సూత్రాలూ పూర్తిగా విరుద్ధాలు. వీరికి కవితా సౌందర్య
అక్కరలేదు. ఎక్కడైనావస్తే దానిని బుద్ధిపూర్వకముగా చెడగొ
తారు. శబ్దము అర్థావబోధ చెయ్యనక్కరలేదు. కావ్యానికి అర్థమ

* Sur-realism has led us into realms of magic, into the borde
lands of sub-conscious, between madness, mental twilight and th
dream, its goal being to achieve the realisation of achieving some
thing new.

— Modern German Ar

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

ఉండనక్కరలేదు; అసలు కళ సత్యకథనమేకాని యెంతమాత్రము అనుకరణము కాదు*. భావవైరుధ్యము అవశ్యముగా ఉండదగినది. ఛందస్సక్కరలేదు. తుదకు భావాలయొక్క కావ్యాలయొక్క పరిసమాప్తికూడా అక్కరలేదు. భావప్రకటనము మన స్తత్వశాస్త్రము ప్రకారము కాబట్టి "రమణీయార్థ ప్రతిపాదక శబ్దః కావ్యం" అనే నిర్వచనములో ఉన్నఅంశా లేమీ అవసరంలేదు. వీరికి రసముతో ప్రసక్తేలేదని చెప్పవలె.

ఈ అతి వాస్తవిక ధోరణిని తెలుగులో ప్రవేశపెట్టిన సాధకులను గూర్చి, వారి రచనలను గురించీ, విపులంగా తెలుసుకొందాము. వీరు చెప్పిన సూత్రాలు, వ్రాసిన వ్రాతలూ పైన మన ముల్లేఖించుకొనిన సూత్రములకు సరితూగే టటువంటివేనని గమనించ గల్గుతాము.

శ్రీరంగం శ్రీనివాస రావు:

అతి వాస్తవిక ధోరణి గూర్చిన ప్రసంగము వచ్చిన వెంటనే శ్రీ. శ్రీ. పేరు స్ఫురించి తీరుతుంది. ఈ ధోరణి కవిత్వాన్ని ఎందరు చెప్పినా, శ్రీ శ్రీ. వారందరిలో ప్రముఖుడై కీర్తి గడించినవాడు కనుక ముందితనినిగూర్చి వ్రాసుకోవలసి ఉన్నది. అంతేకాకుండ సూత్రగ్రథనము సందర్భానకూడ ఈతని రచన లెంతగానో ఉప

* మనోహరత్వమనునది లలితకళల . . . యొక్క ముఖ్యధర్మము . . . లలితకళ లనుకరణములుగా నుండునేగాని మూలములుగ నుండవు. యుద్ధముయొక్క రసవంతమైన వర్ణనము కావ్యమగునేగాని ఆయుద్ధము కావ్యము కాజాలదు. కళ కళగా ననుభవించుటకు, నయ్యది యనుకరణ మన్న జ్ఞానము చూచువారికిగాని వినువారికిగాని యత్యంతావశ్యకమనినమాట మరచిపోగూడదు . . . కళలకు కళాత్వము లోపించు నంత తన్మయత్వము జెందినయెడల నొక్కొక్కప్పుడాభాసమునకు కారణమగునని మాత్రిము మరువరాదు . . ."

— లక్ష్మణ రాయవ్యాసావళి.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

యోగిస్తాయి. శ్రీ. శ్రీ. (జననం 1910) కవితాసమితిలో (విశాఖపట్నం) సాధకుడుగా బయలుదేరినట్లు, సలక్షణభాషతో, ఆలంకారిక సమ్మత మైన కవితను చెప్పినట్లు, ఇది 1928 లో ఈయన ప్రచురించిన "ప్రభవ" * అనే ఖండకావ్య సంపుటి వలన వ్యక్తమైనట్లు పూర్వమే (పుటలు 525—29) గ్రహించినాము. ఈతడు సంస్కృతాంధ్రాంగ్ల కవితామార్గాల నన్నిటినీ కలయజూచిన ప్రతిభావంతుడు. మొదట్లో (1928 ప్రాంతానికి) భావకవిగా ప్రకృత్యారాధనము - ప్రేమ తపస్సు చేసినవాడే. ఉత్తమ భావుకుడైన అంతర్ముఖుడితడు తన ప్రథమ రచనలలో! ఈతడు పలాయనవాదిగా ప్రారంభమై, వాస్తవిక ధోరణులలో "ఎక్స్‌పెరిమెంట్సు" చేసి చివరకు అభ్యుదయవాదిగా పరివర్తనం పొందినాడు.

---

* 'ప్రభవ' ప్రకృతిగీతములు - ప్రణయగీతములు - ప్రకీర్ణగీతములనే మూడు భాగాలుగా ప్రచురింపబడింది. వీనిలో ఆంగ్లసారస్వత ప్రభావము బాగా ఉన్నది; అందుకనే భావకవిగా ఈతనిని నిరూపిస్తున్నదీ 'ప్రభవ' అనవలె. పురిపండా 'ఉపక్రమణిక'లో వ్రాసిన ఈ వాక్యాలు చూడండి :

". . . నవీన కవికుమారులకుంబలె నే శ్రీనివాసరావుగారికి ప్రకృతిలక్ష్మి యుపాస్యదేవత..

ఇది మనోజ్ఞ ప్రకృతిధామ మిచటఁ జేరి
అమృతపేశల నవమాధురిము మిఁగూర్చ
విహగకల కూజితధ్వనీ విధములందు
స్వీయ కంఠారవము మేళవించుకొందు.

అని 'మరల మరల మ్రోఁజాలగాన ఝురులఁదేలు'ను . . . ప్రణయగీతములు . . కేవలము పరమేశ్వరుని పరముగ రచింపబడినవి . . .

శ్రీనివాసరావుగారి కవితయం 'దొక యనిర్వచనీయ మహోన్నతమగు హాయి' యున్నది 'దరులొరసి పారుగాంగ నిర్ఝరిణి యట్లు' వీరిగతిఁ (చెంగుచెంగున) తురంగలించును. కవిత్వమునందు మంచి యుత్సాహమున్నది"

దీన్నిబట్టి చూడండి శ్రీ శ్రీ ఈనాటి కెలా మారిపోయినాడో! పోల్చడానికూడా వీలులేదు.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

ఈతని గుండెలో ఆవేదనా, ఆవేశం హెచ్చు. వాస్తవికలోకంపైన దృష్టి మరల్చిన కవిధీరుడితడు. "మరో ప్రపంచ"ద్రష్టగా ఇతనిని పేర్కొని తీరవలె. ప్రస్తుతం ఈతని అతివాస్తవికధోరణే మనకు ప్రసక్తము కనుక దానిని గూర్చే విచారించుకొందాము. భారతీ ఆనందవాణీత్యాది అనేక పత్రికలలో ఈయన రచనలు బహుళంగా కన్పిస్తవి. కాని యీతడు 'ప్రతిభ' సంచికలలో ప్రచురించిన గీతాలే అతి వాస్తవిక ధోరణినిగూర్చిన సూత్రాలను అందించేవిగా ఉన్నవి. చూడండి:

"ఛందో బందోబస్తులన్నీ
ఛట్! ఫట్ ఫట్ మని త్రెంచి
Damnit! ఏమిట్రా ఇ? దంటే
Pray! It's poetry అందాం."

ఇందులో ఛందస్సక్కరలేదనీ, అయినా "పొయిట్రీ" అదేననీ మొదటిసూత్రం.

"అర్థాన్ని అధ్వాన్నపు అడవిలో వదలి
గద్యాన్ని పద్యానికి పెళ్ళిచేదాం,
కాదన్న మాదన్న ♦ యెవడన్నా వుంటే
వేమన్న యేమన్నాడో చూడమందాం."

అర్థం అక్కరలేదు. శబ్దము అర్థముతో సంబంధించి ఉండదు. అదిస్వతంత్రము. శబ్దసామ్యమూ తదలంకారము మాత్రముగ్రాహ్యం*.

♦ (పొగరు) "...... పాతకాలపు వ్యక్తి యిదంతా తన కర్థం కాదంటాడు ఇందులో ఆశ్చర్యమేమీ లేదు. ఆధునిక కవిత్వం అర్థం కాలేదంటే ఇతనికి ఆధునిక జీవితమే అర్థం కాలేదన్న మాట. ఇతడు కళ్లుమూసుకున్నాడు. వెనుకపడిపోయాడు."

—భారతి 1939 ఫిబ్రవరి

* ఈ అతినవ్యమార్గాన్ని భామహుకి అలంకారమార్గంలో చేరుద్దామంటే శబ్దాలంకారాలవరకు బాగానేఉంది గాని అర్థాలంకారాల దగ్గర మళ్ళీ అభావమే! "అర్థాన్ని అడవిలోనేగా వదలడం!" సామాన్యదృష్టికి వీళ్ళని వెర్రిమూకలే.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

ఇది రెండో సూత్రము. గద్య పద్యభేదము లేదు. గణఛందస్సు లే పోయినా, మాత్రాఛందస్సైనా ఉన్నదా అంటే అదీ లేదన్నారు వెనక. ఇప్పుడు గద్య పద్య భేదమే లేదన్నారు. ఒకే కావ్యములో గద్య పద్యాలు రెండు రకాలూ కలిసి ఉండవచ్చు! ఇది మూడో సూత్రము.

“హాష్! హూష్! హూష్! హాష్! అని కేకలువేసి కావ్ కావ్! మ్యావ్ మ్యావ్! అందాం గమ్మత్తుగా.”

సౌందర్య మక్కరలేదు. సౌందర్యరహితాలైన శబ్దాలుకూడా కావ్యముకావచ్చు. అంతేకాకుండా బుద్ధిపూర్వకముగా, సౌందర్య రహితాలైనా, అల్లరిచిల్లరగా ఉండేవి, నిరర్థకాలైనా, శబ్దాలను ప్రయోగించవచ్చు.

“న...న...న...న...నత్తి మాటలు కూడా
మ...మ...మ...మ...మన వ్రాతల్లో వుండవచ్చు!”

పై నాలుగుపాదాలు కలిసి నాల్గో సూత్రము *

---

* ప్రతిభ సంపుటం 5 సంచిక 1 లోకూడా “కనులలోనిది—కొ–కొ–కొలిమి” etc

ఇందులో “నీసాల్వర్సాన్” కంటె “నియోసాల్వర్సా” నని స్పష్టంగా అంటే యింకా బాగుండేదేమో! అశ్లీలస్ఫురణం జుగుప్సాకరంగా ఉంది. భీభత్సమున్నా! ఇదో విశేషము. కవిగతి సాల్వర్సాన్ యింజక్షన్ కిందికి దిగింది! అది మళ్ళీ కవిముఖా వినడం! ఇందులో డాడాయిజంయొక్క ఛాయ ఉంది! ఈ క్రిందిది యింగ్లీషు డాడాయిజం కవిత్వం!

“In your inside there are smoking lamps the swamp of blue honey
cat crouched in the gold of a fiemish inn, boom, boom,
lots of sand-yellow bisyclist chateanneuf des pepes
man hatten there are tubs of excrement before you
mbaze, mbaze, baze—baze, mleganga, garoo.
.........................”

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

ఈ నాల్గుసూత్రాలతో "రమణీయత" "అర్థం" "శబ్దం" ఈ మాటిసమ్మేళనం "కావ్యం" అనే సిద్ధాంతం పూర్వపక్షమైపోయినట్లు

నిరర్థకపు "హుష్ హుష్" లాటి కేకలు, అశుద్ధపుభావోక్తులు, మొదలైనవీ; పద్యపాదాలు పెద్దక్షరాలతో మొదలెట్టాలనే నియమాలు మొదలైనవి లేకపోవడమూ; వగైరాలన్నీ కనిపిస్తున్నై! ఒక గొప్ప డాడాయిస్టు ఈ క్రింది ప్రశ్నలలో తన అభిప్రాయాన్ని చెప్పినాడు.

" what is beautiful? What is ugly? What is great, strong, weak? What am I? Don't know! Don't know! Don't know!"

"Dada was a violent protest against art, literature, morals, and society."

"In Dada and sur-realism magazines the subject of suicide evoked keen interest.

" To Dada the past was dead and the future was powerless to be born."

ఒకమారొక డాడాప్రదర్శనం జరిగిందట. అక్కడ జరిగిన విషయాల్లో ఇవీ క్రిందివి కొన్ని:—

(1) డాడాసిద్ధాంతం స్త్రీ పురుషభేదం లేదని

(2) బాక్సింగు (ముష్టియుద్ధం)లో నెత్తురు కారుతూంటే అయ్యో అనకుండా చూడటం

(3) చివరకు మాంసపుముద్దలూ టొమాటోలు పెట్టి ప్రేక్షకులూ ప్రదర్శకులూ కొట్టుకోటం (వాళ్ళు తమ వెంద్రుకలు పీక్కుంటామని ప్రచురించారట గాని చూపలేదట!) ఒక ప్రదర్శనాన్ని గూర్చి యిట్లా ఉన్నది.

" One of them (exhibits) was the printed reproduction of Mona Lisa with a pair of moustaches painted on her face and leaving an inscription underneath 'Lhooq' (look)"

మరి ఒక ప్రదర్శనం:—

" The visitors had to pass through a public lavatory in order to enter the gallery. Inside, the spectators were provided with hatchets with which they could attack the exhibits. At the end of the gallery, a young girl stood reciting obscene poems.........and the exhibition had to be closed down by the police.'

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

 Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

ఇంకా మరికొన్ని గీతాలు చూడండి:

"అచ్ఛా! స్వేచ్ఛాజీవీ!
ఐతే, కైతే, నీ వ్రాతని
Argument కోసం ఒప్పుకున్నా,
పానుగంటివారు ఒప్పుకోరు."

గ్రాంథికవాదైన పానుగంటివారిమీద దెబ్బ యిది!

"పానుగంటివారు ఒప్పుకోకపోతే
పాముపంటిదానికి విరుగు డుంది.
ఇంద్రగంటివారి నడిగితే,
ఏమిటంటారో తెలుసునా?"

ఇంద్రగంటివారి మార్గాన్ని మన్నిస్తున్నారని చెప్పడం. *

"పులికి పిలక లేదనడం
చలికి తెలుగు రాదనడం!
శ్రీనివాసరావు వ్రాస్తున్నది
"మానిషాదగీతం"లో వున్నది!"

"శ్రీనివాసరావుగారీరకం కవిత్వానికి వాల్మీకివలె ఆదికవి" అని చెప్పడం. ఈ పైన చెప్పిన పద్ధతి "సర్ రియలిజ" మని యీ క్రింది గీతంలోని తుది చరణములో తెలుస్తున్నది!

"జీబ్రాకి, Algebra చిహ్నాల
లాంకోటూ, పాంకోళ్లూ తొడిగి

* 1939 సంవత్సరం మార్చి భారతిలో "పాతసీసాలలో కొత్తపానీయము" అనే శీర్షికగల వ్యాసంలో ఈయన అభిప్రాయాలను చూస్తే ఆయన యీ "రసం" తో పనిలేని కవిత్వానికీ, "శబ్దానికి అర్థానికీ సంబంధం లేదు" నే వాదానికీ ప్రవక్త అని నమ్మటానికి వీలు లేదు.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

సాహిత్య పౌరోహిత్యం యిస్తే
వెర్రికాదు, sur-realism రా సోదరా! *

ఇది వీరిమార్గము. ఈ మార్గానికి వీరికి ప్రేరణయిచ్చిన విషయాలు చూడండి:

"Charlie Chaplain[1], Joseph Stalin[2]
Walt Disney[3], George Hugnet[4]
Greta Garbo[5], Pirandello[6]
ఇటీవల మా Inspiration.

Sigmund Freud[7], Harold Lloyd[8]
Albert Einstein[9], Jacob Epstein[10]
హారీన్‌చట్టో[11]'గి. రాం. మూర్తి[12]

ఇటీవల మా Inspiration." ◊

వీరి రచనలో హాస్యమూ, యితరులను వెక్కిరించడమూ, పియానో వాయింపువంటి నడకా, మన స్తత్వ శాస్త్రరహస్యాలూ, భౌతికశాస్త్ర విషయాలూ, చిత్తంవచ్చినట్టు భాష నుపయోగించడం, పూచీలేకుండా ఉండటం, మొదలైన విషయాలన్నీ కలిసి ఉంటయ్యని చెబుతున్నాడు. వీరికి యిష్టమైన విషయాల నీక్రింద రెండుగీతాలలో యిచ్చినాడు చూడండి:

---

* "కాంటె కోణాలు" ప్రతిభ IV 170.

◊ 1. హాస్య సినీమా నటుడు 2. రషియా నియంత 3. హాస్యచిత్రకారుడు (micky-mouse గాడు) 4. నవీనమార్గకవి, చిత్రకారుడు. 5. సినీమా నటి 6. గొప్ప యిటాలియన్ కథకుడు. నోబిల్ బహుమాన ప్రతిగ్రహీత. కొన్ని యీయన కథలు "Better think twice about it" అనే పేరుతో ప్రచురింపబడ్డై! 7. మన స్తత్వ శాస్త్రవేత్త. 8. ఈయన కూడ హాస్య సినీమా నటుడు 9. గొప్పభౌతిక శాస్త్రవేత్త. 10. గొప్ప సర్ రియలిస్టు 11. హరీంద్రనాథ్ ఛట్టోపాధ్యాయ్, (కమలాదేవి భర్త సరోజినీదేవిగారి తమ్ముడు.) 12. వాగనుశాసన గిడుగు రామమూర్తిపంతులుగారు.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

కథాకాళీ,[1] కూచిపూడీ[2]
జావానాట్యం, Russian Ballet,[3]
Jazz, Rumba, Carioca,[4]
హుషారిస్తాయ్, నిషాచేస్తాయ్.
Don Bradman[5] Mohan Bagan,[6]
Walter Lindrum,[7] Vines,[8] Codhet[9]
కొంచెం Carroms, కాస్త Ping pong
ఒక కప్ కాఫీ, ఒక పఫ్ Cigrette."

వీరికి సంకేతాలు చాలా యిష్టం
"ఆటవెలది ద్విపద కర్తగారు.
5; 3; 2; ఆముక్తమాల్యద!"

వీళ్లు శబ్దప్రధానవాదులు. అలంకార ప్రియులు;

"తురాయికంటె! ఆ
తురాయికంటె, హిమాం
శురాయి గొప్పవాడు."

"...........
హాంగ్ కాంగులో
కింగ్ కాంగుతో, ఓ

---

* 1. మళయాళ నాట్యం 2. కూచిపూడివారినాట్యం 3, 4. రకరకాల సంగీత సహిత నాట్యం 5, 8. క్రికెట్టు ఆటగాళ్ళు 6. ఫుట్ బాల్ ఆడటంలో పేరుపొందిన జట్టు 7. గొప్ప బిలియర్డ్సుఆటగాడు 9. టెన్నిసుఆటకాడు.

ఒక ఖండకావ్యంలో యెవరేమన్నా తాను "గానం, ధ్యానం, హాసం, లాస్య... కానిస్తానన్నాడు.

(కళారవి)

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

రాంగుటాంగ్ ఆడిన
పింగుపాంగ్ లాగు!!!"

ఇందులో ఉపయోగించిన శబ్దాలనే మనము తీసుకుని వాటి పునరాగమనము చేత శ్రోత్రేంద్రియానికి కలిగే ఆనందముతో తృప్తి పొంది పీలైతే రస మనుభవించవలె! అనేక భావసమ్మేళనానికి వేరే యెక్కడికి పోనక్కరలేదు. ప్రతి శబ్దములోనూ ప్రతిబింబించే ఉంది.

చూచినారుగదా శ్రీశ్రీ అతివాస్తవికధోరణీ; ఆయన ప్రతిపాదించిన సూత్రాలున్నూ. ఈ ధోరణి శ్రీశ్రీ అంటే ఉన్మాది అనే అభిప్రాయం కలుగ జేసింది. అయితే ఈతడు వ్రాసిన "మరో ప్రపంచం" అనే గీతం పుంచి వ్యాప్తిలోనికి ఇతణ్ణి తెచ్చిందనవలె. ఇది ఒక విప్లవగీతం. దీన్ని 1934 లో కవిరచించినా, 1940 ప్రాంతానికి దేశమంతటా వ్యాపించి, అపుడే మన దేశాన పొడసూపుతూఉన్న రష్యావ్యామోహంతో చేతులు కలిపింది.

• "మరో ప్రపంచం
మరో ప్రపంచం
మరో ప్రపంచం పిలిచింది
పదండి ముందుకు
పదండి త్రోసుకు
పోదాం, పోదాం పై పైకి!
కదం త్రొక్కుతూ
పదం పాడుతూ
హృదంతరాళం గర్జిస్తూ
పదండి పోదాం, వినబడలేదా
మరో ప్రపంచపు జలపాతం?
దారి పొడుగునా గుండె నెత్తురులు
తర్పణచేస్తూ పదండి ముందుకు
బాటలు నడచీ
పేటలు గడచీ
కోటలన్నిటిని దాటండి!
నదీనదాలూ, అడవులు, కొండలు
ఎడారులా మనకడ్డంకి?
పదండి ముందుకు పదండి త్రోసుకు
పోదాం, పోదాం పై పైకి
ఎముకలు క్రుళ్ళిన
వయస్సు మళ్ళిన
సోమరులారా, చావండి!
నెత్తురు మండే
శక్తులు నిండే
సైనికులారా, రారండి!
'హరోం హరోం హర, హర హర హర,
హరహర
హరోంహరా' అని కదలండి!
మరో ప్రపంచం
మహా ప్రపంచం
ధరిత్రినిండా నిండింది. . ."

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

రెండవ ప్రపంచ యుద్ధచ్ఛాయలు పొడసూపుతూఉన్న రోజులలో శ్రీశ్రీ ప్రవక్తవలె నూతనోత్తేజంతో 'భీభత్స కవిత్వం' చెప్పినాడు. అందుకు కవితాసామగ్రి ఎట్లాంటిది కావలెనో ఈ క్రింది గీతాలలో వ్యక్తీకరించినాడు చూడండి:

"సిందూరం, రక్తచందనం
బంధూకం, సంధ్యారాగం
పులిచంపిన లేడినెత్తురూ
ఎగరేసిన ఎర్రనిజండా
రుద్రాలిక నయన జ్వాలిక
కలకత్తా కాళిక నాలుక
కావాలోయ్ నవకవనానికి."

పైవన్నీ ఎర్రని వస్తు సమూహమే! మిగిలినవి చూడండి:

"ఘాటెక్కిన గంధక ధూమం,
పొంగెత్తిన సప్త సముద్రాల్
రగులుకొనే రాక్షసిబొగ్గూ
బుగులుకొనే బుక్కాగుండా
వికసించిన విద్యుత్తేజం
చెలరేగిన జనసమ్మర్దం
కావాలోయ్ నవకవనానికి."

ఈ క్రిందిది సంపూర్ణ భీభత్సం:

"రాంబందుల రెక్కల చప్పుడు,
పొగగొట్టపు భూంకారధ్వని,
అరణ్యమున హరీంద్ర గర్జన
పయోధర ప్రచండ ఘోషం
ఖడ్గమృగోదగ్ర విరావం
ఝంఝానిల షడ్జధ్వానం
కావాలోయ్ నవకవనానికి."

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

ఇదంతా రెండవ యుద్ధపు భయంకర వాతావరణాన్ని సృజించి నట్టి కవిత్వం * ఏ మైనా ఈ రెండు ధోరణులూ నవ్యాంధ్ర సాహిత్య

---

* నారాయణబాబు, కృష్ణశర్మ లీ నూతన కవిత్వ ధోరణులలో ఈతనికి కొంచెం తోడున్నారనవలె. దేశిరాజువారి ఈక్రింది గీతంలో యుద్ధఘోష వినండి:

కదిలి కదిలి జ
గ మొక ఉద్ధృతతరగై
ఎగసి ఎగసి తక్షక
కాకోదర కాలకూట
విషాగ్ని జ్వాలై
మూలముట్టగా ముసరుచు
బుసబుస బుసబుస
పుక్కిలింతలై క్రమ్మకరాగా
కుకుధరి కుకుధరి
కుఢీకు కుఢీకు ఢిం
ఢీకు తకిటతకిట
ఢీకుఢీకు ధిధిలం
ధికుధికు సర్వం

౨

కదిలి కదిలి జ
గ మొక యుద్ధరంగమై
ధణాంధణధణధణాంధణ
ధిమింధిమి నినాదమయమై
ఖదను త్రొక్కినది రా
క్షసకృత్యం
ఎగసిమండినది
మారణదేవీకరాళజిహ్వక
కుప్పలుకుప్పలు

కూలిన మానవఅస్థులమధ్యలో
మూల్గిన మూలుగు
నికృష్టజీవిత
నిరాశహేళీ
కరాళకృత్యం

3

కాళికగుడిలో
ఘంటల మ్రోతలు
చాముండీశ్వరి
శబ్దనృత్యము
చండికదేవీ
శక్తిలాస్యము
దుర్గామాయారౌద్రనర్తనము
ధ్రిగుడుధ్రిగుడుతక
ధిరుగుడుధిమితా!
దు,గుదుగుతధిమిత
తోధిరితోధిరి బం
దుగుతక తధిగిణతకతోం!
మారుమ్రోగినది
లోకంబంతటు
మహాలయంబున లయోత్సవం!
అంతా వేదన! అంతా నాశనం!

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

రంగంలో ఎక్కువకాలం నిలువలేదని కనుగొంటాము. అందుచేత
శ్రీ శ్రీ 'సర్రియలిష్టు' గాను, భీభత్సవాదిగాను నెగ్గలేకపోయినాడ
తెలుసుకుంటాము. అయితే తర్వాత తర్వాత రష్యా ప్రభావంచే
రాణకెక్కి అభ్యుదయవాదిగా పేరుప్రతిష్ఠలూ, వ్యాప్తీ గడించుకు
వచ్చినట్లు ముందు గమనిస్తాము.

శిష్లా ఉమామహేశ్వరరావు :

అతినవ్యులలో శిష్లా అసాధ్యుడు. ఇతనికి 'మహేశ్వ
'వినాయక పండితుడు', 'ఉమా', 'విజయమహేశ్వరం' - మొదలై
పేర్లెన్నో ఉన్నవి. గుంటూరుజిల్లా మంచాళ అగ్రహారానికి చెంది
ఉత్తమ వైదిక కుటుంబంలో (1912 ?) జన్మించినాడు*. ఈత
జీవితము, చిత్రమైనది ; 'విశృంఖల విహారము' ఎక్కడా నిలక
అంటూ లేకపోవడం - కారణాలుగా యువకవులలో ఎవరికీ లేన
స్వేచ్ఛా జీవితానుభవాలితనికి లభించినవి. ఈతని ప్రతిభ అద్వితీయ
మైనది : హాస్యప్రియుడు. మంచి మాటకారి. కళాశాలల్లో పనిచే
విద్యార్థులతోను, 'ఫరమ్సు'లో (బొంబాయి) పనిచేసి ప్రజలతోను

---

* ఈకవి అనూచాన సంపదకల ఉత్తమ వైదిక కుటుంబములో పుట్టాడు
పురాణగాథలు చాలా చదివాడు. Folk-lore, folk songs మీద పెరిగాడు. దివ్య
జ్ఞాన సమాజ తీర్థయాత్రలు చేశాడు. ఒకానొక యతివద్ద కొంత శుశ్రూష చేశా
జ్యోతిషంలో ప్రవేశం వుంది. అధ్యాత్మ రామాయణ కీర్తనలంటే అత్యంతప్రీతి
వాగ్గేయ కారకుల కృతులు వల్లెవేశాడు. Rythm అనేది ఇతనికి అభిమానపదం. కా
ప్రయాగ సకలకలా పరిషత్ పుస్తక భాండాగారాలలో బాగా దానా
కున్నాడు. వయస్సు ఎక్కువ లేకపోయినా విచిత్రమయిన అనుభవాలు పొందా
కొన్ని సందర్భాలలో గుండె బిగుతుకలవాడు - తరుచుగా గుండెజావ! ఒకప్పు
ఇతనికి తర్కదృష్టి వుంటుంది. మరొకప్పుడు తన కేదితోస్తే అదే . . . "

— శివశంకరశాస్త్రి

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

మిలటరీలో పనిచేసి సిపాయీలతో ఇంకా ఇతరులతోను ఈతడు సంపాదించిన అనుభవం విచిత్రమైనది. అది యితని రచనలలో సర్వత్ర కన్పిస్తూనే ఉంటుంది. నూతన ఛందస్సులలో, ఇతడు కొత్తభాషతో, సులభంగా అందరికీ అంతుపట్టని కవిత్వం చెప్పినాడు. ఆంగ్లములో ఎం. ఏ. అయి ఆ కవితారీతులన్నిటినీ పరిశీలించి జీర్ణించుకున్న వాడు. 1931 నుంచే ఇతడా ధోరణులలో రచనసాగిస్తూ వచ్చినట్లు తెలుస్తుంది. 1938 దాకా అజ్ఞాతంగానే ఉన్నాడనవలె. అయితే నోరి వారన్నట్లు 'రచనముందా, వెనుకా అనే విచారము ఎట్లా ఉన్నా సంపూర్ణమైన నవ్యత్వమున్న కవి ఇతడే.' ఇతనికి రాదగిన ప్రసిద్ధి రాకపోవడానికి తాను అందుకు యత్నింపక పోవడమే కారణమనవలె. 1938 లో "విష్ణుధనువు" ♦, 'నవమిచిలుక' లనే పుస్తకాలను ప్రచురించినాడు. 'శాంతిసి' అనే పత్రికను కొద్దికాలంపాటు గుంటూరునుంచి సంపాదించినాడు; తర్వాత తర్వాత పత్రికలలో కథలు, పాటలు ప్రచురిస్తూ వచ్చినాడు. ఈతని "విష్ణుధనువు" విచిత్ర ఖండకావ్యసంపుటం. "ఇందులో ప్రేమ ఉద్భ్రాంత ప్రేమ" 'ప్రేమ అంటే ఆత్మ నిర్వాణముచే ఆరాధించుటయే' అంటాడితడు. దీనిలో ఉన్న నవ్యతనుగూర్చి, వైచిత్రిని గూర్చి, కవి ప్రతిభనుగూర్చి ప్రస్తావిస్తూ తల్లావఝ్ఝల,

---

♦ అందరిదీ ఒకత్రోవ, ఉమామహేశ్వరరావునిది ఒకత్రోవ ! నాకు తెలిసినంతలో అతినవీనమార్గంలో మొదట నడిచినవాడు ఇతనే . . . ఇతని భావన బహుముఖాల పరుగెత్తి ఎక్కడెక్కడి విషయాలో ఏర్చి కూర్చుతుంది. ఇతని పంక్తులలో ఎన్ని ఉపమానాలు, ఎన్ని ఉత్ప్రేక్షలు, ఎన్ని రూపకాలు కిటకిటలాడుతున్నవి! ఒక విధంగా ఇది వింత సృష్టే. ఉపజ్ఞ, ఉద్రేకము, అభినవత్వమూ, అభిలషించేవారికి ఈ కావ్యసముచ్చయమువల్ల కడుపునిండి తీరాలి "

— తల్లావఝ్ఝల.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

 Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

విశ్వనాథకవులు ఈయువకుని నీపుతట్టి గుణదోషాలను ఎన్నినారు. అతినవ్యతకు ఇతని రచనలలో కొన్ని పాదాలను ('విష్ణుధనువు' లోనివే.) ఉదాహరణలుగా చూడండి :

ఇటు వెన్నెల — అటు వెన్నెల
నడి శిరసుకు — శ్రీ వెన్నెల
ఇటు వెన్నెల — అటు వెన్నెల
చిరునవ్వుల — కల వెన్నెల

---

† విశ్వనాథవారి వాక్యాలివి:—

"కవి గొప్ప ప్రతిభావంతుడు . . . మనస్సులో జరుగుకొన్ని వికారములు ఉన్మేషములు ఇంత చక్కగా ఆరోపించిచెప్పుట మిక్కిలి కష్టమైనపని . . .చూడండి;

'దాగుడు మూత. పడవీ మనస్సంచారములు
కత్తెర పెట్టినగ తెగవు. ఎక్కడ కేగుచుంటిరని
పోవునపుడడిగిన నవి పకపక నవ్వు. అక్కడ
ఏమి చేసితిరన సిగ్గుచే లోనికి
జొత్తురు. వెంటనే యుప్పెన వచ్చినట్లు మహా
ర్ణవమి పిల్లలవలె అల్లరి చేతురు '

. . . ఈయన కవిత్వములో మాత్రాప్రస్తావనలేదు. పాదనియమము లేదు. క్రొత్త పాదము మొదలు పెట్టినపుడు సర్వత్ర విశేషార్థద్యోతకముగా మొదలు పెట్టబడిందని చెప్పుటకు వీలులేదు. కాని ప్రతిగీతంలోను ఒకపూవు వుంటుంది. ఆపూవు మధ్య మధ్య విరిగి పోతూ వుంటుంది.' . . . ఈయన భావములు, ఈయన సంస్కారం, ఈయన భావనాశక్తి, ఈయన కవితాశక్తి పరమోత్కృష్ట స్థితిలో వున్నవి. కాని వీని నన్నింటిని భాషాలోపము ఒకటి వున్నది . . ."

"ఉమా మనసంగీతమూ తెల్లవారి సంగీతమూ తెలిసినవాడు కావడంచేత కొంత విపరీత మార్గంలో విహరించినాడు. రచనలో Formal beauty ఇతనికి ఇష్టంకాదు. ఎంతసేపటికీ ఇతను వక్రగతులలో, ఊపులో, లయలో లాస్యం చేస్తాడు. . .

— తల్లావఝ్ఝలవారు.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

ఇటు వెన్నెల అటు వెన్నెల
విరులల్లిన జడ వెన్నెల

ఇట్లా ప్రారంభించి పదహారు పాదా లయ్యేసరికి -

ఇటు వెన్నెల అటు వెన్నెల
పిచ్చెత్తే వళ్లంతా వెర్రెత్తే దిక్కులకై పరుగెత్తే నామనసున
వెన్నెల్లో ప్రేయసి లేక
అమావాస్య ! అమావాస్య ! అమావాస్య !
మహాలయ అమావాస్య !

"భావకవిత్వపు బాటలలో నడిచిన ఉత్తమభావుకుడు శిష్లా. అయితే పదకవితపైన హెచ్చుగా మోజుకలవాడనవలె. భాషా భావాలలో అతి నవ్యధోరణి తెచ్చి పెట్టడానికి, నవ్యఛందస్సులను నడిపించడానికి ఉద్యమించిన వారిలో శిష్లా ప్రథముడని మరువరాదు. అతి నవ్యులలో ఒకడయిన 'నారాయణబాబు' ఏమని అంటున్నాడో చూడం డితనినిగూర్చి :

"ఈ నాడు అతి నవీనులమని బోరవిరుచుకు తిరుగుతున్న అతి నవీనులకుకూడా నవీనుడు శిష్లా. ఏనాడో అతినవీనమైన మార్గంలో

‡ ఇదివరకు చూచిన శ్రీ. శ్రీ గీతాలలోవలెగాక ఇందులో సంపూర్ణ పరిణామం, అను న్యూత్నత్వమూ ఉన్నది. కాని యింత తొందరలో ఆశంతా నిరాశకావడానికి తగిన కారణం ? ఇతని కవితలో భావచిత్ర, యథాదర్శన, సాంకేతిక, భావి భావన, వగ్న మొదలైన అన్ని మార్గాల చిహ్నాలూ కనపడుతూ ఉంటవి."

— కురుగంటివారు.

పైగీతమునుచూచి 'ఇటువంటి కావ్యం నిజమైన కవిగాని వ్రాయలేడ'న్నారు నోరివారు ప్రతిభలో.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

కవిత్వంరాసి లోకంచేత విస్మరింపబడ్డాడు, అతి నవ్యకవిత్వం ఎన్ని కొత్తపోకడలు పోగలదో అన్నిటినీ పోయి చూచాడు – భావకవిత్వం నుంచి అధివాస్తవికతవరకు. కవిత్వంలో యీాయన ప్రత్యేకత ఏమిటంటే పదాల పునఃసృష్టి (Re-creation) కోసం ప్రయత్నం చేశాడు. ఆదిని పదాలు స్ఫటికాల (Craystals) లాగ, బహుముఖాలతో, జీవన చైతన్యంతో, నిండుగా కవులను పులకితం చేసేవి. రానురాను పాతపడి, అరిగిపోయి, అందరి నోళ్లావడి, అర్థం తూచుకోనే గుండు రాళ్లలా తయారయాయి. యీామర్మం తెలుసుకున్నది శిష్ట్లాకవిత్వం."

ఉమామహేశ్వర్ ప్రచ్ఛన్న ప్రవక్తృత్వాన్ని ఎవరింకా కాదనగలరు ? శిష్ట్లా వ్రాసిన "సిపాయి కథలు" వస్తువులోను, కథనములోను నవ్యమార్గానికి చెందినవై ఆంధ్రకథానికా సాహిత్య విచార సందర్భాన మంచి స్థానము గడించి పెట్టేవిగా ఉన్నవి. ఈతడు వ్రాసిన "కాళింగి పాటలు"న్ను తెలుగుపద కవిత్వానికి నూతాలంకారాలనదగినవి. పిల్లలకోసమని ఈయన వ్రాసిన పాటలు, కథలు పత్రికలలో ఎన్నో ప్రచురితమైనవి గణింపదగినవి. అయితే ఏమి ? నవ్యత ఉన్నంతగా నాజూకు లేక పోవడము మూలాన, ప్రతిభ ఉన్నంతగా భాషాపాటవం, ప్రాపకమూ లేక పోవడము మూలాన ఇతనికి ప్రాచుర్యము తన జీవితకాలానే లభించక పోయినదని చెప్పవలె.

(భారతి జూన్ 1946)

"ఉమా "విష్ణుధనువు"లో దేశంలోని సమ్యక్ దృక్పథానికి దూరమై, నిద్రాణమై, నిర్వేదరూపమైన, అశాంతి, అసంతృప్తిని, నిశిథ సౌందర్య మూర్తిగా దర్శించాడు."

—దేశిరాజు కృష్ణశర్మ [ప్రతిభ]

"ఇతనిది శ్రీ శ్రీ, నారాయణబాబు, ఇత్యాదులదివలె ఎక్కడనుంచో వచ్చిన కవిత్వం కాదు. తెలుగు గడ్డలో పుట్టి తెలుగు జీవితంతో పెరిగిన నవ్యకవిత్వ మితనిది."

—నోరి నరసింహశాస్త్రి [ప్రతిభ]

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

శ్రీరంగం నారాయణ బాబు

అత్యంతాభినివేశంతో అధివాస్తవిక ధోరణిని (ఇతడే 'అధి' అన్నవాడు) రచనలద్వారా, సభాముఖానా ప్రచారంచేసిన అతి నవ్యుడు నారాయణబాబుగారు. ఉత్సాహము, ఉద్రేకము కొరవడని స్వేచ్ఛాజీవి యితడు. ఉక్తిలో వలెనే వేషంలోను ఇతడొక విలక్షణ వ్యక్తి. ఆ గిరజాలజుట్టూ, ఆ చుడీదార్‌పైజామా, ఆ ఆటగోటుతనం – అవి చూస్తే ఇతడొక విచిత్రవ్యక్తి అనిపించి తీరుతాడు. ఈతడు కూడా 'కవితా సమితి' సభ్యుడుగా ఉన్నవుడు మొదట్లో భావ కవిత్వపు బాటలలో నడిచినవాడేనని తెలుసుకుంటాము. అయితే 'ఆదులో నల్లమందు తన మున్నదని, గ్రహించి విసర్జించాడట, ఆ మార్గాన్ని. 1928–29 నాటి కీతడు నవ్యమార్గగామిగానే ఎలా అగుపిస్తున్నాడో చూడండీ, 'వలపు చెలమలు' అనే ఖండకావ్యంలో:

"మనకు సహకారి యగుచు మన్మథుడు వెదకి
వాడియలుగుల గాడి త్రవ్వంగ క్రొత్త
చెలమ లేర్పడి తేటతా జలములూరె
సలలితములైన యీ తీపి వలపు చెలమ
లందు తేరినయవ్వి శ్రీ చందనోవ
మానురాగ సుధాగంధిలామల ప్ర
సన్న పావనతో యమాల్ సకియ! యవియు
నింకిపోవును నీవు గ్రహింపకున్న"*

తర్వాత తర్వాత ఈతడు క్రమంగా వాస్తవిక – అధివాస్తవిక – బీభత్స – అభ్యుదయ ధోరణులలో రచనలను సాగిస్తూ వచ్చినట్లు గమనిస్తాము. అతివాస్తవిక మార్గాన ప్రవక్తృస్థానము గడించే విషయములో శ్రీ. శ్రీ, నారాయణబాబు లిద్దరూ అహమికలతో నడచినవారని మాత్రం మరువరాదు. అయితే శ్రీ. శ్రీ. ! మంచి

(ఆంధ్రపత్రిక సం. సం. 1928–29)

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

ప్రాచుర్యం లభించడం మూలాన, ఇతనిరచనలు *బహుళంగా పత్రి లలో ఆ దినాలలో రాకపోవడం మూలాన తగినంత ప్రచారమూ ప్రోత్సాహమూ ఇతనికి లభించలేదు. అయితేనేమి ? ఛందస్సులలో స్వేచ్ఛ, భావాలలో పాశ్చాత్య (రష్యా) వ్యామోహం, తెలుగు కవిత్వంలో అతి నవ్యతను తీసుకురావలెననే ఉబలాటమును పట్టుదల

---

* భావకవిని హేళనచేస్తూ ప్రకృతిలో బీభత్సాన్ని దర్శిస్తున్న ఈతని గీ చూడండి :

"మృత్యు వాసంగే
మాతృ కరమ్ముల
విధవ కానుపు
పెదిమల
వెలుగై వెలిగి
నలుపెక్కిందీ సంధ్య !

ఖేదం శేషీ
రోదసీ నిండి
విశ్వగళమ్మున
హాలహాలమై
పిస్తరిల్లినవి
చీకటులు !

నల్లని గ్రామ్మోరలు
తెల్లని మసూచికుండలు
గగనమ్మున
తారలు !
జట్కాగుఱ్ఱం
కాలంమెళ్ళో
గంటలు రెండు
మ్రోగినవి !

చచ్చిన తల్లిశవం
మెళ్ళో గజ్జెల

పట్టెడలో
ఉల్లాసంగా
ఆడుకొనే
పసిపిల్లడులా
గాలి !

ఒళ్లు తెలియని
పుళ్ళ బాధతో
వెక్కి వెక్కి
ఏడ్చినది
చుక్కల ఆకాశం !

సద్యో ఫలితం
విద్యుద్దీపం
వెలుగున
గదిలో
ఖ్యాతిగడించే

గీతం వ్రాసి
ప్రేయసి కంకిత
మీయాలంటూ
చేతులునులుముతు
కూచున్నాడ !!

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

ఇతని రచనలలో బాగా కన్పిస్తవి. శ్రీ శ్రీ మరో ప్రపంచాన్ని దర్శించి ఇట్లే ఇతడు రష్యా పిలుపువిన్నాడు చూడండీ గీతంలో :

"రక్త పతాకం
శక్తి నాలుక
అగ్ని కిరీటం
ఆకాశమున
మునిమాపు
కేకలు వేస్తూ
పిలిచింది !"

—'సామిధేని'లోనిది

ఈతని 'రుధిర జ్యోతి' అనే ఖండికలను (పత్రికాముఖాన వెలువడిన వాటిని) గనుకచూస్తే, శ్రీ. శ్రీ కి తీసిపోని సహచరి అతివాస్తవిక ధోరణిలోగాని, బీభత్స ధోరణిలోగాని ఇతడున్నాడని గుర్తింపజేస్తవి. శ్రీ శ్రీ. కి లేని ఉపన్యాసధోరణి ఇతని కుండడము విశేషము: గేయాలను శ్రావ్యంగాపాడి సభ్యులను ముగ్ధులను చేయడంలోను ప్రజ్ఞ గడించినవాడీ నారాయణబాబుగారు. పాఠకులలో అద్భుతాశ్చర్యాలనూ భయోత్పాతాన్నీ కల్గించే శక్తి ఈతని కలానికి ఎంతైనా ఉన్నది. కవితా ధోరణులనుగూర్చి వాదించగల తార్కికుడు కూడా. వీరి అతివాస్తవిక ధోరణిపైన వచ్చిన విమర్శల నెదుర్కొంటూ ఈతడు తెలియజేసిన అభిప్రాయాలను గమనించండి :

"అతివాస్తవికత నాస్తికమైన తిరుగుబాటు. అన్నీ శూన్యంలో ఆఖరు అవుతాయి చివరకి అతివాస్తవికతకూడా శూన్యంలోనే ఆఖరు అవుతుంది." అని అంటున్నారు. (పాలగుమ్మి పద్మరాజుగారు)

ట్రిస్టాన్ జారా అమలులోకి తెచ్చిన డాడాయిజమ్ వీరు చెప్పిన నాస్తికత్వం సాధించేందుకే పుట్టింది. డాడాయిజమ్ అంటే విధ్వంసం (Negation). అలా ప్రారంభమై అల్లకల్లోలం గావించడం

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

తోసే, అందులో కొందరు బుద్ధిమంతులు, వారిలో ఆంద్రేబ్రిటన్ ఒకడు, కేవలం విధ్వంసంవల్ల ప్రయోజనం హుళక్కి-యని విరమించు కొని, డాడాయిజమ్‌కు ఎదురుతిరిగి విధ్వంసధ్వంసం (Negation of Negation) కింద యీ అధివాస్తవికతను అవలంబించారు.

అధివాస్తవికత సాహిత్యంలో తెరువబడిన మంత్రకవాటం. ఫ్రాయిడ్ సిద్ధాంతాలు, మార్క్సుసూత్రాల కలయికలో పుట్టి క్రమగానం. సాహిత్యంలో ఒక నూతనదృక్పథం. మతాలలో అద్వైతమతం ఎల్లాంటిదో, సాహిత్యమతాలలో అధివాస్తవిక అల్లాంటిది. వాస్తవికత నిర్గుణంలాంటిది. బ్రహ్మపదార్థాన్ని ... మనగలమా? ఇది శబ్దబ్రహ్మను అందుకునే ప్రయత్నం. అందు... లేకపోతే వ్యక్తుల శక్తికాని ఆశయం లోటు ఎంతమాత్రం కాదు...

"అతివాస్తవికత మనకు కావాలంటే, వెఱ్ఱివాళ్ళదగ్గరకు త్రాగినవాళ్ళదగ్గరకు పోవాలి" అంటున్నారు నిజమే. స్వచ్ఛందమై అజ్ఞాతమనస్సు విహారం చేస్తుంది. కాని వెఱ్ఱివానికి కవికి వ్యత్యాస ఉందంటే కవి కావలసినప్పుడు, వెఱ్ఱిని తెచ్చుకొని ఉపయోగంతీరా అరికట్టుకోగలడు. వెఱ్ఱివాడు అట్లా చేయు లేడు. ....

పాల్ ఇలార్డు, అధివాస్తవికులకు గురుతుల్యుడు. తెలుగు దేశంలో అధివాస్తవికులుకూడా యీయనమతం ప్రయోజనం కలిగి దని నిర్ణయించుకొని స్వీకరించారు. ఈయన పద్యాలు ...... కట్టు బొమ్మలు కావు. పరంజ్యోతికి కీనీడలు. చర్మచక్షువులతో, పర జ్యోతిని చూడలేము. గాబట్టి, నీడనుంచి వెలుగును దర్శించే అ కాశాలు కలిగించిన మహాకవి.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

తెలుగుదేశంలో అధివాస్తవికతపుట్టి ఎంతోకాలంకాలేదు. పుట్టడమే బాలారిష్టాలతో; తెలుగుదేశపు అధివాస్తవికతయొక్క మూలం అన్యదేశాలమీద ఆధారపడ్డా, అన్యదేశాలలోని అధివాస్తవికతకు, తెనుగుదేశం అధివాస్తవికతకు ఎన్నో తేడాలున్నాయి. ఏ నవీనమైన సిద్ధాంతమైనా ప్రవేశపెట్టేటప్పుడు, దేశకాల పాత్రల ననుసరించి ప్రవేశపెట్టాలి కాబట్టి. లేకపోతే మొక్క మొలవదు.

* * *

కొంతమంది స్నేహితులు అధివాస్తవికతను అపస్మారం అని అంటున్నారు. కాదు క్లోరోఫారం అంటున్నాం మేము. ఒకప్పుడు భావకవిత్వం చెప్పి, దాంట్లో నల్లమందుతనం ఉందని గ్రహించి విసర్జించాం. తదుపరి, వాస్తవికపద్ధతులలో, సామ్యవాదపు బాటలలో అభ్యుదయ రీతులలో, నా 'రుధిరజ్యోతి'లోని గీతాలు రచింపబడ్డాయి. అధివాస్తవికత సాహిత్యంలో ఒక దృక్పథమని మొదటే మనవిచేశా. దీనివల్ల మానవునకు సంఘానికి శ్రేయస్సు కలదని నమ్మి రచన సాగిస్తున్నాం. ప్రయోజనం లేదు అని తెలియకుండా దీన్ని విసర్జించేదుకు ఎంతమాత్రం మాకు ఇష్టంలేదు.

వాస్తవికత ఛాయాచిత్రంలాంటిదైతే, అధివాస్తవికత x'ray ఛాయాచిత్రం లాంటిది." — ఆంధ్రపత్రిక (24-12-1944)

పై వాక్యాలలో అధివాస్తవికతను అద్వైతంతో ముడిపెట్టుతున్నాడీయన. అద్వైతం - శబ్దబ్రహ్మ - మంత్రకవాటం మొదలైన పదాలను వాడినాడు. నిజానికివి ఈ మార్గవర్తులకు అచుంబితాలే అని చెప్పవలె. "అధివాస్తవికత" విజాతీయమైన ఉద్యమమేననీ, తాము తెలుగులో తెచ్చి నాటడానికి ప్రయత్నిస్తున్నామనీ, అయితే బాలారిష్టాలకు గురి అయి ఈ ధోరణి తెలుగుదేశంలో ఆదరణ పొందలేక పోతున్నదనీ పై వాక్యాలలో ఈయన స్పష్టము చేసినాడు; శ్రీ. శ్రీ.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

గారివలెనే నారాయణబాబుగారు కూడా అధివాస్తవికధోరణిని ప్ర ర్జించి తర్వాత కాలంలో "అభ్యుదయమార్గ" గామియైనాడని గుర్తిస్తాము.

పఠాభి :

నవ్యులను, అతినవ్యులను తలదన్నిన మేటి అహంభావకవి ఈతడు. తాను వ్రాసిన 'ఫిడేలు రాగాల డజన్' అనే వచన పద్య సంపుటిని ప్రకటించి ఒక తీవ్రసంచలనాన్ని, నవ్యసాహిత్యలోకంలో కల్గించిన నవ్యాతి నవ్యుడితడు. ఈ పుస్తకాన్ని చూసిన వారంతా దిగ్భ్రాంతులైనారు. ఈతని రచనలలో 'అహం' బాగా అగుపిస్తుంది; తనను గురించి 'ఆత్మకథ'లో చెప్పుకున్న రీతి చూడండి; ఈ విషయం అవగతమౌతుంది :

పయిజమ్మాలు వేస్తాను కాబట్టి
నన్ను మీరు షోదాయని సోషలిష్టని
తిట్టబోకండి. ప్రఖ్యాతంగా నున్న
కవిన్నేను ; ...

తన కన్నులలో టెలిస్కోపులు, మయిక్రాస్కోపులూ ఉన్నా యంటాడు. పద్యం అంటేను, వ్యాకరణమంటేను, సుతరాం గిట్టదితనికి. చూడండేమంటాడో —

"నా యీ వచన పద్యాలనే దుడ్డు కర్రల్తో
పద్యాల నడుముల్ విరుగ దంతాను !"

చిన్నయసూరి బాలవ్యాకరణాన్ని చాల దండిస్తాను ! తానే స్వయంగా చెప్పుతున్నాడు చూడండి – తన స్వేచ్ఛను గురించీ, దొంగతనాన్ని గురించీను ;

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

"ఇంగ్లీషు భాషా భాండారంలోనుంచి
బంది పోటుంజేసి కావల్సిన
మాటల్ను దోస్తాను,
నాయిష్టం వచ్చినట్లు చేస్తాను,
అనుసరిస్తాను నవీనపంథా, కాని
భావకవిన్మాత్రం కాన్నే
నహంభావ కవిని"

రచనలో, భావంలో, వర్ణక్రమాన్ని మార్చడంలో అతివాస్తవికులు (పాశ్చాత్యులు) సూచించిన సూత్రాల ననుసరించిన వాడితడు; ఉక్తిలో అలంకారాలలో కవి సమయాలలో, 'కొత్త ఫాషన్లు' తెచ్చిపెట్టుతున్న పద్ధతి చూడండి:

"క్రాస్వర్డు పజిల్సు లాగున్న
నీ కన్నులను సాల్వు చేసే మహాభాగ్యం
ఏ మానవునిదో కదా!"
"ఓ బోగంచానా! నీవు
సంఘానికి వేస్టుపేపరు బాస్కట్టువా?"
"శశీ! ... ... కన్పిస్తావునీవు, స్పన్సరు కంపెనీ
లేక పయిటువేసులోకి
దారితప్పి ప్రవేశించి
తందరాడుచున్న దరిబేసి గ్రామస్తున్లాగ!"

ఇంగ్లీషు పదాలను తెలుగులిపిలో వ్రాయడము, తెలుగు వర్ణక్రమాన్ని అచ్చులో వింతగా మార్చడము, అతినవ్యధోరణికి చెందినవే ఈతని రచనలలో కన్పిస్తవి; (Tricks with in-offensive print) చూడండి:

"అన్ యోన్ యమగు దమ్పతులు కూడ"
"మ్యేరేజ్జేసుకొన్నావు గదా!
స్వీట్ హార్ట్!"

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

అన్నిటా క్రొత్తదనాన్ని ఆకాంక్షించే ఈ అతినవ్యుల్ని దర్శించినాము. ఛందస్సులు వీరిపాలిటి చండశాసనాలు. 'వైచిత్రే' * దృష్టిలో సౌందర్యం; 'పఠాభి' గారి పుస్తకానికున్న 'ఇంట్రో'లో ఈ క్రింది శ్రీ. శ్రీ. వాక్యాలను గమనించండి. వీరి విశృంఖలత్వ తిరుగుబాటు లెంతటివో గోచరిస్తవి:

"కవి సర్వతోముఖ స్వాతంత్ర్యదూత. స్వేచ్ఛాధా అవ్యయం అనాచ్ఛాదితంగా, ఆకాశమధ్యలో ఊగవచ్చును. విభ విశృంఖలంగా షికారుపోవచ్చును. ప్రతిఫలం విచిత్ర సౌందర్యం. వి త్రమే సౌందర్యం! సౌందర్యమే విచిత్రం! ఛందస్సుల చండశాసనా కూడా కాలం వెళ్ళిపోయింది. కవిహృదయంలోని రాగాలాపన మె తీగలుగా సాగితే అదే గీతానికి ఆకారం నిర్ణయించాలె ... నవక అనుకరణ అసహ్యం. క్రొత్త శక్తులు క్రొత్త రూపంలో సాక్షాత్క రించాలి. ఇవన్నీ ఋణపక్షాన నవకవుల తిరుగుబాటు..."

"ఫిడేలు రాగాల డజన్" తోనే 'పఠాభి'కి కీర్తివచ్చింది. అంత మళ్ళీ ఇతడు సారస్వతరంగంలో అయిపే లేడు.

పిఠాపురం యువరాజు :

అతి నవ్యులలో ఈయన (రావు వేంకట మహీపతి గంగాధ రామారావు) గారు పేర్కొన తగినవాడు. ప్రాచీన నవీన కవిత ధోరణులను బాగా జీర్ణించుకొన్న రసజ్ఞుడీ యువరాజు. అందుకనే అతివాస్తవిక ధోరణిని ప్రవర్తిలజేస్తూ ఉన్నప్పటికీ ఈయన గ్రంథా లలో ఆయాఛాయలు పొడసూపుతూ ఉంటవి: 'చినుకుల చిందుల'నే ఖండకావ్య సంపుటిలో 'ప్రేమలేఖ' ఒకటిఉంది. అందులో దీ పద్యము!

* ఈ సందర్భాన పా. పద్మరాజుగారి "కవిత్వము-వైచిత్రి" (ప్రతిభ 7 సం॥) అనే వ్యాసాన్ని చూడండి.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

మధుర రసమును మఱపించి మగతనిచ్చు
నధరవీథిని నేఁగ్రోలు నమృత రసము
భవ్య భవదీయ పరిరంభ బంధనమున
మేను మఱతును నిత్యము తేనెవాన"

భావకవిత్వ ధోరణి ఇలా ఎన్నిటనో కన్పిస్తుంది, ఈయన రచనలలో. ఇలాగే ప్రాచీనధోరణిలో పద్యాన్ని చెప్పిన సందర్భాలూ ఎన్నో అగుపిస్తవి. చూడండీ క్రింది పద్యం ఉదాహరణకు:

అది నానావిధ పుష్పశోభితము నవ్యానవ్య సందేశమున్
అది స్వేచ్ఛా జలయంత్ర పోషితము సేవ్యానంద సామ్రాజ్యమున్
అది జ్యోత్స్నా పరిరంభ జృంభితము దివ్యారామ రాజేంద్రముౕ
అది సామ్రాజ్ఞ్యదమోద్భవామృతము దేవారాధ్య సుక్షేత్రముౕ.

పూర్వ భాగములో ఉల్లేఖించుకొని నట్లుగా ఈయన కృష్ణశాస్త్రి - శ్రీ. శ్రీ. ల ధోరణులలో కవిత్వం చెప్పిన ఉత్సాహి. 'ప్రతిభ' 'భారతీ' మొదలైన పత్రికల ద్వారా



ఈయన రచనలు వెలువడడమే కాక, గ్రంథరూపంకూడా దాల్చినవి. 'చినుకుల చిందులు'—'నామ రహితం' — "తీరనికోరిక — తర్వాత" - 'స్వార్థత్యాగము' - "ఆలోకము నుంచీ ఆహ్వానము" "సువిశాలమిదం విశ్వం - అన్న వీయనగ్రంథాలు. ఈయన కావ్యాలలో ఊహ - మన స్తత్వం - ప్రధానముగా చిత్రింపబడి ఉంటవి; విరోధాభాసాలంకారాన్ని ఈయన ఎక్కువగా ఆదరించినాడు; పాశ్చాత్య ధోరణులను చక్కగా

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

పుణికి పుచ్చుకొన్న అతినవ్యుడు*. ఉక్తిలో నైశిత్యము, భావములో గాంభీర్యమూ - అగుపిస్త వీయన రచనలలో. "మంటలు- శ్మశానం. స్వేచ్ఛ - " మొదలైన భావాలమితంగా కన్పిస్తూ ఉండడము మూలానా, వచనపద్యాలను ప్రవర్తిలచేసిన ఆద్యులలో ఒకడు కావడం మూలానా, అతివాస్తవిక కవులలో చేర్చుకోవలసివచ్చినది. అయితే తర్వాత దశకానికి (1950) ఈయన కవితారంగానికి దూరమై పోయినాడని గమనించగల్గుతాము.

మరికొందరు:

ఈ అతి నవ్యమార్గములో పైఅయిదారుగురే కాక అనేక యువకులు తన్మార్గానువర్తులున్నారు. వీరిలో ఏలూరు సాహిత్య మండలికి చెందిన బి. వి. సింగరాచార్యగారొకడు. ఛందస్సులలో స్వేచ్ఛా, భాషలో 'మణిప్రవాళమూ' పదప్రయోగాలలో వైచిత్రీ రచనలో సంకేతాలు అభిలషించిన వారిలో ఈయన కూడ చేరు

* 'నామరహితం'లో గంగాధర రామారావుగారు [కర్త] మొదట్లో వ్రాసిన ఈ వాక్యం చూడండి :

"పద్యం గద్యం కాకుండా, వింతయైన సంగీతంలో క్రొత్తభావాలు 'వెంలి మాడుమాటల్లో ముప్పదితలుకులూ, మూడవందల హృద్భావాలూ చూపించాలని యత్నించాను. తృప్తి కలుగలేదు.'

దీన్నిబట్టి ఈయనవి కూడ వచన పద్యాలని తెలుస్తున్నది.

పై గ్రంథము అతివాస్తవిక కవితకు చెందినది . . . . . ఈ గ్రంథము మొదటి నుంచీ చివరవరకు చదివితే ఈకవి జీవితములో ఏదో ఒక ఆవేదన ఉన్నట్లు పొడగట్టుతుంది. ఆ ఆవేదనే కవి సృష్టిపై మనకు సానుభూతికలిగిస్తున్నవి . . . ఈ కవి భావలో కూడా (అంటే ఛందస్సులోనే కాకుండా అని) కొన్ని విచిత్రాలు చేయక విడిచిపెట్టలేదు. ... ఇటువంటి స్వాతంత్ర్యాలు ... లేకుంటే ఈ కావ్యము మామూలుపద్ధతిగానే ఉండేదేమో ? అలా ఉండాలనే కవి ఒక దారీ తెన్నూ లేకుండా భావను అధ్వాన్నముగా వాడినట్లు తోస్తుంది. కొన్ని చోట్ల పులుముడు ఎక్కువగా ఉన్నది ... మొత్తముమీద ఈ గ్రంథము విచిత్ర మయింది ... "

— ప్రతిభ 6 వ సంపుటి

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

తున్నాడు ; అయితే భావకవిత్వధోరణే హెచ్చుగా కలవాడని చెప్పు కొనవలె. ఈ క్రింది గీతాలు చూడండి:

"నా Sweet - heart నల్లని రూపుకి
తెల్లపట్టు Saree సొగసు
ఆ గుండ్రని నల్లకలువ Face
ఆ Face లో తెల్లకలువ Eyes !
అలా అలా నస్తూ వస్తూ
కల కల కల నవ్విందంటే
నా ముద్దుకి ముత్యాల్ హారాల్
నా Mystic Beauty muse కి
నా కవితకు చక్కిలిగింత !
నా అందం తెలిసిన కళ్లకి
Color — effect తెలిసిన కళ్లకి
అసలు తనే నల్లనిది గదా -
'ఆ Nasty నల్లని Saree ని
అస లెవ్వరికైనా ఇచ్చెయ్
అంటే - మా ఆవిడ వినదే !
ఆ మాసిన నల్ల మసిష్టం
లో తానే కనబడకుండా
తయ్యారై వచ్చి మెల్లిగా
గదిలో Light ను తగ్గిస్తే
ఎల్లాగుంటుందో తెలో
ఈ Beauty worshipper కి*

* Vigbyar — ప్రతిభ సంపుటి 6

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

ఈ గీతములో అను స్యూతార్థమున్నది; 'ప్రేయసి గొడ ఉంది; కొద్ది హాస్యమూ ఉంది. అంతవరకు 'రొమాంటిసిజమే'. రచ నలో సంపూర్ణంగా నవ్యతఉంది. ఉక్తిలో వైచిత్రి! భాషలో మణి ప్రవాళం*! అందుచేత అతినవ్యధోరణిలో చేరుతున్నది.

బీభత్స మార్గాన దేశిరాజు కృష్ణశర్మగారు కొద్దికాలం నడి నట్లు పూర్వమే ఉల్లేఖించుకొన్నాము. ఈయన వ్రాసిన 'దయ్యా పెళ్లి' 'భవిష్యత్తు' మొదలైనవి ఇట్టి ధోరణికి చెందినవి; పిలకా గణపతిశాస్త్రిగారి 'యుద్ధఘోషణ' (భారతి జులై 1940) నోరి న సింహశాస్త్రిగారి 'సిరోపాట' ఈ ధోరణి ననుసరించినవే ననవచ్చు. కొద్దికాల మీ బీభత్సం ఫ్యాషన్ అయిపోయి శవాలు, ఎముకలు మొదలైన సామగ్రితో యువకులు రచనలు చేసినారు. ఏల్చూ

---

* మణిప్రవాళ పద్ధతి హాస్యంకోసం ప్రచారంలో మనకున్నదే. అరవంలో ఈపద్ధతి ఉన్నది. మళయాళంలోకూడా 'తుళ్ళాల'నే నాట్యంచేసేటప్పుడు పా టానికని కుంజన్ నంబియారు మణిప్రవాళమార్గంలో పాటలు రచించినాడు.

"తండులాలు గృహమందు నసంతి, తిండికైతే పలుమంది వసంతి"— "Goto కడ, Buy Some వడ 'Eat it Today, without తడ" — 'I saw పాము on a కాల్వకట్ట" మొదలైనవన్నీ మణిప్రవాళ పద్ధతికి చెందినవే. శ్రీ. శ్రీ. గా భుజంగ ప్రయాతాన్ని చూడండి :

"భుజంగ ప్రయాతం, బభుక్షాభిఘాతం
చలంగారి పాపం, ప్రజామిత్ర కోపం
జరూర్ సాధ Zambuk, మిణీశాస్త్రి Humbuk
లతాంతార్ధ్రి రాగంబు లంబాడి లంగా ... "

ఇందులో మణిప్రవాళమే కాక, సంకేతాలు — ఇతరుల కర్థంకానివి — ప్ర యోగింపబడినవి. ఇట్టిదాన్ని చిత్రకవిత్వంలో మన ప్రాచీనులు చేశ్చే ఉన్నారు

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

సుబ్రహ్మణ్యం, జమ్మలమడక సూర్యప్రకాశరావు*, పూషా, మల్లవరపు విశ్వేశ్వరరావు మొదలైనవారి నీ సందర్భంలో చెప్పవలె.

పూషా (రజనీకాంతరావు) గారు కళ, కవిత్వము అనవసరమని, ప్రాచీనాన్ని మరిచిపోవాలని, విప్లవాన్ని రేకెత్తించి అరాజకాన్ని వర్థిల చేయాలని తెలుపుతున్నాడు చూడండి :-

మనిషికి లవ్ ఆఫ్ మదర్ కంట్రీ !
జీవితానికి ఆర్ట్ అండ్ పొయెట్రీ!
అక్కర్లేదు ! అన్ నెసిసరి !
యూనివర్స్ కింక పెడాంట్రీ!
అక్కర్లేదు ! అన్ నెసిసరి !
ఫర్ గెట్ యెవ్రి యెస్టరుడే !
డోంట్ థింక్ ఆఫ్ ది ల్యాస్ట్ మినిట్ !

* *

* ఈ బీభత్సధోరణి చూడండి :

ప్రతి కబళము కొక రక్తపు బొట్టూ
అడుగడుగున కొక హాహాకారం
మెట్టు మెట్టుకొక మానవ దేహం
గళగళమున నొక కపాలమాలా
చేత చేతనొక విషాక్త శస్త్రం
చెవుల్ గింగురన వికటపుహాసం
ఎచ్చట చూచిన రక్త ప్రవాహాల్
ఇంట బైట మానవ కంకాళాల్
ధిం ధిమి ధిం ధిమి ఒకటే నాట్యం!

— సూర్యప్రకాశరావు

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

ఇది వుద్యత్ హోమానలం
సహేంద్ర తక్షకాయ స్వాహా!
ప్రాచీనత లన్నీ
వయస్సుతో వరడై బెరడై
వదలకున్న వాసనలన్నీ
సహేంద్ర తక్షకాయ స్వాహా!
వాగనీ! మ్రోగనీ! చెలరేగనీ!
విప్లవశంఖం! విలయశంఖం!
కాలచక్రం మధ్యేమార్గాన
తప్పుతున్నాం అఖండ సమాధిని!

* *

జీతాలు భాషలు దేశాలూ
ఖండాలు సముద్రాలు గోళాలూ
అరాజకంలో అన్నార్కీలో
విప్లవ విలయ ప్రళయ జ్వాలలో
భగ్నం భుగ్నం మగ్నం నగ్నం కావాలి!

— [Culture And Anarch

అయితే వీరి దందరి ఈ ధోరణి గీతాలూ కృత్రిమత్వాన్నే వ్యక్తీకరిస్తున్నవి. వీరందరూ త్వరలో ఈ మార్గాన్ని వదలివేసి భా కవు లనిపించుకున్న వారే అని గమనిస్తాము.

బీభత్సము రసాలలో ఒకటి కాబట్టి ఈ రకం కవిత్వాని కూడ కావ్యత్వం సిద్ధించడానికి ఏమీ అభ్యంతరంలేదు, వస్తు వెలాంటి దై నేమి? కవి చాతుర్యంపైనా ప్రజ్ఞపైనా ఆధారపడి ఉంటుంది, రస చిత్రణం. అతినవ్యులంతదూరమేపోలేదు; పోవాలనీ ప్రయత్నించను లేదు. మన పూర్వులూ కవితాసామగ్రిగా 'సింధూరా'దికాన్ని స్వీ రించే ఉన్నారు. "జయకుంజర కుంభ సింధూర సంధ్యాయమా

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

సలిలయా" అన్నాడు బాణుడు వేత్రవతిని వర్ణించినపుడు. కాళిదాసు కూడా 'మేఘదూతం'లో చర్మణ్వతినీ రక్తప్రవాహాన్ని ఉల్లేఖించి నాడు. బంధూకాన్ని ఆరుణ్యం చెప్పవలసివచ్చినపుడు కవులు సాదృశ్యం క్రింద తీసుకున్నారు. ముద్రారాక్షసంలో 'కబళితగజరక్త సుందర'మని మృగరాజు ఆననాన్ని వర్ణించినాడు. అయితే అతినవ్యు లన్నట్లుగా వారు ఇవే కవితాసామగ్రి అని మాత్రమనలేదు! ఏమైతే నేమి అతివాస్తవిక ధోరణిపైన విమర్శ మాత్రం తట్టుకోలేనంతగా వచ్చినది; గాలిదుమారమే అది. దానికీ పాశ్చాత్య సంసర్గం హెచ్చుగా ఉన్న అతినవ్యులెంతగా సమాధానము చెప్పినా మన తెలుగు గడ్డమీద అది నెగ్గలేక పోయినమాట వాస్తవము. అతి వాస్తవికవాదుల ధోరణిపైన ఈక్రింది అభిప్రాయాలు గ్రహించండి:

"... ఉన్నదున్నట్లు నగ్నముగా భావాన్ని వెల్లడించడమే ఈ మాదిరి రచనకు లక్షణమంటారు తద్రచయితలు ... అతివాస్తవి కత ఎంత నగ్నముగా ఉంటే అంత సొగసట. అసలు మానవునికి కలిగే భావాలన్నిటికీ స్వప్నావస్థ ఆలవాలమని, అక్కడ స్ఫురించిన భావము వెల్లడికిరానురాను స్వచ్ఛతనూ, స్వారస్యమునూ ప్రత్యే కతనూ కోల్పోతుందని, అందువల్ల స్వాప్నిక స్థితిలోని భావ ప్రపం చాన్ని బాహ్యాలంకారాలకు పాలుగాకుండా యథాతథముగా చిత్రించ డమే అతివాస్తవికత అని ఆసంప్రదాయవాదులు అంటారు... ఇప్పటి కిది అనుకరణము. అందులోను ప్రథమావస్థ ... కాబట్టి సహృదయు లకు కొంత తాలిమి అవసరము.' —వేదుల [ప్రతిభ సం॥] ఈయన సానుభూతితో చూడండంటూ ఈ ఉద్యమాన్ని ప్రోత్సహిస్తున్నాడు.

"క్రొత్తవాదాల విలువ ఏమిటి? పైకి ఎగరడం ఎన్నడూ ఎరగని మనుష్యులను ఆకాశ వీధులలో తిప్పే ఆకాశవిమానాలవలె వీరీ క్రొత్త కవితా యంత్రాలు సృష్టించినారా! లేక ఈ కవిత్వానికీ మనము ఎరిగివున్న కవిత్వానికీ స్వభావములో సామ్యమేదైనా

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

ఉన్నదా? ఆలంకారికులు చిత్రకవిత్వమని చెప్పిన దానితో దీనిలో ఎం చేరుతుంది?''అంటూ నోరి నరసింహశాస్త్రిగారు ప్రశ్నించిన పైవాక్యా లోనే సమాధానమూ లేకపోలేదు. పూర్వం 'చిత్రకవిత్వ' ధో ణితో పోలినవే ఈ అతివాస్తవికాది ధోరణులనీ, దానికున్న విలు (శూన్యం!) వీటికీ ఉంటుందనీ తాత్పర్యం.

అతినవ్యుల రచనలపైన ప్రముఖులు, చూపిన నిరసనా ఈ క్రింద చూడండి :

"ఇది చిరస్థాయిగా ఉండదగిన సారస్వతానికి చెందినదిగా గాని, తాత్కాలికమైన ఆనందము, ఉద్రేకము కలిగించి, శ్రో హృదయతంత్రులను కంపింపజేసేదే గనుక దీనికని సారస్వతము స్థలము లేకపోలేదు."

— గిడుగు వేంకటసీతాపతి

"దీనిలో భావమునకు తగిన శిల్పరచన లేదు"

— రామానుజరావునాయు

"వీరిరచనలో భావకాఠిన్యం వున్నా, భాషాసౌష్ఠవం తక్కువ... వీరి ఉపమానాలు కొంతవరకు హేయంగా వున్నవి ... అం మెచ్చుకోజాలము"

— సభాపతి.

''రాతల్ చాతల్ కాక
పప్పాల్ గొప్పల మనుకొని
పండ్లను ఫట్, ఫట్ ఫట్ కొరికితె
కవిత్వమౌనా ?
పిచ్చి రాతలతో
ఇచ్చి వదుల్చుకుంటే -
చచ్చి చావని శవమల్లే
అసహ్యమేస్తుంది !

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

పెడర్థమే అర్థమైతే
ఆభాసే భాషైతే
నీరసమే రసమైతే
పొయిట్రీ కాదది
తోయిట్రీ !"   — 'హారీతుడు'

ఇంకా ఆధునిక యువకుల వైముఖ్యాన్ని చూడండి :

"ప్రతిదాంలోనూ నేడు (Realism) వాస్తవికత కావాలని పాకులాడుతున్నాం. నిజానికి పక్కా వాస్తవికతనే చిత్రిస్తే మనం భరించగలమా ? దైనందిన జీవితము కళ్లకు కట్టినట్టు చూపిస్తే ఎంత అసహ్యం వేస్తుంది! ... భావకల్పనకావాలి. ఈ సృష్టిలో ముక్కా చెక్కా అయిపోయి చెల్లాచెదరుగా వున్న సౌందర్యాల్ని ఒక చోట కూర్చుకొని ఈ వాస్తవికలోంచి తప్పించుకోవాలి. ... వాస్తవికత కోసం, 'అతివాస్తవికత' (Sur-realism) కోసం, ఏడిచేవాళ్లు పిరికి పందలు, అసలు సాహిత్యంలో సౌందర్యం ఎందుకు కోరతాం ? - ఆ అలభ్య సౌందర్యాల్ని భావించి ఆనందించటానికే కాదు - అందులో మసిలే వ్యక్తుల్లా జీవించడానికి !   — సత్యం (వాణి 10-6-1941).

* * *

రక్తపతాకం
చేతులో పట్టుక
పుర్రెలహారం
మెళ్ళో వేసుక
జుట్విరబోసుక
శ్మశాన వాటిక
కాళీనృత్యం
చేసినగానీ
నవకవితకు నవ్యత
కలగదో... !

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

బాబో! భయంవేస్తుంది
బీభత్సంలో సౌందర్యం
అస్థుల పెంటలో ఆనందం! —భాగీ నారాయణమూర్తి

అతివాస్తవికుల భాషా భావాల అల్లరినిగూర్చి ఒక పాశ్చాత్య విమర్శకుడీ క్రింది విధముగా అంటున్నాడు:-

" Viewed in retrospect it reminds one of those regrettable incidents which do occur at times even in best regulated prisons. A group of mutineers established on the roof gleefully hurling slates at law and order down below, and very well aware that every gesture is in full view of a scandalised world outside the walls. The poets were out of hand " O ! Dear ! O ! Dear ! " the outside world exclaimed, " How crude ! How undisciplined ! How positively wanton ! New movements never used to do so violent completely law - less . . . "

నిజానికి అతివాస్తవిక ధోరణులను (అంతస్చేతన - బీభత్స - మణిప్రవాళములు) సమగ్రంగా అనుసరించిన రచనలు మన తెలుగు భాషలో అవతరించనే లేదనే విషయం యథార్థమైనది. సూత్రచర్చ జరిగినంతగా ఆ సూత్రాలను ఇమిడ్చిన రచనలు ఎక్కువగా పుట్టక పోవడం- ఆ పుట్టిన వాటికి పురిటిలోనే సంధికొట్టడం - ఈ సందర్భాన గమనించవలసిన అంశాలు! *

---

* 'సర్రియలిజం' మాసిపోయినదని అంగీకరిస్తూ శ్రీ. శ్రీ యే వ్రాసిన ఈక్రింది వాక్యాలు చూడండి:

"...Sur-realism is in retreat today on many world fronts. Progressive thought looks on sur-realism with suspicion. Orthodox rightist criticism is shocked and scandalised by the sur-realist excesses. All the same I think surrealism has not been given a fair chance here in our country. Telugu poetry at any rate is richer for the daring experiments of the neo-surrealists.

— Introduction to 'Soudamini.'

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar.

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

నవ్యాంధ్ర సాహిత్య వీధులు

అభ్యుదయ మార్గము

4

అభ్యుదయ రచయితల సంఘ స్థాపన:

మన దేశములో స్వాతంత్ర్యప్రాప్తికి పూర్వరంగమొక మహా విప్లవముచేత ప్రకాశించినట్టిది. ఈకాలానికి సంఘములో శాంతి - వర్గవైషమ్యాలు - అవిశ్వాసము - అధికంగా పెరిగిపోతూవచ్చినవి. పరప్రభుత్వ - దౌర్జన్యానికి శిరసాగ్గే దౌర్బల్యము - ఉపేక్షవహించే సహనము ప్రజలలో నశించిపోయినవి. భారత ప్రజాశక్తి ఎంతటిదో బ్రిటిషువారికి తెలిసిన దినాలవి. రాజకీయాలు ప్రజాజీవితాన్ని ఢట్టించినరోజులవి. "ప్రభుత" పైన "జనత"కు నైరాస్యం, స్వాతంత్ర్య సంపాదనంలో దీక్షా ప్రబలిన సందర్భం! మానవ సామ్యం, కృషిఘనత్వ మనే సిద్ధాంతాలపైన దేశీయుల దృష్టిపడిందపుడు ఇంపీరియలిజాన్నీ, ఫాసిజాన్నీ ఎదుర్కొగలందులకు విప్లవ శంఖం పూరించిందపుడు. రష్యా దృక్పథాన్ని యువకులలో కొందరు విద్యార్థులు మోజుపడి అభిలషింపబూనినారు. జమీందారులపైన - పెట్టుబడిదారులపైన - సనాతనులపైన*-తిరుగుబాటు ప్రారంభమైనది. ఆర్థిక వ్యత్యాసాలను, అధికారి దౌర్జన్యాన్నీ సహించలేని ఆత్మాభిమానం, సామ్యవాదం ప్రబలింది; కార్మిక కర్షకులపైన అభిమానము, వారిదుస్థితికి సానుభూతి క్రమంగా హెచ్చినవి; మతము పేరిట, వర్ణములపేరిట, జాతిపేరిట సంఘములో జరుగుతున్న అన్యాయాలను అరికట్టవలెననే సంస్కారవాంఛ తీవ్రమై

---

* "It is the object of our Association to rescue literature from the conservative classes...to bring arts into closest touch with the people......".

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

నది. ఇవన్నీ ప్రజాభాషలో తెలిపి కళలను ప్రజలకు సన్నిహితం చేయ వలెనని ఒక ఉద్యమం బయలుదేరినది; బ్రతుకే ఒకసమస్యఅయిన స దర్భాన జనులను పీడిస్తున్న ఆకలి - దారిద్ర్యము - పరాధీనత - మొ లైన విషయాలు కావ్య వస్తువులు కావలెనని అభిలషించినారు*, ఆ శించినారుకూడ.

ఈ సూత్రాలతో అభ్యుదయ రచయితల సంఘమంటూ ఒకటి స్థాపితమైంది; లక్నోలో (1936 ఏప్రిల్ 10) ఏనాడో అఖి భారత అభ్యుదయ రచయితల ప్రథమ సమావేశం జరిగింది. అయితే దానికి బలం చేకూరి ఉపసంఘమంటూ ఆంధ్ర ప్రాంతాన ఏర్పడేస (1943 ?) ఇంతకాలము పట్టింది. వీరి ప్రణాళిక కొంత చూడండి:

"రచయిత నిజంగా తన ఆశయాలకు తను కట్టుబడివుంటే ప్రజలలో మిళితంగావాలి. పాతప్రపంచం, సాంప్రదాయాలు విచ్ఛిన్న మై పోతున్నపుడు, నూతనతత్వంతో వాటిని పునరుద్ధరించాలి. దీని అర్థం: రచన ప్రత్యేక సాంప్రదాయాలతో పోషింపబడ్డ కళను గుర్తించక పోవడంకాదు. సమగ్రమైన నూత్న విజ్ఞానం. మాటల్లో ఒక్కసారిగ పుట్టివస్తుందనే భ్రమలోపడడమూ గాదు. కాని సంఘ ప్రమాదంలో ఉన్నప్పుడు రచయిత తనకోసమే తాను తన సౌధాలనుండి దిగిరావాలి. ఏకొద్దిమందినో మనవైజ్ఞానిక సాంప్రదాయ రక్షకులనుగా భావించి ఊరుకుంటే క్రూరమైన, ఫాసిష్టు దాస్యా లోబడ్డదేశాలలోవలె వారుబలవంతంగా దుష్టశక్తులకు లోబడి పోతారు. ఉదాహరణకు సోవియట్ మనకు ఎలావిప్లవంద్వారా విజ్ఞా నాన్ని, నాగరికతను అందరివంశం అవుతుందో స్పష్టపరుస్తుంది...."

---

* "...We believe that the new literature of India must deal with the basic problems of our existence today—the problems of hunger and poverty, social back wardness and political subjection."
—Extracts from Progressive Witers Associations' Manifesto

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

"అభ్యుదయ రచయితల సంఘం ఈక్రింది ముఖ్యకర్తవ్యాలను నిర్వర్తించాలి:

1. మన దేశం సామ్రాజ్యవాద బానిసత్వంనుంచి విముక్తిపొందాలన్నా, జపాను దండయాత్రనుంచి ఆత్మరక్షణ చేసుకోవాలన్నా జాతీయైక్యత ఎంతఅవసరమో ఉద్ఘాటిస్తూ నాటికలు, కథలు, పద్యాలు, గేయాలు, పదాలు వ్రాయడం.

2. ఇతర దేశాల అభ్యుదయ రచనలను ముఖ్యంగా ఈమధ్య వెలువడ్డ సోవియట్, చైనా సారస్వతాన్ని అనువదించి ప్రచురించడం.

3. వివిధ భారతీయుల్లోని ప్రముఖ రచనలను సకాలానికి ఇంగ్లీషులో సంపుటాలుగా ప్రకటించడం.

4. పత్రికలను, అభ్యుదయ సారస్వత సంపుటాలను వివిధ భారతీయ భాషల్లో ప్రకటించడం.

5. కార్మిక, కర్షకులలో సాహిత్య, వైజ్ఞానిక గ్రూపులనేర్పరచి అభ్యుదయ రచయితల సంఘాన్ని ప్రజా సాహిత్యంతోటి కళలతోటి సన్నిహిత సంబంధ మేర్పర్చుట.

6. ప్రజా నాట్యమండలితో సహకారంచేయడం. నాటకాలను వ్రాసి వారిచేతనే ప్రదర్శింపజేసి సహాయపడడం."*

చదలవాడ పిచ్చయ్యగారనే యువకుడు, సాహిత్యోత్సాహి, ఈ ఆంధ్ర అభ్యుదయ రచయితల సంఘస్థాపనకు ముఖ్య కారకుడై ప్రముఖ రచయితలను, కవులను పండితులను, అధికారులను

* చూచినారుగదా వీరి ప్రణాళిక. ఇందులో రాజకీయాలు, రష్యా, నిండియున్నవి!

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

లోగొని వారి సానుభూతినీ మద్దతును సంపాదించి యీ సంఘానికి మంచి వ్యాప్తీ, స్థితీ మనప్రాంతాన కల్పించినాడు. మల్లంపల్లి ఈ అభ్యుదయోద్యమానికి వెనుక ఒక వెలుగుగా నిల్చినాడు. ప్రయాగ కోదండరామ శాస్త్రిగారనే యువకవి, సాహిత్యోపజీవి దొరికినాడు, కూడ ఉండి కృషి చేయడానికి. ఇంతకు ముందే నాలైదు సంవత్సరాలుగా సాహిత్యరంగములో కృషి చేస్తూన్న నవ్యకళా పరిషత్సభ్యులలో రామదాసు - ఆంజనేయులు - సుబ్రహ్మణ్యంగారలు 'నయాగరా' అనే వచన గీతాల (Verse libre) సంపుటి అచ్చేసి (1944) అభ్యుదయమార్గవర్తులై ఉన్నారు. వీరూ, వీరితోపాటుగా కృషిచేస్తున్న అనిసెట్టి సుబ్బారావు, ధనకుధరంగారలనే యువకవులూ చదలవాడ పిచ్చయ్యగారితో సహకరించినారు. అన్ని ప్రాంతాలలోను ఈ సంఘానికి ఉపసంఘాలు ఏర్పడినవి. సికింద్రాబాదులో ఆళ్వారుస్వామిగారనే ఉత్సాహికార్యకర్తయై కొంత సంచలనాన్ని అక్కడ కల్గించినాడు. వీరక్కడ ఒక ముద్రణాలయమును స్థాపించి కొందరు ప్రముఖరచయితలను ఆకర్షించినారు మొదట్లో. తెలంగాణా ఆంధ్రులను కలుపుకొని ఉద్యమాన్ని విశాలంచేయసాగినారు. అక్కడి 'తెలుగుతల్లి' అనే మాసపత్రిక నుద్ధరించీ, అనేక సారస్వత వైజ్ఞానిక సమావేశాలను ఏర్పరచీ, "మాభూమి - ముందడుగు" నాటకాలను ప్రదర్శిస్తూ, సాహిత్య పాఠశాలనునడిపీ, "ప్రజాశక్తి" "అభ్యుదయ" లనే పత్రికలను సూత్రప్రచారమే ప్రధానముగా నడిపీ, వీరేశలింగం - గిడుగు - గురజాడ - ధర్మవరం - కాశీనాథుని - కొమర్రాజుల-వర్ధంతులను* దేశమంతటా జరిపించీ, ఈ సంఘమువారు సామాన్యప్రజనూ, రాజకీయములతో సంబంధము లేని పండితులనూ, అధికారులనూ, యువరచయితలనూ, విద్యార్థులనూ, ఒకరనియేమిటి!

---

* ఇలా వర్ధంతులు జరుపుతూ ఉండడంవలన దీనిని కొందరాకాలాన 'తద్దినాల సంఘమని' హేళన చేసినారు.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

అందరినీ లోగొన్నారు♦. వివిధపట్టణాలలో ఈ సంఘమువారు జరిపిన బ్రహ్మాండమైన సభలు, తదధ్యక్షులపేర్లను చూడండి‡ :—

తెనాలి	1943	తాపీ
బెజవాడ *	1945	తెలికిచెర్ల
సికింద్రాబాదు	1945	పిల్లలమఱ్ఱి
రాజమండ్రి	1946	దేవులపల్లి
మద్రాసు	1947	రాజమన్నారు

సమావేశాలద్వారా పేరువడిన పండితులను ఎందరినో దగ్గరకు తీసినారు. పెదపూడిలో సాహిత్యపాఠశాలను నడిపించి మల్లంపల్లి –

♦ చెళ్ళపిళ్ళ - విశ్వనాథ - కురుగంటి - మల్లాది - గోపాలరెడ్డి - శఠగోపం - దుర్భాక - అడివి - నార్ల - విస్సా - గోవిందరాజాచారి - రామానుజరావునాయుడు - ఖాసింఖాన్ - జమ్మలమడక - సన్నిధానము - అయల సోమయాజుల - వావిలాల - దేశిరాజు - పాటిబండ - విశ్వనాథకవిరాజు - సీతాపతి - పెండ్యాల - పువ్వాడ - మునిమాణిక్యం - దివాకర్ల - ఇంద్రకంటి - పిలకా - మొదలైనవారెందరో పండితులు, కవులు, ప్రముఖులు ప్రత్యక్షంగానో పరోక్షంగానో తెలిసో తెలియకో ఈ సంఘానికి బలంకూర్చినవారే. మళ్ళీ కమ్యూనిస్టుపార్టీకి ఇది అనుబంధమైనదంటే నాలిక కొరుక్కున్నవారే !

‡ ఈ అభ్యుదయ సంఘము వా ఏర్పాటుచేసిన సభలకు అధ్యక్షత వహించిన వారు సామాన్య వ్యక్తులు కాదు. రచయితలలో, విద్యార్థులలో సంఘములో పలుకుబడి గల మహామహులే అంతా! ఒకవర్గపు అభిమానం బాగా చూరగొన్నవాడు తాపీ – నవ్యసాహిత్య పరిషత్కార్యదర్శి తెలికిచెర్ల. యువకవులలో ఒకడై సాధనసమితి అధ్యక్షుడుగా కొంత బలగం వెనకఉన్న వాడు పిల్లలమర్రి. సభ్యులను సమ్మోహితుల్ని చేయగల సామర్థ్యంగలవాడు దేవులపల్లి. హైకోర్టు పధాన న్యాయమూర్తి రామమన్నార్. ఇంకేం కావాలని అందరూ ఘరానా మనుష్యులే !

* ఈ సభలోనే చిలకమర్తివారిని సమ్మానించి, వారి 'స్వీయచరిత్ర'ను ప్రచురించి దేశం మెప్పును పొందినారు. అఖిలభారత అభ్యుదయ రచయితల సంఘ కార్యదర్శి సజ్జాద్ జహీర్ ఉపన్యసించడము, అడివి బాపిరాజుగారు అనువదించడమూ జరిగింది సందర్భంలోనే.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

పంచాగ్నుల - కోరాడ - చిలుకూరి - నిడుదవోలు - మొదలైన ల
ప్రతిష్ఠులను లోగొన్నారు. 'చిలకమర్తి' వారి సమ్మాన సందర్భా
పెద్దల నెందరినో తమ వేదిక నెక్కించినారు; వర్థంతుల సందర్భా
మరికొందరు పండితులను; పత్రికకు, సమావేశాలకు సందేశాలనిమ్మ
వాటిని సంపాదించి దేశంలో మరికొందరు పెద్దమనుష్యులను తమ
లోకి లాక్కున్నారు. జీవికకోసమని ఎందరో యువరచయితలు వీ
పత్రికాకార్యాలయాలలోను, ముద్రణాలయములోనుచేరిపోయినారు।

ఈ అభ్యుదయోద్యమం కూడ ఒక తిరుగుబాటుద్యమమేన
గ్రహించవలె. అతివాస్తవికులకు వలెనే వీరికికూడా ప్రతీచే జ్ఞానో
దయం కల్గించింది. అతివాస్తవికులకు కళారంగమే రంగం. వీరి
రాజకీయ రంగంకూడా ఉంది! అతివాస్తవికులు సంప్రదాయ వాదుల
నెలా నిరసించి దెబ్బతిన్నారో మనదేశాన, అల్లాగే వీరున్ను
ప్రథమంలో ప్రాచీనతను తెగనాడి జట్టీ తెచ్చుకున్నారు; ప్రాచీన
సంస్కృతిపైన సంస్కృత భాషపైన - వీటిని పట్టుకు వ్రేలాడుతూ

• "...... కార్మిక, కర్షకలోకం గొప్పను వర్ణించేది అభ్యుదయరచన ... ఎప్పుడైతే బ్రాహ్మణుడు విజ్ఞానాన్ని తన సొత్తుగా యుంచుకొని సంఘాన్ని కంట్రోలు చేయడానికి యత్నిస్తే క్షత్రియుడు ప్రతికక్షిగా భుజశక్తితో వచ్చాడు. 'నావిష్ణు పృథివీపతిః'. వాడి క్రింది తరగతి కాపిటలిస్టు, నీది భుజబలమైతే నాది ధనబలమని తను కొంత శక్తి లాగాడు. తర్వాత కార్మికుడు తన సంగతేమన్నాడు. ఇతడి ప్రాధాన్యాన్ని గూర్చి ఆలోచించాలి. పూర్వం విజ్ఞాన ధనాన్ని గొప్పతనం గూర్చి మన వాఙ్మయం చాలా పొగిడింది. ఇప్పుడు కార్మికుడివంతు ... వీడి తరణోపాయం వాంఛలు, అభిరుచులు తీర్చాలి ... సమకాల జీవిత వస్తువులు తీసికొని (సమస్యలు పరిష్కరించి) వారి రుచులనుగూర్చి వ్రాస్తేనే అభ్యుదయరచన అని రచయితలు అంటున్నారు ... ప్రాచీన సంపదను ఆధారముగ తీసికొని ఇప్పుడు మనం కొంత సంపద కలిపి, భావి మానవులకు అందివ్వాలి ..."

— పాటిబండ మాధవశర్మ (ఆంధ్రప్రభ 3.9.1949)

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

విజ్ఞానం తమ సొత్తుగా చేసుకున్న బ్రాహ్మణులపైనా* - జమీందారులపైన - ధనికవర్గంపైన - వీరికి విలాస వినోదాలు కల్పిస్తున్న ప్రబంధ, భావకవిత్వాలపైన - పండితులు అధికారం చెలాయిస్తున్న గ్రాంథికభాష, వ్యాకరణం, ఛందస్సులపైన - స్వేచ్ఛా సౌఖ్యాలను అరికట్టే అర్థకామాల కట్టుబాట్లపైన, ఒక పెద్ద తిరుగుబాటే తెచ్చినారని గ్రహింపవలె.

ఈ ఉద్యమ ఫలితముగా పత్రికలలో అనేకవాదోపవాదాలు బయలుదేరినవి. 'ఏది అభ్యుదయం? ప్రాచీన సాహిత్యం అభ్యుదయాన్ని ఉద్దేశించనేలేదా? ప్రజకూ సాహిత్యానికీ ఉండిన - ఉండ

---

* ఈ అభ్యుదయ రచయితల సంఘము కమ్యూనిజాన్ని ప్రచారం చేసేందు కిలా బురఖా వేసుకొని వచ్చినటువంటిదనే రహస్య మొకటి ఎలాగైతేనేమి క్రమంగా లోకమంతటా వ్యాపించడము ప్రారంభమైనది. దీన్ని కాపాడుకుంటూ బయటపడకుండా ఉండే నిమిత్తం పెద్దల - పండితుల - అధికారుల - అండచేరిందనీ అదంతా "డిప్లొమాటిక్ స్టంటు"ని ఒక అభిప్రాయం సారస్వతవేత్తలలో పొడసూపింది; తర్వాత ధృవపడింది.

31-3-1948 తేదీ ఆంధ్ర వారపత్రికలోని ఈక్రింది వాక్యాలు చూడండి:-

"శ్రీ చదలవాడ పిచ్చయ్యగారు ఆంధ్రకమ్యూనిస్టులలో అగ్రగణ్యులలో నొకరు. కమ్యూనిస్టులచే స్థాపింపబడిన అభ్యుదయ రచయితల సంఘమునకు ఆంధ్రదేశంలో కొంచెము స్థావరము దొరకుటకు వీరి కృషియే కారణమని చెప్పకతప్పదు. అభ్యుదయ రచయితలసంఘము కేవలము కమ్యూనిస్టు సంస్థ కాదని చెప్పి, రచయితలను భ్రమపెట్టి, ఆ సంఘములో జేర్పించి, దానికి కృత్రిమ ప్రాబల్యమును ఈయన సాధించినాడు. కాని అభ్యుదయరచయితల సంఘము ఈ విధముగా అభివృద్ధి జెందుట, కమ్యూనిస్టుకమిటీకి ఇష్టము లేదని ఇప్పుడు చదలవాడ పిచ్చయ్యగారు ప్రచురించిన ఈ పుస్తకము (ఆంధ్ర కమ్యూనిస్టుపార్టీ అగ్రనాయకుల నగ్న సత్యాలు) వలన రుజువగుచున్నది. అనేక ప్రముఖరచయితలను అభ్యుదయ సంఘము పేరుతో ఉపయోగించుకొనుచు, అదే సమయమున వానిని ఎంత న్యూనత పరచినది ఈ లేఖల వలన తెలియుచున్నది."

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

వలసిన సంబంధ మెలాంటిది? రాజకీయాలకు సాహిత్యము స్థాన మెంతటిది, ఎలాంటిదై ఉండవలె? కావ్యవస్తువు ఫలా అయి ఉండాలని కవిని శాసించవచ్చునా?♦ కూడదా? కవి స్వ త్రుడా? పరతంత్రుడా? వ్యంగ్యము - శిల్పము - సౌందర్యము* ఆదర్శము - రసము అన్నవాటికి రచనలలో స్థాన ముండవలెనా అక్కరలేదా? సాహిత్యం ప్రచారాత్మకమా? ప్రబోధాత్మకమా వర్గపరిమితమా? వర్గాతీతమా? తాత్కాలిక ప్రయోజన లక్ష్యమా? శాశ్వతత్వం అభిలషణీయమా? 'ప్రేమ'కు సాహిత్యంలో స్థానమే ఉండనక్కరలేదా? కామం సంఘంలో విపరీతంగా ప్రబ

♦ మానవ జీవనము పవిత్రత, కష్టించి పనిచేయుటలో గల గౌరవము, స మానవ సౌభ్రాతృత్వము, సర్వమానవ ఐక్యత, పీడిత జాతులకు స్వేచ్ఛ, స్వాతంత్ర్యము ఇవే నేటి రచయితలకు పునశ్చరణ మంత్రాలుగా ఉండాలి . . . ధనికునికంటెను శ్రామికునిగౌరవం, పాలకునికంటెనూ పీడితుని గౌరవం నిలబెట్టవలసిన బాధ్యత, స త్రన చేయవలసిన బాధ్యత రచయితలదీ, కవులదీని . . . కవి తనకలాన్ని ప్రధానంగా స్థాపించుటకు, నిరంకుశత్వాన్నీ, స్వార్థపర తను రూపుమాపి ధర్మరాజ్యం నెలకొల్పు టకు, దాస్యశృంఖలములను తెగత్రెంపి స్వేచ్ఛా స్వాతంత్ర్యాలు ప్రతిష్ఠించుటకు వి యోగపరచినపుడే కీర్తివస్తుంది. నవయుగధర్మాన్ని గుర్తించండి. ప్రజాభ్యుదయంకోస పాటుపడండి . . . "

— మల్లంపల్లి (నవ్యసాహిత్యపరిషదధ్యక్షపీఠంనుంచి)

* " . . . కొంతమంది అభ్యుదయ రచయితలు యీనాడు సౌందర్యోపాసన కావులేదనీ, దేశం దారిద్ర్యంతోను దైన్యంతోను నిండి ఉంది గనక, వాటిని పారదోలే ఉపాయాన్ని ప్రబోధించే రచనలు మాత్రమే చెయ్యాలనీ కవులకు నిర్దేశిస్తున్నారు. కవిసంఘానికి దూరంగా ఎప్పుడూ వుండడు. విశ్వశ్రేయానికే తన రచన వినియోగం కావాలని ప్రతిరచయితా కోరుతాడు. కాని కవికి భావస్వాతంత్ర్యం వుండాలి. అలన్ని యీ రచన మాత్రమేచెయ్యి, యిదిచెయ్యకు అని ఆజ్ఞపెట్టలేరు . . . "

—క్రొవ్విడి రామం ('ప్రజాబంధు')

‡ పిల్లలమఱ్ఱి వ్రాసిన వ్యాసం - ('సాహిత్య సమీక్ష')

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

వచ్చునా ? ప్రాతది పరిత్యజించడంవలనా సంప్రదాయదూషణవలనా అభ్యుదయం చేకూరుతుందా *? మన సంస్కృతి ఎలా ఉన్నా రష్యాను దిగుమతిచేస్తే సరిపోతుందా ?

సాహిత్యంలో సనాతనిజమా, గాంధిజమా, హ్యూమనిజమా, కమ్యూనిజమా, ఏది పోషింపదగింది ? కవిత్వం అంటే రమణీయార్థము ఉండవలెనా ♦ ? కేవలం 'ప్రెస్సు రిపోర్టర్' వ్రాసిన రచన కవిత్వమౌతుందా ? కవికిఆవేశమే (Emotion) ప్రధానమా ? నిగ్రహం (Restraint) ముఖ్యమా ? కవి ఉపదేష్టా ? సైనికుడా ? ఒక పార్టీ సభ్యుడా ?—మొదలైనవన్నీ ప్రశ్నలే. ఎవరి ఇష్టము వచ్చినట్లువారు చర్చలుజరిపినారు; తత్ఫలితంగా రాజకీయరంగములోలాగా నేసారస్వత రంగంలో కూడా పార్టీలు, మతాలు, ఏర్పడినవి. అయితే తమఅభ్యుదయం నిమిత్తమే సాహిత్యసీమలో తామేసమన్వయ వాదులు కావలసి వచ్చి ఆవిధంగా వర్తించినారీ అభ్యుదయ సంఘంవారు. దీనివలననే

---

* "ఒక్కసారిగా పాతకికీ ఏమీ సంబంధం లేకుండా, ఒక కొత్త సంస్కారం గానీ ఒక కొత్త సారస్వతంగానీ ఎక్కడినుంచి ఊడిపడుతుందనో వీళ్ళ ఊహ ! పాతలోని మంచిని తీసుకొని కొత్త ఏర్పడుతుందని చెప్పే మార్క్సిజం వీళ్లకు అందని పండు . . . "

—గోపీచంద్ (విహారి, డిసెంబరు 1943)

మన ప్రాచీన వాఙ్మయం దేశకాలానుగుణ్యంగా వెలసినదేకాని గాలికి పెరిగినది కాదు . . . మనదేశచరిత్ర మనకు సరిగా అవబోధం కాకపోవడంవల్ల, మనకు సరియైన చారిత్రకదృష్టి లేక పోవడంవల్ల, మనం ఈ యఖండ సత్యాన్ని గుర్తించ లేకుండా ఉన్నాము. ... నియంతృత్వం ఖండించే మీరు సాహిత్య రంగంలో మరల నియంతలుగా మారరాదని నామనవి.

— మల్లంపల్లి (తెనుగుతల్లి ఏప్రిల్ 45)

♦ "కావ్యానికి ప్రధానమైనవి, ప్రాణంలాంటివీ ౧. వస్తువు, ౨. కవిత్వం అభ్యుదయకరమైన కథావస్తువును స్వీకరించి, హృదయంగమంగా రసౌచిత్యాదిభంగాలు లేకుండా చిత్రించాలి" అని ధనసుధరంవారే అంటున్నారు.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

పెద్దల అండజేరి* వారి ఆశీస్సులను సానుభూతినీ పొంది• తమ సంఘానికీ, ఉద్యమానికీ, ఒక ప్రతిపత్తి సంపాదించ గలిగినారు.

రాజకీయాందోళన సాహిత్యంలో ప్రతిబింబించి కొంత రచన సాగించింది అభ్యుదయ రచయితల సంఘము*. ఒక పార్టీకి చెందిన "ప్రజాశక్తి" కీ - కేవల రచయితలకు చెందిన దంటున్న "అభ్యుదయ" కూగల అవినాభావ సంబంధం చాలమందికి అర్థముకాక బాధ కల్గిన విషయం చెప్పితీరవలె. అయితే 'దేశస్వాతంత్ర్యం' వచ్చి ఈబాధ తీర్చింది. తెలంగాణా ప్రజా పోరాటమువచ్చి 'అభ్యుదయా'ని కొ స్వరూపం ఘటించి పెట్టింది; అనేక "రచయితలు" బయలు దేరినారు.

పాతవాళ్ళలో తాపీ ధర్మారావు, మల్లంపల్లి సోమశేఖరశర్మ, దేవులపల్లి కృష్ణశాస్త్రి గారలు అండగా నిల్చి ఈ నూతన మార్గాన్ని అవలంబించినారు. యువ రచయితలలో కొడవటిగంటి కుటుంబరావు, పద్మరాజు, శ్రీ. శ్రీ, నారాయణబాబు, గోఖలే, రుక్మిణీనాథశాస్త్రి, కొడాలి రాజారావు గారల పేర్లు ఈ ప్రకరణాన కూడ కన్పిస్తున్నవి. అనిసెట్టి సుబ్బారావు, బెల్లంకొండ రామదాసు, కుందుర్తి ఆంజనేయులు, ధనకుధరం వెంకటాచార్య, పోలూరి ఆంజనేయ ప్రసాద్, మొదలైన నవ్యకళాపరిషత్సభ్యులీ మార్గ

---

* తమ సంఘాన్ని కాపాడుకునే నిమిత్తం పెద్దలను వీరు వాడుకుంటే, ఈ పెద్దలు (ఖ్యాతికిలోనై) తమకు పెద్దపీటలు వేసి గౌరవించేవారు, తమ పేరును, బొమ్మను, ఉపన్యాసాలను, రచనలను కన్నులు చెదిరేటట్టు ప్రచురించి ప్రచారం చేసేవారు దొరికినారుగదా అని ఆశాభిలాషతో వీరిని మన్నించినారు. మొత్తముమీద ఒకరికొకరు తెలియక వారిని వీరు, వీరిని వారు వాడుకున్నారు. ఏమైతేనేమి వ్యక్తులకు వ్యాప్తి, సంఘానికీ బలిమీ చేకూరినవనవలె.

• పంచాగ్నుల, దేవులపల్లి, మల్లంపల్లి, రాజమన్నార్, జమ్మలమడకలు ముఖ్యంగా వుంచి ప్రోత్సాహమిచ్చినారు; నోరి, తల్లావఝ్ఝుల, విశ్వనాథలు ఈ ఉద్యమాన్ని ఆదరించనేలేదు. మీదుమిక్కిలి ఖండిస్తూ వచ్చినారు.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

వర్తులైనారు. ఇంకా కొమర్రాజు వినాయకరావు, మద్దుకూరి చంద్రశేఖరరావు, నాగభైరవ శివరామకృష్ణ, పి. వి. శివయ్య, తుమ్మల వెంకటరామయ్య, నాజరు, కొగంటి, చిరంజీవి, కృష్ణదేవరాయలు, సి.వి. కృష్ణరావు, సంపత్, తెన్నేటి సూరి, గిడుతూరి సూర్యం, రమణారెడ్డి, చాగంటి సోమయాజులు, నార్ల చిరంజీవి, కొత్తపల్లి రంగారావు, నారపరెడ్డి, సుంకర సత్యనారాయణ, వాసిరెడ్డి భాస్కరరావు, సోమసుందర్, అయ్యపు వెంకటకృష్ణయ్య, రాంషా, జగ్గయ్య, బి. గోపాలం, పల్లా రామకోటయ్య, చంద్రారెడ్డి, గంగినేని, నల్లం బాలకృష్ణారావు, 'మాన్సు', శ్రీరామ కవచం, వి. లక్ష్మి, చావలి రామచంద్రరావు, మాచినేని వెంకటేశ్వరరావు, ఆత్రేయ, జాస్తి సీతారామదాస్, 'అజంతా', మొదలైన కొత్తపేర్లు ఎన్నో ఈవాఙ్మయ రంగాన విన్పిస్తున్నవి. స్వాతంత్ర్య- తెలంగాణా ప్రజాపోరాటములు కారణములుగా విజృంభించిన కవిధీరులు తెలంగాణాలో కొందరున్నారు; భాగీనారాయణమూర్తి, జమ్మలమడక సూర్యప్రకాశరావు, వెల్దుర్తి మాణిక్యారావు, అడ్లూరి అయోధ్యరామయ్య, కాళోజి నారాయణరావు, దాశరథి కృష్ణమాచార్య, ధవళా శ్రీనివాసరావు, గడియారం రామకృష్ణశర్మ, పొట్లపల్లి రామారావు, ఆంగీరస్, గంగులశాయిరెడ్డి, మొదలైన ఆవేశపూరితులైన యువకవు లెందరో పైకి వచ్చినారు. వీరి రచనలనుగూర్చి ముందు ముందు గమనిస్తాము. అంతకు పూర్వము వీరు తెచ్చిన రాజకీయ చైతన్యమెలాంటిదో స్థూలంగా గమనించవలె.

ఇన్ని దినములూ రాజకీయములు ఏ కొందరు స్వార్థపరుల చేతులలోనో ఉండి అజ్ఞానములో బానిసచిత్తవృత్తికి లోనైన ప్రజానీకాన్ని అణగద్రొక్కడానికి ఉపకరిస్తూ వచ్చినవి. దినాలు మారిపోయినవి. కేవలం విద్యాధికులను, స్వార్థపరులను, నమ్ముకుంటే దేశానికి క్షేమం కలిగేటట్లులేదు. "ప్రజలలో ఒక విప్లవము చెలరేగవలె. దానివలన సంఘక్షేమం స్థాపితముకావలె". నిజమే! దీనికి ఎంతో ప్రయత్నమవసరము. ప్రజలలో రాజకీయ ప్రబోధము కల్గించవలె;

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

విజ్ఞాన బీజాలను నాటవలె; వారికి విప్లవ మాహాత్మ్యమును బోధింపవలె. వీటి అన్నిటిద్వారా, బానిసత్వమంటే అసహ్యము - ప్రభుత్వమంటే రోత - స్వాతంత్ర్యమంటే అభిలాష - విప్లవమంటే విశ్వాసము - సమత్వమంటే ఆనందమూ ప్రజలలో కలిగేటట్లు చేయవలె. ఈ రచయితలందరూ ఏతత్ప్రయత్నమును చేసినవారే!* నిజమునకు ప్రజలలో రాజకీయ చైతన్యమును వీరు చాలవరకు సాధించినారని చెప్పవలె. ఉపన్యాసములవలననేమి, రచనలవలననేమి, అభ్యుదయోద్యమము♦ ప్రజలలో ఒక గొప్ప సంచలనాన్ని కలుగజేసినది. దీనికి రచయితలు సృజించిన 'ప్రచార వాఙ్మయము' ప్రమాణము. వివిధ సంఘములలో అనేక ప్రదేశాలలో పాడనూపిన సమ్మెలు తార్కాణాలు. విప్లవశంఖాన్ని పూరించడము, తిరుగుబాటు సూచించడము ప్రధాన ఉద్దేశము కాని నిర్మాణ పథమునుగూర్చి ఆలోచించడము వీరి అభిమతమపుడుకాదు. అందుచేతనే వీరి రచనలలో అట్టి విప్లవ భావమే పోషింపబడింది. వివిధ రాజకీయ కల్లోలాలు దేశములో చెలరేగినవి. యథాతథములుగా, ప్రజల కండ్లకు గట్టేటట్లు చిత్రించి, అందులో తమ హృదయ వేదనను రంగరించి, రోషవిస్ఫులింగాలను చెరిగించినారు; వీరు ప్రజలలో గొప్ప సంచలనాన్ని కల్గించిన మాట ఎవరూ కాదనలేరు. ఇంకా వీరి రచనలను, అందులో వీరు గ్రహించిన వస్తువునూ గమనించుదాము.

ఈ రచయితలంతా మన దేశములోని వివిధ రాజకీయసంఘటనలను వస్తువుగా స్వీకరించి ఆ వేశంతో, ఆ వేదనతో, అహంభావ

* 'అభ్యుదయ' ప్రథమ సంపాదకీయం చూడండి.

♦ ఇదొక ఉద్యమమే నంటున్న ఈక్రింది వాక్యాలు చూడండి :

" . . . అభ్యుదయ రచన అనేది ఒక పద్ధతికాదు. ఒక ఉద్యమం. కొన్ని కొన్ని విశేష పరిస్థితులలో ఇటువంటి ఉద్యమాలు బయలుదేరుతాయి. ముఖ్యంగా, నిన్న మొన్నటివరకు, గాఢనిద్రలోనో మేల్కొనివున్నా మధురమైన స్వప్నాల మైకం వల్లనో ఒళ్ళు తెలియకవున్న మన సాహిత్య జీవనంలో ఒక గొప్ప మెలకువ కలిగిస్తున్నాయి ఈ ఉద్యమాలు . . .

—సుకుమార్ (అభ్యుదయ)

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

ముతో 'ప్రజాభాష'లో 'ప్రజానీకం' కోసం, విప్లవాన్ని వర్ధిల చేయ వలెననే అభినివేశములో రచనలను బహుళంగా చేస్తూ వచ్చినారు*.

---

* కవిని అడుగుతున్న ప్రజల ధోరణి చూడండి: ఇందులోనే వీరి వస్తుజాలం ఎట్టిదో బోధపడుతుంది :

మా భాషలో మా కేకలో
మా బాధలు మా చావులు
మా తగవులు మా గెలుపులు
మా కళ్ళకు గట్టినట్లు
నడిగూడెపు నరకాసురు
డెంకటగిరి సంకటాలు
చల్లపల్లి దోపిడ్లూ
భూస్వాముల పరవళ్ళూ
మా కళ్ళకు గట్టినట్లు
నైజాముల నాజీజం
బూర్జువాల పోకిళ్ళను
మా కళ్ళకు గట్టినట్లు
లోకాలను దిగమింగే
వాషింగ్టన్ ఫాసిస్టు
రాకాసుల పోకళ్ళను
మాకళ్ళకు గట్టినట్లు
మా పొలం మా పంట
మా మిల్లు మాయిల్లు
మా చదువు మా సంధ్య
మా దేనని మాకిమ్మని
వాదించే బోధించే
మాపట్టం మాచట్టం
మాఆలన మాపాలన
మా దేనని మాకిమ్మని
మేమంతా ఒకటేనని
రూపించే చూపించే
ఘోషించే శాసించే

రాళ్ళను కరగించే
పొగ లెక్కిన
ముళ్ళను తగలేసే
అజేయానికి అభివృద్ధికి
ఆరాటపు పోరాటపు
ఆలోచనా ఆందోళనా
తరంగాలు పరంపరలు
తరిమి తరిమి
పొర్లించే - పొంగించే
మాహృదయ తంత్రిశ్రేణిని
మాజీవితశక్తిసేనను
స్పందించే
కదం తొక్కించే
మాదేశం మాజాతిని
మారక్తం మాశక్తిని
ఉడికించే ఉబికించే
మాసమరంలో దూకించే
మందినిముంచి మదించిలిరిగే
మాపగవాణ్ని చాపనుజుట్టి
గిరిపైనుండి గిరాటువేసే
వేడిరాతలు వాడిగీతలు
సూటిమాటలు
వాటంగా రాయమనీ
కాకుంటే కవి కాదనీ
అంటున్నా మంటున్నా మోయ్
కవీ! ప్రజలం
మేమంటున్నా మంటున్నా మోయ్

— అరుణసమాద్ (ప్రజాశక్తి 18-4-48)

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

నేతాజీ సుభాసచంద్రబోసు - ఆజాద్ హింద్ ఫౌజు (I. N. A) లను గురించీ, బర్మా కాందిశీకులను గురించీ, బెంగాల్-విశాఖ-రాయలసీమల కరువులనుగురించీ, నౌఖాలీ - బీహార్ - బొంబాయిలలో చెలరేగిన హిందూ ముస్లింల హత్యాకాండ♦, ఇండ్లదోపిళ్లు, గృహదహనాలు. స్త్రీలమానభంగాలు మొదలైన అత్యాచారాలనుగురించీ, జునాఘడ్-కాశ్మీరు - హైదరాబాదు రాష్ట్రాలలో సంఘర్షణలను గురించీ, "రజాకారు"ల దౌర్జన్యాలనుగూర్చీ, జమీందారుల పెట్టుబడిదారుల-అన్యాయాలనుగూర్చి కొంత వాస్తవిక శిల్పం పేర (నగ్నంగా! పచ్చిగా ?) ఈ యువరచయితలందరూ రచనలు సాగించి ప్రజలలో రాజకీయ చైతన్యాన్ని కల్గించడానికి ప్రయత్నించినారు. ఈ అభ్యుదయోద్యమం కారణముగా వాఙ్మయరంగాన రాజకీయాలకు గౌరవం లభించడమే కాక, గేయం - నాటకం - బుర్రకథలనే ప్రచారానికి పనికివచ్చే ప్రక్రియలకున్ను (Forms) ఆదరం లభించినది. ఛందస్సుకోసం గాని, భాషాపాటవంకోసంగాని, ప్రయత్నమే అక్కరలేదనిపించడమువలనా, నోటికి వచ్చినట్లు ప్రేలడమే ఫ్యాషనులాగ కన్పించడమువలనా ఈ కాలాన "కవుల"సంఖ్య తగ్గిపోయి, "రచయితల" సంఖ్య పెరిగిపోయినది; అందుకనే వీరి రచనలలో 'రాజకీయ నినాదాలు'

♦ ఈక్రింది గీతాన్ని చూడండి :

కర శృంఖల తగిలిస్తూ
విభేదాల రాజనీతి
రెండున్నర శతాబ్దాలు
పండేరోజులు వచ్చాయి !
మీ రాక్షస పరిపాలనలో
హత్యాకాండల నాపండి !
లోకం మేలుకుంది నేడు

ఉరిశిక్షలు వేయిస్తూ
విద్యలు అమలు పరుస్తూ
మండించిన మీ పాపం
ఊరూరా కరువులు వెలసిన
నేటివరకు సాగిన
మీ కాలం గతించింది !

— కుందుర్తి (ప్రజా...)

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

హెచ్చుగా విన్పిస్తవి; భాషాసాంకర్యం బహుళంగా కన్పిస్తుంది: * ఆత్మశుద్ధి (Sincerity) కొరవడిపోయి యశోభిలాషే♦ హెచ్చుగా కన్పిస్తుందీరచయితలలో! అయితే అలాగని చెప్పి వీరినందరినీ తీసివేయ డానికివీలులేదు. అత్యల్పసంఖ్యాకులు వీరిలో కవితాత్మ కలవారు లేక పోలేదు; పలుమంది ప్రజ్ఞకు పెనగులాడినవారైనా ప్రతిభకల వారస లంటూ లేకపోలేదు. ఎలాగైతేనేమి మొత్తంమీద వీరు సమాజము లోను సారస్వతములోను - మంచో చెడ్డో-కొంత సంచలనం కల్గించిన మాట వాస్తవం.

---

* "... పాతతో సంబంధం లేకపోవటంవల్ల వచ్చే నష్టం వీళ్ళు రాస్తున్న భాషలో స్పష్టంగా కనిపిస్తుంది. పైకి ప్రజాసామాన్యానికి అర్థమయ్యేటట్టే రాయాలని వీళ్ళు చెపుతారు. కాని తెలుగు నుడికారం వీళ్ళువాడే భాషలో ఎక్కడా కనిపించదు మక్కీకిమక్కీ పరభాషలో నుంచే రావటంవల్ల మామూలుభాషకు అలవాటుపడ్డ ప్రాణాలు కడబడుతున్నై. ఈ తికమక ఒక్క వాక్యనిర్మాణంలోనే కాదు, మాటల్లోనూ సమాసాల్లోనూకూడా కనిపిస్తుంది. 'వ్యధిత హృదయాలు' అంటారు. 'ఇతివృత్తం' 'కథావస్తువు' అని మామూలుగా వాడేచోట 'నుడివస్తువు' అంటారు. చూడండి, ఈ వాక్యం ఎంత విచిత్రంగా వుందో! "కావ్యరచనకి కవి ఉత్సాహానికి, శిథిలాలు - అడవులు ముడివస్తువు లైనాయి."

"వ్యక్తితో బయలుదేరే ప్రతిప్రై వేటు ఉద్రేకం కళాకిరణం అయిపోయింది" - ఇక చాలు అనుకుంటాను. అభివృద్ధిని సరిగ్గా అర్థంచేసుకోలేక వీళ్లు తమ రచనల్లో ఇటువంటి చక్రబంధాలుచాలా చేస్తున్నారు."

—గోపీచంద్ (విహారి)

♦"There are those, who once they have embraced an idea, will stake everything to push it through. And then there the disgruntled intellectuals who wear an idea, like a flower in the button-hole to cut a figure in the fashionable world. Quite a large number of the Progressive Writers, it appears was recruited from the latter class. The real motive of their revolt was not love but self-love'

— Prof. Mohammad Sadiq.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

కొన్ని అభ్యుదయ గ్రంథాలు :

ఈ అభ్యుదయ ధోరణి* ఈకాలాన యువకుల నందరినీ ఆకర్షించి వారికి అనుసరణయోగ్యమైనది♦. అన్ని పత్రికలూ దాదాపుగా

---

* ముందుకు వెళ్లేటందుకు వెనుకను కలుపుకొని వెళితేనే క్షేమమని బోధిస్తున్న గేయం చూడండి : ఈక్రింద దేవులపల్లి, పోతుకూచి వారలన్న వాక్యాలను కూడ చూడండి :

కాలంకొట్టేకు గంటల గమనిక
లోకం నేర్పేడు సమానసూచిక
ఆకళించుకొని అనువర్తించుట
ప్రగతి కవి భారం! నేటి ప్రగతి కవి భారం!
వెన్ను ముదిరినా వెనుక యుగములు
మొగ్గ తొడగని ముందు యుగములు
ముందు వెనుకల భావ బంధము కలిగినట్లు
ఉపదేశించుట ఉద్బోధించుట
ప్రగతి కవి భారం! నేటి ప్రగతి కవి భారం. !

— పిల్లలమర్రి (మిజాన్)

"ఈ కాలంలో ప్రచారక వాఙ్మయం చాలా అవసరం. దీనికోసం అందరూ ప్రయత్నించాలి ... ఈసంఘంలో అందరూ ఉండవచ్చు. సమస్త మానవకోటీ ఒక్క నూతన లక్ష్యందిశగా నడుస్తున్నది. పాతప్రపంచంశిథిలమై, ఆస్థానంలో కొత్తప్రపంచం ఉద్భవిస్తున్నది. ఈవిశ్వ జనీనభావం వైపు ఉన్నవాడే అభ్యుదయ రచయిత. పీడించబడేవాళ్ళూ, పీడించేవాళ్ళూ ఉన్న ఈసమాజం ఇలాగే ఉండాలని ఎవరూ కోరరు. రానున్న నూతన వ్యవస్థలో మానవుడే మకుటధారి ... "

— దేవులపల్లి

"...అభ్యుదయశబ్దము సాహిత్య విశేషణమైనపుడు కేవలభౌతికాభ్యుదయము కాని, కేవల ఆర్థికాభ్యుదయము కాని అర్థముగా చెప్పుకొనరాదు. భౌతిక మానసిక శక్తులకు సమన్వయమునుకూర్చి, మనోవికాసమును, ఉత్తేజమును చేకూర్పగలిగిన సాహిత్యమే అభ్యుదయ సాహిత్యము ... "

— పోతుకూచి సుబ్రహ్మణ్యశాస్త్రి (ఆంధ్రవారపత్రిక 8.9-48)

♦ వాసిరెడ్డి నాగేశ్వరరావు అను రైల్వే కార్మికునిచే వ్రాయబడిన "కూలోడ" పాట కష్టజీవులందరిని ఉత్తేజపరచింది. అలాగే శెట్టిపల్లి వెంకటరత్నంగారి "ఆగునా జీవాలు సాగునా లోకాలు", గరిమెళ్ళ సత్యనారాయణగారి "అన్యాయకాలంబు దాపురించిందిపుడు అందరము మేలుకోవాలండి" లోకనాథంగారి "రైతుకూలీ" మొదలైన గేయాలీ ధోరణివే !

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

ఈ ధోరణి వాఙ్మయాన్ని ప్రచురించి ఆదరించినవనవలె; ముఖ్యముగా "ప్రజాశక్తి - అభ్యుదయ" పత్రికలను చెప్పవలె; అయితేపత్రికలలోనే వీరి రచనలన్నీ నిలచిపోయినవి. చాలమంది అభ్యుదయమార్గగాములు గ్రంథరూపేణ వారి వారి రచనలను అందించనేలేదు. అయితే ఇటీవల ప్రచురింపబడిన వాటిని గమనించవలె; ఈ ధోరణిలో 1944 లో మొదట "నయాగరా" వెలువడింది; ప్రజాశక్తి ప్రచురణమయిన 'విప్లవగీతాలు' అనే పుస్తకము తర్వాత వచ్చింది. దాశరథి వ్రాసిన ఖండికలన్నీ "అగ్నిధార" అన్న పేరుతో (1949) వచ్చినవి; ఇంతకు పూర్వమే 'మీజాన్' పత్రికలో పనిచేస్తూవచ్చిన ఆంగీరస్, విద్వాన్ విశ్వం, శ్రీనివాస చక్రవర్తి, సుబ్బారావు, రామచంద్ర, మొదలైన యువబృందంచేరి 'ప్రగతి' (1947) అనే గ్రంథాన్ని ప్రచురించినారు; సోమసుందర్ వ్రాసిన గీతాలన్నీ "వజ్రాయుధం" అనే పేరుతో (1949) వెలువడినవి; ఆరుద్ర "త్వమేవాஉహమ్", అనిసెట్టి 'అగ్నివీణ', (1949)* నారపరెడ్డి పుస్తకము, రెంటాల 'సంఘర్షణ' - అన్న వీ ధోరణికి చెందినవే మరికొన్ని గ్రంథాలు వచ్చినవి. ఎన్నాళ్ళనుంచో వస్తున్నదనుకొంటున్న శ్రీ. శ్రీ వ్రాసిన 'మహాప్రస్థానము' కూడా ఈమధ్యనే (1950) వెలువడింది. ఇది గ్రంథముగా రావడం ఆలస్యమైనప్పటికీ, ఈ ధోరణి కవులందరికీ ఇది భారతం లాంటిది! ఈ విధముగా ఈ కాలానికీ ధోరణి రచనలు కొన్ని గ్రంథరూపం దాల్చినవి.

ఈ గ్రంథాలన్నీ ఒక నవ్యసాంఘిక వ్యవస్థకోసం పతిత జాత్యుద్ధరణను నిమిత్తము వ్రాయబడినవే. వీటిలో దైన్యులయెడ కరుణా, అధికారులపైన ఉక్రోషము, స్వాతంత్ర్యప్రీతీ, ఆత్మవిశ్వాసము నిండుగా కన్పిస్తవి; పదప్రయోగాలన్నీ చిత్రంగా ఉంటవి; వీటిలో ఒక ఉద్వేగము, ఊపూ, తూగూ స్ఫుటంగా కన్పిస్తవి. "నిప్పులకంఠం -

* పుట్టపర్తివారుకూడ 'అగ్నివీణ' అని ఒక గేయ సంపుటి ప్రకటించినాడు ఇంతకు పూర్వమే.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

అగ్నివీణ - రక్తపతాకం - సామ్రాజ్య తృష్ణ - పీడితజాతి - విప్లవ శంఖం - జగన్నాధుని రథచక్రాలు" మొదలైన పదము లెక్కడబడితే అక్కడ గోచరిస్తవి. వీటి అన్నిటికీ శ్రీ. శ్రీ. దే గురుపీఠమనవలె, అతని గీతాలే తర్వాత వారినెందరినో ఆవేశపరిచినవనినా (పరోక్షముగనైన) తప్పులేదు. వీరందరికీ రష్యావిప్లవవాఙ్మయము మకుటము. ఈ విషయము వీరిరచనలలో స్పష్టముగా కన్పిస్తుంది. కొన్నిపదాలు, వాక్యాలు అక్కడిభావాలను రచనలను అనువదించే ప్రయత్నములో విజాతీయమైనవై (సంకరములై) వెక్కిరిస్తున్నట్లు వీళ్ళ గ్రంథాలలో నిలచినవి కూడఉన్నవి. ప్రజలకర్థముకావలెనని వ్రాస్తున్న వీరు నిజానికి తత్ప్రయత్నములో విఫలురే అయినారనిపిస్తుంది, ఈ గ్రంథాలలో అనేక ప్రకృష్టపదబంధాలనుచూస్తే. ఈఅభ్యుదయకవులలో చాలమంది రచనలు కేవలం వెర్రికేకలవలె ఉంటవి; అయితే భావములో తీవ్రత-హృదయములో ఆవేదన, భాషలో పదను, దృష్టిలో నైశిత్యము, వస్తువులో తాదాత్మ్యము, గుండెలో ధైర్యము, ఉక్తిలో వైచిత్రి కలవారు ఏకొద్దిమందో ఉన్నారు. శ్రీ. శ్రీ. దాశరథి, రామదాసు, అనిసెట్టి, సోమసుందర్ మొదలైన వారు తరతమ భావాలతో కన్పిస్తున్నారు.

కొందరు రచయితలు :

భావకవిత్వం చెప్పి అపుడు పదిమందిలో ఒకడై, అతివాస్తవిక ధోరణి ప్రవర్తిలజేసి అక్కడా విఫలుడై, దేశకాల పరిస్థితుల నర్థం చేసుకొని 'రష్యా'వలన ఆవేశం (Inspiration) పొంది ఈమార్గానికి ప్రవక్తఅయి యువరచయితలలో పలువురిని అనుయాయులను చేసుకొన్నాడు, శ్రీరంగం శ్రీనివాసరావుగారు. ఈ మార్గవర్తులందరికీ "రష్యావ్యామోహం" సమానధర్మం! అందరివీ "ధూకుడురచనలే"! తామే సంఘనాయకులైన కవులమనే "అహంకారము" అందరికీ సమానమే! శ్రామికులపైన అవ్యాజానురాగం, అధికారం నెరపుతున్న అందరిపైనా ఉక్రోషమూ వీరి రచనలలో గోచరిస్తవి.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

ఈ ధోరణి కవిత్వానికి శ్రీరంగం శ్రీనివాసరావుగారిదే పెట్టింది పేరు. ఈయన అందరికన్నా ముందే రష్యా విప్లవాన్ని అర్థంచేసుకొన్నాడు. అంతకు ముందన్ని మార్గాలలోనూ 'ఎక్స్‌పరిమెంట్సు' జరిపి, ఈ ధోరణికికూడా శ్రీకారంచుట్టినాడు. యువరచయితలంతా కళ్ళుచెదరే 'అగ్నికిరీటపు ధగధగల'ను - 'ఎర్రబావుటా నిగనిగల'ను చూచి, 'మరో ప్రపంచం' లోకి ఈయనతో ప్రవేశించినారు; "పతితులపైన - భ్రష్టులపైన - బాధాసర్పదష్టులపైన - దగాపడిన తమ్ములపైన -" జాలితో దృష్టులనునిగిడ్చి, ఆయనతోపాటు 'జగన్నాథుని రథచక్రాలు' వచ్చేసి ప్రజారాజ్యం స్థాపిస్తవని ఊరడించడం నేర్చుకున్నారు. అయితే ఏమిలాభం? శ్రీ. శ్రీ. రచనలకున్న విశిష్టత మరి వేటికీ లేదనవలె. ఈతడు సహజకవి. ఏ ధోరణిలో వ్రాసినా అతని ప్రతిభ ఎక్కడకు పోతుంది? అందుకనే "హృదయం ఎల్లా కంపిస్తే ఆ కంపనకి మాటల రూపాన్ని యివ్వడం అతనికే తెలుసు. మాటల్ని కత్తులూ, యీటెలూ, మంటలుగా మార్చడం, అతనికే చాతనవును. ఇతడు ధ్వంసంచేసిన * పాతఛందస్సులల్లోనుంచి పాతమూలుగులూ,

---

* "కవితా! ఓకవితా!" అనే శ్రీ. శ్రీ. వ్రాసిన అద్భుతగీతంలో చందోవ్యాకరణను పాటించక పోయినందుకు సమాధానముగా అంటాడుగదా —

నా విన్నవి కన్నవి విన్నవించగా
మాటలకై వెదుకాడగబోతే -
అవి,
పుంఖాను పుంఖంగా
శ్మశానాలవంటి నిఘంటువులదాటి
వ్యాకరణాల సంకెళ్లు విడిచి
ఛందస్సుల సర్పపరిష్వంగం వదలి -
వడిగా, వడివడిగా
వెలువడినై, పరుగిడినై, నామీద నడుగిడినై!

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

Serenadings మూర్ఛలూ, వేదాంతాలూ, మత్తులూపోయి దేశాల ఉత్సాహాలకి కదిలిపోయే యువకసేనలకి నూతనయుగ నిర్మాతల Back ground music కింద Marching band కింద, కొత్తరక్తాన్ని కదను తొక్కించే సంగీతం"* ఇతని గీతాలలోనే వినిపిస్తుంది; కవిత్వమితని కొక "తీరనిదాహం". "అలజడి మా జీవితం, ఆందోళన మా ఊపిరి, తిరుగుబాటు మా వేదాంతం" అంటాడితడు. ఇతని పదబంధాలూ, ఉక్తివైచిత్రీ అనుకరిద్దామనినా మరెవ్వరికీ చేతగానంత వైలక్షణ్యం కలిగినవి. చూడండి:

కార్మికధీరుల కన్నులునిండా
కణకణమండే
గలగల తొణకే
విలాపాగ్నులకు, విషాదాశ్రులకు
ఖరీదుకట్టే షరాబు లేడోయ్!"

ఈ చివరి పాదములోని ఉక్తి విశేషము గమనింపతగింది.

"ఏ దేశ చరిత్ర చూచినా
ఏమున్నది గర్వకారణం?
నరజాతి చరిత్ర సమస్తం
పరపీడన పరాయణత్వం"

ఈ గీతంలోని ఉత్తరార్థం శాశ్వతసత్యాన్ని సూత్రప్రాయంగా చెప్పుతున్నది గనుక, ఈరెండుపాదాలు వ్యవహారములో నిలిచి పోవచ్చు! అభ్యుదయ ధోరణిలో అనేక రేడియో నాటికల్నికూడ శ్రీ. శ్రీ. రచించినాడు. విజాతీయ రచనలనేకం అనువదించినాడు.

---

* చలం ఇచ్చిన 'యోగ్యతా పత్రం' లోని వీ వాక్యాలు.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

మొత్తముమీద ఈ ధోరణికికూడ ప్రథముడై ఈయన రష్యా* మానసపుత్రుల సంఖ్య హెచ్చింపచేసీ, తన రచనలచేత వారిని తృప్తి పరుస్తూ అభ్యుదయకవిగా ఖ్యాతి గడించుకొంటున్నాడు.•

---

* రష్యా నాహ్వానిస్తున్న ఇతని గీతం చూడండి :-

సుప్త కంకాళాలు మేలుకొంటున్నాయి!
ప్రపంచం పడగెత్తి బుసకొట్టి లేచింది!
కార్మికులు, కర్షకులు, తాడితులు, పీడితులు-
కెరటాలుగా పొంగి తిరగబడుతున్నారు
ప్రపంచం నీకోసం పరిపక్వంగా ఉంది!
కోటి గొంతులు నిన్ను కోరి రమ్మన్నాయి!
కోటి చేతులు నిన్ను కౌగిలిస్తున్నాయి!
సైం అంటూ రష్యా!
జై అంటూ రష్యా!
లేలేలే, రష్యా!
రారారా, రష్యా!
రష్యా! రష్యా! రష్యా! ఓ రష్యా!"

• ఈయన వ్రాసిన "అద్వైతం" "ఓ కవితా" అన్నవి శాంత చిత్తులనూ, "మహాప్రస్థానం" - "జగన్నాథుని రథచక్రాలు" అన్నవి ఉద్రిక్త హృదయులనూ బాగా తృప్తిపరిచే గీతాలని చెప్పవలె!

ఈ ధోరణిని వివరిస్తూఉన్న శ్రీ. శ్రీ. వాక్యాలు చూడండి:

"విప్లవకారులు సాహితీ జగత్తులోనూ వున్నారు. వీరి సందేశం: కొద్దిమంది తమ చేతుల్లో పెట్టుకొనివున్న విజ్ఞానం, సిరిసంపదలు అశేష జనసముదాయానికి అందుబాటులో వుండేటట్టుచేసి సామాజిక జీవితాన్ని సుఖమయము, శుభకరమూ చెయ్యాలని భూతలాన్ని 'స్వర్గంగా' మార్చాలని యీ దృక్పథం......వడివడిగా ప్రజలందరినీ ముందుకు నడిపించే కవిత్వం వ్రాయాలి. సంఘాన్ని ముందుకు నడిపించడమే విప్లవ సంఘా, అభ్యుదయరీతి!..."

—అభ్యుదయ సం. 1 సం. 1.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

అభ్యుదయకవులలో శ్రీ. శ్రీ. తరువాత పేర్కొనదగిన యువకుడు, మంచి ప్రతిభావంతుడు, దాశరథి కృష్ణమాచార్యులు. ఈతనిని రెండవ శ్రీ. శ్రీ. అనవచ్చు. ఈయన హైదరాబాదులో మానుకోట తాలూకాకు చెందిన గూడూరనే గ్రామములో 1927 (సెప్టెంబరు) లో జన్మించినాడు. సంప్రదాయ సిద్ధముగా సంస్కృతాంధ్రాలలో మంచి ప్రవేశము సంపాదించుకొన్న చిన్నవాడు. ప్రాచీనుల పద్య రచనా

దాశరథి కృష్ణమాచార్యులు

పాటవాన్నీ, నవ్యుల భావుకత్వాన్నీ అతినవ్యులవారైన శైత్యాన్నిచక్కగా తన రచనలలో పదిలపరుచుకొన్న ప్రజ్ఞావంతుడు. కొంత కాలముగా కవితాసాధనము చేస్తున్న వాడైనప్పటికీ ఈతని పేరు తెలంగాణా ప్రజాసమర సందర్భములోను, ఆ తర్వాతను బాగా పైకి వచ్చినదనవలె. 'అగ్నిధార' - 'రుద్రవీణ' లనే పేర్లతో ఈతడు తన ఖండ కావ్యాలను రెండుసంపుటాలుగా అందించినాడు. అంతకు పూర్వమే మాతృభూమి - ప్రజామిత్ర - గోలకొండ - సారథి - అభ్యుదయ - మొదలైన పత్రికలద్వారా 'దాశరథి' పఠితృలోకానికి పరిచితుడే. శ్రీ. శ్రీ. వలెనే ఈతడును భావకవిత్వాన్ని మొదట చెప్పినవాడే! ప్రకృష్టమైన పద బంధములు - రమ్యమైన భావకల్పనములు - ఇతని ఖండ కావ్యాలలో నిశ్వస్తూ ప్రథమనవ్యుల (ముఖ్యముగా విశ్వనాథ - వేదుల) ధోరణులను జ్ఞాపకం చేస్తున్నవి; "ఉష - ఆమని - ఋతుషట్కము - వసంతకుమారి - త్రపామయీ" మొదలైన ఖండికలలో ప్రకృతి సౌందర్యానికి పరవశుడైన సుకుమార యువహృదయాన్ని

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

చూడగలము * . రవీంద్రుని గీతాలను కొన్నిటిని అనువదించినందు వలనకూడ ఈతనిదృష్టి మన దేశాన్నీ, మన సంప్రదాయాన్ని వీడ లేదని తెలుస్తుంది. అందుకనే దాశరథి ప్రారంభదశలో ప్రకృత్యారాధకుడైన భావకవిగా కన్పిస్తున్నాడు.

అయితే దాశరథి భావకవిగాకన్న అభ్యుదయకవిగానే నేడు పేరు గడించుకొంటున్నాడు ; దేశంలోని (ముఖ్యంగా నైజాము ప్రాంతాలలో) అరాజకాన్నీ-(రజాకారుల) దౌర్జన్యాన్నీ-అన్యాయాలనూ చూసిన కవిహృదయం మహావేదననే పొందినది. అందుకనే దాశరథి అగ్నిపర్వతం♦ బ్రద్దలైనట్లుగా ఒక్క మాటుగా ఆవేశములో దుష్టలోకంమీద విరుచుకొనిపడి, దేశీయులను ప్రబోధిస్తూ, విప్లవ శంఖాన్ని పూరించినాడు. ఆ ధోరణిని అంతాచూస్తే శ్రీ. శ్రీ. ని మించిన అభ్యుదయకవి దాశరథిసుమా అనిపిస్తుంది ; చూడండి :

---

* 'వీణావాదనానంద సంభ్యావీచీపరిజల్పిత స్తనకటీ నాభిప్రదేశాలతో వచ్చిన వాసంత కుమారిని' దర్శించిన ఈతడు ప్రేమ తపస్వికాక తప్పలేదు మొదట. అందుకనే సఖిని సంభావిస్తూ 'నవారుణ పల్లవికారసాల నిష్కుటముల గూడుకట్టికొని కోయిల కూయిలుచోట కోటి సంకటములు మాటువెట్టి వడగాడ్పుల యేడ్పులుదాటి శీతలోత్కట జలపాత తీరములకాలము వేలము వేసికొంద' మంటున్నాడు! ఉమరు ఖయ్యాము తత్వం కొంత పట్టుబడినట్లే కన్పిస్తుంది.

♦ "...ఈతని కళ్ళల్లో దైన్యము గోచరిస్తుంది కాని హృదయంలో అగ్ని పర్వతము ఉంది . . . దాశరథి మానవజీవితం ఇంత నికృష్టం, ఇంత దుఃఖపరిప్లుతం కావటానికి కారణం ఏమిటీ, జాతిని ఈస్థితికి తెచ్చిన దెవరు—ఎవ్వరా దురాత్ముడు! అని, కళ్ళెఱ్ఱజేసి భయంకరంగా సింహగర్జనలు చేసినాడు. అవే అతని గేయములు . . . దాశరథి కవిత్వానికి శాశ్వతత్వము వున్నది. సామ్రాజ్యవాదము చచ్చేంతవరకూ, ధనికవాద పిశాచ సహస్రశిరాలు తెగి వ్రేలాడిందాకా ఈతని గేయాలకు అవసర మున్నది . . ."

—మునిమాణిక్యం (కృష్ణాపత్రిక 2-4-'49)

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

"వెచ్చని కంటినీటి నిక పిండెద నాకలమునుండి" అంటూ, "పరుల హింసించువారలు బాగుపడెడుమాటవట్టిది, నాశనమ్మౌట నిజము" అని శాపమే పెట్టుతున్నాడితడు. 'వేదన యేదియో కలత వెట్టును గుండియ నెందు చేతనో' - 'నా చెవులలోన రుధిరవీణా కఠోర ఘోర ఝుంకార మేల డాగుకొనజూచెనో'! అని తనలోని కలవరాన్ని తెలియ జేస్తున్నాడు. 'ఓనిరుపాధజీవి!... ఎన్ని నాళ్ళీ నరకాన క్రుంగెదవు, లెమ్మి, సమాజము మార్పు చేయగా' - అని పేదవానిని ప్రబోధిస్తున్నాడు; "నాగీతావళి ఎంతదూరము ప్రయాణంబౌనో; అందాక ఈ భూగోళమ్మున అగ్గివెట్టెదను; ద్యోమణ్యుష్ణగోళమ్ముపై ప్రాగాకాశ నవారుణాస్ర జలధారల్‌చల్లి చల్లార్చెదన్" అని ఉద్రేకముతో శపథం పట్టుతున్నాడు; 'నా తెలంగాణ కోటిరత్నాల వీణ' అంటున్నాడు. 'అనాదిగా సాగుతోంది అనంత సంగ్రామం, అనాథుడికి ఆగర్భ శ్రీనాథుడికీమధ్య' అని గుర్తించి - 'స్వకుక్షింభర రక్తసిక్త పక్షాలను విరగ్గొట్ట సమిధలుగా తేతెండోయ్' అనీ, 'భూపావళి బుగ్గిచేసి, కోపానళి నగ్గిగ్రోసి దీపావళి జరపండో' అనీ జనుల్ని ఉద్బోధిస్తూ 'నిరుపేదా! నిరీక్షించు దివ్య దివ్య భవితవ్యానికి నిరీక్షించు' అని ఆశ గొలిపి ధూర్జటినై 'పరపీడాకర నిరుదార నిరంకుశ నీరస నిస్తేజ లోకానికి మార్జిన్ వేయాల'ని నిశ్చయించు కొంటున్నాడు; "చిరఖేదాగాధ మహాంబుధి విరిసిన బడబానల పద్మంలో వెలిసి"న "విప్లవబ్రహ్మ" అయి ఈతడు 'నవజగత్తునే పుట్టిస్తున్నాడు'. ఈ విధముగా తెలంగాణములో ధీరహృదయముతో, నిశితవాక్కుతో గొప్ప తిరుగుబాటును సాధించిన యువనాయకుడు దాశరథి *! ఇతడ నేకులవలె ఒద్దున

---

* "...బ్రతుకు విలువలు నశించి పాడుపడిన యీ స్వార్థ ప్రపంచములో విప్లవాగ్నుల తుఫానును లేపుచున్నది నిజముగా యీయన కవిత్వము......పీడితప్రజల సమస్యలకు ప్రాధాన్యత యిచ్చి, గొంతెత్తి చెప్పగలిగిన కవివాణి దాశరథియే... దౌర్జన్యము, అన్యాయము, అక్రమములమీద తిరుగుబాటే ఒకమాటలో దాశరథి కవిత్వము...". — 'అగ్నిధార' తొలిపలుకు: దేవులపల్లి రామానుజరావు

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

కూచొని శ్రీరంగనీతులు బోధించినవాడుకాడు; సాక్షాత్తుగా తెలంగాణా ప్రజాసమరములో దుమికి శ్రీకృష్ణజన్మస్థానాన్ని దర్శించి వచ్చిన సైనికుడు! కౌగిలించుకొనడము వలనకాక ఇతని దేశభక్తి కడుపులోనుంచే వచ్చింది. అందుకనే హృదయంలో జ్వలించిన భావానలాన్ని భాషానిలంతో స్వయంగా చెరిగిన విప్లవబ్రహ్మ కాగలిగినాడు! ఈతని ఆవేశము, ఆవేదనా (శ్రీ. శ్రీ. పైవలె రష్యాప్రభావం లేక) సహజమూ, సజాతీయమూ అయినవి; దీనినిబట్టే దాశరథి అభ్యుదయ కవులలో ప్రముఖ స్థానాన్ని చూరగొంటున్నాడనవలె ♦

పై యిద్దరితో పాండిత్యములో తులతూగలేక పోయినప్పటికీ అభ్యుదయమార్గాన గణనీయులైన రచయితలు కొందరున్నారు. వారిలో ఆవేశమే హెచ్చు; రాజకీయ నినాదాలే వారి రచనలు;*

♦ అసాధారణమైన ఉపజ్ఞను, బహుముఖమైన ప్రతిభనూ చూపెడుతున్న దాశరథి అభ్యుదయ కవుల్లోను, యితర విప్లవ రచయితల్లోను తలబంతి అనిపించుకున్నాడు. జన సామాన్యంయొక్క హృదయాలలోని ఆకాంక్షలను ఇంత శక్తివంతంగా ఇంత ధైర్యంగా వ్యక్తీకరించిన యువకవి ఆంధ్రావనిలో అరుదనిచెప్పిన అతిశయోక్తి కాజాలదు. — సాధనసమితివారి 'ప్రత్యూష' నుండి.

* "ప్రజాకవిత్వం పేరుతో - కేవలం రాజకీయ నినాదాల బోర్డుల్లాంటి గేయకవిత్వమో—లేక టెక్నిక్కే ప్రధానమని ఎంచే సాము గరడీల కవిత్వమో - వెలువడ్డం ఆరంభించింది. ఇందులోని మొదటిరకం కవులు—'సూడో ఫాక్ లోర్' కవిత్వం- అనాది సిద్ధంగా వచ్చిన సాంస్కృతిక జీవితంలో మానవుడు ప్రకృతితో సంఘర్షించి సాధించిన కళాత్మక కాంతుల్ని విడిచిపుచ్చి- పచ్చి రాజకీయవాక్యాలతో నింపడంవల్ల కవిత్వం సాధించే శక్తివంతమైన ఉత్తమ ప్రయోజనానికి దూరమయ్యారు. అలాగే రెండో వరుసకు సంబంధించిన రీతివాదులు (ఫార్మలిస్టులు) టెక్నిక్ లేని కవిత్వాన్ని ఊహించలేమంటూ - టెక్నిక్ నీ కవిత్వాన్నీ రెండుగా విడదీస్తూ - టెక్నిక్ పేర పాఠకుణ్ని దిగ్భ్రమలో ముంచే సాము గరడీలు చేస్తూ - అభ్యుదయ కవిత్వంలో రామరాజభూషణుణ్నీ - జేమ్స్ జోయిస్ నీ పునహ్ స్థాపిస్తూ - అర్థ స్ఫురణచేయని మాటల కూర్పుతో కవిత్వాన్ని నింపడంవల్ల వీరుకూడా కవిత్వం సాధించే ఉత్తమ ప్రయోజనానికి దూరమయ్యారు." — సోమసుందర్.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

అయితే 'అనిసెట్టి' అభ్యుదయ రచయితలలో శిల్పదృష్టికల యువకవిగా అర్హమైన ప్రజాదరాన్ని చూరగొంటున్న విషయము ఉల్లేఖించుకోవాలి. తత్త్వప్రీతీ-కవితాపిపాసా ఇతనికి వెన్నతో పెట్టినవి; ప్రసిద్ధులైన సాహితీపరుల – (నాయని, కోలవెన్ను, అడివి, రాఘవరావు గారల) ప్రభావమితని హృదయముపైన, బుద్ధిపైన బాగాపడినది. నరసరావుపేటలో నవ్యకళా పరిషత్తునకు కార్యదర్శియై ఇతడు యువ రచయితలతోడి సాహచర్యాన్ని సంపాదించినాడు ; ఆంగ్లములో బి. ఏ., అయి ప్రత్యేకాభిమానముతో ఆంగ్ల సారస్వతాన్ని జీర్ణించుకొన్నాడు; తర్వాత మార్క్సిజాన్ని అర్థము చేసుకొని, దేశపరిస్థితులను అవగతం చేసుకొని అభ్యుదయ మార్గాన నడవడం ఆరంభించినాడీ అనిసెట్టి. ప్రజాశక్తి – అభ్యుదయ పత్రికల సంపాదకత్వము కొంత వహిస్తూ, తనవి అనేక రచనలను వివిధ పత్రికలలో ప్రకటిస్తూ సారస్వత రంగానికి తన జీవితాన్ని అంకితం చేసిన చేస్తున్న యువకవి ఇతడు. 1942 ఆగస్టు ఉద్యమంలో విద్యార్థి సమ్మెకు నాయకత్వము వహించి తనలోని కార్యనిర్వహణ శక్తిని,



అనిసెట్టి సుబ్బారావు

♦ ఇతడు గుంటూరుజిల్లా నరసరావుపేట తాలూకాలోని పురుషోత్తమ పట్నంలో 23_10_1922 తేదీన జన్మించినాడు; గుంటూరులోని హిందూకాలేజీ, ఎ. సి. కాలేజీలలో ఉన్నత విద్యాభ్యాసం చేసినాడు. కొంతకాలం (1944) మద్రాసులో లాచదివీ, ఆంధ్ర విశ్వవిద్యాలయములో (1946) ఎం. ఏ., ప్రారంభించీ విరమించినాడు.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

ఉద్రేకోత్సాహాలను వెలిబుచ్చిన యువకుడు*. హృదయములోగల ఆవేశానికీ ఆవేదనకూ ఇతర రచయితలవలెకాక శిల్పపరంగా ఒకరూపం కట్టించడానికి ఇతడు‡ మితముగా ప్రయత్నము చేస్తాడని తెలుస్తుంది. ఈవిషయ మితని 'అగ్నివీణ'లోని రచనలవలన ఋజువవుతున్నది.

•"ఇతని 'అగ్నివీణ'ను పట్టుకుంటే చాలు రోష విస్ఫులింగాలు, కోపానలం, వీరాగ్నిజ్వాలలు, బహుముఖాల వెళ్ళగ్రక్కుతూ ఉండడాన్ని గమనిస్తాము: ఇందులోని రచనలన్నీ కవి హృదయాన్ని దూసుకొని వచ్చిన శరపరంపరల్లాంటివి. ఉద్రేకమూ, ఉక్రోషమూ, ఉద్వేగమూ వ్యక్తపరిచే ఈ 'అగ్నివీణ'లో భాషాభావాలు అహా

---

* ఆగస్టు ఉద్యమానికి చెందిన కరపత్రం వ్రాసినందుకు 1944 లో మద్రాసులో అరెస్టుచేయబడి రెండు సంవత్సరాలు జైలులో ఉన్నాడు.

‡ గేయాలు, కథలు, రేడియో ప్రసంగాలు, నాటికలద్వారానే కాక అనిసెట్టి నాటకాలుకూడ రచించి వేయించి పేరుపొందుతున్నాడు. ఇతని 'గాలిమేడల'నే నాటకంపైన వేమూరి ఆంజనేయ శర్మగారు వెలిబుచ్చిన అభిప్రాయం కొంత చూడండి:

". . . ఆంధ్ర నాటకరంగంలో కలుగుతూవున్న అభివృద్ధికి ఈనాటకము ఒక మచ్చుతునక . . . స్వార్థం, ద్రోహబుద్ధీ, మోసమూనూ, ఆర్థిక శక్తిమాత్రమే ప్రాధాన్యాన్నిచ్చే ఈనాటి సాంఘికవ్యవస్థ మారితీరవలెనని ఈనాటకం సందేశాన్నిస్తున్నది . . . శాస్త్రీయ దృక్పథంతో జీవితాన్ని చిత్రించడం ప్రేక్షకులను గూడా నాటకంలో పాత్రధారులనుగా చేయడానికి ప్రయత్నించడం - ఇవి రెండూ ఈ నాటకంలోని క్రొత్తవిషయాలు . . . ఆంధ్ర నాటకరంగం . . . క్రొత్త రాచబాటలమీద పయనిస్తున్నది. ఆపయనంలో ఈనాటకం ఒక మైలురాయి."

(కృష్ణాపత్రిక 19-8-1950.)

• పిల్లలమర్రివారి రేడియో విమర్శనుంచి—

". . . ఈ రచనలు చదువుతూఉంటే గుండె జలదరిస్తుంది. శరీరం గగుర్పొడుస్తుంది. కళ్ళు చెమ్మగిలుతాయి . . ."

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

మహామికలలో ఒకదానినొకటి మీరుతూ వర్తిస్తున్నవి". "కరువుపాలబడ్డ బెంగాల్ ప్రజకోసం - రంపమెత్తి రాళ్ళుకొట్టి ఊరుకట్టి దారివేసి కొమ్మలేని చెట్టుక్రింద కుమిలిపోయే కూలీలకోసం' - జగతిదాస్య ముక్తికోసం - నైజాం ప్రజాబాధా నివృత్తి నిమిత్తం - రైతులకోసం. పురుషునితో సహగమిస్తూ రోషంతో పగతో కొడిగట్టిన వత్తిలాగు శ్మశానధూళిగా దహించుకుపోతున్న స్త్రీల, హక్కులకోసం - బ్రిడ్జి క్రింద స్టేషన్లో ధూళిమీద...తిరుగుతూ, ఉండే దిక్కులేని తల్లులు దిగవిడిచిన పిల్లలకోసం" ఈతని హృదయం అటమటించిపోయి ఆక్రోసిస్తున్నది. ఈ విషయం ఒక్క 'అగ్నివీణ' వలనే కాక, ఇతని కథల (అనిసెట్టి కథలు*) లోను, 'బిచ్చగాళ్ళ పదాల'‡ లోను అన్నిటా వ్యక్తమౌతూనే ఉన్నది. అభ్యుదయ రచయిత లందరిలో సర్వసాధారణముగా కన్పించే 'అహం' భావ మితనిలో హెచ్చుగా ఉన్నట్లు ఇతని రచనలే చెపుతున్నవి. ఇతని వాక్య రచనలోను, పదబంధాలలోను, భావావేశము నవనయించే విజాతీయత ♦ విశేషముగా తొంగిచూస్తూ

---

† "ఇతని కవిత్వంలో అభ్యుదయ దృక్పథం విద్యుద్వాహినిలా ప్రసరిస్తుంటే, శిల్ప నైపుణ్యం ఆ వాహినిలో నిగూఢంగావున్న వెలుగునూ వేడినీ జగత్తుమీదకు విరజిమ్ముతుంది."

—'అగ్నివీణ' ముఖపత్రం నుంచి

* "సుబ్బారావుగారి కారుణ్యాత్మకమైన హృదయం కథలన్నింటా స్పందిస్తోంది."—సంఘం, 10.9.50.

"జీవితాన్ని, జీవితముయొక్క వేర్వేరు అంశలనీ, నిండుదనాన్ని, శుష్కత్వాన్ని, ఎత్తు పల్లాలను, కర్కశమార్దవాలను ఈ రచయిత యథాగోచరంగా చర్మచక్షువులతో చూచి ఉద్విగ్నతతో చిత్రించారు."

—రేడియో సమీక్ష నుంచి

‡ బెల్లంకొండ రాఘవరావుగారు దీనికి దర్పణాన్ని అమర్చిపెట్టినారు.

♦ "రక్తాక్షరాలు" - "ఆత్మబలి" అనే అనువాద గ్రంథాలున్నూ ఇతనివి వెలువడినవి ; రష్యా వాఙ్మయాన్ని దిగుమతి చేస్తున్నవారిలో ఇత డొకడు.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

ఉంటుంది; ‡ అయితే ఊహలు జీవితనైజములో ఒరుసుకొని వెలువడుతూ ఉండడం ఇతని రచనలలో స్పష్టంగా కన్పిస్తుంది; మొత్తము మీద అభ్యుదయమార్గ వర్తులలో కవితాత్మ ఉండి, ప్రౌఢోక్తికోసం ♦ ప్రయత్నించే విప్లవకవిగా అనిసెట్టి పేరుపొంది యువకుల ననేకుల నాకర్షిస్తున్నాడని మాత్రము గుర్తింపవలె.

అభ్యుదయ ధోరణిలో మొదట వెలువడిన "నయాగరా" గ్రంథకర్తలలో బెల్లంకొండ రామదాసనే యువకవి * (జననం కావలిలో :

---

‡ "వచ్చాను వచ్చాను వ్యాససంతతివాణ్ణి' - 'ఈ జగతినుంచి నూత్నజగతిని పెల్లగిస్తా' - 'భువనభవనమున చీకటి పునాది పెకలిస్తాను' - 'జీవిత సత్యజ్వాలా కీలాంగుళి స్పృశించి, నాతనువు వీణమీటిన నిలువెల్ల ప్రకంపిస్తున్నా! ఇది నాధర్మం! తపస్సు' - 'నలభైకోట్ల ప్రజా విప్లవకంఠం నాగీతం' - 'నారక్తం ధారపోసి నవలోకం స్థాపిస్తా' - 'పేరివ్వన తుపాకి గుండై చీల్చివస్తా' - 'సమరహృదయం నేను' - మొదలైన వాక్యాలే అవానికి దృష్టాంతాలు, ఈ ధోరణిచూచి "కవిత్వం ఏమిటి ? రోతలు గాని ?" - అనేవాళ్ళు ఒకప్రక్కన లేకపోలేదు.

♦ "మానవ వృక్షంపండిన మధుర ఫలంకదా ఇప్పుడవిసిన బెంగాల్ హృదయం- మీటిన వ్రక్కలయే నల్లనికూటికుండ పడిపోయే రాత్రి; పిండినరక్తం కక్కి పిలికిన పొడుగు దిగివచ్చే పగలు - ప్రకృతి బాలింత పచ్చిపాలగుండె లాగుందేమి - తల విరబోసుకు రాత్రి జలక్రీడలాడుతోంది, సంఘ చక్రగమనంలో, ఇరుసునీకుటుంబమా- నానీడే నాకులేని నిప్పుల నడిఎండ - మొదలైన వాటిలోఉన్న ఉక్తివైచిత్రి ఆలంకారిక రచనము గమనింపతగినవి. వీటిలో అస్పష్టత ఆవరించుకొని కొంత ఉన్నట్లు గోచరిస్తుంది.

"పూలచేల యౌవనాన పొంగిపోవు యువకసఖా భావికాల పదహారి నీఊహాసౌధము కూలనీక - చరిత్ర పవిత్ర సంగీతంలో అధిరోహణ దశలో నీ అడుగులో తప్పడుతాళం వెయ్యకు - నోసటిరాతకు నోరు లేదోయ్-నీకుటుంబ మినుకగూడు." మొదలైన వాటిలో ప్రబోధం శాశ్వతమైంది.

* ప్రసిద్ధ సాహితీపరుడైన రాఘవరావుగారి కుమారుడితడు.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

13-8-1923 తేదీన) ప్రత్యేకముగా ఎన్నదగినవాడు. ఇతడొక విచిత్రవ్యక్తి; మొదట శివభక్తి. తర్వాత కృష్ణప్రేమ, అటు తరువాత సామ్యవాదములపైన తాత్పర్యాన్నీ అభినివేశాన్నీ కనబరచిన అభ్యుదయమార్గగామి యితడు. పత్రికలలో (ఆంధ్రప్రభ-దేశాభిమాని-సర్వోదయ) కొంతకాలము సంపాదకభారాన్ని మోసి విరమించిన స్వేచ్ఛాభిలాషి. అప్పుడప్పుడు పత్రికాముఖాన వెలువడిన యితని రచనలనూ "శ్మశానం"• అనే చిన్నపుస్తకాన్నీ (1940) చూస్తే ఇతడు మంచి ప్రజ్ఞకలవాడేనని తెలుస్తుంది. "ధర్మయుద్ధంలో ఆహుతి అయ్యే అనేకజీవాల అరుపుల చప్పుడు కవిత్వ" మంటాడితడు; "ఆలోచించిన అలంకారాలు, రసౌచిత్యాలు, పదౌచిత్యాలు, ప్రయోజనాలు, శైలులు, బిగువులు, ఇత్యాదులన్నీ అర్థంలేని పిచ్చి నమ్మకాలు; కవిత్వానికి శత్రువులు" ఇతని దృష్టిలో!

• శివుని సంబోధిస్తూ వ్రాసిన ఈక్రింది గీతంలో ఇతని భావనవ్యతను, ఉక్తి వైశిష్ట్యాన్ని గమనించండి :

ఓ శివా! నీ జడల్లో అన్ని కాలాల్లో
సన్నగా స్రవించేగంగలో ఒకచిన్నఅలనై
నేనే ఒక రాగమై
ఆరాగమే నీకంఠనాగమై
పాడుకో కొత్తనడకలు పాడుకో
నా హృదయమే ఒక శ్మశానము
కాలిందోయ్ నిశ్శైవనిస్సాత్త్వికస్వార్థశవం
ఆశ్మశానమే నీనాట్యస్థలం
ఆడవోయ్ పాడవోయ్ నాగుండెకాటిలో
నేనే కాలిపోదామని పిస్తుందోయ్
ఆకాలిన బూడిదే నీవిభూతవుతే

నాభాగ్యం కాల్చవోయ్ నీ త్రినేత్రంతో
నా భావాలు కైలాసాలై
వాటిమీద నీవు కూర్చుంటే
నాగుండెలో రేగిన తాళాలే
మోగిన సంగీతాలే నీపాదాలవుతే
నీ డమరకమవుతే
నాగీతాలే నీభంగిమలవుతే
చాలు చాలోయ్
ఓ చంద్రశివా!
ఓ సూర్య శివా!

"... శ్మశానగర్భిత రహస్య పరిశోధకుడైన యీకవి నిజంగా కవి. ఈతని హృదయం బౌద్ధ ధర్మపేటిక! ఈతని లేఖిని బుద్ధదేవుని సన్యాసదండము! ఈతని ఓదార్పు గీతాలు శాక్యముని కమండలోదకము ..." — (డి. కేశవరావు.) అని శ్రోత్రికొంత తీసిచేయవలె!

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

ఇతడు తన రచనలలోనేకాక జీవితములోను అభ్యుదయ కవే! ఏళ్ళతరబడిగా వస్తున్న సాంఘిక నియమాలపైన విప్లవం తెచ్చి* నవసంఘాన్ని స్థాపించడానికి ఉద్యమించిన అభ్యుదయ కవులలో రామదాసు, శ్రీ. శ్రీ. తరువాత పేర్కొనవలసినవాడు. ఇతడు బుద్ధిపూర్వకంగా పుణ్యాన్ని విసర్జించినట్లు, సౌందర్యాన్ని విడిచిపెట్టినట్లు తానే చెప్పుకొనినాడు♦. ఇతని దృష్టిలో "సంఘం - మనకళ్ళకు గంతలు కట్టి మన కాళ్ళక్రిందనే, ఒక కత్తులబావి త్రవ్వుతున్నది;" దీనినుంచి తప్పించడానికి 'సత్యము, శాన్తము, శివము, సౌందర్యము అయిన ఒక సమస్త జగత్కల్యాణ సృష్టికోసం విధ్వంసకు దీక్షా కంకణం' ధరించినానంటాడు; తన కృతులకు గ్రంథాకృతి ఇయ్యక పోయినప్పటికీ, అనిసెట్టి మొదలైన నవ్యకళా పరిషత్సభ్యులకూ - ఇంకా ఇతర అభ్యుదయ రచయితలకూ ఆవేశాన్ని (Inspiration) అందించిన గౌరవం దక్కించుకొనిన అభ్యుదయకవి ఈతడేనని తెలుస్తుంది. ఏమైనా ప్రతిభ ఉన్నంతగా ప్రచారం ఇతనికి లభించలేదనే చెప్పవలె. స్థిరంగా ఉండి ఏమార్గానా నడవక పోవడముకూడ కొంత కారణమేమో మరి !

---

* మానవ మేధస్సుకు సంకెళ్ళను తగిలించిన గత సాంఘిక శిలాశాసనం పడగొట్టను పగిలిన నానిప్పుల కంఠం పలికిన విప్లవగీతం ప్రపంచాన్ని పసిఫిక్ రంగంగా పగిలించిన నాగీతం . . . కదలని సమాజ హిమాలయంలో కదిలే నవకాంతి బాడబాగ్ని మండించిన నాగీతం . . . యుగాలనుంచీ నడిచే నియమపురైళ్ళకు పట్టాలను పీకేసిన నాగీతం . . . శ్రామికజనఫాలంలో ఎండని ఘర్మజలం చల్లనిచేతులతో తుడిచిందట. వర్గరహిత సంఘస్వర్గానికి పూలనిచ్చెనలు వేశిందట . . . నవలోకం చూపిందట . . . జీవితాన్ని విహంగం చేసిందట !" అంటాడు. —'నయాగరా'

♦ "నాసాహిత్యం ఒక విప్లవం. నాసాహిత్యం ఒకవర్తమాన సంఘ వ్యతిరిక్తతా ఉద్యమం. నాసాహిత్యం పాపంకోసం పుణ్యాన్ని విడిచిపెట్టింది వికృతత్వంకోసం సౌందర్యాన్ని విడిచిపెట్టింది. పాతాళంకోసం ఆకాశాన్ని పరిత్యజించింది. నాసాహిత్యం సమాజ బాహ్యులైన అభాగ్యుల జీవన వటవృక్షపు పాపచ్ఛాయలో కూర్చొని 'ఈపాపచ్ఛాయ ఎందుకుంది' అనే ప్రశ్ననుసరించి తపస్సుచేసింది .."

—రామదాసు (ఆంధ్రరాష్ట్రం 4.1.1948).

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

ఈ ధోరణి రచయితలలో పిఠాపురమునకు చెందిన ఆవంత్స సోమసుందర్ (జననము 1924) అన్నయువకు డెన్నదగినవాడు; యదార్థజీవితంలో 'బూర్జువాల' నిరంకుశత్వాన్ని నిరసిస్తూ, 'కుబేర లోకం సమాధిపై పేద జనుల కుచేలలోకం' నిర్మించవలెనని ఉద్బోధిస్తూ, కవితావేశముతో విప్లవాన్ని వర్థిల జేసిన తీవ్రవాణి ఇతనిది; తెలంగాణా ప్రజా సమర సందర్భాన 'నైజాం నాజినాన్ని' డీకొన్న "వజ్రాయుధ" పాణి ఇతడు; యుగధర్మం చైతన్యమనీ, జన హృదయములో పోరాటమున్నదనీ గుర్తించి తిరుగుబాటు తెచ్చిన 'విప్లవకవి' ఇతడు. "లేని వాళ్ళ నరాలరక్తం సారా త్రాగి త్రాగి మత్తెక్కిన కలవారల పొగరుమోతు లోకం రేపో



సోమ సుందర్

యెల్లుండో కూలిపోక మానదని, అపుడు ఈ జీవితం బరువులు - అపచారాలు - గాయాలనుంచి విమోచనం పొందుతుందని" విశ్వసించినవాడు. 'ధనస్వాములు దేవుని కొనివేశా'రని, 'దేవుని శ్రవణ పుటమ్ముల కరగించిన సీసం పోశార'ని అంచాతనె పేదల అన్నార్తుల దీనారవముల శ్రవణాలకు చేరువకానీయని "చెవుల్లేని కారురాతి దేవుడు గుండెలేని బండవెధవ దేవుడ"ని గుర్తించినా డితడు. 'దినమంతా రక్తం ధారవోసి పరిశ్రమించే దీనుల ఒక్కటిగా...సమీకరించుటకోసం - నిర్దయగా పరాన్నభుక్కుల హతమార్చుటకోసం - వర్గరహిత స్వర్గమ్మును స్థాపించుటకోసం" - కాంక్షించినట్లు అదే తనతీరని తపస్సన్నట్లు తెల్పుతున్నాడు. ఈరకమైన భావాలను అభ్యుదయ రచయితలందరూ ఇంచుమించుగా వెలిబుచ్చుతూ వచ్చిన సోమసుందర్ రచనలలో కవివాణి, కవి హృదయం అధికంగా

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

కన్పిస్తవి; అలంకారాలు, కవి సమయాలు, సాంకేతికాలు, రాయప్రోలు బసవరాజుల ధోరణులు కన్పిస్తూ ఇతని రచనలు భావకవిత్వానికీ, అభ్యుదయ ధోరణికీ (రచనా సందర్భాలలో కొంత) వంతెన వేస్తున్నవా అనిపిస్తున్నవి *. తన "వజ్రాయుధా"న్ని తన "భావంలో భావమైన భావనకి" అంకితము చేసుకొనడము వలనకూడ సోమసుందర్ అభ్యుదయమార్గాన నడుస్తున్న భావకవే కాని చాలమందివలె, కేవల 'విప్లవ రచయిత' మాత్రంకాడని ఋజువవుతున్నది.

ఈ అభ్యుదయధోరణి అతివాస్తవిక ధోరణినుంచి వచ్చినదని తెలుపుతూ శ్రీ. శ్రీ. శిష్ట్లా, నారాయణబాబు, రుక్మిణీనాథశాస్త్రిగారలు "తద్వంశపురుషు"లనీ, (మొదటి తరంవాళ్ళనీ)- రెండవతరానికి చెందినవారు అనిసెట్టి, రామదాసు, ఏల్చూరి, ఆరుద్ర మొదలైనవారనీ - ఇందులో మూడవతరంవారు (రెంటాల మొదలైనవారు) కూడ వస్తున్నారనీ వీరు తమ "ప్రవర"లో ♦ చెప్పుకొంటున్నారు. శ్రీ. శ్రీ. మేనల్లుడైన "ఆరుద్ర"ని (భాగవతుల శంకరశాస్త్రి: జననం 1925)

---

* ఆకాసువు మాలా సౌరభ మిది పీడగేను - నీహృదయం నెత్తురు చిందిన గడ్డయి, తుఫానులో రాలిన జీర్ణపత్రమై - ఆతారను పీక నులిమి చంపిందేదో చీకటి. చీకటి పిశాచి చచ్చెను; తాటకివలె, పూతనవలె, మేరువుగా శవంపడెను - పాపం లోకం కోపం విసరినశాపం" - మొదలైనవాటిలో అలంకారాలపైన, ఉక్తి వైచిత్రిపైనా ఈకవికిదృష్టి ఉన్నట్లు స్పష్టం.

"తల్లీ ఏడవకమ్మా! మళ్ళీ జన్మన్నది మాకుంటే చల్లని నీకడుపున జన్మిస్తాం", అన్నపుడు రాయప్రోలూ, "పోరండి బ్రతుకుకై, పోరండి పుడమికై, పోరండి స్వేచ్ఛకై" అన్నపుడు బసవరాజూ కన్పిస్తున్నారు.

♦ రెంటాల "సంఘర్షణ"కు నారాయణబాబువ్రాసిన 'ప్రవర'ను చూడండి.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

రమణారెడ్డినీ, మరికొందరినీ వీళ్ళలో వీరు ఆకాశానికి ఎత్తివేస్తున్నారు; 'త్వమేవాఽహమ్' (కళాకేళి ప్రచురణం) పుస్తకానికి టిప్పణి వ్రాస్తూ "ఆరుద్ర" ఉన్నాడు గనుక ఇక తాను పద్యాలు వ్రాయకపోయినా పర్వాలేదని శ్రీ. శ్రీ. అంటున్నాడు. అంటే 'ఆరుద్ర' ఈ ధోరణి రచయితలలో శ్రీ. శ్రీ. నే మించిన మొనగాడన్నమాట; వాస్తవికులు, అతివాస్తవికులూ ఐనా వీరతిశయోక్తిని మాత్రం వదలలేదనిపిస్తుంది! 'ఆరుద్ర' తెలంగాణ విప్లవాన్ని, సామ్యవాద వ్యవస్థను 'త్వమేవాఽహమ్' రచనకు భిత్తికలు (Background) గా గ్రహించినాడట. కావచ్చు; కాని వీరనుకునే ప్రజాసామాన్యానికిది అర్థంకాదని చెప్పవలె! తన రచనలలో (రేడియోనాటికలలోకూడ) "కాలం గురించి తన గాఢజిజ్ఞాస"ను తెలియజేస్తూ అన్నిటా సంప్రదాయాన్ని 'ఛిద్రం' చేస్తూ భాషలో అన్యదేశ్యాలను అపరిమితంగా వాడుతూ "టెక్నికే" ప్రధానం చేసుకొని వ్రాస్తున్న 'ఆరుద్ర' వీరందరి తలల్లోనుంచి దూరి వచ్చిన అభ్యుదయరచయిత అని మాత్రం అనిపించుకొంటున్నాడు! *

• పరస్పర మభినందించుకొంటూ, ప్రశంసించుకొంటూ ఉండే సంఘమని (Mutual admiration Society) వెనుక భావకవులనన్నట్లే వీరినిగూర్చికూడ అనేవారు ఈ కాలానికి బయలుదేరినారని గమనిస్తాము. అంతేకాకుండా ఎంత అయోమయంగాను అర్థంకాకుండాను (అదంతా టెక్నిక్ అంటూ) వ్రాస్తే అంత గొప్ప అతివాస్తవిక కవి అనీ, ఎంతగా ఆవేశంతో కేకలూ బొబ్బలూవేస్తే అంత గొప్ప అభ్యుదయకవిఅనీ అనే క్రిందికి దిగిపోయిన వీ రెండు ధోరణులున్నూ! అందుకనే అసంఖ్యాకులు అభ్యుదయరచయితలు బయలుదేరినారు; రచయితకాని వాడిదేపాపం! వ్రాసినదల్లా అచ్చులో అగుపించేందుకు అనువైన కాలమైను! ఏదిగుబ్బమో ఏది గాడిదో చూడరాని సామ్యదృష్టి ఫ్యాషనైపోయె! ఎవరినేమని అంటాము? అన్నీ ఆణిముత్యాలే.

* "Confusion ముట్టడించి Anxiety గుప్పిటనుంచి, స్వర్గారోహణం సమయంలో Two-way Switch మీదనుంచి, ఆర్పేస్తారన్న భయంనుంచి, నిరుత్సాహము నిషానుంచి, విషాదం బారినుండి, వినాశం దారినుండి మము బ్రోచే వారెవరూలేరా" అనే ప్రశ్నకూ నిరాశకు "వీల్లేదిదుగో సామ్యంఖిల్లా మనదేజగం ఆఖేదం అయితే అల్లా కూడా సామ్యం వీల్లేదయ్యా దొరాకవీ ఇకరయితే" అంటున్నాడు. మేనమామపోలిక ఎక్కడకు పోతుంది? ! 'ఆరుద్ర'కొరకరానికొయ్య' అయినా ఈయుగాన బలవత్తర కంఠాలలో అతనిదొకటి కనుక గమనించవలెనని అంటాడు సోమసుందర్.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

తెలంగాణము అభ్యుదయకవిత్వధోరణికి అప్పుడుఅనుకూలమైన వాతావరణము కల్గిఉన్నది; ప్రజాప్రబోధం అవసరమైనది అక్కడ. తెలంగాణా ప్రజాసమరాన్ని వస్తువుగా చేపట్టిన అభ్యుదయకవు లెందరున్నా, వారిలో చాలమంది దూరానఉండి రాళ్లు రువ్వినవారే! అలాకాక, ప్రత్యేకంగా తాను తెలంగాణ ప్రజానాయకుడై, ప్రజాకవి అయి ప్రబోధించి త్యాగముచేసి, జైలుకు వెళ్ళిన దేశభక్తుడు కాళోజీ నారాయణరావనే (జననం 1904) న్యాయవాది. అందుకనే ఇతడు అసలైన అభ్యుదయకవి; చేతలోను వ్రాతలోను విప్లవకారుడు. రజాకార్లదురంతాలను నిరసిస్తూ తత్ప్రభుత్వాన్ని ముఖాముఖి ఎదుర్కొన్న యువకవిధీరుడితడు *. అక్కడ ప్రజోద్యమాన్ని ♦ సంస్కార వాంఛనూ దీప్తిమంతముచేసిన విప్లవకవి; పాటలువ్రాసి, వాటిని

---

* "నల్లగొండల్లో సాయుధశక్తుల నగ్ననృత్య మింకెన్నాళ్ళ"ని ధట్టించినాడు. "కత్తులం దూనుకువచ్చేవారితో మెత్తని మాటలు ఎందులకు? చీటికి మాటికి చిరచిరలాడువారిలో స్నేహభావన మెందుల"కంటాడు. "హద్దుమీరి అధికారవర్గము ఆడిన ఆటలు చాలింక; రాజుపేరట అరాచకమునకు జరిగిన పూజలు చాలింక; పాలనపేరట పల్లెపల్లెలో జరిగిన పాపము చాలింక; పేదల సర్వస్వముతో ధనికులుచేసిన చేరము చాలింక; విచ్చల విడిగా ప్రాణమానముల పాడిన వేలము చాలింక; . . . నిక్కుచు నీల్గుచు నిరంకుశత్వము చేసిన నృత్యము చాలింక. కాలము వ్యర్థము చేయగ కళయని వ్రాసిన కైతలు చాలింక; కైతచేత మేల్కొల్పకున్న కాళోజీ కాయమే చాలింక" అన్న ధోరణిలో ఇతని దేశభక్తి ఎంత అకుంఠితమైనదో, లోని వేదన ఎంత తీవ్రమైనదో అవగతము కాగలదు.

♦ "అవనిలో జరిగేటి అవకతవకల"కు ఇతని రచనలు కొరడాపెట్టువంటివి! సమకాలిక రాజకీయాల్లోని ఒడుదుడుకులను, నాయకుల తప్పులను, ప్రభుత్వాల దౌర్జన్యాలను సంఘములోని అవినీతినీ, కపటాన్నీ ఈయన కనికరం లేకుండా విమర్శిస్తాడు . . . అభ్యుదయ కవిత్వానికి ఉండవలసిన ప్రయోజనమూ, ఆనందమూ (?) ఈయన కవిత్వంలో తప్పకుండా ఉంటాయి . . . — 'ప్రత్యూషనుంచి.'

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

ప్రజాముఖాన† విన్పించి నాటి ప్రభుత్వం డొక్కలో బల్లెమును గ్రుచ్చ



కాళోజీ నారాయణరావు

డములో 'కాళోజీ' రెండవ 'గరిమెళ్ళ' అనే చెప్పవలె. ఇతనిది తీవ్రమైనవాణి ; వాక్చాతుర్యము : వ్యంగ్యము – అధిక్షేపము – మృదుల హాస్యము ఇతని రచనలలో కన్పిస్తూ ఉంటవి. చూడడానికి సన్నగా ‡-వేషములో మహారాష్ట్రీ డిలాగా కన్పించినా, తీవ్రమైన కవితావేశము దేశభక్తిగల ఆంధ్రుడని ఇతనిరచనల వలన తెలుస్తున్నది. భాగ్యనగరములో 'వైతాళిక సమితి' స్థాపించి, "కాళోజీకథల"ను ప్రచురించి, గోలకొండ మొదలైన పత్రికలలో విప్లవ గీతాలను, సంస్కార గేయాలను వెలువరించి, ఉర్దూ భాషా కవిత చెప్పి, సారస్వతరంగంలో స్థానం గడించిన 'కాళోజీ' ముఖ్యముగా గేయ కవిగా (సాధించిన ప్రక్రియనుబట్టి), విప్లవకవిగా (అనుసరించిన విధానాన్నిబట్టి) తెలంగాణములో గణన కెక్కుతున్నట్లు గమనిస్తాము.

---

† "ఈయన గేయములు ప్రజల నాకర్షించినట్లుగా మరియెవరి గేయములు ఆకర్షించలేదు. సంస్కరణల గురించిన గేయములకు తెలంగాణమున కలిగిన బహుళ ప్రచారము నిరుపమానమైనది . . ."

— దేవులపల్లి రామానుజరావు

‡ ". . . బక్కపల్చగా, ఎత్తుగా, పొడుగ్గా ఉంటాడు. హైదరాబాదులోగాని, ఒరంగల్ లోగాని ఏ భిక్షువువంకనో, దీనవదనమైన ఏ వృద్ధురాలివంకనో జాలిగా చూస్తూ ఒక మనిషి మీకు ఎవరైనా కనపడితే అతడే కాళోజీ ఏమోనని అనుకోటంలో తప్పలేదు ; పదింట తొమ్మిదిపాళ్లు అతడు కాళోజీ అయి ఉంటాడు . . . దుఃఖితుల బాష్పప్రవాహాళికరాళి ఈతని కనుగుంటలలోపడి నిలచిపోయినది . . . ఈతడు అచ్చమైన ప్రజాకవి"

— మునిమాణిక్యం (కృష్ణాపత్రి)

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

మరికొందరు:

పైన పేర్కొన్న వారేకాక నేడు అభ్యుదయపథాన నడుస్తున్న యువరచయితలెందరెందరో బయలుదేరినారు. చాలమంది రచనలలో ప్రత్యేకత లేక పోవడము, కేవలం అనుకరణమే కన్పిస్తూ ఉండడము గమనింపదగిన అంశం! సమకాలిక సాంఘిక రాజకీయ అన్యాయాలను ఖండించి నవసమాజమును స్థాపించడము, ప్రజల నుద్బోధించడము అందరి రచనలలోను సమానంగా ఉన్న ధోరణే; లోని ఆవేదనకు, ఆవేశానికీ తగిన వాక్పటిమ లేకపోవడము, వాక్పటిమకు తగిన అంతశ్శుద్ధి లేకపోవడము, ఇవి ఉంటే కవిత్వాంశము కొరవడడము కారణాలుగా చాలమంది రచనలు గణనీయములు కాకపోతున్నవి; ఆమధ్య భావకవిత్వం ఫ్యాషనైపోయినట్లే ఈ కాలానికి (1950) అభ్యుదయ ధోరణి ఫ్యాషను క్రిందికి దిగి పోతున్నట్లు కన్పిస్తుంది. చాలమంది రచనలు పత్రికలలోనే నిలిచి పోయినవి; కొద్దిమంది ఇపుడిపుడే తమ రచనలకు గ్రంథాకృతి నిస్తున్నారు; అక్కడక్కడ వీరి రచనలలో తళుక్కుమని ప్రతిభ కన్పిస్తూనే ఉన్నది. అయితే ఈ ధోరణి రచనలు గతానుగతికములయి పోతున్నట్లు మాత్రం గమనిస్తాము; ప్రజాకవిత్వమంటూ ప్రజల కర్థముకాని ఇంగ్లీషుపదాలు సంస్కృతసమాసాలు, విజాతీయ వాక్యనిర్మాణరీతులూ, శబ్దార్థాలంకారాలు, అధికంగా పొందిస్తూ అహంభావాన్ని ప్రకటించే రచయితలెక్కువై పోయినారు; అంటే వస్తువులో భిన్నతేకాని, ప్రయోజనాన్ని గమనించనివే అనేకుల రచనలన్నమాట; అందుకనే వీరిలో వీరికి తగవువచ్చి "అభ్యుదయకవిత్వం" "ప్రజాకవిత్వానికి" భిన్నమనే అభిప్రాయం ఒకటి బయలుదేరినట్లు గమనిస్తాము. 'నయాగరా' కర్తలలో ఒకడైన కుందుర్తి ఆంజనేయులు* (జననం 1922) అట్లాకాక

---

* ఇతడు విశ్వనాథకు (1940-42) శిష్యుడై మొదట 1937 మొదలుకొని కొంతకాలము భావకవిత్వ మార్గాన నడిచిన ప్రేమతపస్వి అనీ 1942 నుంచి శ్రీ. శ్రీ. ప్రభావానికి లోనై అభ్యుదయ రచయితగా పరివర్తనం పొందినాడనీ తెలుస్తుంది.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

ఈ మార్గమును కొంత అర్థంచేసుకొన్న అభ్యుదయ రచయితగా కన్పిస్తున్నాడు; సమకాలిక రాజకీయసంఘటనలను ♦ శక్తివంతమైన ప్రజలభాషలో ఎరుగజేసి వారిని ప్రబోధింపజూచిన అల్పసంఖ్యాకులలో 'సుందు ర్తి' ఒకడు. ఈ విషయాన్ని ప్రజాశక్తి-అభ్యుదయ-జ్యోతి-పత్రికలలో కనబడే యితని రచనలే ఋజువు చేయుగలవు‡; భావన కన్నా, నాస్తవిక కథనం ఇతని వచనాలలో చూస్తాము. రెంటాల గోపాలకృష్ణ * ప్రచురించిన (1950) "సంఘర్షణ" అనే పుస్తకము కూడ ఈ శ్రేణికి చెందినదే. అనిసెట్టి, రామదాసుల రచనల ఛాయలే ఇందులోను కన్పిస్తున్నవి. 'నాగేయం జడతమీద పగబట్టిన పెను సర్పం' – 'లోకంలో శోకించే పతితుల ప్రాణాలన్నీ నాపాటల వృక్షంపై పక్షులుగా విశ్రమించు' – నా కావ్యజ్యోతి కాంతిలో నర హృదయం వెతుకుతాను' – అనడములో అభ్యుదయ ధోరణివాడైనా "పంటచేలో మంచెపైనా పరిగపిట్టల పారద్రోలే కాపుకన్నెల వలపు కులుకుల తళుకుచూపుల కొరిగిపోతు" వెన్నపూస అయిపోతున్నాడు! అందుకనే అక్కడక్కడ భావకవిత్వధోరణి వదలనట్లు కన్పిస్తా డిత డనడము.

♦ 'మన్యంలో' – 'యుద్ధకాలం' – 'ఆకలియాత్ర' - మొదలైనవన్నీ ఆవేదనా పూరితాలు; ‡ 'శ్రామికులను దోచుకునేసంఘస్థితి పోవాలని సమాజంలో రివల్యూషన్ రావాలని పోరండి! - జగమొక సమష్టికుటుంబంగా చేసేందుకు వీలున్నది - మానవత్వం హింసకు తల ఒగ్గదనీ, మనిషిబలం ఏనాటికి తగ్గదనీ నాకు తెలును - "వీరంద రచనలలో కవిత్వంకన్న ఉపన్యాసధోరణే కన్పింస్తుందని గమనిస్తాము. "కూటికోసం దుర్నీతులు, కోటీశ్వరుడి రాతిగుండె ప్రాణానికి మానానికి కరువుల్లో తల కొరుపుల నశించాలి! నశించాలి!" అనే వచనాలలో అభ్యుదయదృష్టి కన్పిస్తూనే ఉన్నది.

* "... వీరి కవిత్వంలో వింతవింత పోకడలు, వివిధగమకాలు, రాగంబాణీ, తానంమీటూ కనబడతాయి. ఈ కావ్య సంగీతంలో ప్రతిశీర్షి కాకూడా ఎత్తుపల్లాలలో మానవసమైక్యత, అనేక ప్రతిధ్వనులతో ఎలుగెత్తి చాటుతుంది" అని మెచ్చుకున్నాడు నారాయణబాబు.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

ఈ అభ్యుదయ మార్గాన భావకవులుకూడ అనేకులు నడుస్తూ వచ్చినట్లు గమనించవలె; అందులో ముఖ్యుడు అడివి బాపిరాజుగారు: మతవిప్లవము, ఆంధ్రుల దైన్యము - కూలీలు - వస్తువుగా ఈయన అనేక గీతాలను (1947 లో) వ్రాసినాడు; "ప్రతిభ"లో బాలగంగాధర తిలక్ "మాగ్నాకార్టా"† తీవ్రధోరణికి చెందినదే; దేశస్వాతంత్ర్యము వచ్చిన తరువాత దానితోపాటు వచ్చిన దుష్ఫలితాలను నిరసిస్తూ అనేక యువకులీ అభ్యుదయధోరణిననుసరించి గీతాలు, నాటికలు వ్రాస్తూవస్తున్నారు; ఆనందవాణి - ఆంధ్రరిపబ్లిక్ - సారథి - గోలకొండ - కాగడా - స్వతంత్ర - మొదలైనపత్రికలలో చాల వాటిలో ఈ రకపు రచనలు ప్రచురితాలవుతూ వచ్చినవని

---

† మేం మనుష్యులం
మేం మహాన్సులం
గుండె లోపలిగుండె కదిలింది
తీగ లోపలితీగ సవరించి

పాటపాటకి లేచు కెరటంలాగ
మాటమాటకు మ్రోగు కిన్నరలాగ
మేం ఆడుతాం మేం పాడుతాం
మేం ఉపాసకులం మేం పిపాసువులం
భూమి అంచుల వెలుగు తెరకట్టి
తారకలగతి కొక్క శ్రుతిపెట్టి

పాటపాటకి కొండి దారంలాగ
మాట మాటకి మందు దూరంలాగ
మేం సాగుతాం మేం రేగుతాం
మేం నవీనులం మేం భావకులం

పాతలోకంగుండెలో శతఘ్ని పగిలించి
భావికాలం చంద్రకాంతశిలలకరగించి
పాటపాటకి సోకు స్వర్గంలాగా
మాటమాటకు దూకు సింహంలాగా
మేం నిలుపాము మేం పిలుస్తాము
మేం మనుష్యులం మేం మహాన్సులం
మాకుదాస్యంలేదు మాకుశాస్త్రంలేదు
మాకు లోకం నొక గీటురాయి
మాకు కరుణ చిగురుతురాయి

* * *

మేం పరపీడన సహించం
మేం దివ్యత్వం నటించం
గాలి గుజ్జుఫుజాలు విదిలించి
పూలవర్షం భువిని కురిపించి...
మేం నిలుస్తాము

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

గమనిస్తాము ; చాలమంది రచనలు గ్రంథరూపం దాల్చలేదనే చెప్ప వలె ; అయినా ఎందరెందరో మార్గాన సంచరించి తమలోని వేదనను, కరుణనూ గీతాలద్వారా వెలిబుచ్చినారో లెక్క లేదు ; నవకుమార్ 'ఖబడ్దార్ నైజాం' – పెనుమర్తి కామేశ్వరరావు 'కబేళా' - సూరిశెట్టి జగ్గయ్య 'రైతోడా' - బాలాజీ 'ముద్దరాలు' - యర్రోజు మాధవాచార్యులు 'అద్వైతం' - ధవళా శ్రీనివాసరావు 'మత మూఢ్యం' - వెల్దుర్తి మాణిక్యారావు 'క్విట్ ఇండియా' - శ్రీకృష్ణ 'తెలుగోడా'♦ – తుమ్మల వెంకట్రామయ్య 'లంగరెత్తు'–ఆంజనేయ ప్రసాద్ 'కదలండి' – ధనకుధరం వెంకటాచార్య "ప్రజాసముద్రం పొంగింది", "పిడుగుదెబ్బ" - భాగి నారాయణమూర్తి 'స్వాహా'- పొట్లపల్లి "జీవితము" – ఏల్చూరి 'ప్రజాశక్తి' - ఓగేటి శివరామ కృష్ణ 'ముక్తేదోయ్' - గడియారం రామకృష్ణశర్మ 'అగమ్యాంధ్ర'- చిరంజీవి 'దేశంమాట్లాడింది' అన్న గేయాలూ–కొనకళ్ల వెంకటరత్నం గీతాలు - చదలవాడ పిచ్చయ్య గీతాలు - వట్టికొండవారి పదాలు- 'క్రాంతిగీతాలు' - మొదలైనవెన్నో ఈ అభ్యుదయ ధోరణికి చెందిన గీతాలై తత్కర్తలను ఈ మార్గాను యాయులనుగా తెలుపుతున్నవి.

కంభంపాటి సత్యనారాయణ "ఏం చేయాలి" (లెనిన్‌ది)- మానేపల్లి తాతాచార్య "రష్యన్ సమస్య" - నిడమర్తి ఉమారాజేశ్వరరావు 'కమ్యూనిస్టు సూత్రాలు' - గద్దె లింగయ్య "ముగ్గురు మిత్రులు" (గోర్కీది) - క్రొవ్విడి లింగరాజు 'అమ్మ' (గోర్కీది) - కంభంపాటివారి 'నేటి సోవియట్ యూనియను'- నిడమర్తి 'వింతమనస్తత్వం' (గోర్కీది)-మహీధర సోదరులగ్రంథాలు- ప్రయాగ 'ఇటలీ కథలు' (గోర్కీది) - చెకోవ్ కథలు-త్రిలింగ పబ్లిషింగ్ కంపెనీవారి ఆర్థికశాస్త్రముపైనగ్రంథాలు (కర్త రామారావు)- నార్ల వెంకటేశ్వరరావుగారి "కొత్తగడ్డ" అనే నాటికలసంపుటి- అభ్యుదయ కథలు - పి. వి. రాజమన్నారుగారి "ఏమి మగవాళ్లు"

♦ దీనికి మంచి ప్రచారం దేశంలో లభించినది.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

అన్న నాటికలసంపుటి - కొండముది గోపాలరాయశర్మ వ్రాసిన “న్యాయం, ఎదురీత, ఏకదేశం” అన్న నాటికలు - పులుగుండ్లవారి తుఫాను-ఆత్రేయ వ్రాసిన ‘N. G. O.’ - ప్రగతి - ‘పవిత్ర సంకల్పం’ మొదలైన నాటకములు - సుంకర సత్యనారాయణ, వాసిరెడ్డి భాస్కర రావులు వ్రాసిన ‘ముందడుగు’ ‘మాభూమి’ నాటకాలు-బొల్లిముంత శివరామకృష్ణ వ్రాసిన ‘తెలంగాణనాటిక’-అనేక టాల్‌స్టాయి చెకోవ్ అను వాదాలు - వర్చా దుర్గాప్రసాదరావుగారి ‘గెలుపు మనదే’ - పాలగుమ్మి పద్మరాజుగారి ‘యుగసంధి’ (టూర్జెన్యోవ్‌ది) మొదలైనవి - ప్రజాశక్తి - ప్రగతి ప్రచురణలు - కళాకేళీ ప్రచురణలు - ప్రజాసాహిత్య పరిషత్తు ప్రచురణలు - మొదలైన పుస్తకాలెన్నెన్నో ఈ కాలాన ప్రచురితాలై ప్రజావాఙ్మయాన్ని అభివృద్ధి పరుస్తున్నవని గమనిస్తాము. ఈఉదాహరించిన పుస్తకాలలో కొన్ని రాజకీయసిద్ధాంతాలను సాక్షాత్తుగా ప్రచారం చేసేవి; మరికొన్ని తత్సూత్రాలనే కావ్యపరముగా అందించేవి కన్పిస్తవి. రాజకీయాలకు సాహిత్యంలో ఎంత స్థానము ఉండవచ్చుననే ప్రశ్న ఉదయించడముకన్న ‘రాజకీయాలే సాహిత్యం’ అనేటంతగా అవినా భావసంబంధం ఏర్పడి పోయినట్లే రచనలు తెలుపుతున్నవి.

అభ్యుదయనాటికా రచయితలలో అగ్రగణ్యులైన నార్ల వెంకటేశ్వరరావు (ఆంధ్రప్రభ సంపాదకుడు) పి. వి. రాజమన్నారు (మద్రాసు ప్రధాన న్యాయమూర్తి) - ఆత్రేయ మొదలైనవారి రచనలలో ప్రచారధోరణి ఉన్నా కావ్యత్వం కొంత కాశ పోయినా కొంత కన్పిస్తునే ఉన్నది; సుంకర సత్యనారాయణ - వాసిరెడ్డి భాస్కరరావు - బుచ్చిబాబు - శివరామం - రుక్మిణీనాథ శాస్త్రి - కవికొండల - గోపాలరాయశర్మ - కోదండరామశాస్త్రి - పంతుల- రా. సీ. ఆంజనేయశాస్త్రి మొదలైన వారెందరెందరో సమకాలిక సాంఘిక సమస్యలను సన్నివేశాలను వస్తువుగా స్వీకరించి ఈ అభ్యుదయ ధోరణిలో నాటికలు “స్కెచెస్” అనేకం వ్రాస్తూ

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

వస్తున్నట్లు గమనిస్తాము; గేయరచనలలో సాధించని కావ్యగౌరవం కొంతవరకీ మార్గరచయితలు నాటికలలోను, బుర్ర కథలలోను, కథలలోను కొంతవరకు సాధించగలిగినారని అనవచ్చు; అభ్యుదయ ధోరణిలో పద్యకావ్యాలుకూడ వచ్చినవి; అందులో గంగుల శాయిరెడ్డి వ్రాసిన 'కాపుబిడ్డ' - నాగభైరవ శివరామకృష్ణ* వ్రాసిన 'విద్యుల్లత' - మొదలైనవి కొన్ని; అభ్యుదయధోరణి ఇంచుమించుగా ఈమధ్య బయలుదేరిన పద్యకవుల రచనలలోకూడ కన్పిస్తూనే ఉన్నదనవలె; ఆదృష్టివలన తత్కాలానికి సామాన్య ప్రజాదరాన్ని పొందగలుగుతున్నవే కాని యీ రచనలు కావ్య గౌరవాన్ని సంపాదింపలేక పోతున్నవని పరిశీలనమువలన తెలుస్తున్నది. ఈనాటి కథలలోకూడ ఈధోరణికి చెందిన భావాలు బాగా ప్రతిబింబిస్తున్న వనవచ్చు. కొడవటిగంటి కుటుంబరావు♦ - వెం. చా. శా.

---

* ఈయన 'సాహిత్యశిరోమణి'. "అభ్యుదయరచన" మనే పుస్తకమువ్రాసి ఏతన్నిర్వచనము చెప్ప ప్రయత్నించినాడు. ఈయన 'విద్యుల్లత' కభిప్రాయాన్ని ఇస్తూ విశ్వనాథ వారన్నవిధం చూడండి: "సామ్యభావమందా? అభిలాష; పూర్వాంధ్రౌన్నత్యమందా ? అభిమానము, గౌరవము...కవి కొంతమేరకవి, కొంత మేర సాంఘిక తత్వవాది అగుచున్నాడు. కాని వీరిలో కవి ప్రబలుడు..." అభ్యుదయరచయిత అయినా ఇతడు భావకవిగా కన్పిస్తూ ఉండడమును గుర్తింపకపోము, ఈ ఖండకావ్య సంపుటిలో! జంధ్యాల పాపయ్యశాస్త్రిగారుకూడ ఈ ధోరణికి మోజు పడినవాడేనని "అరుణ కిరణాలు" 'విజయశ్రీ' ఇత్యాది అతని రచనలలో కన్పిస్తాడు.

♦ ఇతడు (జననం 1909) పేరు ప్రసిద్ధికెక్కిన కథకులలో ఒకడు: ఇతని రచనలు 'స్కెచెస్' అనిపించుకుంటవై చాలభాగము. ఇతడు వాస్తవికవాది; తీవ్రవాదుల స్నేహంకలవాడున్ను భారతి - ప్రతిభ - స్వతంత్ర - మొదలైన అనేక పత్రికలలో కథానికలు, నవలికలు వ్రాస్తూ, సహాయ సంపాదకత్వాన్ని వహిస్తూఉన్న అభ్యుదయ మార్గగామి. "కాలభైరవుడు - మోడివాడు - కవిగాట్టు - నిలువనీరు - ఆడబ్రతుకు - మారుపేర్లు - కులంలేని మనిషి" - మొదలైన ఇతని పుస్తకాలు ప్రజాదరాన్ని చూరగొన్న "యువ ప్రచురణములు".

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

(చావలి వెంకటశాస్త్రి)-కేశవస్వామి-పొట్లపల్లి రామారావు-బలివాడ కాంతారావు - రాయప్రోలు సీతారామాంజనేయశాస్త్రి - శివరాజు వెంకటసుబ్బారావు-గోఖలే- కె. లింగరాజు-చాగంటి సోమయాజులు-'అమరేంద్ర'-తెన్నేటి సూరి - రాంషా - మొదలైన వారెందరెందరి రచనలలోనో సమకాలిక సాంఘిక సమస్యలు, సంఘర్షణలు చిత్రితములై కన్పిస్తున్నవి. వీరి నందరినీ ఈమార్గాను యాయులనే చెప్పవచ్చు.

రష్యా వ్యామోహ మొకప్రక్కన మన దేశమున ప్రబలమై వ్యాపిస్తూ వచ్చినట్లు గమనించినాముగదా; ఇలా "కమ్యూనిజము" రైతుల, కూలీల నాకర్షించి వారి నాకట్టుకొంటూ వస్తుంటే, దీన్ని ఆక్షేపిస్తూ వచ్చిన "రాడికల్ డెమొక్రెటిక్ పార్టీ" దృక్పథమంటూ ఒకటి యం. యన్. రాయ్ నాయకత్వాన (రాయిజం) బయలు వెడలి విద్యావంతుల నాకర్షింప సాగినదనికూడ గమనించవలె. ఆంధ్ర ప్రాంతాన దీనికి (తెనాలి కేంద్రముగా) అబ్బూరి వరద రాజేశ్వరరావు-ఆవుల గోపాలకృష్ణమూర్తి - కె. రాధాకృష్ణమూర్తి-గోపీచంద్ - పి. వి. సుబ్బారావు - గవని వెంకటకృష్ణరావు - పద్మరాజు - మొదలైన ఉత్సాహవంతులైన సభ్యుల రచనలవలన ఈఉద్యమం కొంత సంచలనాన్నే కలిగించి దేశములో బలముచేకూర్చు కున్న దనవలె; తెనాలిలోని 'రాడికల్-విహారి' అను పత్రికలు వీరి ప్రచారానికని ఏర్పడినవి; రాడికల్సు-కమ్యూనిష్టులు వివాదపడినారు, రాజకీయంగానే కాక సారస్వతపరముగాకూడ. ఈసిద్ధాంతములతో పాటుగా దేశములో నాస్తికమతంకూడ* ఈకాలానికి బాగా వ్యాపింపజొచ్చిన దని గుర్తించవలె; ఈ సందర్భాన్ని పురస్కరించుకొని వాఙ్మయ

---

* గోపరాజు రామచంద్రరావు మొదలైనవారిందుకు పూనుకున్నవారు.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

మపరిమితముగా పెరిగిపోయినది; "ప్రజాసాహిత్య పరిషత్తు" ప్రచురణములన్నీ రాడికల్ దృక్పథానికి సంబంధించినవే. ఈ దృక్పథముతో రచనలు సల్పిన వారిలో ముఖ్యంగా ఒక రిద్దరినిగూర్చి తెలుసుకొనవలె:

ఈ ధోరణి రచయితలందరిలో జి. వి. కృష్ణరావు గొప్ప ప్రతిభావంతుడు; సంస్కృతాంధ్రాంగ్లాలలో మంచి ప్రవేశము కల్గినవాడు; పద్యము - కథ - నాటిక - నవల-విమర్శ మొదలైన ప్రక్రియలన్నిటిలోను సాధనచేసి గ్రంథములను ప్రచురించిన యువ సాహితీపరుడు; "శివరాత్రి - యుగసంధ్య - చైత్ర రథము - ఆదర్శ శిఖరాలు-కావ్యజగత్తు - జై గంటలు" మొదలైనవి ఈతని కృతులు. వీటినిబట్టి యితడు కవిగా, కథకుడుగా - నాటికా రచయితగా - అన్నిటినీమించి పిల్లలమఱ్ఱివారివలెనే సాహిత్యతత్వ విమర్శకుడుగా పేరు ప్రతిష్ఠలను గడించుకొంటున్నాడని తెలుస్తుంది. రేడియో గోష్ఠులలో పాల్గొంటూ, ఆంధ్రపత్రిక, భారతీత్యాద్యనేక పత్రికలలో తన రచనలను విరివిగా ప్రచురిస్తూ - కొన్ని పత్రికలకు సహాయ సంపాదకత్వాన్ని నిర్వహిస్తూ-సభలలో ఉపన్యసిస్తూ - ఇతడు నేటి ఉత్తమ యువసాహితీపరులలో ఒక డనిపించుకొంటున్నాడని గుర్తింపవలె. దృక్పథములో మార్పు నభిలషించినప్పటికీ, ప్రాచ్య సంస్కృతిని గ్రహించినవాడు కావడమువలన, ఇతడు తన రచనలలో (తదితర తీవ్రవాదుల రచనలలోవలెకాక) కావ్యత్వమును పోషించుకుంటూనే వచ్చినాడు. అందుకనే ఈధోరణివా రందరిలో ఇతడు విశిష్టుడు.

'మార్క్సిజా'న్ని బాగా అర్థము చేసుకున్న యువసాహితీపరులలో కృష్ణరావు తర్వాత గోపీచంద్ ఎన్నదగిన ప్రతిభావంతుడు. ఇతడు 'ఆంధ్రదేశములో నిహిలిస్టు ఉద్యమకారకుడు, సుప్రసిద్ధుడు

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

అయిన కీ. శే. త్రిపురనేని రామస్వామి చౌదరిగారి కుమారుడు;' విశేషముగా చదివిన (బి. ఏ., బి. యల్) వివేకివాడు; స్నేహశీలము కలవాడు; దానితోనే అనేక యువకులను ఆకర్షించి రాజకీయ సారస్వతపథాల నడిపించినవాడు; ఆంధ్రడెమోక్రాటిక్ పార్టీ ప్రధాన కార్యదర్శియై ఎంతో కృషి చేసినాడు; న్యాయవాదవృత్తి రుచింపక పోవడమువలన ఇతనివలన సారస్వతానికి మేలే కలిగినది. తాను వాస్తవికవాది, విప్లవ తత్త్వాభిలాషి కావడమువలన ఈతని రచనలు కూడ ఆ మార్గానికి చెందినవిగానే కన్పిస్తవి. 'బూర్జువా'లను, 'కమ్యూనిస్టు'లను అధిక్షేపించడములో ఇతడు నిరంకుశుడే ననవలె. ప్రజామిత్ర - ప్రజాబంధు - విహారి-వాణి-మొదలైన పత్రిక లన్నిటి లోని తన రచనలవలన ఇతడు కథకుడుగా, నవలాకారుడుగా, విమర్శకుడుగా కీర్తి గడించినాడు. ఈమార్గ రచయితలలో గోపీచంద్ కలము అతినిశితమైనది. "ఆడమళయాళం, భార్యల్లోనే వుంది, దేశం ఏమయ్యేటట్టు, దేవుని జీవితం, ఉభయకుశలోపరి, పట్టాభి సోషలిజం, మార్క్సిజం అంటే ఏమిటి, సోషలిష్టు వుద్యమచరిత్ర, పరివర్తనం, నాస్తికోత్తమ నవల," మొదలైన పుస్తకాలనెన్నో ప్రచురించి రాజకీయాలలోను, సారస్వత రంగములోను మంచి పలుకుబడినే సంపాదించినాడు. ఇటీవల సినిమా రంగములోకూడ ప్రవేశించి, సినిమా కథా రచనలో, తత్సంభాషణలను రచించడములో, దర్శకత్వములో ప్రజ్ఞను ప్రదర్శిస్తూ, తన నూతన దృక్పథాన్ని, సంస్కార వాంఛనూ వ్యక్తీకరిస్తూ ఇతడు నేడుఖ్యాతిగడిస్తున్నాడని గమనిస్తాము.

వీరితోపాటు పాలగుమ్మి పద్మరాజు నెన్నుకొనవలె; గోదావరి జిల్లాకు చెందిన యితడు పా. ప. అనే పొడి అక్షరాలతో తన రచనలను అనేకాలను ఆంధ్రపత్రిక - ప్రతిభేత్యాది పత్రికలలో

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

ప్రచురిస్తూ వచ్చినాడు; రసాయనిక శాస్త్రములో ఎం. యస్సీ పట్టాన్ని పొందిననాడు కావడమేకాక, పాశ్చాత్య సాహిత్యములతో పరిచయము బాగా కల్గిఉన్నవాడు కావడాన తెలుగులో కొంత అలాంటి ధోరణులను తీసుకురా ప్రయత్నించినాడు. ఇతడు మొదట అరవిందుని ప్రభావముగలవాడైనా, రచనలనుబట్టి రాడికల్ దృక్పథము కలవాడై శాస్త్రదృష్టిని పెంపొందించుకొన్న వాడువలె కన్పిస్తాడు; గీతాలు - కథలు - నాటికలు - విమర్శలు అనేకము రచించినవాడైనా ఇతడు ప్రత్యేకముగా రేడియో నాటికాకారులలో గణన కెక్కుతున్నాడని గమనిస్తాము. *

పై యిద్దరుముగ్గురే కాక ఇంకా పలువురే 'మార్క్స' సిద్ధాంతానుయాయులు రచయితలై పత్రికలలో విరివిగా వ్రాస్తున్న యువకులున్నారు. అయితే వారు ప్రాథమికావస్థలో ఉండడము గమనింపదగిన అంశము; ఎలాగైతేనేమి రష్యా వాఙ్మయ మీకాలాన మన భాషలోకి విశేషముగా అనువదితమై వస్తున్నట్లు తెలుసుకొంటాము; ఎప్పుడైతే ఒక రాజకీయ పక్షమువారు తమ సిద్ధాంతములను ప్రచారము చేసుకునే నిమిత్తం వాఙ్మయాన్ని సృష్టిస్తూ వచ్చినారో అపుడే తదితర రాజకీయపక్షాలున్నూ ఆ పద్ధతి ననుసరించి తమతమ మతాలను ప్రచారం చేసుకొనడము ప్రారంభించినారు; అందుచేతనే కమ్యూనిజమే కాక, రాయిజమే కాక, గాంధీజము, సోషలిజము, ఆర్. యస్. యస్.- మొదలైన రాజకీయ రంగములోని 'ఇజా'లన్నీ సారస్వతదర్పణంలో ఈకాలానికి ప్రతిబింబించినట్లు♦ గమ

* కొంతకాలము కాకినాడ కళాశాలలో ఉండి, ప్రస్తుతము భీమవరము కళాశాలలో ఉపన్యాసకుడుగా ఉన్నాడు. రేడియో నాటికల కితనికి ప్రత్యేక బహుమతులుకూడ వచ్చినవి.

♦ నిమ్మరాజు చినవెంకటేశ్వర్లు ప్రకటించిన 'హితోపదేశము' ఈశ్రేణికి చెందినదే!

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

నించగలము. ఈ అభ్యుదయ ధోరణిలో గీతాలు, కథలూ వ్యాసాలను వ్రాస్తూ రచయితలు తమతమ 'మతా'లను ప్రచారము చేసుకొంటూ వచ్చి నారనడము తథ్యం. అందు కీ అభ్యుదయధోరణి బాగా పనికి వచ్చినదనవలె. అందుకనే దీనినంతా "ప్రచార వాఙ్మయమ"ని అన వలసి వస్తున్నది. కనుకనే కర్షకులను - కార్మికులను రెచ్చగొట్టడ ములో, వారిలో రాజకీయ చైతన్యము కల్గించడములో, విప్లవము సాధించడములో ఈరకపు వాఙ్మయము చాలవరకు తత్ప్రయోజన ములో నెగ్గినదనవలె; దేశములో పొడసూపిన సమ్మెలు - సత్యాగ్రహాలు - ఆకలియాత్రలు- మొదలైనవన్నీ యేతత్ఫలితాలనే తెలుసుకొంటాము! ఈరకపు వాఙ్మయములో ప్రచారదృష్టే‡ కాని శిల్పదృష్టి* నశించి పోయినట్లు కనుగొంటాము. నిజానికి విజాతీయమైన

---

‡ కేవలము ప్రచారముకొరకు ప్రతిభను వ్యర్థముచేస్తూ మన వాతావరణమునకు భిన్నమైనవాటిని చిత్రించేవారిని ఆక్షేపిస్తున్న ఈ వాక్యాలు చూడండి :

" . . . Indian writers must write honestly, carefully and share their vision with the rest of us. I do not believe in creative writers using their gifts for propaganda . . . considering the size of India and the enormous number of fascinating subjects at their disposal, it is surprising that Indian writers have done so little to put the Indian scene on the map . . . "

— Herman Ould, International secretary of P. E. N.,
Free press 19-11-'45.

* వస్తు వెలాంటిది చేపట్టినా, కావ్యత్వాన్ని సాధించకపోతే ఆదరం పొంద జాలదని అంటున్న ఈవాక్యాలు చూడండి :-

"...కావ్యము అమృతకలశముగాని అశనిపాతము కాదు. కవిశాంతి దూత గాని ప్రళయకారుడు గాడు. కవి సామరస్యము సంపాదించాలిగాని విద్వేషము విస్తరింప చేయరాదు. కవిసృష్టించి పాలించవలసినది ఆనంద సామ్రాజ్యమూ, ప్రేమ సామ్రాజ్యమూ కాని భూతప్రేత పిశాచభూయిష్ఠమైన రుద్రభూమి కాదు... దేశాభ్యుదయ కాంక్షనీలో ఎంతవున్నా నీవు అసలు కవివే కాకపోతే, అభ్యుదయ కవి వెట్లు కాగలవు ?"

— తెలికిచర్ల వెంకటరత్నం (ఆంధ్రప్రభ 7-1-45)

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

సిద్ధాంతాలు మన సంఘశ్రేయస్సుకు- దేశాభ్యుదయానికీ ఏమాత్రము సరిపడవనడము తథ్యము;• మన దేశంలో ఆధ్యాత్మిక తత్త్వము జీర్ణించిపోయి ఉన్నది. ఇపుడు దాన్ని నిర్మూలించడము ఎవరికీ శక్యముగాదు. ఆధ్యాత్మిక వాదానికీ భౌతిక వాదానికీ సామరస్యం ఎప్పుడూ కుదరలేదు; అది దుస్సాధ్యమే అనిపిస్తుంది. 'కళ'పైన రాజకీయాలు పెత్తనం సాగిస్తున్నందువలన‡ ఈ కాలాన మనకు వర్గాతీతము, ఆత్మ

• Fundamentally the Communist policy is not from the stand point of the country where it functions but from the stand point of the Russian foreign policy. I have every sympathy with Russia and the great advance Russia has made, but from many points of view I do not think a nation' policy can be bound up by the Russian policy. The genaral question is whether their policy has been injurious to the cause of India ''

—Pandit Nehru at Bombay, Indian Express, to 25-6-45.

‡ "సంస్కృతి సాహిత్యాభివ్యక్తి స్వాతంత్ర్యాన్ని ఏవర్గంకాని, ప్రజాసామాన్యంకాని అనుశాసించరాదు. రాజకీయాలు, ప్రభుత్వం వీటిపై అలాంటి పెత్తనం చెలాయించరాదు...

"రచయిత పాక్షిక అభినివేశాలకు కాని, అంధ విశ్వాసాలకుగాని తావివ్వరాదు. సాంఘిక విమర్శకుడుగా, జాతీయ సంస్కార సంపన్నుడుగా, విభిన్న సంస్కృతీ ప్రవాహ సమన్వయ కారకుడుగా, దైనందినం జరిగే తాత్కాలికపు నిరర్థక విభేదాలకు అతీతుడుగా నిలబడి నిర్లిప్తుడుగా పరిశీలించాలి. రచయిత సహనభావం ప్రకటించాలి... చూడగానే అతనికి ముందు గోచరించవలసినది మానవత్వం. ఆ తరువాతనే పార్టీ సభ్యత కనిపించాలి. అలా కానిపక్షంలో సామాజిక ఆధ్యాత్మిక ఉత్తమత్వాన్ని నిష్పాక్షికంగా అతను చూడలేడు. దానిని లోకానికి అందించనూలేడు...

"ఆధ్యాత్మికవాదం, భౌతికవాదంమధ్య అనాదినుండి సంఘర్షణ జరుగుతూనే వస్తున్నది. ఒకప్పుడు ఈ సంఘర్షణ మందంగాను, మరొకప్పుడు తీవ్రతరముగాను ఉండవచ్చు. అది వేరేసంగతి. అయితే, యీ సంఘర్షణ ఇంతవరకు సంపూర్ణపరిష్కారం పొందలేదు. ఇక ముందుకూడా పొందదనే నేను భావిస్తున్నాను..."

(చెక్ రచయితల కాంగ్రెసులో బెనిస్, ఇచ్చిన ఉపన్యాసంలోని భాగాలు)

—విజయప్రభ 4 జూన్ 1950.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

వికాసకారకము♦ అయిన సాహిత్యసృష్టి విరివిగా జరుగుటలేదనే చెప్పవలె: కేవలము పై పూతలతో, గారడీలతోకూడ తత్కాలానికి వినోదాన్ని - అదికూడా ఒకపక్షమువారికి* కల్పిస్తూ - ఉన్న దేశాని ఈ అభ్యుదయ వాఙ్మయం♦ శాశ్వత స్పందం కల్గించేదిగా లేదనడము యదార్థ విషయము.

ఈవిధముగా ఈదశవర్ష (1940-1950 ల మధ్య) కాలములో విజాతీయ ధోరణులు సవ్యాంధ్ర సాహిత్యములో పొడచూపుతూ వచ్చి పండితలోకములో పెద్ద కలవరాన్నే కల్గించినవి. దేశస్వాతంత్ర్యం లభించిన (1947) తరువాత - అంటే ఈమూడునాల్గు సంవత్సరాల లోను వెలువడిన సారస్వతముకూడ చాలవరకు విప్లవభావాలను పోషించేదిగా ఉన్నదనే తెలుసుకుంటాము; అర్థకామాల కధికగారవం

♦ "Many of our modern works take shape in our wits, not in our souls. They have technical skill, intellectual power, but do not have that inspiration, that rare adequacy of mind which is essential for great art."

—Sir. S. Rachakrishnan.

* 'ఆంధ్రపత్రిక' 1947 జనవరి 21 వ తేదీనాడు అభ్యుదయ సాహిత్యముపైన సంపాదకీయ వ్యాసము వ్రాసినది; అందులో విశ్వనాథ సత్యనారాయణగారి 'వీరవల్లడ' నే నవలపైన తీవ్ర విమర్శ ఉంది; చాతుర్వర్ణ్యమును గూర్చిన సంప్రదాయ సిద్ధమైన చిత్రణ మున్నందుకు ఎంత ఉక్రోషము వెళ్ళగ్రక్కుతున్నదీ వ్యాసం! ఈవ్యాసాన్ని బట్టి బ్రాహ్మణులపైన కత్తి కట్టడమే 'అభ్యుదయ' మార్గలక్ష్యమనీ, బ్రాహ్మణేతరుల ఉద్యమమిా అభ్యుదయోద్యమమనీ అనుకోడానికి వలను పడుతున్నది. సంఘములోని బ్రాహ్మణాధిక్యాన్ని నిరసించే నాగరక దినాలుగదా ఇవి!

♦ "With regard to progressive literature, my own impression is that it occasionally errs against good taste (not morality).

—Prof. Mahammad Sadiq, "20th century Urdu Literature".

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

సంఘంలో నేడు లభించడంమూలాన వాఙ్మయములోను ఆభావాలే విరివిగా పోషింపబడుతూ వస్తున్నవి. కొద్దికాల మిటీవల కాగితము కరువు కారణముగా గ్రంథ ప్రచురణము బహుళముగా సాగక పోయినప్పటికీ కుక్కగొడుగులవలె ఎన్నెన్ని పత్రికలో (మఖలో పుట్టి పుబ్బలో అంతరించినవి) వెలసి నవ్యల నవేకుల బులపాటమును తీరుస్తూ వస్తున్నవి. దేశములో శాంతి నేటికీ ఎలా యింకా స్థిరపడ లేదో అలాగే సారస్వతరంగానకూడ స్వాస్థ్యము కుదరలేదనే చెప్పవలె. స్వాతంత్ర్యానికీ స్వేచ్ఛకూగల అంతరాన్ని గుర్తించలేక ప్రజలు విచ్చలవిడిగా విశృంఖలంగా ప్రవర్తిస్తున్నారు. సంఘములో వర్గవైమనస్యాలు పెచ్చుపెరిగి పోతున్నవి; నీతి నియమాలను పాటించడముగాని, వయసుకు-విద్యకు-హోదాకు గౌరవం ఇవ్వడము గాని సుతరాముగిట్టని వ్యక్తి స్వాతంత్ర్యం హెచ్చిపోతున్నది. వీటికి తగినట్లుగా కామపరములైన పత్రికలు బయలుదేరి, పుస్తకాలు ప్రచురితాలౌతూ ఈకాలానికి సారస్వతరంగం అధోగతి పాలవు తున్నట్లు గమనిస్తాము.* అయితే సంప్రదాయవాదులు, కళావిదులు అయినవారొక వైపునుంచి నరుక్కొని వస్తున్నారనే విషయాన్ని ముందు గమనిస్తాము; కనుక ఇప్పటికి నిరాశ కల్గుతున్నా కొంత ధైర్యం వహించడానికి అవకాశము లేకుండా పోలేదు!

---

* 'రూపవాణి, తెనుగుసినిమా, సావిత్రి, సూర్యప్రభ' మొదలైన సినిమా పత్రికలూ, 'జ్యోతి, శేరాణి, అభిసారిక, మోహిని' మొదలైన కామపరములైన పత్రికలూ (వీటికి తెనాలి కేంద్రము!) అనేకము బయలుదేరి ఈనాటి యువతీయువకుల చిత్తాలను ఆకర్షిస్తూ మోహపెట్టుతున్నవి; ఇవేకాక తుచ్ఛకామాన్ని పోషించే గ్రంథాలు అనంతముగా ప్రచురితమౌతూ విలాసవినోదాలతో కాలాన్ని వ్యయపరిచే బాధ్యతారహితులు, నిర్వ్యాపారులు అయిన ఆసాములను, ముఖ్యముగా విద్యార్థులను ఆకర్షించి వారిని కామానికి బానిసలనుగా చేసుకొంటున్నవి!

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

నవ్యాంధ్ర సాహిత్య వీధులు

సమన్వయ మార్గము

5

జాతీయ దృక్పథము:

మనభాషలో జాతీయ దృక్పథాన్ని పెంపొందించే నిమిత్తము మొదటనుంచీ వాఙ్మయ మపరిమితముగా సృజింపబడుతూనే వచ్చినట్లు పూర్వభాగాలలో గమనించినాము. 'వందేమాతరం' ఉద్యమము మొదలుకొని 'క్విట్ ఇండియా' ఉద్యమమువరకు వచ్చిన వివిధ జాతీయోద్యమాలను పురస్కరించుకొని ఎవరెవరెలా వాఙ్మయ రంగాన కృషిచేసినది తెలుసుకొన్నాము♦; అలాగే ఆంధ్రోద్యమమును పురస్కరించుకొని బయలుదేరిన వాఙ్మయాన్ని తత్స్రష్టలనుగూర్చి కూడ పూర్వం ఉల్లేఖించుకొనే ఉన్నాము; అయితే వారిలో కొందరు ఈకాలందాకా ఉండి ఏతద్దృక్పథముతో రచనలు చేస్తూన్నవారు లేకపోలేదు; మంగిపూడి – గరిమెళ్ళ – దామరాజు – మానికొండ-గోపాలరెడ్డి-శఠగోపాచార్యులు-జగ్గన్నశాస్త్రి-కొడాలి ఆంజనేయులు

♦ 'నవ్యాంధ్ర సాహిత్యంలో జాతీయోద్యమాల కీర్తినీడలని (ఆంధ్రోద్యమం ఆరంభంనుంచీ క్విట్టిండియా వరకు) శ్రీనివాస చక్రవర్తి 13.1.1949 తేదీ 'తెలుగు దేశం' అన్న పత్రికలో దీర్ఘ వ్యాసాన్ని ప్రచురించినాడు; అందులో వీవాక్యాలు కొన్ని :-

...ఈ అర్ధశతాబ్దములో కాంగ్రెసు జాతీయోద్యమ ప్రభావంవల్ల జాతీయ సాహిత్యం ఎంతో వెలువడి జాతిని ఉత్తేజితం చేసింది. 'దేశభక్తి' 'జన్మభూమి' 'హిమాచలోత్తుంగ శృంగం' వంటి గేయాలు 'మాలపల్లి' 'శివభారతం' ఆంధ్రప్రభ వంటి ఉద్గ్రంథాలు ఆంధ్రసాహితీ సరస్వతికి 'కొప్పులో అలంకరణలు".

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

(కాంగ్రెసు చరిత్ర అనువాదకుడు) - ఉన్నవ-మాశేపల్లి-కృత్తివెంటి అడివి - కాటూరి - వేలూరి - తుమ్మల - గొర్రెపాటి - మొదలైన వారప్పటినుంచీ ఇప్పటిదాకా దేశసేవచేస్తున్న జాతీయ రచయితలే. ఈరంగాన నూతనులనేకులీ మధ్యకాలములో తయారైనవారు లే పోలేదు; కొంత వానినిగూర్చి తెలుసుకొందాము.

మన దేశములో జాతీయోద్యమము 1942 తర్వాతనే తీవ్ర రూపాన్ని ధరించినదని గమనింపవలె; దానితోపాటుగా సారస్వ

---

* సుబ్బారావుగారు (జననము : గుడివాడలో 29-1-1904) చిన్నతనము లోనే ఈయన శతావధాన అష్టావధానాలను చేయ నారంభించిన తిరుపతి వెంక కవుల శిష్యుడు - అసహాయోద్యమములో విద్యాభ్యాసానికి స్వస్తిచెప్పి జాతీయా మానమును ప్రదర్శించి, వారిలో ఒకడై 'స్వరాజ్య పరిపాదము' (1921) మొదలైన కీర్తనలూ, పద్యాలూ వ్రాసి ఆదినాలలో జాతీయ కవి అని కీర్తి గడించినాడు. శతకము, నాటకము, ఖండకావ్యము, అధిక్షేపకావ్యము - ఉపన్యాసము మొదలైన ప్రక్రియలన్నిటినీ సాధించిన విద్వత్కవి; (సరస్వతీ స్తవము - తారకశతకము - పరిభావము, మొదలైనవి ప్రచురితాలు) సంస్కృతములో ఎం. ఏ., (1933) వ్యా శతావధాని, కవిభూషణేత్యాది బిరుదులను పొందిన ధీమంతు డితడు. " పాడుపు" (1934) అనే ఖండకావ్య సంపుటి, ఉపన్యాసములు (1935) మొదలైనకొలది గ్రంథాలను, 'శారద నవ్వులతోట - కృష్ణా పత్రిక'లలో ఈయన రచనలను చూచిన వారికీయన సర్వతోముఖ ప్రజ్ఞగల అసాధారణవ్యక్తి అని పిస్తుంది. సంగీతసాహిత్యాలపైన అసదృశముగా ఉపన్యసించి సభ్యులను సమ్మోహ పెట్టగలిగిన కళాభిజ్ఞుడు; మొదట భావకవిత్వాన్ని ఎగతాళిచేసిన పండితులలో ఒకడే అయినా, తాను నిర్దుష్టమైన నవ్యమార్గము ననుసరించినవాడే ఈయన. ఏమయితేనేమి ఈయన ఎక్కడా ఒక్కచోట కాలూని ఉండక పోవడముచేత ఇతనికి రావలసిన కీర్తి ప్రతిష్ఠలు రాలేదనే చెప్పవలె! జేకుమళ్ళ అచ్యుతరావుగారి వాక్యాలు చూడండి :

"... It is no matter to us whether we can call his poems romantic or classical. It is certainly classical in its style and its appreciation of the old; and romantic in the spirit of satire with which modern life is deplicted ..."

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

రంగానకూడ జాతీయప్రబోధ మొనర్చని కవి అంటూ ఈనాడు లేక పోతున్నట్లు తెలుసుకోవలె; పైగా స్వాతంత్ర్యం లభించిన తర్వాత ఇంక చెప్పనే అవసరంలేదు; ఎపుడైతే ఎన్నికలంటూ దేశములో జరుగ వలసి వచ్చినవో అపుడు తదితర సంస్థలతోపాటు కాంగ్రెసు సంస్థకూడ ప్రచారము చేసుకోక తప్పినదికాదు; కాలానుగుణముగా బుర్రకథలకు నాటకాలకు - గీతాలకూ గౌరవం హెచ్చడమువలన ఈప్రక్రియలలో కాంగ్రెసు చరిత్రను, నాయకుల జీవితాలను, కీర్తిస్తూ అనేకులు రచనలు సలువుతూ వచ్చినారు. "స్వాతంత్ర్యం ప్రాప్తించిన" సందర్భాన ఉత్సాహగీతాలు - జెండాపాటలు - నాయకప్రశంసలు - పద్యాలు ఆనంద సూచకముగా ఎందరెందరు కవులెంతగా వ్రాసినారో అంతు లేదు. అలాగే అటుతర్వాత పడాదికే 30-1-'48 సంభవించిన "గాంధీ నిర్యాణము" కావ్యవస్తువుగా వచ్చిన సాహిత్యం అనంతమైనది; అయితే ఒకటి ఉత్సాహమును ఆనందమును పోషించినట్టిది; మరొకటి దుఃఖాన్ని, నిర్వేదాన్ని పోషించినట్టిది; ఈరెండు తరంగాలకు చకితుడుకాని మానవుడే లేడంటే కవులవిషయము ప్రత్యేకముగా చెప్పవలెనా? అలా జాతీయ వాఙ్మయాన్ని పెంపొందించిన నవ్యులలో కొందరినిగూర్చి వారి రచనలనుగూర్చి కొంత పరిశీలించుదాము. ఈనాటి కాలములో పై నుల్లేఖించిన ప్రసిద్ధులేకాదు, కవిశబ్దవాచ్యు లందరూ స్వాతంత్ర్య ప్రాప్తిపైన, గాంధీ నిర్యాణమును గురించీ కాస్తోకూస్తో వ్రాసినవారుగానే కన్పిస్తారు-ఇట్టివారిలో అన్నిమార్గాల రచయితలూ ఉన్నారని గమనిస్తాము.

కొందరి కృషి:

ఈ సందర్భాన గుంటూరు విశ్వసాహితివారు ప్రచురించిన "అహింసాజ్యోతి" అనే వివిధకవుల ఖండకావ్య సంపుటి మార్గదర్శక మైనదనవలె. బుర్రకథలు వ్రాసిన వారిలో మునగపాటి విశ్వనాథ శాస్త్రి, ప్రయాగ నరసింహశాస్త్రి మొదలైనవార లెందరో ఉన్నారు. "కాంగ్రెసు జెండా - హరిజన విజయం - రైతు నాయకుడు - నేతాజీబోసు - ఆచార్య రంగా - ఆంధ్రకేసరి" - మొదలైన

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

బుర్రకథలను రచించి మునగపాటివారు, గాంధీ-పట్టాభి-బోసు-పటేల్ మొదలైన దేశనాయకుల జీవితాలను బుర్రకథలుగా (రేడియో ముఖాన చెపుతూ) ప్రయాగ వారు ఖ్యాతిని గడిస్తున్నారు; 'ప్రయాగ' సంగీతములోను ప్రజ్ఞకల్గి శ్రావ్యకంఠము కలవాడు కావడమువలన, మద్రాసు రేడియో కేంద్రములో ఉద్యోగి కావడమువలనను విశేషమైన వలుకుబడి నార్జిస్తున్నట్లు గమనిస్తాము.

అనేకములీ జాతీయదృక్పథానికి చెందిన రచనలున్నవి; కొన్ని చూడండి: ప్రత్తిగొడుగు రాఘవరాజు 'బాపూజీ' 'బోసుబాబు' (హరికథలు), ఢిల్లీకోట (నాటకము) – సుందరాచారి 'బలిదానం' – పాలెపు వెంకటరత్నకవి 'బాపూజీ స్మృతికావ్యం'. వన్నెకూటి బాలసుందరం "నవయుగం" – కొత్త సత్యనారాయణ చౌదరి 'బాపూజీ' అనేవి-మిక్కిలినేని భగవంతరావు 'అజాద్ హింద్ ఫౌజు' – సంగేపు వీర్రాజు శాస్త్రి 'కాంగ్రెసు విజయం'- శేషావతారం 'అమరజీవి బాపూజీ' – శ్రీమతి రాధామోహన్ 'బాపూజీ నిర్యాణము' – మొదలైన బుర్రకథ లనేకములీ శ్రేణిలోనివి; పోలూరి ఆంజనేయ ప్రసాద్ 'స్వాతంత్ర్యగీతాలు' – కవిరావ్ 'జెండాకు జోహార్లు' – కర్లపాలెం కృష్ణరావు 'జాతీయగీతములు' – ఉండేల మాలకొండారెడ్డి 'నేతాజీ' – జ్ఞానానందకవి 'గాంధీ' – పూర్ణప్రజ్ఞాచార్య 'ఆత్మసమర్పణం' – పోలూరి హనుమజ్జానకీ రామశర్మ 'బాపూజీ నిర్యాణం' – మొదలైన ఖండకావ్యా లెన్నో వెలువడినవి; అబ్బరాజు రంగారావు 'స్వాతంత్ర్య సమరము' నే నాటకము మన్నన రామారావు 'స్వాతంత్ర్య విజయము' అనే నాటిక జాతీయ రచనలలో చేరేవే! ఏతత్కర్తలందరూ జాతీయ దృక్పథముకల్గినవారనే విషయం విదితమౌతూనే ఉన్నదిగదా! వీరికి వేరుగాదు సేవ పరమావధి. ఇంకా దేశసేవా తత్పరులైన కొందరి సారస్వత కృషి నెన్నుకొందాము.

శాస్త్రి వెంకటనరసయ్య, (జననం 1910) ఘాలిపాళ వేంకట సుబ్రహ్మణ్యం (జననం 1918) గారలనే జంటకవులీ జాతీయ సాహిత్య

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

రంగములో విశేషముగా కృషి చేస్తున్న నవ్యులని వారి రచనలనుబట్టి తెలుసుకొంటాము. వీరిద్దరూ గుంటూరుజిల్లా చిలకలూరిపేట హైస్కూలులో పండితులు; వీరి మధ్యనున్న మైత్రి ముఖ్యముగా ఆదర్శమైన దనవలె! కాంగ్రెసు చరిత్రను తత్సంస్థా లక్ష్యములను నిరూపిస్తూ వీరు "కాంగ్రెసు విజయము‡"నే నాటకాన్ని రచించి (1946) రంగా పట్టాభీత్యాది దేశనాయకుల మెప్పు పొందినారు * ఇదీ – "ప్రజారాజ్యం"♦ (1947) అనే వీరి

‡ మామూలు దృశ్యములు చిత్రలేఖనమందు చూచునపుడు అమిత సౌందర్యము దాల్చును. మామూలు భావములు గద్యపద్యయుతమగు నాటకరూపమున ప్రదర్శింపబడినపుడు ఎంతయో ఉద్రేక జనకముగా నుండును. అట్టి నాటకముల ననుసరించునది బుర్రకథ. ఈరెంటిని కలిపి రాజకీయవిషయములను ప్రచారము చేయునపుడు గలుగు సౌందర్యము శ్రావ్యము రుచి సంతసము ఉద్రేకములకు అంతుండదు. ఇట్టి యత్నమున గ్రంథకర్తలు పూనుకొని జయమును పొందిరి.

—డా. భోగరాజు పట్టాభిసీతారామయ్య.

* వీరు చేస్తున్నపనంతా, కాంగ్రెసుయొక్క జాతీయ విజ్ఞాన ప్రచారమందొక ఉత్తమ భాగముగా నెంచుకొన కాంగ్రెసువారందరికి నా మనవి; ఇది ప్రయోజన ప్రచారవిధానము గూడ. —ఆచార్యరంగ ('జయభేరి'కి పరిచయము)

♦ "కేవలము కలముతోటి కాక హృదయంతోటి రాసిన నాటకమిది" అని 'మాధవపెద్ది' నటశేఖరు డంటున్నాడు.

"...ప్రజా సామాన్యుయొక్క రాజకీయ జీవితమునకు పాదులుకట్టి, రూపుదిద్ది, దోహద మొసగగల భాగ్యమిట్టి గ్రంథములకు మాత్రము కలదని తలంతును."

—విద్వాన్. నాగలింగం వేంకటేశ్వరశాస్త్రి.

వీరి దృష్టినీ ప్రబోధ విధానమునూ చూడండీ పద్యాలలో—

దీనుల నుద్ధరించుటకు దీక్షనుబూని నిరంతరంబు న
జ్ఞాన తమంబు బాపుటకు జాతికి నూతన విద్యనిచ్చి దే
శాన దరిద్రమానవుల సాయముజేసిన జీవి ధన్యుడౌ
మానవసేవయే జగతి మాధవసేవగదా! తలంపగా.

బురదనుబుట్టి పంకజము పొందదెకీర్తి రిని కాంతిసంపదన్,
ఇరవుగ కాకిచిప్ప జనియించిన ముత్తెము మానసీయమా
తరువునబొల్చు చంపకము దాల్చున చల్లనికమ్మ తెమ్మరల్
వరగుణశాలియై వరలువానికి పుట్టుక కొంచ పాడియే.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

నాటకము మరొకటీ ఆంధ్రదేశములో పలుచోట్ల ప్రదర్శితములై తత్కర్తలకు విశేషించి కీర్తి నార్జించి పెట్టినవి; ఇవేకాక, "జయభేరి" (1949) అనే ఖండకావ్య సంపుటీ - "జాతీయ దసరా గీతములు" (1949) - "చలో ఢిల్లీ" (1946) అనే బుఱ్ఱకథ - "ఆచార్య రంగా" జీవితము (1947) - వైతాళికులు - మొదలైన పుస్తకాలను రచించి వీరిరువురూ తదేకదీక్షతో జాతీయభావ ప్రచారము చేస్తున్న దేశసేవా తత్పరులు.

వీరిద్దరిలో 'జాస్తి' ఉభయ భాషాప్రవీణుడు; వినయశీలుడు; జాతీయోద్యమ, గ్రంథాలయోద్యమ, వయోజన విద్యోద్యమాలలో విశేష కృషిచేసిన - చేస్తున్నవాడు; రెండుమారులు శ్రీకృష్ణ జన్మస్థానానికి వెళ్ళి వచ్చినవాడుకూడ. "నవగీతాల"ను రచించినాడు ప్రత్యేకముగా. 'ధూళిపాళ' విద్వాన్; "మృదు స్వభావుడు. రసజ్ఞుడు". 'విశ్వనాథ శతకము- అహల్య - అన్వేషణము-విజయ సాధము - సాయిబాబా చరిత్ర' మొదలైన పుస్తకాలు రచించిన సాధకుడు. వీరిద్దరూ కేవల పండితులే కాక ఉత్సాహవంతులై రాజకీయ విజ్ఞానాన్నికూడ ఆర్జించిన దేశభక్తులు కావడమువలన జాతీయ ప్రబోధాన్ని సమర్థవంతంగా చేయగలుగుతున్నట్లు వీరి కృతులనుబట్టి తెలుసుకుంటాము. పద్యము-గద్యము-కీర్తన - బుఱ్ఱకథ - నాటకము


జాస్తి వెంకట నరసయ్య

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri



ధూళిపాళ వేంకట సుబ్రహ్మణ్యం

మొదలైన వివిధ ప్రక్రియలలోను సాధనచేస్తూ వీరు ప్రజ్ఞను గడించినారు*. జాతీయదసరా గీతావళిని వ్రాయుడములో అనేకులకు మార్గదర్శకు లైనారు కూడ. జాతీయ భావాలను రంగరించి తమ రచనలచే దేశీయులలోను ముఖ్యంగా విద్యార్థులలోను చైతన్యాన్ని కల్గిస్తున్న వారిలో ప్రసిద్ధులై వీరిద్దరూ కీర్తి గడిస్తున్నారు.

ఆచార్య రంగాగారి ప్రోత్సాహాన "జాతీయవిజ్ఞాన పరిషత్తు"ని ఒకటి ఏర్పాటై మద్రాసులో సభ జరిపి ఒక సంచికను ప్రచురించినది. ఏటుకూరి, పెనుమెచ్చ, దేశిరాజు, శేషుబాబు మొదలైనవారీ సంస్థకు చెందినవారై కొంత కృషి చేసినారు. ఇంతకు పూర్వమే శేషుబాబు (మానూరి వెంకట శేషగిరిరావు) సాధనసమితి సభ్యుడై 'నిర్మాణగానము'నే గీతావళి, 'అశోకరాజ్యము' - 'ఆంధ్రశ్రీ' అనే నాటకాలు ప్రచురించి-"జాతీయ సాహితి" అనే పేరనొక మాస

పద్యంబు నడకను బరికించి చూతుమా హృద్యమై మించును గద్య రచన
గద్యంబు బిగువును గాలించి చూతుమా హృద్యమై మించును బద్యవితతిఁ
బద్య గద్యంబుల భావించి చూతుమా భావంబు లొండొంటఁ బరువులెత్తు
భావంబు లోకమూలు పనిగొని చూతుమా శైలి తనంతనే సాగి చనును

శైలి నొకసారి చూతుమా సకలరసము
లుప్పతిల్లుచు నుండును గుప్పలుగను
అవుర ! నరస సుబ్రహ్మణ్య కవుల కలము
దేశభక్తిని జాటుచుఁ జేజరిల్లు. - పెనుమెత్స సత్యనారాయణరాజు.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

పత్రికను (తెనాలినుంచి) కొంతకాలము నడిపి కొంత కృషిసల్పి ఉన్న ఉత్సాహవంతుడు; పెనుమెచ్చ, దేశిరాజులనుగూర్చి పూర్వము గ్రహించే ఉన్నాముకదా! ఇంక ఏటుకూరి వేంకట నరసయ్య కవిని (గుంటూరుజిల్లా పెదకూరపాడులో జననము 1-4-1911—మరణం 10-11-1949) గూర్చి తెలుసుకొందాము.

ఏటుకూరి సహజకవి; నూటికి నూరుపాళ్లు ఆంధ్రుడు. నవ్యాంధ్ర సాహిత్య సరస్వతికి నూతనాలంకారాలను తొడిగిన 'కవిబ్రహ్మ' బిరుదాంచితుడు; పల్నాడులోని మాండలికాలను ఏరి తన ఖండకావ్యాలలో భద్రపరుచుకొన ప్రయత్నించిన 'ఉభయ భాషా ప్రవీణుడు'; రైతుప్రీతి - రైతు నుద్ధరించవలెననే దీక్షా ఈయనకు మెండు; 'మన ప్రాచీన వీరగాథలద్రవ్వి అందు పల్నాటి వీరచరిత్ర కొక రూపాన్ని కల్పింప, సమకట్టినాడు' కాని పూర్తి చేయలేదా కృతిని. "త్రివేణి * - క్షేత్రలక్ష్మి •-



ఏటుకూరి వెంకటనరసయ్య

* ఇందలి "వానకారు, పెండ్లి" మొదలైన ఖండిక లనేకులకు కంఠస్థములని గ్రంథకర్తయే తెలుపుచున్నాడు 'ఆభాషణము'లలో.

• "...ఆయా యెడలఁ బ్రకృతి బాంధవుఁడగు కర్షకుని హృదయమంటి నడచితిని. కూలిబాబు జాలిచూపుల నోలగించితిని. ఆద్యంతములు కళాదృష్టిలోఁ బరిసంగించితిని; కాని కొన్నిపట్ల లక్ష్యమర్యాదనే యెంతయుఁ బాటించితిని..."- 'క్షేత్రలక్ష్మి'నిగూర్చి కవి వాక్యాలు చూచినారుగ, వస్తువులో రచనలో నవ్యతను ఆశించినవాడేకాని ఈయన భాషామర్యాదను పవిత్రంగానే భావించినట్లు తెలుస్తున్నది.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

మగువమాంచాల - నాయకురాలు - ప్రేమాలోకము-సిద్ధాశ్రమము - రైతు (హరికథ) - "వీరభారతము - అలుగురాజు†" - మొదలైనవి ఉత్తమ ఖండకావ్యాలై ప్రజాదరాన్ని చూరగొని ఈ కవికి విశేషకీర్తిని ఆర్జించి పెట్టినవి; 'చందమామ' పత్రికలో అనేక గీతాలను ప్రచురించి ఈయన బాలవాఙ్మయాభివృద్ధికి ఎంతో తోడ్పడినాడు; "తెల్గువెల్గులకుగా నిలువెల్లను ధారవోసి"నవాడు; "ప్రాతక్రొత్తలందుల్లమునెగ్చి దేశకవిలోచిత మార్గముల గమిం"చినవాడితడు; జాతీయ దృక్పథమెక్కువగా కలిగిన నవ్యులలో నెన్నదగినవాడు; జానపద సౌభాగ్యానికీ, జాతీయముల శోభకూ మురిసిపోయి తన కవితలో వానికధిక గౌరవమిచ్చిన దేశికుడు. అయితే దేవునికి కన్ను కుట్టడం వలన మనకు లేకుండ పోయినాడు*!

పై వారేకాక ఇంకా జాతీయ వాఙ్మయ స్రష్టలనేకు లీనాటి కాలములో బయలుదేరినారు; వారిలో కొందరు జాతీయోద్యమముతో సన్నిహిత సంబంధము కలవారై ఉండడము విశేషము; గురజాడ రాఘవరావుగారనే (బందరు) సహజకవి "వాసుదేవ శతకము, ముకుందమాల"లు రచించడమే కాక 'నవఖాళి - స్వాతంత్ర్య

---

† "...ఆంధ్ర సారస్వత చరిత్రలో వచనరచనా ప్రధానమైన ప్రస్తుత యుగంలో ఆంధ్ర వీరగాథ ఇతివృత్తంగాగల ఇట్టి ఉత్తమతరగతి పద్యకావ్యం ఉదయించడం మిక్కిలి హర్షింపదగిన విషయం.."—ఆంధ్రప్రభ: 'వీరభారత విమర్శ.'

* పల్నాటిసీమలోని రైతుల పరిభాషాపదాలకు జీవముపోసి తన కావ్యములో స్థిరముగా నిల్పినాడు. కొల్లూరు నిడుబ్రోలు హైస్కూళ్ళలో పండితుడుగా పనిచేసినాడు చాలకాలం. ఎంతకాలముగా సాధనచేస్తున్నప్పటికిని ఇతడు 1945 దరిమిలా మంచి ప్రచారములోనికి వచ్చిన నవ్యుడని గమనిస్తాము.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

పథము ♦ – బాపూజీ మొదలైన ఖండకావ్యాలను వ్రాసిన దేశభక్తుడు. గొత్తిపాటి వెంకటసుబ్బయ్యగారు, "గాంధీమహాత్ముని నిర్బంధము (హిందీ అనువాదము) – ప్రజానాయకుడు ప్రకాశం – ఆచార్యరంగా – మన రైతుపెద్ద – సరోజినీదేవి (ప్రభుత్వపు బహుమతి పొందినది) – హంపీపిలుపు మొదలైన పుస్తకాలు వ్రాసి యీ కాలానికి జాతీయ సారస్వతాన్ని సృజించిన దేశభక్తు డనిపించుకొంటున్నాడు.

కోగంటి దుర్గామల్లిఖార్జున రాయకవి జాతీయాభిమానము గల సంస్కారి; కృష్ణాజిల్లా పామఱ్ఱు హైస్కూలులో పండితుడై 'భారతీసమితి' (1945) – 'శ్రీ విఘ్నేశ్వర గ్రంథమాల'ను స్థాపించి తద్వారా విశేషకృషి చేస్తున్న ఉభయభాషా ప్రవీణుడు; ఆంధ్రపుత్ర తారావళీత్యాది పద్యాలు – మంగిపూడివారి జీవితచరిత్ర రచించి జాతీయ వాఙ్మయపథాన్ని విస్తృతంచేస్తున్న దేశసేవాపరాయణుడు.

ఈ సందర్భాన మరికొందరి కృషినిగమనించవలె, చూడండి; బండారు ఆంజనేయులుగారి 'స్వరాజ్యము' – మంచికంటి వేంకటేశ్వరరావుగారి 'నేతాజీ భారతము' – యడ్లపల్లి కోటయ్యగారి 'గాంధేయవిజయము' (నాటకము), 'ఐదెకరాలు' (కథలు) – కోగంటి అన్నపూర్ణమ్మగారు సంపాదించిన 'గాంధీస్మృతి' – సాహిత్యమండలి వారి 'జయపట్టాభి' – వెలిదండ శ్రీనివాసరావుగారి "భారత స్వరాజ్య సమర చరిత్ర" మొదలైన గ్రంథాలు, మాధవపెద్ది శేషగిరిరావుగారి పద్యాలు – రావూరు సత్యనారాయణరావుగారి గేయాలు (కృష్ణా పత్రిక – కె. సభాగారిగేయాలు – మొదలైనవి, ఇంకా ఎన్నో జాతీయ

♦ ఈ చిన్ని పుస్తకము దేశభక్తి, కవితాశక్తి, మనోరక్తి అన్నిటికి ప్రకాశకము...'—విశ్వనాథ.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

రచనలుగా గ్రహింపదగినవి వెలువడినవి. మాగంటి బాపినీడుగారి వాఙ్మయ కృషికూడ ఏతన్ముఖమైనదనే తెలుసుకుంటాము. "నవోదయ - ఆంధ్ర రిపబ్లిక్ - ఆంధ్రరాష్ట్రం - జైహింద్ - జయ్ భారత్ - తెలుగుదేశం - మాతృసేవ - ప్రగతి - సారథి - ఆంధ్రశ్రీ - మొదలైన పత్రికలెన్నో జాతీయోద్యమ ప్రచారాని కెంతో తోడ్పడినవి. తోడ్పడుతున్నవి. ఈ విధముగా వాఙ్మయములో జాతీయ దృక్పథ మీనాడు బాగా పెరిగిపోయినట్లు గుర్తిస్తాము.

నేటి స్థితి :

ఈ నాటి సారస్వతలోకాన్నీ దేశస్థితినీ పరిశీలిస్తే వింతగా కన్పిస్తవి. రచయితలకు పాండిత్యముపైకన్న ప్రచారముపైనే దృష్టి ప్రబలుతున్నట్లు, ప్రజలకు బాధ్యతలపైనకన్న ప్రభుత్వములో పలుకుబడిపైనే దృష్టి హెచ్చుతున్నట్లు కనుగొంటాము ; ప్రభుత్వముకూడ ప్రచారముకోసము తంటాలుపడవలసివచ్చినది. వీటికన్నిటికీ తోడుగా ప్రచారక సాధనాలైన "పత్రికలు - రేడియో - సినిమాల"నే వాటికి ప్రాబల్య మింతింతనరాక పెరిగిపోతున్నది ; వీటి నాశ్రయించుకొని అనేక రచయితలు కృషిచేస్తున్నారు ; వ్యావహారికభాష స్థిరపడిపోయి భాషాసాంకర్యమున కమితముగా తావిస్తున్నది ; రాజకీయాలు ఆర్థిక స్థితిగతులు ముఖ్యంగా చర్చింపబడుతూవస్తున్నవి. 'ముఠారాజకీయాలు - కులతత్వకక్షలు - ద్రోహచింతనము'లు స్వార్థపరులవలన వర్ధిలుతూసంఘక్షేమానికీ, శాంతికీ భంగకరములౌతున్నవి ; దేశ స్వాతంత్ర్యంవచ్చినా స్వరాష్ట్రము రాలేదు గనుక ఆంధ్రోద్యమము తీవ్రరూపము దాలుస్తున్నది ; ఆంధ్రదేశమంతటా, ముఖ్యంగా కళాశాలలలో, ఆంధ్రాభ్యుదయోత్సవాలు వైభవములో,

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

దీక్షగా జరుగుతున్నవి; ఆంధ్రవిజ్ఞాన బీజాలను నాటి రాష్ట్రసంపాదన దీక్షను పెంపొందిస్తూ అనేక పండితులు - కవులు విద్యార్థులలో నవ చైతన్యాన్ని కల్గిస్తున్నారు; సారస్వతసభలు - కవిసమ్మానాలు పలు చోట్ల జరుగుతూ ఉండడం గమనింపదగిన అంశం; హిందీ రచనలను, తదితరభాషారచనల ననువదించడాని కనేకులు పూర్వముకన్నా నేడు ఎక్కువగా పూనుకొంటున్నారు *; ప్రభుత్వముకూడ ప్రాంతీయ భాషలను పోషింపబూనుకొనడం హర్షింప దగిన అంశం; ప్రచురణ సంస్థలు - పరిశోధక సంస్థలు అనేకము వర్థిలుతూ నిర్మాణాత్మకమైన కృషిచేస్తూ ఉండడము గమనింపదగిన విషయం. ఈ నాటికీ సంప్రదాయ, నవ్య, అభ్యుదయమార్గముల ననుసరిస్తున్న పండితులు - నవ్యులు - ప్రచారకులుండనే ఉన్నారు. అయితే సహృదయదృష్టితో

---

* నాగు 'శేషప్రశ్న'ను - విద్యానాథ్ 'బిందూర్ ఛేలే,' 'అరక్షణీయ' 'పండిట్ జీ' మొదలైనవాటిని - శివరామకృష్ణ 'కాశీనాథ్' 'స్వామి' 'దేవదాసు' 'శ్రీ కాంత్' లను — శ్రీ సూరి 'చరిత్రహీన్' 'వైకుంఠుని' వీలునామాలను — అరుణ శ్రీ 'సుమతి' ని — నీలకంఠం 'సుభద' ను అనువదించి 'శరత్' ను అందించి నారు. పురాణం కుమార రాఘవశాస్త్రి రమేశచంద్ర దత్తు 'ధర్మవిప్లవము' ను, తెన్నేటి సూరి (బంకించి) 'కృష్ణకాంత్' ను అనువదించినారు; ముఖ్యంగా 'దేశకవితా మండలి' కృషి ఈ సందర్భాన ఎన్నదగినది. అయితే మాడపాటి హనుమంతరావు గారు, కేశవ స్వామి, 'చక్రపాణి' (ఆలూరు వెంకట సుబ్బారావు గారు) మొదలైనవారు వీరందరి కన్నా పూర్వమే అనేక పత్రికల ద్వారా ప్రచురణల ద్వారా అనువాద సాహిత్యాన్ని విశేషమును అందించిన ప్రవీణులని గమనిస్తాము. 'ఆంధ్రజ్యోతి' మొదలైన పత్రికలకు సంపాదకత్వాన్ని నిర్వహిస్తూ సినిమాలకు కథలు - మాటలు వ్రాస్తూ గణన కెక్కుతున్న చక్రపాణి 'పాత మంగలి — దేవదాసు — బడదీది' మొదలైన గ్రంథాలెన్నో రచించి కేవలము అనువాదకుడుగానే కాక స్వతంత్ర కథారచయితగా పేరుపొందుతున్నాడు.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

వీరందరూ ఒకరి నొకరర్థము చేసుకోగల్గుతూ ఒక సమన్వయమార్గాన నడవబూనుతున్నట్లు గమనిస్తాము; వివిధ సాహిత్యవీధులను వాని అందచందాలను ఏతన్మార్గవర్తులనుగూర్చి కొంత తెలుసుకొందాము:

నవ్యమార్గ విస్తరణము - కొందరి కృషి :

ఈనాటికీ నవ్యసాహిత్యమార్గాన పథికులు అనేకులుండనే ఉన్నారు; వీరు కేవలము పూర్వులవలె 'ఊహాప్రేయసి' నిమిత్తము అంబరవీధులలో విహరించక అవనికి దిగివచ్చి ఆంధ్రాభిమానముతోను, దేశాభిమానముతోను సాధన చేస్తున్నట్లు గమనిస్తాము; వీరిపై అభ్యుదయ ధోరణి ప్రభావము కల్గి ఉన్నట్లుకూడ తెలుస్తుంది. అయితే, గ్రంథ ప్రచురణము బహుళముగా చేసికొని పేరు ప్రతిష్ఠల నీనాటికి గడించిన వారల్ప సంఖ్యాకులే: అట్టి వారిలో కృష్ణాజిల్లా మొవ్వ గ్రామానికి చెందిన పువ్వాడ శేషగిరిరావు (జననం: 1906) గారీ కాలాన ప్రసిద్ధిలోకి వచ్చిన నవ్యులలో ఎన్నదగిన ప్రతిభావంతుడు; పింగళి• వారి శిష్యుడై, చిన్నతనమునుంచే కవిత్వంచెపుతూ చోడవరపు జానకిరామయ్య గారిని కలుపుకొని "కవిత" (1925) అనే చిన్నపుస్తకాన్ని ప్రచురించినాడు. 1928 మొదలుగా నేటివరకు ఆంధ్రపండితుడుగా వివిధ స్థలాలలో * విద్యా

•శతవధానములోన సారవంతంబైన పద్యమ్ము సుడివెడి ఫణితి నీది
తెనుగు బల్కులు తేటతేర్చి దొన్నెల నింపి త్రావింపగల్గు గౌరవమునీది
క్రొత్తపోత్తుల కైతనుంగూర్చి చెలువమ్ము మిసిమి చూపించిన మెరుగు నీది
పలుకుతో భువనంబు పదను గావించి నిర్మల తత్త్వమందించు చెలువు నీది
నవ్యమైనట్టి జాతిరత్నమ్ము కాని తళుకు బెళుకైన రాళ్ళను తడవనట్టి
సుకవిభోగ్యమ్ము నైనట్టి ప్రకృతి నీది ఇంత యేటికి? మేలైన దెల్లనీది

* బెజవాడ హైస్కూలులో 1928 నుండి 1935 వరకు, బందరు హిందూ కళాశాలలో 15 సంవత్సరాలు, 1947 దరిమిలా విజయనగరము మహారాజావారి కళాశాలలో పనిచేస్తూ విద్యార్థులకొక వెలుగుగా నిలిచియున్నాడు.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

ర్థులకు కవితాభిరుచిని ప్రవేశమును కలిగిస్తూ, ఒక చెంత సుశ్రావ్యమైన కంఠంతోను అద్భుత విధమైన అభినయంతోను పద్యాలనుపాడి సభ్యులను ముగ్ధులనుచేస్తూ మరొక చెంత ప్రజాదరాభిమానాలను బాగా చూరగొంటున్న♦"కవి పాదుషా"యితడు. గోవత్సము*-రాజమహలు-దారా" అనే యితని ఖండకావ్యాలు ఇటీవలనే గ్రంథాకృతిని దాల్చిన మనోహర రసవత్ఖండాలు! ఏరువాక-ఆంధ్ర తేజము-దుర్గాదాసు మొదలైన వచన గ్రంథాలు వ్రాసి పాఠశాలా వాఙ్మయాభివృద్ధికి కూడా తోడ్పడినాడు. పిల్ల వెంకటరత్నం కవి‡, అద్దేపల్లి లక్ష్మణస్వామి మున్నగువారితని శిష్యులలో ఈనాటికి పైకివస్తున్నారంటే ఇంక పువ్వాడ వారికున్న వ్యాప్తి, ప్రశస్తి వేరుగా పేర్కొనవలెనా! ప్రాచీన అధునాతన కవితారీతుల కైవసము చేసుకొన్న పండితుడై తెలుగుభాషలోని వెలుగు జిలుగులను యేర్చి కూర్చుకొన్న ప్రజ్ఞామూర్తియై చవులూరు రసవత్ ఖండికల రచించి యీకాలానికి మంచి పేరు ప్రతిష్ఠలు గడిస్తున్నాడు.

♦ "ప్రసిద్ధులయిన నవ్యకవులలో శ్రీ శేషగిరిరావుగారొకరు. పలుకులు మెత్తనివైనా పలుకుబడి మహాతీవ్రమైనది. తేనెకళ్ళు తేలవేసి ఆయన పద్యాలు చదువుతుంటే శ్రోతలు పరవశులౌతారు. పద్యరచనలో మంచి పనివాడు. ఆయన కావ్య పఠనం చేస్తుంటే కవీ గాయకుడూ నటుడూ కలిసి మనమీద కుట్రపన్నుతున్నారా అనిపిస్తుంది. అనుకుంటూనే వలలో పడిపోతాం" -రేడియో సమీక్షలో

*" . . . ఈగ్రంథంలో మెత్తదనంకన్న గాంభీర్యం యెక్కువ. చక్కిలిగింతకన్న వూపుయెక్కువ. పతికట్టుకన్న పరుగు యెక్కువ.' (కృష్ణాపత్రిక)

ఇతను 'తందానపాట' రచించి వీరరసపోషణములో, దేశకవిత చెప్పడములోను తనకున్న ప్రావీణ్యమును ప్రదర్శించినాడు. ఈయనపై శిష్యుని పద్యము చూడండి:

‡ "జలజలరాలు పూలవరుసన్ నిరసించు పదాల కూర్పు క్రొ
న్నెల లేతనీటి కాంతి తవణించు తుటారపు కైతనిగ్గులో
సొలకలనిస్వనమ్ము తులకించు వికస్వరసు స్వరమ్మునీ
కలవడ పూర్వ జన్మ సుకృతార్థము గాదె గురూ! ధరాస్థలిన్

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

అంబటిపూడి వెంకటరత్నం

అధునాతనులలో అందులోను హైదరాబాదు ప్రాంతమున అంబటిపూడి వెంకటరత్నకవి (బి. ఏ) నెరుగనివారుండ రనవచ్చు; వేలూరివారి ప్రియశిష్యుడైన యితడు కవితలో ఎంత పలుకుగలవాడో పైకి అంత అమాయకుడుగా కన్పిస్తాడు. సంస్కృతాంధ్రాంగ్లాలలో 'మనోహర కవిత్వము' చెప్ప గలిగినవాడు. "సాహితీ మేఖల" అనేసంస్థను స్థాపించి అనేక యువకవులకు♦ గురువై యితడు చేసిన చేస్తున్న కృషి ఎన్నదగినది. "మైనాదేవి - మొరాన్ కన్య* వత్సలుడు-దక్షిణ - చంద్రశాల - వీరాంజలి - ఇంద్రధనువు" మొదలైన నవ్యకావ్యాలను, అనేక నాటికలను, 'కథావళి'ని రచించిన యితడు సహజ కవితావేశుడు. తెలంగాణమున కవితా నిర్ఝరిణుల ప్రవహింపజేసి తేన మాగాణము చేస్తూ అనేక సమ్మానముల పొందుతున్న కృషీవలుడు !

బెజవాడలోని వేదాంతకవికీనాడు కొంత ప్రశస్తి ఉన్నది; సహజముగా కవితావేశము కలవాడు; దానికితోడు పెంకెతనమున్నూ ఉన్నవాడు. ఇతనిపేరు 'తెనుగుతల్లి' అను నాటకరచనము వలన పైకివచ్చినదనవలె. "కెరటాలు - కిరణాలు-చుట్టూ హైదరాబాద్ (నాటకం)-కవితా సంస్థానము (విమర్శ)" మొదలైన రచనలద్వారా నేటికాలాన సంచలనం కలిగిస్తున్న ప్రతిభావంతుడితడు. తెలంగాణ పోరాటము:లో కృషిచేసిన కవిధీరులలో ఇతనినికూడా పేర్కొనవలె.

♦ పులజాల హనుమంతరావు, ధవళా శ్రీనివాసరావు మొదలైనవారు.

* అంబడిపూడి వెంకటరత్నంగారి కావ్యద్వయి (మైనాదేవి-మొరాన్‌కన్య) మొదటి ప్రచురణం, రమ్యంగావుంది... వెంకటరత్నంగారిది చక్కనివాణి. 'మైనాదేవి' సిపాయి విప్లవానికి సంబంధించిన కథ. రసవంతంగా చిత్రించాడు. ఈయన చాలకాలం క్రిందటనే 'ప్రణయవాహిని' అనే ఖండకావ్య సంపుటి ప్రకటించాడు. ఎన్నదగిన కృతి.

—నిడుదవోలు వేంకటరావు (?) / —[illegible]గంటివారు,

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

వారణాసి వేంకటేశ్వరులుగా రొక సాధకుడు: (జననం 1909); మాధవపెద్ది కవి ప్రభావము కలవాడై 1939 లో 'సాహిత్య కుటీరము'ను * స్థాపించి అనేక ప్రచురణములను తత్వజ్ఞాన వెలువరిస్తూ వచ్చిన సారస్వతసేవకుడు: 'రాధామాధవ శతకము'ను రచించిన కవియై, 'సుధాంజలి - ఆంధ్రరాష్ట్రము - రత్న సానువు - వనమాల' మొదలైన తన రసవత్ఖండ కావ్య సంపుటులను ప్రచురించి భావకవితామార్గాన్ని విస్తరిల చేసిన నవ్యుడు; "సుభాసు బోసు అంతర్థానగాథ (బుఱ్ఱకథ) - జాతీయ గీతావళి" వ్రాసి, "ఆంధ్రశ్రీ - సేవాకుటీరము" వంటి వచన గ్రంథాలు వ్రాసి జాతీయ దృష్టి ప్రజలలోను విద్యార్థులలోను ఈ కాలాన కల్గిస్తున్నట్లు గమనిస్తాము.

వట్టికొండ రంగకవి♦ (కృష్ణాజిల్లాపేరులపాడులో జననము1915) మరొకడు ప్రత్యేకాభిమానముతో సంస్కృతాంధ్రాంగ్లాలలో మంచి ప్రవేశముగల్గించుకొని (బి.ఏ., ప్యాసయి) తిరువెంగళాచార్య, శివశంకర శాస్త్రి, కొడాలి సుబ్బారావుగారల ప్రభావముతో పద్యరచన - గ్రంథవిమర్శ - గేయరచనలచేయ ప్రారంభించి (1938) భారతి - ప్రతిభేత్యాది పత్రికలలో ప్రచురిస్తూ ఉండి 1943 నాటికి "విప్లవ జ్వాల - మధూదయము - అరుణోదయము - అభ్యుదయకవి" అన్న

---

* చివుకుల ఆదినారాయణగారనే యువకవి దీనికి సహాయసంపాదకుడై కొంత సేవ చేసినాడు.

♦ 1944 లో 'వ్యవసాయి' లో, 1944-46 లలో ఆంధ్రప్రభలో సంపాదక సహాయ సంపాదకత్వాలను నిర్వహించి, 1947 లో 'సారథి ఫిలిమ్సు' లో పాటలను కూరుస్తూ, 1948-49 లలో తెలుగుభాషాసమితిలో కృషిచేసి, 1950 లో "విజయప్రభ"కు సహాయసంపాదకుడుగాఉంటూ ఈతడు మంచి అనుభవాన్నే సంపాదించినాడు. అయితే వినయశీలుడుకావడము వలన రచ్చకెక్కలేదేమో అనిపిస్తుంది.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

ఖండకావ్యాలను గ్రంథరూపాన ప్రచురించిన నవ్యుడు; పద్యరచనములో ప్రాచీనరీతుల జ్ఞప్తికిదెచ్చు పటిమకలవాడితడని తెలుస్తుంది. భావములో అభ్యుదయ ధోరణి, ప్రచార దృష్టి కలవాడైనప్పటికీ యితడు ప్రధానముగా భావకవితామార్గము ననుసరించినవాడని రచనావిధానము తెలుపుతునే యున్నది.

నేటి ఖండకావ్య కర్తలలో జంధ్యాల పాపయ్యశాస్త్రి (కొప్పర్తిలో జననం: 4-8-1912) ప్రజాదరాన్ని చూరగొంటున్న ప్రతిభావంతుడు. సాహితీ సమితి యువ సభ్యుడు; 'కరుణశ్రీ' అనే ప్రచ్ఛన్న నామము కలవాడు. ఇతని మూర్తీ, ఇతని రచనలూ సుకుమారమైనవి‡. 'ఈ కవి ఆర్ద్రహృదయుడనియు, కరుణరస వాది యనియు ముఖావలోకనమున గ్రహింపచ్చును' (తల్లావఝ్ఝలవారు). సంస్కృతాంధ్రాలలోనే కాక హిందీలోను కృషిచేసిన 'భాషా ప్రవీణుడు'•. గుంటూరు ఎ. సి. కాలేజిలోను, గరల్సు హైస్కూలులోను కొంతకాలము హిందీ తెలుగు పండితుడుగా పనిచేసి ప్రస్తుతం అమరావతిలోని శ్రీరామకృష్ణ హిందూ హైస్కూలులో ఉంటు

---

‡"...ప్రసన్న కథాకలితార్థ యుక్తిగల పదాలు పేర్చి కవి రసజ్ఞుల కంజలి పట్టి గిలకరించి యిట్టె విక్షేపింపగా అవి తమకు దామే ఛందస్సూత్రములో కూర్చుపడి, వృత్తాలుగా గీతికలుగా రూపొందినట్లుంటాయి ఇందలి పద్యాలు... మనం సామాన్యంగా మాటాడుకొనే మామూలు మాటలతోనే రసం ఉట్టిపడేటట్టు శక్తిమహితమైన గొప్ప కవిత్వం చెప్పడం ఈకవికి సహజంగా అలవడ్డ ప్రజ్ఞ... హృద్యమైన సంభావణశైలి"

—సుల్లంపల్లి, "విజయశ్రీ : ప్రస్తావన"

• భమిడిపాటి సుబ్రహ్మణ్యశాస్త్రి, వేమూరి సీతారామశాస్త్రి, దువ్వూరి ఆంజనేయశాస్త్రి గారలీయనకు సంస్కృతము చెప్పిన గురువులు; శివశంకరశాస్త్రి గారి ప్రభావం ఇతనిమీద ఉన్నదని వేరే చెప్పనక్కరలేదు.

(25)

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

న్నాడు. "ఉదయశ్రీ"* (రెండుభాగాలు)-"విజయశ్రీ-కరుణశ్రీ", (ఖండకావ్యాలు)-కరుణా మయి (నాటిక)-అరుణ కిరణాలు (గేయాలు) స్వప్న వాసవదత్తము (అనువాదము) ఈతని కృతులు. ఈతని ఖండికలు కొన్ని "రికార్డు" అయి* ఇతని కీనాడు మంచికీర్తినార్జించి పెట్టుతున్న వనవలె. ఇతనిరచనము శబ్దార్థ క్లిష్టముకాక, భావనవాస్తవికాన్ని వదలిన గాంభీర్యము చెంతకు బోక, ఇతని శైలి పూసెజ్జవలె మనోజ్ఞమై ప్రజల రంజిల చేస్తున్నది.♦ అయితే ఇతని కవితారీతి కరుణరసపోషణానికి అనువైనట్లు మరియే యితర రసపోషణానికీకాదని గమనిస్తాము. హిందీ భాషా కవితాధోరణులను మనకు దిగుమతి చేస్తున్నవారిలో ఇతనిని కూడ చేర్చవలె. పదముతుదిని శ్రీకారము చేర్చడములో, రీతి వాదమునే మన్నించడములో ఇతని ననుకరించే యువకులు బయలు

---

* దైన్యజీవులపై సానుభూతి-స్వదేశం, స్వరాష్ట్రం పైన ప్రేమా-దేశనాయకుల పైన అభిమానము - స్త్రీమూర్తిపైన అపూర్వాదరము - దోషభూయిష్ఠాలైన చారిత్ర కాంశాల పైన ఉక్రోశమూ ఇందులో అంతటా పర్వి ఉన్న వివిధ భావాలు. ఆర్ద్రమైన, హృదయంగమమైన యీ భావాలకు అందాలుదిద్దే శైలీ సారళ్యం ఈ కవి లేఖినిలో తొలుకాడడం గమనింపతగింది ... ఈ ఖండికలలో భావోద్రేకముకన్న స్వానుభవస్ఫూర్తి మిక్కుటంగా భాసిస్తోంది..." —పిల్లలమర్రి : రేడియో సమీక్ష

♦ "... శ్రీ పాపయ్యశాస్త్రిగారికి కరుణరసం ఆత్మసర్వస్వం ... సర్వజన వేద్యంగా సుకుమార భావాన్ని స్వయం వ్యక్తంచేసే మృదుశయ్య ఈకవిది ... ఆపాతమధురమైన సుకుమార పదప్రయోగ విన్యాసం శ్రీ పాపయ్యశాస్త్రిగారికి నేటి కవులలో అగ్రతాంబూలం పూర్వకవులకంటె విశిష్టత సంపాదించి ఇస్తుంది ... శాస్త్రిగారు 'తెలుగుదండి'..."-నండూరి రామకృష్ణమాచార్య 'కరుణశ్రీ'కి 'ఉపశ్రుతి.'

* పుష్పవిలాపము, అద్వైతమూర్తి, సాంధ్యశ్రీ, పోతన, నేతాజీ, రాష్ట్రసిద్ధి, మహాత్ముడు, మొదలైనవి. ముఖ్యంగా, ప్రసిద్ధగాయకుడు ఘంటసాల వెంకటేశ్వర రావుగారు వీటిని పాడడం విశేషం!

♦ ఇతని కవిత్వము సభారంజనము చేస్తుంది; ఇతనిది declamatary style అని అజ్ఞుల నలరించే నిమిత్తం ఔచితిని పాటించనిదని ఒకవిమర్శ ఉన్నది.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

చేరడమువలన* ఇతనివి విశ్వవిద్యాలయ పాఠ్య గ్రంథాలు కావడము వలన నేడితనికొక ప్రత్యేక స్థానమే లభిస్తున్నట్లు తెలుసుకుంటాము.

'ఆంధ్ర కేసరి' జీవిత చరిత్రను పద్యకావ్యముగా సంతరించిన ముదిగొండ వీరభద్రమూర్తిగారు (సత్తెనపల్లి తాలూకా మాదలలో జననం 15-8-1908) వర్ధమాన జాతీయకవే. 'కామాక్షీ కటాక్ష లబ్ధ కవితావేశు' డితడు. సంప్రదాయ గౌరవముకల సాహితీ సమితి సభ్యుడు. "వేణుగోపాలశతకము, వాసవదత్త, కామాక్షీపంచశతి (మూకపంచశతికి భావానువాదము) ఆంధ్ర కేసరి" మొదలైన కావ్యాలను రసవంతముగా రచించిన ధ్వనివాది. 'గుణాలంకార శయ్యాపాకాది రూపముల సరియగు విన్యాసముల' పొందించడానికి యత్నించే అల్ప సంఖ్యాకులలో ఇతడొకడని గమనిస్తాము. వస్తుసేకరణములో జాతీయదృష్టి ఎందరికైనా ఉండవచ్చు; అయితే కావ్యత్వసాధనము కొందరి సొమ్మే మరి! శ్రావ్య కంఠముతో ప్రసన్నవదనముతోను సభ్యులను సమ్మోహితులను చేస్తూ నేడు పేరు పొందుతున్న నవ్యుడితడు.

వీరభద్ర మూర్తి

ఆంధ్రభాషా సాహిత్యాలపైన ప్రత్యేకాభిమానము కలిగి ఆంధ్ర విశ్వవిద్యాలయములో తెలుగు ఎం. ఏ. చదివి వివిధకళాశాలలలో ఉపన్యాసకులుగా ఉన్న వారిలో కొందరు నవ్యసాహిత్య

* మాలకొండారెడ్డి, బృందావనం రంగాచార్య, వావిలాల నరసింహారావు మొదలైన సాధకుల రచనలిందుకు తార్కాణాలు.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

వ్యాపనానికి కృషిచేస్తూ పేరు పొందుతున్నట్లు గమనించవలె.* వీరిలో బాలాంత్రపు రజనీకాంతరావు (జననం 1920) మంచి ప్రతిభావంతుడు; 1937 మొదలుకొని గేయాలను విరివిగా వ్రాస్తూ-స్వయముగా స్వరకల్పనము చేసి వాటిని మధుర కంఠముతో ఆలపిస్తూ - రేడియోముఖాన "రికార్డుల" ద్వారా వినిపిస్తూ - "మధుపాయి"లో (వాత్తేరు) సభ్యుడై - రేడియోలో ఉద్యోగిగా అనేక గాయకులకు మార్గదర్శియై"-గ్రీష్మము - దివ్యజ్యోతి - మేఘదూత-మధురానగరీగాథ - మేనక - విజయవిధాత" మొదలైన గేయనాటి

---

*అట్టివారిలో దివాకర్ల వెంకటావధానిగారనేక ఖండకావ్యాలను రచించి, 'రాజసందర్శనము' నే లఘుకావ్యాన్ని ప్రచురించి, నాటకమునుగూర్చి-ఆముక్తమాల్యదనుగూర్చి ప్రత్యేక పరిశోధనము సలిపిన పండితకవి. అయ్యంకి తాండవకృష్ణగారు స్వయముగా నటుడై ప్రదర్శనములనిచ్చి కూచిపూడివారి నాట్యకళనుగూర్చి విశేషకృషిచేసి కీర్తి గడిస్తున్నవాడు. మందలపర్తి ఉపేంద్రశర్మగారు గ్రంథాలయ, వయోజన విద్యోద్యమాలలో కృషిచేస్తూ 'తిక్కన' అనీ 'వయోజనవిద్య' అనీ గద్యనాటికలను ప్రచురించిన సాధకుడు. జంపన చంద్రశేఖరరావుగారు కొవ్వలివారితో పోటీపడి సృజించిన 'నవలిక' ల సంఖ్యాకాలుం. అవిగాక 'ఊర్వశి' అనే నాటికను రచించి, ఖండకావ్యము లనేకము వ్రాసి, ఇటీవలనే సినిమారంగమును ప్రవేశించినాడు. కాళ్లకూర్ల వెంకటరామ నరసింహంగారు ప్రబంధాలపైన ప్రత్యేక పరిశోధనము జరిపి మొట్టమొదటగా డాక్టరు బిరుదాన్ని పొందిన మేటి; ఇటీవల భారతులలో ఖండకావ్యములను ప్రచురిస్తూ ఉన్న సాధకుడు. కొత్తపల్లి వీరభద్రరావుగారు 'పరదేశి' అనే ప్రచ్ఛన్ననామముతో కథలను వ్రాస్తూ వచ్చినాడు. పోలూరి హనుమజ్జానకి రామశర్మ, లింగిరెడ్డి రామసుబ్బారెడ్డి, దిగుమర్తి సీతారామస్వామి - భద్రిరాజు కృష్ణమూర్తి - మేదూరి ఉమామహేశ్వరం, పాట్లపల్లి సీతారామారావు మొదలైనవారు వీరిలో ఇంకా కొందరు సాధకులు బయలుదేరుతున్నారు. పోణంగి శ్రీరామ అప్పారావుగారు 'తాజమహలు - విశ్వభారతి' మొదలైన గ్రంథాలు వ్రాసి పైకి వస్తున్నాడు. పాటిబండ, పిల్లలమర్రి చేసిన కృషినిగూర్చి పూర్వం ప్రత్యేకముగా గ్రహించే ఉన్నాముగదా; పిల్లలమర్రి గ్రంథాలు భాషాప్రవీణ, విద్వాన్, బి. ఏ. తరగతులకు పాఠ్యగ్రంథాలై అతనికి కీర్తి నార్జించి పెట్టుతున్నవీ చిన్నవయసులోనే.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

కలను, "చండీదాసు", 'శాఫో,' 'లకుమా దేవి' అనే నాటకములను (చూ. ప్రతిభ సంపుటములు) రచించి పూ.ంషా అనే ప్రచ్ఛన్న నామముతో కొన్ని చిత్రరచనలను చేసీ - మంచి ప్రసిద్ధిలోకి వచ్చిన నవ్యుడు యీ "రజని"!

ఇటీవల వారిలో నండూరి రామకృష్ణమాచార్యు లెన్నదగిన ఉత్సాహవంతుడు; 'ఛత్రపతి శివాజీ' అనే వీరరస ప్రధానమైన నాటకము (1947)-"తారాతోరణము"*నే ఖండకావ్య సంపుటి (1950)-"ధర్మచక్రము"నే నాటకమనే 'కవిత్రయము'నే విమర్శగ్రంథము - ప్రచురించిన ప్రతిభావంతుడు. ఇటీవల రేడియో నాటికల ననేకము రచించి ఏతన్ముఖమున కూడ మంచి వ్యాప్తిలోకి వస్తున్న నవ్యుడు•

పైవారేకాక షేక్ ఫరీదు కవి 'వేమన' అనీ-కొత్తజగ్గయ్యా చౌదరి 'పన్నా, కళానిధి' అనీ-జోసఫ్ కవి 'భారవి' కన్నీటికబురు, మొదలైనవీ - వేమూరి రామనాధం 'చంద్రరేఖ' అనీ-దరిమడుగు కామయ్యా 'భారవి' అనీ - ముదివర్తి కొండమాచార్యులు 'అమర సందేశం-వీరమసీదు-ధర్మ దీక్ష' లనీ-అయితం కాళీ వరప్రసాదరావు 'హృదయ నివేదనము'నీ-వల్లాటి సోదరకవులు 'పార్వతి' అనీ-దుర్భా

*"శైలియందును శబ్దజాలము నందును ఛందోమార్గములను క్రొత్తప్రాతల మేలు కలయికను వెలయింపవలెనను నాశయ మెల్లెడలను గనుపట్టు చున్నది"...కట్టమంచి

'...ఈ కావ్యసంపుటి ఆనందకరంగా వున్నదనడంలో అతిశయోక్తి లేదు. భావమధురంగావుంది. శైలిమంజాలంగావుంది. భావాలు చాలవరకు పాతవేఅయినా ప్రదర్శనలో క్రొత్తదనం వున్నందున రసోత్పాదకంగావున్నాయి...'

—భీమన్న : ఆంధ్రపత్రిక

• ఆంధ్రుల చరిత్రను భాషాసాహిత్యములనుగూర్చి విశేషించి పరిశ్రమ చేస్తున్నవ్యక్తిఅనీ భారతీత్యాది పత్రికలలోని వ్యాసాలనుబట్టి గ్రహింపవీలౌతున్నది; పూర్వనవ్యుల కవితారీతులను బాగా మరిసిపోయిన యితడు వాటికే వశుడైపోయి నట్లు కన్పిస్తాడు తన ఖండ కావ్యాలలో; 'కరుణశ్రీ' ప్రభావమున్న కొంతకన్పిస్తుంది వీరి పద్యరచనావిధానములో.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri



గడియారం రామకృష్ణ శర్మ

రామమూర్తి 'స్వప్నానుభూతి, కర్ణుడు, త్యాగము' లనీ అంబటిపూడి సత్యనారాయణ 'శిశివళి' అనీ - కె. అన్నమరాజశర్మ 'కవి విపంచి' అనీ - కొండూరి నరసింహం 'సారంధ' అనీ - వనమామలై వరదాచార్యులు 'మణిమాల' అనీ - గడియారం రామకృష్ణ శర్మ 'అలంపూరు శిథిలము' లనీ - గార్లపాటి రాఘవరెడ్డి 'పరిదేవనమ'నీ - తలమర్ల కళానిధి 'మల్లెపూల'నీ-దూపాటి వెంకట కృష్ణ రాఘవాచార్యులు 'ప్రసూనాంజలి' అనీ-కొండూరు వీరరాఘవాచార్యులు 'తోరణమ'నీ-నున్నం వీరరాజ కవి 'యక్షప్రవాసము' అనీ - జంపాల వేంకట నృసింహం 'ఆమనిపూల'నీ - కాజ రాధాకృష్ణశాస్త్రి 'కవిత' అనీ - గోనుగుంట పున్నయ్య 'స్వప్న సందేశము' అనీ బెళ్లూరి శ్రీనివాసమూర్తి 'అపశ్రుతి' అనీ-పులివర్తి శరభాచార్య ఖండకావ్యాలు - ఎక్కిరాల కృష్ణమాచార్య "అర్పణ, ఋతుగానము•"లనీ, బూదరాజు రాధాకృష్ణ 'అశ్రుధారల'నీ ఉత్పల సత్యనారాయణాచార్య "ఉత్పలిని, విషబిందు, గాంధారి, కచుని వీడ్కోలు"లనీ-చక్కని ఖండకావ్యాలను వ్రాసి నవ్య కవితా మార్గాన్ని యథా శక్తిగా విస్తృతము చేస్తున్నారని గమనిస్తాము; గాఢమైన ఆంధ్రాభిమానముతో, జాతీయాభిమానముతోను

• "...ఈ కావ్యమునందు వేదవిషయములు వైద్యవిషయములు కావ్యమునకు తగినన్ని యున్నవి...ఇదియేదో వేలకాలపుటాత్మ. తన సనాతనత్వము నిలుపుకొనుటకు జన్మించినట్లున్నది...ఇతనికి ప్రౌఢ మార్గము చాలదూరము వచ్చినది..."

విశ్వనాథవారి పీఠిక

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

అనేకులు రచనలు సలుపుతున్నారీ కాలాన. ఈ సందర్భాన క్రొవ్విడి వెంటరత్నశర్మ వ్రాసిన 'ఆంధ్రస్మృతి', బోడేపూడి వెంకటరావు వ్రాసిన 'ఆంధ్ర తేజము' చిట్టెపు వేమారెడ్డి వ్రాసిన 'కొండవీటి రెడ్డి సామ్రాజ్యము' - రాయప్రోలు సుబ్రహ్మణ్యము రచించిన 'కొండవీడు' - లెన్నదగినవి; వర్ధమాన ఖండకావ్య రచయిత లనేకులీనాడు సాధన చేస్తున్నవారు* పత్రికల ద్వారా ప్రచురణముల ద్వారాబయటికి వస్తున్నారు; అయితే వారిలో చాలమంది రచనలకు రూపురేఖలు నిర్దిష్టము లైనవింక చేకూర లేదనే చెప్పవలె; ఈవిధముగా నేటికీ నవ్యసాహిత్య మొకప్రక్క వర్ధిలుతునే ఉన్నట్లు గమనిస్తాము.



వానమామలై వరదాచార్యులు

* పంగనామముల వేంకటేశ్వరప్రసాదరావు-అడపా రామకృష్ణ రావు - బంకుపల్లి రామజోగారావు-జోస్యము జనార్దన శాస్త్రి-దేశిరాజు వెంకట రమణరావు-గొట్టుముక్కల రామకృష్ణశాస్త్రి-దండిపల్లి వెంకట సుబ్బాశాస్త్రి-భోయి భీమన్న-కొమరవోలు వెంకట సుబ్బారావు-భట్టిప్రోలు కృష్ణమూర్తి-వానిలాల రామమూర్తి-అయాచితుల హనుమచ్ఛాస్త్రి - ఎ. యల్. వి. చలపతిరావు-పోపూరి సీతారామాంజనేయశాస్త్రి - జమదగ్నిశర్మ - పెండ్యాల సత్యనారాయణ - 'స్వైరవిహారి' - తుమ్మలపల్లి రామలింగేశ్వరరావు - మాడభూషి శ్రీనివాసాచార్య - కోదాటి నారాయణరావు - పి. వి. నరసింహారావు - హరిరామలింగశాస్త్రి - కొండపల్లి గోపాలరావు-ఆకెళ్ల సుబ్రహ్మణ్యశర్మ-ఆరవెల్లి లక్ష్మీనారాయణాచార్య మొదలైనవారెందరో సాధనచేస్తూ ఆశ కల్పిస్తున్నారు. మాచిరాజు దేవీప్రసాద్ జలసూత్రం రుక్మిణీనాథశాస్త్రిలు "పారడీ కవులై" సాధన చేస్తున్నారు.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

సంప్రదాయ మార్గము :

ఈ మధ్యకాలములో పశ్చిమ వస్తుజాలముతో ఎన్నెన్ని నవ్య మార్గము లేర్పడి అనేకులను ఆకర్షిస్తున్నప్పటికీ ఈనాటికీ సంప్రదాయ మార్గ మొకప్రక్క విశేషాదరాన్ని పొంది విస్తృత మౌతున్నట్లు గమనిస్తాము; అంటే వేదములపైన† ప్రామాణికబుద్ధి, పురాణము లంటే అభిరుచి, సంస్కృతభాషపైన గౌరవము లాక్షణిక మతముపై దృష్టి మొదలైన వాటిని వీడనటువంటి పండితులీ సంప్రదాయ మార్గమును నేడు 'రాజమార్గము'గా చేయ యత్నిస్తున్నారు. దేశములో ఆముష్మిక చింత నశించిపోకుండ రక్షించేటందుకు ప్రయత్నాలు నేడు కొనసాగుతునే ఉన్నవి. నిజమునకెన్ని పడమటిగాలులు వీచినా సంచలింపని దృఢచిత్తులు లేకపోలేదని దీనివలనబుజువవుతున్నది. విశేషమేమంటే మొదటకొంతకాలము నవ్యమార్గవర్తులై ప్రసిద్ధులైన వారీనాటికి వయసుమీరుతున్నకొలది పూర్వ భ్రాంతినివీడి, వెకిలి తనాన్ని మానివేసి, త్రికరణశుద్ధిగా సంప్రదాయ మార్గమునసుసరించి వైదిక మతోద్ధరణ దీక్షతో ఉద్గ్రంథరచనము చేయబూనుకుంటున్నారు; "శ్రీమద్రామాయణ కల్పవృక్షము" నిర్మిస్తున్న విశ్వనాథ సత్యనారాయణ గారు దేవీ భాగవతము నిర్మిస్తున్న నోరి నరసింహ శాస్త్రి గారలట్టి కవిసమ్రాట్టులు;

నవ్యసాహిత్యాన్ని విశేషముగా సృజించిన సాహితీసమితీయులే ఈనాడు సంప్రదాయవాదులు కావడము గమనింపదగిన అంశం! సాహితీసమితి కొంతకాలము 'పరకాయ ప్రవేశము' చేసి, అనేక

---

† వినయాశ్రమమువారు ఆమధ్య బంకుపల్లి మల్లయ్య శాస్త్రి, రామవరపు కృష్ణమూర్తిశాస్త్రి గారలు శ్రమపడి వ్రాసిన తెలుగు తాత్పర్యములతో కూడిన ఋగ్యజుస్సామవేదములను ఆంధ్రవేదమూలిక పేర ప్రచురించినారు.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

సాహితీ సమితి — తెనాలి సమావేశము

(26)

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

సంస్థలును (నవ్యసాహిత్య పరిషత్తు మొదలైనవి) వికాసము చేకూర్చి తరువాత (1943 నుంచి) స్వస్వరూపముతో ఉన్మేషముపొంది పలుచోట్ల సమావేశాలను జరిపి† యువకవులను, ప్రసిద్ధ కవి పండితులను కూడ గట్టుకొని సంప్రదాయసిద్ధమైన సాహిత్య మార్గమునుతీర్చి వివిధ కావ్యమణిగుచ్ఛములతో దేదీప్యమానముచేస్తున్న విషయము మరువరానిది.

జమ్మలమడక మాధవరామ శర్మ

విమర్శకులలో కురుగంటి సీతారామభట్టాచార్యులు, పిల్లలమర్రి వేంకట హనుమంతరావు, జమ్మలమడక మాధవరామశర్మగారలు తమ వ్యాసములద్వారా, ఉపన్యాసముల ద్వారా, విమర్శ

---

† సాహితీ సమితి జరిపిన సమావేశాలను స్థలాలను తదధ్యక్షులను ఈక్రింది పట్టికలో చూడండి:

రజతోత్సవము		1916	గుంటూరు	మొక్కపాటి
అనంతర ప్రథమ సమావేశము		1946	తెనాలి	కురుగంటి
ద్వితీయ	,,	1947	అమరావతి	తల్లావజ్ఝల
తృతీయ	,,	1917	గుంటూరు	వల్లభజోస్యుల
చతుర్థ	,,	1948	ఒంగోలు	అడివి
పంచమ	,,	1949	ఏలూరు	నండూరి
షష్ఠ	,,	1951	గుంటూరు	రాయప్రోలు, దేవులపల్లి

రజతోత్సవానంతర ప్రథమసమావేశపు సంచిక కూడ వెలువడినది; అధ్యక్షుల ఉపన్యాసములలో నేమి, సభ్యుల రచనలలో నేమి సంప్రదాయమువైపే మొగ్గు హెచ్చుగా కన్పిస్తున్నది.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri



చలమచర్ల రంగాచార్యులు

గ్రంథాల ద్వారా సంప్రదాయమునే ప్రబోధిస్తున్నారు; ఇదే మార్గములో పలువురు పండితులు సంస్కృతసాహిత్యగ్రంథముల నాంధ్రీకరిస్తున్నారు. సన్నిధానము సూర్యనారాయణ శాస్త్రి, చలమచర్ల రంగాచార్యులు, జమ్మలమడక మాధవరామశర్మ* వేదుల రామశాస్త్రి♦ గారలు మొదలైనవారట్టివారు‡. సంస్కృతపురాణములను, కావ్యముల

* రసగంగాధరమునే కాక ఇటీవల ప్రతాపరుద్రీయమునుకూడ నాంధ్రీకరించిన సాహిత్యవిద్యాప్రవీణుడు; భాషాప్రవీణుడు; ఆలంకారికుడు గానే కాక, ఈయన విద్యార్థులకు సాహిత్యాచార్యుడు గాను, సంస్కృతాంధ్రాలలో అనర్గళమైన ఉపన్యాస పటిమకలవాడు గాను ప్రసిద్ధి కెక్కుతున్నాడు; ఈయన వివిధపత్రికలలో వ్రాసిన సాహిత్య వ్యాసములు, రేడియో ప్రసంగములు, పీఠికలు కూడ ఘన పాండితీనిదర్శనములు! ఇటీవల ప్రభుత్వపు బహుమతిపొందిన విమర్శకోత్తముడు.

♦ అప్పకవీయ వివరణమ'నే గ్రంథమును రచించిన విద్వత్కవి. కొవ్వూరు సంస్కృత కళాశాలలో సాహిత్యాచార్యుడు.

‡ బులుసు వెంకటరమణయ్యగారు 'రసార్ణవసుధాకరము' - 'కువలయానందసారము' - 'బాలవ్యాకరణటీక' మొదలైనవి రచించినాడు. కంభంపాటి సుబ్రహ్మణ్యశాస్త్రిగారినికూడ ఈ సందర్భమున పేర్కొనవలె.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

ననువదిస్తూ, శతకములను వ్రాస్తూ♦ అనేక పండితకవులు వివిధ ప్రాంతాలలో ఈమార్గాన కృషి చేస్తున్నారని గమనిస్తాము : వేపకొమ్మ ఆదిశేషయ్యగారు కురంగీకిరాతము - గుఱ్ఱం సుబరామయ్యగారు 'మేఘసందేశము', దీపాల పిచ్చయ్య శాస్త్రిగారు భక్తకల్ప ద్రుమము, సువర్ణమేఖల, మేఘసందేశములు మొదలైనవి - గుఱ్ఱం వేంకట సుబ్రహ్మణ్యముగారు 'అమరుకము, ఋతుసంహారములు' - ఆకిలి శ్రీరామశర్మగారు 'కుందమాల, ఉన్మత్తరాఘవము'లు - భారతుల మార్కండేయశర్మగారు ప్రతిమానాటకము - పుతుంబాక శ్రీకృష్ణయ్యగారు "భక్తహృదయము, భక్తజీవనములు" - ఆలపాటి వేంకటేశ్వరశాస్త్రిగారు 'కొండవీటివిజయము' - స్వయంపాకుల వెంకటరామశర్మగారు 'సేవ్యసేవకోపదేశము' - పిసుపాటి విశ్వేశ్వరశాస్త్రిగారు 'రత్నపాంచాలిక' - ఉప్పల నరసింహశర్మగారు 'సోమశైలేశ్వరీయము'- నందిరాజు వెంకట చలపతిరావుగారు 'మంగళగిరి మాహాత్మ్యము'- రామావఝుల కొండయ్యగారు 'వామన పురాణము' (అనువాదము)- ముదిగొండ నాగవీరయ్య శాస్త్రిగారు 'శివపురాణము'*- మహేంద్రవాడ వీరగణపతిశాస్త్రిగారు 'భృగుసంహిత'- పూతలపట్టు శ్రీరాములురెడ్డిగారు† 'కంబరామాయణము' (అనువాదము)- పులుగుండ్ల నరసింహశాస్త్రిగారు క్షేమేంద్రుని దర్పదళనము- పుల్లాపంతుల వెంకటరామశర్మ

♦ "త్రిపురాంతక శతకము" 'శ్రీ సీతారామశతకము'ల వ్రాసిన పాలుట్ల పాలంకయ్య గారట్టి వారిలో ఒక సాధకుడు!

* ... రసవంతమై నిర్దుష్టమై ధారావాహికగా ప్రవహించు శైలిలో శివపురాణమును రచియించుట తమకు దక్కినది ... ఈ శతాబ్ద పూర్వార్ధమున వెలువడిన యుత్తమ గ్రంథములలో తమ శివపురాణమొకటి. — కురుగంటివారు

† ఈయనది చిత్తూరుజిల్లా పూతలపట్టు గ్రామము; శబ్దార్థకల్పకము - లక్షణశిక్షణము - త్రివర్గము - సూక్తిసుధ - కుమారసంభవము- తెనుగు సందేశములను గ్రంథములను రచించిన "విద్వత్కవి తిలకుడు."

కల్లూరి చంద్రమౌళిగారు 'రామాయణసుధ' అను గ్రంథమును ఇటీవలనే వ్రాసి సంప్రదాయ ప్రీతిని వెలిబుచ్చిన వ్యక్తి.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

గారు 'భారతశ్రీనాథీయము'-మేడిచెర్ల ఆంజనేయమూర్తిగారు* 'నమోవాకము' (నమకమునకు పద్యానువాదము)-గుదిమెళ్ళ రామానుజాచార్యులు 'విద్యాధర మురళీధర విలాసములు'- గట్టి లక్ష్మీనరసింహశాస్త్రిగారు♦ (జననం 1913) 'శ్రీ విద్యాశంకరలీల, శ్రీ విద్యాశంకర విజయము, ఆశ్వినమాహాత్మ్యము, వైశాఖ మాహాత్మ్యము, అమరుకము - కృష్ణమహస్సు, మొదలైన పద్యకావ్యాలు 'కుందమాల, కవిమాయ' లనే నాటకాలు - గోరుగంతు సూర్యనారాయణ శర్మగారు 'శంకర విజయము' - శిష్టా లక్ష్మీకాంతశాస్త్రిగారు 'వీర విహారము' - ఉప్పల వెంకటకవి 'శ్రీకృష్ణగీత'- తాడేపల్లి వెంకటప్పయ్యశాస్త్రిగారు 'కాకానిమల్లీశ్వర మాహాత్మ్యము' - రాఘవనారాయణశాస్త్రిగారు కల్యాణకైవర్తము-

కప్పగంతుల లక్ష్మణశాస్త్రి
మాదిరాజు విశ్వనాథరావు

---

* వాత్స్యాయన కామసూత్రములకు ఆంధ్రతాత్పర్యము వ్రాసినాడు. దీనికిగల ఉమ్మలమడక వారి పీఠిక ఉదాత్తమైనది.

♦ దూంచిభొట్ల ప్రభాకరశాస్త్రిగారనే సోదరుని కలుపుకొని కొన్నాళ్ళు ఈయన గ్రంథ ప్రచురణము చేసినాడు; తరువాత వీరు విడిపోయినారు. నాళం కృష్ణరావుగారిచే సంపాదితమైన "సంస్కృతన్యాయములు, తెలుగు జాతీయములు"నే గ్రంథాలకు ఈ సోదరులు చక్కని వ్యాఖ్యలు సంతరించి పెట్టినట్లు కనుగొంటాము.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

విశ్వనాథ లక్ష్మణకవులు† 'విక్రమాంక దేవచరిత్రము' - కేశవభొట్ల సుదర్శన వేణుగోపాలమూర్తిగారు (జననం 1905) "కృష్ణాభ్యుదయము, పరమశివానందలీలలు, - ఉత్తరలీలలు" మొదలైనవి - బులుసు వేంకటేశ్వరులుగారు "అష్టావక్ర చరిత్రము, (పద్యకావ్యము) కుందమాల, అభిషేక నాటకములు, ఆత్మోపహారము (శతకము) అహల్యాగౌతమము (పద్య కావ్యములు) శ్రీమహర్షి జీవిత కథామృతము (వచనము) మొదలైనవి - శంకర శ్రీరామారావుగారు 'గీతాహృదయము, - కల్లూరి వేంకటసుబ్రహ్మణ్యదీక్షితులగారు 'భాగవతమాహాత్మ్యము' - మధునాపంతుల సత్యనారాయణ శాస్త్రిగారు "రత్నావళి రత్నపాంచాలిక (నాటకములు) షడ్దర్శన సంగ్రహము, పతంజలిచరిత్ర (వచనములు) సూర్యస్తుతి" మొదలైనవి - రాయసం శేషగిరిరావుగారు 'నాదేశ్వరి'* మొదలైన గ్రంథాలను రచించి సంప్రదాయమార్గమును తీర్చి దిద్దుతున్నారు

విజ్ఞానవ్యాప్తి - కళా వికాసము :

ప్రజలలో విజ్ఞానమును పెంపొందించవలెననే దృష్టితో ప్రతిభావంతులైన విద్యా శాస్త్రవేత్తలనేకులు పత్రికలద్వారా, రేడియో

† వనపర్తి వాస్తవ్యులు కప్పగంతుల లక్ష్మణశాస్త్రి, మాదిరాజు విశ్వనాథ రావుగార్లు సుప్రసిద్ధ చారిత్రకగ్రంథం బిల్హణుని విక్రమాంకదేవచరిత్రను తెనుగులోకి పరివర్తనం చేసినారు. యథామాతృకంగా చేయటంచేత మాతృకలోఉండే క్లిష్టతాది గుణాలు పరివర్తనంలోనికి సంక్రమించినవి. విశ్వనాథరావుగారు ఆచ్ఛాంధ్రమందు చక్కని పండితుడు. ఈ కాలంలో ఇట్టి పాండిత్యం చాలా అరుదు. పై చూపులకు లోన సమర్థుడనితోపజేయడు. నిగర్వి. ఈ విక్రమాంక దేవచరిత్రమును తిరుపతి వేంకటేశ్వరులు గద్యంగా రచియించినారు ; కాని యీ పద్యకావ్యము విశిష్టత కలది.
— కురుగంటివారు

* ఇందు నాదవిద్యారహస్యము అంతర్నిహితమైయున్నది. - డాక్టరు చిలుకూరి

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

ద్వారా తమతమ పరిశోధనమును, కళాఖండాలను విరివిగా అందజేస్తూ ఈ కాలాన ఎంతో తోడ్పడుతున్నారు. ఈ నాడు ప్రజ శాస్త్రవికాసమును విజ్ఞాన విశేషమును చూడకుండా ఉంటే ప్రయోజనము లేదు. ఎప్పటి కప్పుడు ప్రపంచపు స్థితిగతులనుగూర్చి వైజ్ఞానికాభివృద్ధిని గూర్చి తెలుసుకొనడమెంతో అవసరము, ఈ నాటి మానవునికి. ఈ విధముగా ప్రజలలో సర్వతోముఖ విజ్ఞాన వికాసము కల్గించేందుకు తోడ్పడుతున్న కొందరినిగూర్చి దిఙ్మాత్రముగా తెలుసుకొందాము :

రాజకీయార్థిక వాణిజ్యాది విషయాలపైన పత్రికా వ్యాసాలు వ్రాస్తూ విజ్ఞానమును బహుళముగా అందిస్తున్న వారిలో



విస్సా అప్పారావు

మామిడిపూడి వెంకటరంగయ్య (చూ. భారతులలో భూప్రదక్షిణ మిత్యాది రచనలు), కపిల కాశీపతి, మాడపాటి హనుమంతరావు, భోగరాజు పట్టాభి సీతారామయ్య, బూర్గుల రామకృష్ణరావు, బారు గోవిందరావు, చావలి వెంకట హనుమంతరావు, వేదుల జగన్నాథం, నావిలాల గోపాలకృష్ణయ్య, పండితారాధ్యుల నాగేశ్వర రావు కాశీనాథుని పూర్ణ మల్లికార్జునుడు, వేమూరి రామనాథం సీతంరాజు సుబ్రహ్మణ్యశర్మ, అజ్జరపు వెంకటరమణరావు, భాస్కర్ల సూర్యనారాయణమూర్తి, కె. సన్యాసయ్య, ఏడిద కామేశ్వరరావు గారలు మొదలైన వారెన్నదగినవారు; సంగీత, నాట్య, భౌతిక,

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

ఖగోళ, భూగోళ, జ్యోతిష శాస్త్రములలో విశేష పరిశ్రమచేస్తూ తద్విజ్ఞానమును తమ రచనలద్వారా లోకానికి అందిస్తున్న వారిలో విస్సా అప్పారావు*, ఆమంచర్ల గోపాలరావు, పుచ్చా సుబ్రహ్మణ్య శాస్త్రి, రాళ్ళపల్లి అనంతకృష్ణశర్మ, వసంతరావు వేంకటరావు♦, జయంతి ధర్మతేజ, రాళ్లపల్లి గోపాలకృష్ణమాచార్యులు, నటరాజ రామకృష్ణ గారలు మున్నగు వారి కృషి† గమనింపతగింది. ఈసందర్భాన హరికథలను వ్రాసి తత్ప్రక్రియకు పితామహులైన విద్వత్కవి, బహుభాషా పండితుడు ('ఒమరుఖయామ్' అనువాదకుడు) బహుగ్రంథకర్త, ఆదిభట్ల నారాయణదాసుగారి కృషి స్మరింపదగినది.

ఆదిభొట్ల నారాయణదాసు

చారిత్రక విషయ మీమాంసలు చేస్తూ వస్తున్నవారిలో మల్లంపల్లి

* ఈయన సంగీతముపై విద్వద్వ్యాసములు వ్రాయడమే కాక "త్యాగరాయ కీర్తనల"ను, "క్షేత్రయ్య పదముల"ను సంపాదించి ఇటీవల ప్రచురించి ఆంధ్రజాతికి మహోపకృతి గావించినాడు. కల్లూరి వీరభద్రశాస్త్రిగారి వ్యాఖ్య చెప్పవలెకూడ!

♦ 'మాలోకం' - 'జగత్తు - జీవము' మొదలైన గ్రంథాలు వ్రాసి, ప్రభుత్వపు బహుమతి పొందిన తెలుగుభాషా సమితి ఉద్యోగి.

† టి. యస్. సి. వెంకటనారాయణాచార్యులు 'శతారాగరత్న మాలిక' అనీ, ఓగిరాల వీరరాఘవశర్మగారు 'దేవీగానసుధ' అనీ కీర్తనలను రచించి ప్రసిద్ధికెక్కుతున్న వాగ్గేయకారులు; 'బాలమురళీకృష్ణ'కూడ కొన్ని కీర్తనలను ఇటీవల రచించి మంచి ప్రచారములోనికి వస్తున్నాడు.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

త్యాదులు కాక ఓరుగంటి రామచంద్రయ్య*, వేదం వెంకటరాయశాస్త్రి, కొత్త భావయ్య చౌదరి, ఆదిరాజు వీరభద్రరావు, విష్ణుభొట్ల సూర్యనారాయణ, రామచంద్రుని వెంకటప్ప, కె. వెంకటాచార్య, మామిడిపూడి వెంకటేశ్వర్లు, కొడాలి లక్ష్మీనారాయణ,♦ మొదలు గాగల నవ్యులు కొద్దిమంది చారిత్రక విమర్శలు వ్రాస్తున్నట్లు కనుగొంటాము.

ఆంధ్రభాషలోని మాండలికాలను, ప్రాచీనకవి ప్రయోగాలను, శబ్దార్థవిచారమును, ప్రాచీన నవీన కవితారీతులను, గూర్చి కృషి చేస్తూ కొందరు నేడు విమర్శవీధిని విశాలము చేస్తున్నారు. వెనుకటి తరము వారిలో చిలుకూరి నారాయణరావు, కోరాడ రామకృష్ణయ్య బండారు తమ్మయ్య, దీపాల పిచ్చయ్యశాస్త్రి † (జననం 1894) గిడుగు వెంకటసీతాపతి, వేటూరి ప్రభాకరశాస్త్రి‡, మున్నగు వారిప్పటికీ పత్రికలలో వ్రాస్తూనే ఉన్నారు; నవ్యులలో నిడుదవోలు వెంకటరావు [4], దేవరపల్లి వెంకటకృష్ణారెడ్డి, బులుసు వెంకట

---

* ఈయన నవ్యకవికూడ; ఈయన ఆంధ్రవిశ్వవిద్యాలయము విద్యార్థులకని వ్రాసిన ఆంధ్రుల చరిత్ర (ఎట్లాగైతేనేమి) ఇటీవల ప్రచురితమై ఆంధ్రప్రభను చాటినట్టిదిగా తెలుసుకుంటాము. డాక్టరు బిరుదాన్ని కూడ పొందినా డీతడు.

♦ ఈయనది గుంటూరుజిల్లా మోపర్రుగ్రామము; 1933 నుంచి తదేకదీక్షతో పరిశోధనము చేస్తూ అనేక గ్రంథాలను, వ్యాసాలను ప్రచురించిన నవ్యుడు. 'భారత విదుషీరత్నములు, గ్రంథాలయ చరిత్ర, ఆంధ్రదేశ గ్రామచరిత్ర, నాగార్జునచరిత్ర, ప్రాచీనరోగులు, రైతుచరిత్ర, రామాయణ విమర్శనము' మొదలైన వీయన గ్రంథములు.

† "చేమకూరవారి సారంగధరకు" జీతకాశి అనీ, "హరిశ్చంద్ర ద్విపద, శృంగార నైషధాము క్తమాల్యదావ్యాఖ్యాన విమర్శలు, చాటు పద్యరత్నాకరము" ప్రచురించిన విమర్శ కాగ్రేసరుడు. తిరుపతి వెంకటకవుల శిష్యుడు.

‡ ఇటీవలనే ఈయన మరణించి విమర్శలోకానికి తీరని నష్టము కల్గించినాడు.

4 ఈయన మద్రాసు ఆంధ్రపరిశోధనశాఖలో ప్రధానాచార్యుడు. వీరశైవవాఙ్మయమును గూర్చి విశేషముగా పరిశ్రమచేసినవాడు; త్రిపురాంతకోదాహరణాన్ని సంపాదించి మంచి పీఠికవ్రాసిన పండితుడు; ప్రభుత్వ బహుమతి పొందిన విమర్శకోత్తముడు.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

రమణయ్య♦, కోణిదెన బాలకృష్ణయ్య, చిరుమామిళ్ళ శివరామకృష్ణ ప్రసాద్, బసిరెడ్డి ఈశ్వర రెడ్డి, సరిపెల్ల విశ్వనాథశాస్త్రి, తిమ్మావఝల కోదండరామయ్య, 'శ్రీవాత్సవ', బొడ్డపాటి కుటుంబరాయ శర్మ, గరికపాటి కృష్ణమూర్తి, రావూరి దొరసామిశర్మ, నేమాని భారతీ రత్నాకరాంబ, ఏలూరిపాటి రామభద్రచయనులు, హోసూరు నంజుండరావు, చిలుకూరి పాపయ్యశాస్త్రి, బులుసు వెంకటేశ్వర్లు, దేవులపల్లి రామానుజరావు *, కోటమర్తి చినరఘుపతి, టేకుమళ్ళ

దేవులపల్లి రామానుజరావు

♦ జననం 1907; గొప్పవ్యాఖ్యాత; మనుచరిత్ర - ప్రౌఢవ్యాకరణములకు వ్యాఖ్యలు రచించినాడు; పాండురంగమాహాత్మ్యాది గ్రంథాలకు టీకలు రచించినాడు.

* హైదరాబాదు రాష్ట్రములో ఆంధ్ర సారస్వత పరిషదుపాధ్యక్షుడై విజ్ఞాన వ్యాపనమున కమితముగా పాటుపడుతున్న విద్యావంతుడు (బి. ఏ., ఎల్. ఎల్. బి). కురుగంటి, రాయప్రోలు వారల ప్రభావముకల్గి, సాధనసమితి సోదరవర్గములో చేరి, విమర్శకుడుగాను కవిగాను ఇతడు చేస్తున్న కృషి విశేషమైనది! "ప్రమోదకుమారుడు" నే ప్రచ్ఛన్న నామములో ఖండికలనేకము పత్రికలలో ప్రచురించిన భావుకుడు: "నవ్య కవితానీరాజనము" (సాధన సమితి ప్రచురణము) అనే విమర్శ గ్రంథముద్వారా - "నైజాములో సారస్వతసేవ, స్త్రీలపాటలు, ఆదిమనివాసులు, ఆంధ్రనాయకులు, ప్రపంచ రాజకీయోద్యమాలు" మొదలైన అసంఖ్యాక వ్యాసాలద్వారా - ప్రధానముగా విమర్శకుడుగానే పేరుపొందుతున్నట్లు గమనిస్తాము; 'శోభ' అనే సారస్వత మాసపత్రిక పెట్టి తత్సంపాదకుడై చక్కగా నడుపుతూ, "గోలకొండపత్రికా" నిర్వహణములో ఒకడై చేస్తున్న కృషి విస్తారమైనది. మునిమాణిక్యము వారి ఈ మాటలు చూడండి: "రామానుజరావు పండితుడని, గంభీరుడని, ప్రసంగ కుశలుడని నాకు అభిప్రాయం కలిగింది.. ,పొట్టివాడే అయినా తనకంటే చాలా పొడుగైనవాళ్ళ ఎదుట నితారుగా నిలబడేశక్తి ఈయనకు ఉంది ... సాంఘిక విషయాలలోనో, సాహిత్య విషయాలలోనో ఈయన శాసనకర్త కాగలడు ... ". (కృష్ణాపత్రిక) 19-3-1949

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

కామేశ్వరరావు♦, వెల్లలూరి వెంకటరాఘవశర్మగారలు మొదలైనవారెందరో వ్యాసాలనువిరివిగా వ్రాస్తూ వివిధపత్రికలముఖానఅందిస్తున్నారు.‡ ఈ మార్గానకూడ నోరి - విశ్వనాథలు * ఎన్నదగిన కృషి చేస్తున్నారు. శిష్టా రామకృష్ణశాస్త్రిగారి "విమర్శ వ్యాసములు - నాటకవిమర్శన"ములు - కాశీనాథుని నాగేశ్వరరావుగారి 'ఆంధ్రవాఙ్మయ చరిత్ర' - వేటూరి ప్రభాకరశాస్త్రిగారి 'తెలుగుమెఱుగులు, - పిల్లలమఱ్ఱివారి "సాహిత్యసమాలోచనము, సాహిత్యసంపద, సాహిత్య సమీక్ష"లు జి. వి. కృష్ణరావుగారి "కావ్యజగత్తు, జేగంటలు" - చాగంటి శేషయ్యగారి "ఆంధ్రకవితరంగిణి" - భూపతి లక్ష్మినారాయణరావుగారి "భారతము - తిక్కన రచన' - కోరాడవారి 'దక్షిణదేశ భాషా సారస్వతములు - దేశి' - మధునాపంతుల సత్యనారాయణశాస్త్రిగారి (జననం 1920) 'ఆంధ్రరచయితలు' మొదలైన విటీవల కాలములో వెలువడి భాషాసాహిత్యచరిత్రలు విమర్శ గ్రంథములులేని లోపమును కొంతవరకు తీరుస్తున్నవి.

♦ ఈయన భారతి 13 వ సంపుటములో వ్రాసిన వ్యాసాలు, "వాడుకభాష: రచనకి కొన్ని నియమాల"ని వ్రాసిన పుస్తకము గమనింపదగినవి. త్రిలిఙ్గ పత్రిక"లో ఈయన 'మాండలిక తెలుగుపదములను క్రమముగా ప్రచురిస్తున్నాడు; 'ఆంధ్రప్రభ' ఇటీవల వివిధమాండలికాలనుగూర్చిన వ్యాసములను ప్రచురించి కొంత దోహదము చేసినది; గిడుగు సీతాపతి, ఓగిరాల సుబ్బారావు, పిల్లలమఱ్ఱి హనుమంతరావు, నాయని కృష్ణకుమారి, భద్రిరాజు కృష్ణమూర్తి మొదలైనవారి వ్యాసాలు ఏతన్ముఖమైనవి.

‡ ప్రాచీన ఆంధ్రకవుల జీవిత కవితావిశేషాలను మేళవిస్తూ "గొప్పవారితో గుసగుసలు" అనే పేర కీ. శే. వారణాసి శ్రీనివాసరావుగారు రచించిన గ్రంథములోని కొన్ని భాగాలు ఆంధ్రవార పత్రికాముఖాన వెలువడినవి. నోరి వ్రాసినవ్యాసములు ప్రాచీననవ్యసాహిత్య తత్త్వముల నెరుగుటలో ఎంతగానో ఉపకరిస్తవనడము సత్యము.

* 'నన్నయ్యగారి ప్రసన్న కథా కలితార్థయుక్తి'నిగూర్చి భారతిలలో వ్రాసిన వ్యాసపరంపర దాని కదేసాటి.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

కొన్ని ప్రచారక పరిశోధక సంస్థలు :

ఈకాలానికీ కొన్ని ప్రచారక పరిశోధక సంస్థలద్వారా నిఘంటు రచన, విజ్ఞానసర్వస్వ నిర్మాణము, కళాప్రచారము, లోకప్రశ్న సాగుతున్నవి; "హైదరాబాదాంధ్ర సాహిత్య పరిషత్తు" అనే ఒక విద్వత్సంస్థ * నిజాము ప్రభుత్వాదరాన్ని సంపాదించి, మొదట విజ్ఞానసర్వస్వ నిర్మాణయత్నము కొంత గావించినట్లు కనుగొంటాము. ఖాసింఖానుగారి "ఖుర్ ఆన్ షరీఫు - కథానికా రచనలు -" కురుగంటివారి "ఆదర్శ ప్రభువు - A Hand Book of Telugu Literature,



మొహమ్మద్ ఖాసింఖాన్

కొందరు తంజావూరు కవులు, పండితులు - నవ్యాంధ్ర సాహిత్య వీథులు', (ద్వితీయ ముద్రణము) - తిరువేంగళాచార్యులవారి 'ఆంధ్రధ్వన్యాలోకము' డాక్టరు టోపాగారి 'ఇస్రారె హయాత్' (వేమనతత్వము) లను ప్రచురించి ఈ సంస్థ చేస్తున్న కృషి ఈ సందర్భాన గమనింప తగినది.

ఆంధ్రసాహిత్య పరిషత్తువారు జయంతి వారి యాజమాన్యాన "సూర్యరాయాంధ్రనిఘంటువు" (కొన్నిసంపుటాలను,) వావిళ్ళవారు

---

* రాయప్రోలువారి అధ్వర్యాన, ఖాసింఖానుగారు కార్యదర్శిగా ఈ సంస్థ ప్రారంభమై ప్రథమసమావేశాన్ని మహావైభవముగా 1943 డిసెంబరులో రాధాకృష్ణ పండితుని అధ్యక్షతక్రింద జరిపినది: తత్సమావేశములో పండితులు చదివిన పరిశోధక వ్యాసములన్నీ - ఒక సంచికరూపమున ప్రకటితమైనవి: ఈ సంస్థ ప్రచారముకన్న, పరిశోధనముపైనే దృష్టి పెట్టుకున్నది కావడము విశేషము! కురుగంటివారు ప్రస్తుతము దీని కార్యదర్శి; ఉస్మానియా విశ్వవిద్యాలయములోని తాళపత్ర గ్రంథ పరిశోధనమునందు న్నాడీయన ఇప్పుడు.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

బులుసు వేంకటేశ్వరులుగారి సంపాదకత్వాన "వావిళ్ళ నిఘంటువు" (మొదటి భాగమును), దేవిడీ జమీందారుగారు 'ఆంధ్రవిజ్ఞానము' (పది సంపుటాలను) యీ మధ్య వెలువరించినారు.

ప్రభుత్వపు ప్రోత్సాహముతో బెజవాడ గోపాలరెడ్డిగారి అధ్వర్యాన - స్వాతంత్ర్యం లభించిన తర్వాత - (10-10-1947) మద్రాసులో 'తెలుగు భాషాసమితి' అని ఒకసంస్థ ఏర్పడి 'తెలుగు విజ్ఞాన సర్వస్వము'ను నిర్మించడానికి యత్నిస్తూ ఇటీవలనే "పరిచయ సంపుటి"ని ప్రకటించినది.

ప్రజాసామాన్యములో తెలుగుభాషా సాహిత్య ప్రచారము చురుకుగా చేస్తున్న సంస్థలలో హైదరాబాదులోని 'ఆంధ్ర సారస్వత పరిషత్తు' ♦ ఎన్నదగినది. నిజాము రాష్ట్రములోను బయటనూ అనేక శాఖలను (180) స్థాపించి, పరీక్షలను ఏర్పరిచీ, గ్రంథాలను ప్రచురిస్తూ *, మహాసభలను హైదరాబాదు, ఓరుగల్లు, నల్లగొండ, మహబూబునగరము, తూప్రాన్, మంచిర్యాలలలో నిర్వహించీ,

---

♦ "తొలిసారి బూర్గుల రంగనాథరావుగారు, భాస్కరభట్ల కృష్ణరావుగారలలో సంచలనము కలిగి వారలు, ముందుముల రామచంద్రరావు, సురవరం ప్రతాపరెడ్డి, బూర్గుల రామకృష్ణరావు, బుక్కపట్టణం రామానుజాచార్యులగారలతో సంప్రదించి మొట్టమొదటిసారిగా స్వభాను వైశాఖ శు ౨ లు నాడు శ్రీ లోకనంది శంకర నారాయణరావుగారి అధ్యక్షతలో సమావేశము నేర్పాటుజేసి మన పరిషత్తున కొరూపము నొసగినారు..." — పులిజాల హనుమంతరావు [సారథి : 6-2-1949] ఈ పరిషత్తునకు బిదురు వేంకటశేషయ్యగారు ప్రథమ కార్యదర్శియై సేవచేసినాడు. ప్రస్తుతము పర్సా వేంకటేశ్వరరావుగారి అధ్వర్యాన మంచి కృషి చేస్తున్నది.

* సన్నిధానమువారి 'కావ్యాలంకారసంగ్రహము' — ఖండవల్లి బాలేందుశేఖరంగారి 'ఆంధ్రులచరిత్ర' — అలంపూరు శిథిలములు ఈపరిషత్పక్షాన వెలువడినవి.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

వయోజనవిద్యా - గ్రంథాలయోద్యమాల ప్రాముఖ్యాన్ని గుర్తించీ, బహుముఖాల కృషి చేస్తూ ప్రజలలో మంచి సంచలనము కల్గిస్తున్నట్లు కనుగొంటాము ♦. ఈ సందర్భాన తత్సంస్థాకార్యదర్శి, ఉత్సాహవంతుడు, కవి, అయిన పులిజాల హనుమంతరావు గారి కృషి ఎన్నదగినది! *



పులిజాల హనుమంతరావు

ఇంక "ఆంధ్ర చంద్రికా గ్రంథమాల" అంటూ హైదరాబాదులో నేఇటీవల ఒకటి ఏర్పడి ఖండవల్లి బాలేందుశేఖరంగారి 'విస్మృత సామ్రాజ్యములు' - మాడపాటి హనుమంతరావుగారి 'తెలంగాణా ఆంధ్రోద్యమము' ఖండవల్లి లక్ష్మీరంజనము † గారి 'ఆంధ్రసాహిత్య చరిత్ర సంగ్రహము' లను

♦ "The Parishad workers, have carried the message of love and learning into each village and each hut in Telangana like the Sun's rays. They have achieved a commendable task in educating the masses, on a scale hitherto unknown."

— Education Minister of the State.

* ఇతనికి చందూరులో గొప్ప సమ్మానం జరిగింది; "భాగ్యనగర్" పత్రిక ప్రత్యేక సంచిక ప్రచురించినది. † ఉస్మానియాలో ఆంధ్రశాఖాధ్యక్షుడు.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

ప్రచురించి ప్రజలలో విజ్ఞానవ్యాప్తికి * కృషి చేస్తున్నది. ఇల్లా ఎన్నెన్ని సంస్థలో బయలుదేరుతున్నవీనాడు.

ప్రజలలో విజ్ఞానవ్యాప్తికీ, కళావికాసానికీ స్వాతంత్ర్యం లభించిన తరువాత ఏర్పడిన ప్రజాప్రభుత్వం సకలవిధాల ప్రోత్సహింప జూస్తున్న దనవలె; ఆస్థాన కవులను ‡ నియమించి, ఉత్తమగ్రంథాలకు

---

* విజ్ఞానాభివృద్ధికోసమని ఇంకా ఎందరో కృషిచేస్తున్నారు. కాశీపట్నం కొండయ్యగారు 'విజ్ఞానము'నే [పత్రిక] ద్వారా, 'విశ్వరూపము'నే గ్రంథమును ప్రకటించీ కొంత కృషిసల్పినవ్యక్తి. గోటేటి జోగిరాజుగారి వ్యావసాయకగ్రంథాలను, యేశెళ్ళ శ్రీరాములు చౌదరిగారు పశువైద్యముపైన, కొమర్రాజు అచ్చమాంబగారు ప్రసూతి వైద్యముపైన, పుస్తకాలను ప్రచురించినారు. "గ్రంథాలయశాస్త్ర ప్రథమ పాఠములు గ్రంథాలయ సూత్రాలు, గ్రంథాలయ ప్రచారం: విజ్ఞానవ్యాప్తి, తెలుగుపుస్తకాలు: వర్గీకరణం" మొదలైన పుస్తకాలను రచించి ఆంధ్రదేశ గ్రంథాలయ సంఘకార్యదర్శి పాతూరి నాగభూషణముగారు ప్రచురించినారు; కొడవటిగంటివారు హోమియో వైద్యముపైన కొన్ని వ్యాసాలను ప్రచురించినారు; వయోజనవిద్య విషయాలపై గాడిచెర్లవారికృషి గమనింపతగింది; వేలూరివారు, గొబ్బూరివారుచేస్తున్న శాస్త్రవిష యక పరిశోధనం [వారి వారివ్యాసాలనుబట్టి] గొప్పదనే చెప్పవలె; పత్రికలద్వారా ఖాసా సుబ్బారావు - రామచంద్ర - శ్రీనివాస చక్రవర్తి 'నాట్యకళాలకర్త' - నరసింహా రావు - విశ్వం - సహజానంద - రాధాకృష్ణ - గారలు మొదలైనవారు చేసిన చేస్తున్న బహుముఖసాధన చాలవరకు పత్రికలలోనే నిలిచిపోతున్నది; ఇటీవల చిర్రావూరివారి 'ఆదిమవాసులు' అనే గ్రంథం ప్రకటితమై విజ్ఞానాన్ని పెంపొందిస్తు న్నది; ఆధ్యాత్మిక జ్ఞానాభివృద్ధికోసం బులుసు సూర్యప్రకాశశాస్త్రిగారు ప్రచురిస్తున్న గ్రంథాలు, బిడురు వెంకటశేషయ్యగారు ప్రచురిస్తున్న 'మేధావి' అనే మాసపత్రిక, రామకృష్ణ మఠమువారి ప్రచురణలు, నిర్వికల్పానందస్వామివారి వ్యాసములు, శివా నందుని గ్రంథాలు, అరవిందుని గ్రంథాలు ఎక్కువగాతోడ్పడుతున్నవి; దాలతాబాదు గోపాలకృష్ణరావుగారి "యోగసంకలనము" మొదలైనగ్రంథాలెన్నదగినవి. అబ్బాస్ - కరాకా వ్రాసిన ఆంగ్ల గ్రంథా లనువదితాలౌతున్నవి.

‡ నవ్యాంధ్ర కవితాపితామహులు చెళ్ళపిళ్ళ వేంకటశాస్త్రిగారు ప్రప్రథ మాంధ్రాస్థానకవియై అసమానగౌరవాన్ని అఖండ సమ్మానాన్ని పొందినాడు. ఆయన కీర్తిశేషుడైన తర్వాత ఇపుడు కవిసార్వభౌములు శ్రీపాద కృష్ణమూర్తిశాస్త్రిగారా పదవి నలంకరించి నవ్యాంధ్ర సాహిత్య సామ్రాజ్యాన్ని ఏలుతున్నాడు!

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

బహుమతులనిస్తూ, రేడియోద్వారా కళాకారులకు మంచిదోహదము చేకూరుస్తూ ఇంకా ఎన్నోవిధాల సహాయపడుతున్నది.

ఈనాడు ప్రచారకసంస్థలైన పత్రికలు - రేడియో-సినిమాలే* రచయితల నందరినీ అత్యంతముగా ఆకర్షిస్తున్నట్లు కనుగొంటాము; వినోదముద్వారా విజ్ఞానాన్ని పెంపొందించడం వీని లక్ష్యమనవలె♦. ఇటీవల రానురాను ప్రజలలో చదివే ఓపిక క్షీణిస్తున్నందువలన కాబోలు, చూచేందుకూ వినేందుకు అనువుపడే సినిమాలు, రేడియో (ప్రభుత్వపు ప్రచారకసంస్థ) లనేవి ప్రజాదరాన్ని చూరగొంటున్నవి! ఇవి విజ్ఞాన వ్యాప్తికీనాడు అత్యంతముగా దోహదము చేస్తున్నట్లు గమనిస్తాము. ప్రతిభావంతులైన వారనేకులీ సంస్థలలో ఉద్యోగులుగా చేరి కృషి చేస్తున్నారు; రేడియోవారు అత్యంతా కర్షవంతాలైన కార్యక్రమాలను ఏర్పరుస్తూ, దేశములోని కళాకారులను, విద్యార్థికులను ఆదస్తూ వానిలో పాల్గొనజేస్తూ ప్రజలకు విజ్ఞాన వినోదములను విశేషముగా కల్గిస్తున్నారు; ఆంధ్రులకు మద్రాసు (16-7-1938 తేదీ నాడేర్పడినది) - ఢిల్లీ (ఆమధ్య కొంతకాలము) - హైదరాబాదు


'బుచ్చిబాబు'

* సముద్రాల రాఘవాచార్యులు, బలిజేపల్లి లక్ష్మీకాంతం, తాపీ ధర్మారావు, మల్లాది రామకృష్ణశాస్త్రి, పింగళి నాగేంద్రరావు, గోపీచంద్, చక్రపాణి, కొండముది గోపాలరాయశర్మ, జంపన చంద్రశేఖరరావు, డి. వి. కృష్ణమూర్తి, శివశంకరశాస్త్రి, మొక్కపాటి నరసింహశాస్త్రి, దేవులపల్లి కృష్ణశాస్త్రి, విశ్వనాథ సత్యనారాయణ మొదలైన వారలు "సినిమాల"నాశ్రయించిన కవులు!

♦ బాలవిజ్ఞానాభివృద్ధికోసం పాటుపడుతున్న న్యాపతి రాఘవరావు, కామేశ్వరమ్మ [చూ. బాలపత్రిక] - మాగంటి బాపినీడు, గిడుగు వెంకటసీతాపతి, చింతా దీక్షితులుగారల కృషి గమనింప తగినది.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

(1940 ?)-విజయవాడ (డిసెంబరు 1948 నుంచి) రేడియో కేంద్రాలు తెలుగులో కార్యక్రమాలను ప్రసారం చేసేవి ఏర్పడినవి. కపిల కాశీపతి * - డా. అయ్యగారి వీరభద్రరావు - ఆచంట జానకిరాం - సోమంచి యజ్ఞన్నశాస్త్రి - శాలాంత్రపు రజనీకాంతరావు-శివరాజు వెంకటసుబ్బారావు ♦ - పన్యాల రంగనాథరావు ‡ - యండమూరి

---

* ఈయన రేడియో (వార్తా) సంస్థద్వారా (Sound Journalism) వ్యావహారికభాష కొక నూతన స్వరూపాన్ని సాధించినవ్యక్తి. 'తెలుగు వెలుగులు', 'నమస్కారం' మొదలైన అనేక నాటికలను రచించి 'శైమ్‌ప్లే' అన్న ప్రక్రియ తెచ్చిపెట్టిన ప్రతిభావంతుడు ;

♦ బుచ్చిబాబు (జననం 1917) అనే ప్రచ్ఛన్న నామముతో వివిధ పత్రికలలో (1933 మొదలుగా) కథలు, నాటికలు అనేకం రచిస్తూ ఉన్న ఈయన ఒక కళాశీలి ; ఉత్తమ చిత్రకారుడు ; నటుడు; ఆంగ్ల సారస్వతాన్ని అవగాహనము చేసిన (ఎం. ఏ.(విద్యావంతుడు. బ్రెటెండు రసెల్, సోమర్ సెట్ మాఘం, హక్స్లీ మొదలైనవారిచే ప్రభావితుడైన ప్రజ్ఞావంతుడు. 'బుచ్చిబాబుకథలు' మొదలైనవి - ఒమర్, తిష్య రక్షిత, దారినపొయ్యేదానయ్య, రాయల కరుణకృత్యం, - తీసినతెర' మొదలైన నాటికలు - 'ఆత్మవంచన' అనేనాటకం - 'చివరికి మిగిలేది' అనే నవల (నవోదయలో ప్రకటితము) - మొదలైనవితని రచనలు ప్రజాదరాన్ని చూరగొన్నవి: ఇతనిని గూర్చిన ఈ వాక్యాలు చూడండి : " ... జీవితంలోని సుఖదుఃఖాలు చూచి కవి హేళన చేసినపుడు అతనితో మనం కోపగింపకుండా ఉండలేము. కాని కోపాన్ని తాపాన్ని పొగొట్టి నవ్వి నవ్వించడం గొప్ప శిల్పి అయిన రచయితకే చేతనవుతుంది. అలాంటి శిల్పం బుచ్చిబాబు చేతుల్లోఉంది." — శ్రీవాత్సవ - (వికృతి ఆంధ్రిఉగాదిసంచిక)

‡ విశాఖపట్నంవాడై ఇతడు వేషభాషలలో అచ్చము భావకవి అనిపించుకొంటూ, అనేక కథలను, నాటికలను, గేయాలను, పద్యాలను వ్రాసి, నియమంగా అన్ని పత్రికలలోను ప్రకటిస్తూ చిన్నపుస్తకాలను కొన్ని ప్రకటిస్తూవచ్చిన ఉత్సాహవంతుడు ; ఇతని 'పారిజాతం, వరూధిని, భావకవి, నిత్యకృత్యం, తపస్విని," మొదలైన నాటికలు - సంగీతరూపకాలు (జ్ఞానభిక్ష - స్వప్నరాధికలు) అనేకము ప్రసారితాలైనవి!

(28)

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

పన్యాల రంగనాథరావు

సత్యనారాయణ (శ్రీవాత్సవ)- భాస్కరభొట్ల కృష్ణరావు - దుర్గాచలం - కేశవపంతుల నరసింహశాస్త్రి - వింజమూరి శివరామరావు *-జనమంచి రామకృష్ణ - రుక్మిణీనాథశాస్త్రి - ప్రయాగ నరసింహశాస్త్రి మొదలైన లలిత కళాసాధకులీ సంస్థలో ఉద్యోగులై నాటికలు కథలు ('స్కెచెస్') మొదలైనవి స్వయముగా రచించి ప్రసారముచేస్తూ కళావికాసానికి ఎంతగానో తోడ్పడుతున్నారు; కురుగంటివారు, మొహమ్మద్ ఖాసింఖాన్ గారలుకూడ తదుద్యోగులై అనేక

* ప్రసిద్ధ నవ్యుడైన కృష్ణశాస్త్రిగారి మేనల్లుడితడు; పిఠాపురందగ్గర చంద్రపాలెం ఇతని జన్మ [1909] స్థలము; తన పదోయేటనుంచే కవిత్వం చెప్పడం సాధన చేస్తూ వచ్చిన ఈ ప్రతిభావంతుడు పద్యాలు - గేయాలు - నాటికలు - విమర్శలు రచిస్తూ వివిధపత్రికలలో ప్రచురిస్తూ ఉత్తమ భావుకుడుగా ప్రసిద్ధిలోకివచ్చినాడు. కొంతకాలము 'జ్వాల' పత్రికలోను 'నవోదయ'లోను పనిచేసి, ప్రస్తుతం విజయవాడ రేడియో కేంద్రములో ఉంటున్నాడు. 'అమరుకము'ను రసవచ్చైలిలో అనువదించి, 'రజకలక్ష్మి, విజయపతాక, కళోపాసన, విశ్వామిత్ర''లనే రూపకాలను రచించి భిన్నస్థలాలలో ఆడించిన యితని శక్తిసామర్థ్యాలు మెచ్చదగినవి; మపాసా - గోర్కీల కథలను అనువదించీ ప్రత్యేకముగా 'ఆకలి కథలు' రచించి ఆధునిక కథానికారచయితలలోను గణనకెక్కుతున్నాడు. అన్నిటినీమించి రేడియోనాటికలను రచించడములో ఈ 'గౌతమ' ది అందెవేసినచేయి అనవలె; నవ్యాంధ్రకవులలో అనేకుల కాప్తమిత్రుడై ఇతడు ''సాహిత్యంకోసం జీవించే కళామయు''డనిపించుకొంటున్నాడు.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

నాటికలను రచించినారని గమనిస్తాము*. అంతేకాక అప్పుడప్పుడు కవి సమ్మేళనాలను, సాహిత్య గోష్ఠులను♦, విషయ చర్చలను, గ్రంథ సమీక్షలను, వార్తా సమీక్షలను, ప్రసంగాలను ఇంకా అనేకాలను ఏర్పరుస్తూ - గ్రామస్థులకు, స్త్రీలకు, విద్యార్థులకు - బాలబాలికలకు ప్రత్యేక కార్యక్రమాలను ఏర్పరుస్తూ ఈ రేడియో కేంద్రాలుసాధిస్తున్న విజ్ఞానవ్యాప్తీ, కల్గిస్తున్న కళావికాసము ఇంతింతగాదు; ఈ విధముగా 'రేడియో వాఙ్మయం' ఈ నాడు ప్రజలలో విజ్ఞానబీజాలను నాటుతూ వినోదాన్ని చేకూరుస్తూ విస్తారముగా పెరిగిపోతున్నట్లు తెలియవలె‡; ఎలాంటిభేదాలు లేక అన్నిమార్గాల వారికీ ఈ సంస్థ సమానావకాశాలిస్తూ చక్కని సమన్వయాన్ని సాధిస్తూ ఉండడం మెచ్చదగిన అంశం! అయితే ఏమిలాభం? చాలవరకీ వాఙ్మయం కంటికి కనపడక గాలికే పోతున్నది.

---

* భాస్కరభొట్ల కృష్ణరావుగారనే యువరచయిత అత్యుత్సాహవంతుడైన నవ్యుడు; స్నేహపాత్రుడు; ఉత్తమ కథారచయితగా పేరుపొందుతూ అనేక కథలను పత్రికాముఖముగాను, రేడియోద్వారా అందిస్తూ, హైదరాబాదు రేడియో కేంద్రములో మొదటినుంచీ ఆంధ్రశాఖను నిర్వహిస్తూ అనేకుల నాకర్షించి ఇతడు చేస్తున్న కృషి ఎన్నదగినది!

♦ "ఏది హాస్యం - సజీవరచన - కవితావస్తువు - నాటకరచన - ధ్వని" - మొదలైనవి. ఇవి పత్రికలలో ప్రచురితమైనవి!

రేడియోలో ప్రసారితాలైన ప్రసంగాదికాలు అల్పసంఖ్యాకాలు గాలికి పోకుండా మళ్ళీ పత్రికల ముఖముగా వెలువడుతూ ఉండడంవలన ఈరకపు వాఙ్మయ స్వరూపం కొద్దిగా కన్పిస్తున్నది.

‡ రజనీ, సీతాఅనసూయలు, సూర్యకుమారి, ఘంటసాల, మందపాటి వెంకటరాజు, బొడ్డుపల్లి రవీంద్రనాథ్, యం. యస్. రామారావు, రాజేశ్వరరావు, బాలసరస్వతి, మల్లాది అన్నపూర్ణ, మాధవపెద్ది రామస్వామి మొదలయినవారు భావగీతాలను రేడియోలో ఆలపిస్తూ నవ్యకవులకు వ్యాప్తి చేకూరుస్తున్నారు;

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

ముగింపు :

నేటి కీ విధముగా కవులు, పండితులు, పరిశోధకులు, ప్రచారకులు, సంస్థలు అత్యుత్సాహముతో కృషి చేస్తూ వివిధ సాహిత్య వీధులను విశాలము చేస్తున్నారు•. అన్ని మార్గములు సమన్వయమనే మహాకూడలిలో కలసి పోతున్నవి!

ఈ కాలానికి రాయప్రోలువారు 'వనమాల' రచించి నప్పటికీ ముఖ్యముగా "మాధురీ దర్శనము" చే లాక్షణికుడై పోతున్నాడు; ఉత్తమ కథకుడైన మునిమాణిక్యం హాస్యముపైన ప్రత్యేక కృషి చేస్తున్నాడిటీవల; ప్రసిద్ధనాటకకారుడైన భమిడిపాటి 'త్యాగరాజచరిత్ర' గ్రథించినాడు: టంగుటూరి ప్రకాశంగారి స్వీయచరిత్ర ఎన్నదగినది. రసహృదయుడైన పింగళి ఇన్ని సంవత్సరాలుమౌనంగా ఉంటూ ఇటీవల "మధురపండితరాజము"ను ప్రసన్న గంభీర శైలిలో అందించడము విశేషము దేవులపల్లినూతనపరిణామమువచ్చిఉన్మేషముపొందుతున్నాడు.

అన్ని నూతన ప్రక్రియలలోను నేటికి మన నవ్యులు సిద్ధహస్తులనిపించుకొంటున్నారు. అన్నిటికన్నా ముఖ్యముగా నేడు మనకు ఉత్తమ స్వతంత్ర నవలలు లేని లోపమును అడివి - నోరి - విశ్వనాథలు-ఉత్తమ చారిత్రక ప్రబంధములు లేని లోపమును దుర్భాక-గడియారములు తీర్చిన విషయము మరువరానిది. విశ్వనాథవారు వ్రాసిన

• విద్వత్కవి మద్దులపల్లి వెంకట సుబ్రహ్మణ్యశాస్త్రి, ఈయుణ్ణి వీరరాఘవాచార్యులు, కోట సుందరరామశర్మ, రెడ్డి భీమరావు, అమ్మిశెట్టి లక్ష్మయ్య, కోటమర్తి నాగేశ్వరశర్మ, మొదలైన సంప్రదాయ మార్గానుయాయులు ముద్దా విశ్వనాథం, శ్రోవ్విడి లక్ష్మన్న, బుర్రా వెంకటసుబ్రహ్మణ్యం, మొదలి వేంకటసుబ్రహ్మణ్యశర్మ, ఘట్టి ఆంజనేయశాస్త్రి, ఇల్లిందల సరస్వతీదేవి, గోళ్ళమూడి లక్ష్మీనారాయణ, మృత్యుంజయశర్మ, ధరణికోట శ్రీనివాసులు, టి. గంగాధరరావు, సాళ్వ కృష్ణమూర్తి, చివుకుల సీతారామశాస్త్రి, ఆర పి, మొదలయిన కథాకారులు, నవ్యులు - వి. డి. ప్రసాదరావు, ఇలింద్ర రంగనాయకులు, రావూరి సత్యనారాయణరావు, తెన్నేటి సూరి మొదలయిన యువనవలాకారులు - గుళ్ళపల్లి నారాయణమూర్తి, కొప్పరపు సుబ్బారావు, కణ్వశ్రీ, అయ్యగారి విశ్వేశ్వరరావు, ఆత్రేయ, గోపాలరెడ్డి (రవీంద్రుని అనువాదకుడై), మొదలైన నాటకకారులు ఇంకా ఎంతెంత మందో కృషీవలురు అన్ని ప్రాంతాలలోను ఈ నాడు చేస్తున్న సాధన బహుముఖమైనది!

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

'వేయిపడగలు' - ఏకవీర - చెలియలికట్ట - బద్దన సేనాని - మా బాబు- జేబుదొంగలు - కడిమిచెట్టు - ధర్మ చక్రము - వీరవల్లడు - స్వర్గానికి నిచ్చెనలు' అనునవి - అడివివారు రచించిన 'నారాయణరావు - హిమబిందు - తుఫాను - కోనంగి - గోన గన్నారెడ్డి - నరుడు - అంశుమతి- అడివి శాంతిశ్రీ - మధురవాణి' అనునవి, నోరివారు నిర్మించిన 'నారాయణభట్టు - రుద్రమదేవి - మల్లారెడ్డి' అనునవి శరపరంపరలవలెవచ్చి నవ్యాంధ్రసాహిత్య సరస్వతికి శిరోలంకారములై విరాజిల్లుతూ ఆంధ్రుల చరిత్రను, సంఘజీవితమును, ఆచార వ్యవహారములను (శాతవాహనుల కాలమునుండి నేటిదనుక) పారజూచినవైనవి. వీరందఱు సంప్రదాయవాదులైన ఉత్తమ ద్రష్టలు కావడము గమనింపదగిన అంశం!

మద్రాసు, ఆంధ్రవిశ్వవిద్యాలయములవారు-తిరుపతిలోని ప్రాచ్య పరిశోధకసంస్థవారు ఇటీవల కొన్ని ప్రాచీనగ్రంథముల పరిష్కరించి ప్రకటించి కొంత సేవచేసినారు; ఎవరెవరెలాకృషి చేస్తున్నప్పటికీ శాస్త్రదృష్టి ప్రబలుతున్న ఈకాలాన మనకు తత్సంబంధమైనకృషి విరివిగా సాగుట లేదనే చెప్పవలసి ఉన్నది. అయితే అన్ని మార్గాలలోను కృషీవలురు సాధనచేస్తూ ముందుకువస్తూఉండడముచేత, ముందుముందట్టిలోపములు పూరితములు కాగలుగుసూచనలగుపిస్తున్నవి. ఇందుకు ప్రజాప్రభుత్వపు టాదరాభిమానములు దోహదము చేయగలవని విశ్వసింప వచ్చును!

ఈ నాడు హిందీ భాషామార్గము మనకు దేశమార్గముగాను, ఇంగ్లీషు భాషామార్గము ప్రపంచ మార్గముగాను ఏర్పడి ఉన్నవి. అందుచేత ప్రజాప్రభుత్వ సహాయమువలన ప్రోత్సాహమువలన అనతి కాలములో తదితర ప్రాంతీయభాషా సాహిత్య వీధులతోపాటు నవ్యాంధ్రసాహిత్య వీథులున్ను దేశమార్గముతోను, ప్రపంచ మార్గముతోను కలిసిపోయి వ్యాప్తినందగల సూచనలగుపిస్తున్నవి; ప్రజల ఆదరమువలన పండితుల కృషివలన, ప్రభుత్వపు పూనికవలన, మన సాహిత్య విపణి వీధులలోని దివ్యకావ్యరత్నములు అన్ని ప్రాంతములకు పయనించి ముందు భారత సాహిత్య పథమును, ఆపిమ్మట ప్రపంచ పథమును దీప్తిమంతములుగా చేయ గలుగుగావుత!

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

ఆంధ్ర శారద!
నీకు అక్షరాంజలులూ!!

गुरुकुल काँगड़ी

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

శ్రీ కురుగంటి వారి కృతులు

*

అలంకార తత్వ విచారము
తంజాపురాంధ్ర నాయక రాజ చరిత్రము
ఆదర్శ ప్రభువు
నవ్యాంధ్ర సాహిత్య వీధులు (ప్రథమ ముద్రణము)
కథాత్రయి
కొందరు తంజావూరు కవులు - పండితులు
వ్యాసలహరి - నాల్గుభాగములు
షడ్దర్శనములు
దాక్షిణాత్య దార్శనికులు
A Hand Book of Telugu Literature
Satavahanas
Sanskritic Studies
ఆంధ్ర సంస్కృతి చరిత్ర

శ్రీ పిల్లలమఱ్ఱి వారి కృతులు

*

మధుకణములు
రాగరేఖలు
వెలుగు నీడలు
ప్రతిరూపాలు
విషజ్వాలలు
చిత్రి
వత్సల
దీపకళిక
సాహిత్య సమీక్ష
సాహిత్య సంపద
మహోదయులు
పంచవటి పర్యాలోకనము
సాహిత్య సమాలోచనము

CHANDRIKA PRESS, GUNTUR.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar